ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

మంగళవారము, ఫిబ్రవరి 13, 2007

12 వ శా. స. IX స. వాల్యూం -- I నంబరు --1

శక సంవత్సరము - 1928, మాఘం - 24

## TUESDAY, THE 13th FEBRUARY, 2007

**12 L.A. IX S. VOL-- I No. - 1**

**24 - Magh, 1928 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.


**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాథరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( తొమ్మిదవ సమావేశము : మొదటి రోజు )
మంగళవారము, ఫిబ్రవరి **13, 2007**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధము –1)
3. ప్రకటన
   ప్యానల్ అధ్యక్షుల గురించి
4. జీరో అవర్
5. సభా సమక్షములో ఉంచిన పత్రములు
6. సభా సమక్షములో పెట్టిన పత్రములు
7. గవర్నరుగారి ప్రసంగముపై ధన్యవాదములు తెలిపే తీర్మానము పై – చర్చ
   (మొదటి రోజు)

**&&&&&&&**

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER : Now, Question Hour.

( At this juncture, Members from the Opposition Benches started pleading with the Speaker to allow various Adjournment Motions given by them)

Normally Adjournment Motions will be taken up after the Question Hour. But any way, I will leave it to you. నర్సింహయ్య గారూ మనం బి.ఎ.సి లో కొన్ని నిర్ణయాలు తీసుకున్నాము. ఆ విషయాన్ని గురించి మీరు ఆలోచించండి. Today, during the course of the session, the gist of BAC proceedings, మనం తీసుకున్న నిర్ణయాల గురించి నేను సభ ముందు వినిపిస్తాను.

డా. కె. విజయ రామారావు (స్టేషన్ ఘనపూర్): అధ్యక్షా, బిఎసిలో చర్చకు వచ్చింది అంటే మేమందరం, ప్రతిపక్షాల వాళ్లమంతా ఒప్పుకున్నట్లా? అధ్యక్షా, చర్చకు వచ్చిన మాట నిజమే కాని, అందుకు అన్ని పక్షాల వారు ఒప్పుకోలేదు. రూల్సును డీవియేట్ చేసే కస్టమ్స్ ......

MR. SPEAKER : As far as Adjournment Motions are concerned, I will leave it to you after giving one suggestion. Adjournment Motions will be taken up after Question Hour. But if you want me to read Adjournment Motions I am ready to do so. But the rules do not permit it. If you want to go against the rules and ask me read the Adjournment Motions, I have no objection for that. బి.ఎ.సి. లో కొన్ని నిర్ణయాలు తీసుకున్నాము. మీ మీ సజెషన్సును తీసుకుని హౌస్‌లో ఒక ఎజెండా తయారు చేయమని చెప్పాను. తర్వాత దానిని హౌస్‌లో వినిపిస్తాను. ఎడ్జోర్న్‌మెంట్ మోషన్సును చదివి వినిపించమంటే చదివి వినిపిస్తాను.

Ok. I will read out the adjournment motions.

1) An Adjournment Notice given notice of by Sri Nara Chandrababu Naidu Garu and others, regarding " Failure of the Government to control the abnormal increase in the prices of Essential Commodities."

2) An Adjournment Motion given notice of by Dr.G.Vijaya Rama Rao Garu and others regarding "Hardships faced by the people due to increase in the prices of essential commodities and shortage of Cooking Gas.

3) An Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah Garu and others regarding "Firing and lathi charge on Girijans agitating against the construction of Polavaram Project.

4) An Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding the "Supply of uninterrupted power to the agriculturists at least for serven hours a day."

5) An Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu Garu regading "Steps to be taken for Karimnagar - Nizamabad Railway Line via Metpalli and Kammarpalli.

All the Adjournment Motions have been disallowed.

( అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): అధ్యక్షా, హోం మినిష్టర్ సభలో లేరు.

మిష్టర్ స్పీకర్ : ఈ రోజు మన గవర్నరు గారి ప్రసంగంపైన ధన్యవాదాల తీర్మానంపై చర్చ కొనసాగుతుంది. కాబట్టి, you can raise the same during that time.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా,

మిష్టర్ స్పీకర్: నర్సింహయ్య గారూ మీరు సీనియర్ మెంబర్, గవర్నరు గారి చెప్పిన అన్ని అంశాలూ మీరు మాట్లాడవచ్చు. మీరు లేవనెత్తిన అంశాలన్నీ కూడా ఈ రోజు చర్చించడానికి అవకాశం ఉంది.

శ్రీ ఎమ్.ఏ. గఫూర్ (కర్నూలు) : పోలీసు కాల్పులపై ఒక స్టేట్‌మెంటు ఇవ్వాలి. దానిపై మాట్లాడటానికి మాకు అవకాశం ఇవ్వాలని అడుగుతున్నాము. ట్రైబల్స్ మీద కాల్పులు జరిగాయి.

( సి.పి. (ఎం) సభ్యులు నిలబడి ఈ కింది ప్ల కార్డులను చూపారు. )

" గిరిజనులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి. "

" హై కోర్టు సిటింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలి ."

డా.జి . విజయ రామారావు : అధ్యక్షా, ఈ అంశాలపై మాట్లాడేందుకు ప్రత్యేకమైన చర్చకు అవకాశం ఇవ్వండి.

మిష్టర్ స్పీకర్ : ఈ రోజు గవర్నరు గారి ప్రసంగంపైన మీరు మాట్లాడటానికి స్కోప్ ఉంది. ఇంత కంటే మంచి అవకాశం రాదు. You can raise it over there. మీరు మాట్లాడట మొదలు పెడితే ప్రభుత్వం నుంచి సమాధానం వస్తుంది. మీకు చర్చకు అవకాశం వస్తుంది.

( అంతరాయం )

రాజయ్య గారు ఈ అంశం మీద ప్రాధాన్యం ఉంది. మీరు మాట్లాడండి. ఇప్పుడు మీరు మాట్లాడటానికి యాంపిల్ స్కోప్ ఉంది. తర్వాత ప్రభుత్వం రిప్లై ఇస్తుంది. మీకు మార్గాలు లేకపోతే బాధపడాలి. ఈ రోజు మొదటి రోజు. గవర్నరు గారి ప్రసంగంపై ధన్యవాదాలు చెబుతూ ఇప్పుడు మాట్లాడ వలసి ఉంది.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, తమరు డైరెక్షన్ ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్ : మీరు ఏమి చెప్పదలచుకున్నా మీకు అవకాశం వచ్చినప్పుడు చెప్పండి.

ఉ.8.40

(సిపిఎం పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చారు.)

(అంతరాయం)

ఈ అవకాశాన్ని ఉపయోగించుకోండి, ఈ రోజు మాట్లాడడానికి స్కోప్ లేదు. The House has to function basing on certain rules and regualtions. నరసింహయ్యగారు ప్రతి దానికి శాంక్టిటీ ఉండాలి, మీకు మాట్లాడడానికి స్కోప్ వుంది, మీరు డిమాండ్స్ పెట్టండి ప్రభుత్వం రిప్లయి ఇస్తుంది, You have an opportunity to raise the matter. You have got best possible scope. ఇప్పుడు మొదటి రోజు గవర్నర్ అడ్రస్‌పై శాంక్టిటి ఏమిటండి, దానిపైన అనేక అంశాలు కాని ఇన్సిడెంట్సు కాని మాట్లాడడానికి, You got ample opportunity and you can utilize that.

(Interruptions)

అతి మంచి అవకాశాన్ని మీ ముందు పెట్టుకొని మీరు మళ్లీ ఇక్కడి రావడం ఏమిటిది? నేను చెప్పాను మీరు అడ్జెర్నమెంటు మోషన్, ప్రశ్నోత్తరాలు తరువాత ఎందుకు అన్నాను అంటే ప్రశ్నోత్తరాలు కోల్పోతున్నారు మీరు అని, మాట్లాడడానికి అవకాశాలు రావడం లేదని మళ్లీ మీరు అంటున్నారు. నిన్న అన్నీ నిర్ణయాలు తీసుకున్నాము. దయచేసి మీరు మాట్లాడండి, మీరు ఏమి చెప్పదల్చుకున్నా, సిపిఎం కాని సిపిఐ కాని టిఆర్ఎస్ కాని మిగతా పార్టీస్...everybody has got an opportunity to speak on Governor's Address. ఆ అవకాశం వచ్చినప్పుడు మీరు మాట్లాడాలి కాని, but, స్టేట్‌మెంట్ ఇస్తే మీరు మాట్లాడడానికి స్కోప్ వుండదు అండీ, మీరు మాట్లాడండి మీరు మాట్లాడమని చెప్పాను కదా మళ్లీ స్టేట్‌మెంటు అంటారు ఏమిటి, ఆ అవకాశాన్ని వాడుకోండి మీరు.

( శ్రీ ఎన్ .నరసింహయ్య భద్రాచలం కాల్పులుపై స్టేట్‌మెంటు ఇప్పించమని స్పీకర్‌గారిని కోరారు)

నరసింహయ్యగారు రూల్సు, రెగ్యులేషన్సు క్లియర్‌గా ఉన్నాయి, ఈ సబ్జెక్టు మీకు చాలా ఇంపార్టెంటు. ఈ సబ్జెక్టు మాట్లాడడానికి మీకు స్కోప్ వుంది అవకాశం వుంది. స్టేట్‌మెంటులో మాట్లాడడానికి అవకాశాలు వుండవు. దీనిపైన మీరు మాట్లాడవచ్చు ప్రభుత్వం రిప్లయి, ఆ తరువాత క్లారిఫికేషన్ కూడా మీరు తీసుకోవచ్చు. మీరు మాట్లాడండి. నరసింహయ్యగారు మీకు ఉన్న అవకాశాన్ని పూర్తి చేసుకోండి. ఆ తరువాత మీరు సంతృప్తిపొందకుంటే వేరే రూపంలో హౌస్ ముందుకు రావచ్చు, but, this is not proper.

మొదటి రోజు ఇది. నేను చెప్పాను కదా? మీకు ఉన్న అవకాశాన్ని ఉపయోగించుకోండి. Kindly understand the thing. But, ఇప్పుడు ఈ హౌస్‌లో ఏమి బిజినెస్ నడవద్దు అంటే ఐయామ్ సారి.. It is not proper.

(శ్రీమతి పి. అరుణ, తెలుగుదేశం పార్టీ సభ్యురాలు ఉల్లిపాయలను సభలో ప్రదర్శించారు, '' నిత్యావసర వస్తువులు ధరలు ఆకాశంలో పేదల బ్రతుకులు పాతాళంలో'' అనే ప్లకార్డులు తెలుగుదేశం పార్టీ సభ్యులు ప్రదర్శించారు.)

దానిపైన మీరు మాట్లాడండి, You will be given an opportunity. ఇది హౌస్ మొదటి రోజు, ఒక ఇన్సిడెంట్ జరిగింది. ఆ ఇన్సిడెంట్ పైన మీరు స్టేట్‌మెంటు కావాలి అంటున్నారు, నేను చెప్పేది స్టేట్‌మెంటులో మీకు మాట్లాడే అవకాశాలు వుండవు. దాని కంటే ముఖ్యంగా గవర్నర్ ప్రసంగంపై మాట్లాడండి ప్రభుత్వం రిప్లయి ఇస్తుంది. మాకు రిప్లయి వద్దు ,మేము మాట్లాడం అంటే అది మీ ఇష్టం, ఇంకా మార్గాలు చూపిస్తున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చారు)

(శ్రీమతి అరుణగారిని ఉద్దేశించి) అవునమ్మా, ఇప్పుడు మీరే మాట్లాడాలి కదా? మీరు అడ్జెర్నమెంటు మోషన్ ఇచ్చారు, దీనిపైన కూడా మాట్లాడండి, You will be given an opportunity during discussion. ఇది శాసన సభా, ఏమిటి ఇది? మీరు ఆ సమస్య మీద మాట్లాడండి, మీరు అల్లరి చేస్తారా ఏమిటి? అచ్చంనాయుడుగారు ఈ సబ్జెక్టుపైన మీకు ప్రాధాన్యత లేదు అయితే, ఒకవేళ వుంటే మీరు మాట్లాడండి. మీరు సీనియర్ మెంబర్, ఈ విధంగా చేయడం బాగుండదు, మీకు ఒకవేళ మాట్లాడాలని ఉద్దేశ్యం లేకుంటే, kindly resume your seat. సామాన్య ప్రజలకు న్యాయం జరగాలంటే మీరు సీటుకు వెళ్లి, దయచేసి వినండి, కుర్చీలో కూర్చొని మీరు మాట్లాడండి, ఈ విధంగా చేస్తే న్యాయం జరగదు. What is this? This is not proper.

(In spite of repeated appeals from the Chair, the Members of the Opposition insisted on their demand to speak on various issues)

Now, I will adjourn the House for 10 minutes.

( The House then adjourned at 8-48 AM for 10 minutes)

(విరామం తరువాత సభ ఉదయం 9.00 గంటలకు తిరిగి సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

(తెలుగుదేశం, సి.పి.ఐ.(ఎమ్), టి.ఆర్.ఎస్. పార్టీలకు చెందిన గౌరవసభ్యులు వారివారి స్థానాలలో లేచి నిలబడి ఉన్నారు)

Mr. SPEAKER: I would like to enlighten the House once again. మన రూల్స్, సాంప్రదాయాలు, ప్రొసీజర్స్ చాలా స్పష్టంగా ఉన్నాయి. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడే సమయంలో అనేక అవకాశాలు ఉంటాయి. అదేవిధంగా బడ్జెట్‌పైన మాట్లాడేప్పుడు కూడా అనేక అవకాశాలు ఉంటాయి. కాబట్టి ఆయా అవకాశాలను ఉపయోగించుకోవాలి. కౌల్ అండ్ షక్దర్ ప్రకారం గవర్నర్‌గారి ప్రసంగం సమయంలోగాని, బడ్జెట్ ప్రెజెంటేషన్ సమయంలోగాని ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వటానికి కూడా స్కోప్ లేదు. It is very clear. మీరు గౌరవసభ్యులు, సీనియర్ సభ్యులు. మీకు ఇవన్నీ తెలుసు. మీకు మాట్లాడటానికి స్కోప్ ఉన్నప్పటికీ, ఈరోజే మాట్లాడటానికి అవకాశం ఉన్నప్పటికీ వారు ఈవిధంగా చేయటం సరికాదు. దయచేసి మీరు కోఆపరేట్ చేయండి. నేను చెప్పింది కౌల్ అండ్ షక్దర్‌లోని రూల్స్ అండ్ ప్రొసీజర్స్. ఈ విషయాలు మీ అందరకూ తెలిసినవే. We will get back to the agenda. మీరు మాట్లాడదలచుకున్న అంశాలపై అవకాశం వస్తుంది. దయచేసి అప్పుడు మాట్లాడండి. Now the matter is very clear. Please cooperate.

శ్రీ ఇ. దయాకరరావు (వర్ధన్నపేట): గవర్నర్‌గారు ప్రసంగించేప్పుడు బుక్స్ చింపే సాంప్రదాయం ఉన్నదా? అవన్నీ మేము చేయలేదు కదా?

MR. SPEAKER: We have to accept the good practices. We have to always quote good examples. That is what I want to enlighten to the House. రూల్స్ అండ్ ప్రొసీజర్స్ చాలా క్లియర్‌గా ఉన్నాయి. మీరు లేవనెత్తిన విషయాలు మాట్లాడటానికి ఈరోజు అవకాశం ఉన్నది. Now Question No.7118.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి (ముషీరాబాద్): దీనిపైన చర్చ చేయమనండి.

మిస్టర్ స్పీకర్: మీరు కూడా మాట్లాడవచ్చు. గవర్నర్ ప్రసంగంపైన జరిపే చర్చ సందర్భంలో దీనిని ప్రస్తావించవచ్చు. Now Question No.7118.

(అంతరాయం)

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: కనీసం మా నిరసననైనా చెప్పనీయండి. ఇది అన్యాయం సర్. వారు గిరిజనులు సర్.

డా. జి. విజరామారావు: మీరు మాట్లాడటానికి అవకాశం ఇవ్వకపోతే కనీసం నిరసన అయిన చెప్పనీయండి.

MR. SPEAKER: This is not proper Vijayarama Rao garu. I request all the Floor Leaders in the House - ఈ హౌస్‌లో ఏ అంశాన్నైనా రూల్‌క్రిందే లేవనెత్తటానికి అవకాశం ఉన్నది. ఏ రూల్స్ అండ్ ప్రాక్టీసెస్‌క్రింద నిరసన తెలుపుతారో దయచేసి నన్ను ఎన్‌లైటన్ చేయండి.

శ్రీ ఇ. దయాకరరావు: అన్నీ అట్లానే జరిగాయా?

మిస్టర్ స్పీకర్: దానికి కూడా మీకు స్కోప్ చూపించాను. ఈరోజే మాట్లాడటానికి అవకాశం ఉన్నదని చెప్పాను. మీరు మాట్లాడటానికి అవకాశం లేకపోతే నిరసన చెప్పండి. ఈరోజు మీకు మాట్లాడటానికి అవకాశం వస్తుంది. ప్రభుత్వ పాలసీలపైన, రీసెంట్ అక్కరెన్సెస్‌పైన అన్నింటిపైనా గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపేప్పుడు మాట్లాడటానికి అవకాశం ఉన్నది. అన్ని అవకాశాలు చూపించిన తరువాత కూడా మేము మాట్లాడమంటే ఎట్లా? నేను మీకు మార్గాలు చూపించకపోతే, అవకాశాలు కల్పించకపోతే నిరసన తెలియచేయండి. What is this? This is not proper. If you do not get opportunity then I would have welcomed your objection. But you will get an opportunity. మీకు మాట్లాడటానికి అవకాశం ఉన్నది.

డా. జి. విజయరామారావు: సభలో అనేక సాంప్రదాయాలు మనం చూశాము.

MR. SPEAKER: Vijaya Ramarao garu, you please explain me the rule position.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య: మేము పాలసి మ్యాటర్స్‌లోకి వెళ్లటంలేదు. మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

MR. SPEAKER: I cannot enter into an argument on this issue. There is a scope for you to raise the issue. మీరు ఈరోజే మాట్లాడటానికి అవకాశం ఉన్నది.

శ్రీ నోముల నర్సింహయ్య: సాంప్రదాయాలగురించి తమకు నేనేమి ఎన్‌లైటెన్ చేస్తాను. హౌస్‌లో ఎన్ని ఇష్యూస్ ఏవిధంగా జరిగాయో తమకు తెలుసు.

మిస్టర్ స్పీకర్: మీరు లేవనెత్తిన అంశం మాట్లాడటానికి అవకాశం ఉన్నది. మీరు ఆ అవకాశాన్ని ఉపయోగించుకోండి. అవకాశం వచ్చిన తరువాత, మీరు మాట్లాడిన తరువాత వచ్చిన జవాబుతో మీరు సంతృప్తిచెందకపోతే అప్పుడు వేరే మార్గాలు ఉన్నాయి. దయచేసి మీరు అర్థంచేసుకోండి. The chair cannot explain it more than this. Kindly cooperate.

(ఈ సందర్భంగా సి.పి.ఐ. (ఎమ్) పార్టీకి చెందిన గౌరవసభ్యులు వాకౌట్ చేశారు)

డా. జి. విజయరామారావు: అధ్యక్షా,.......................(అంతరాయం)

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: అధ్యక్షా,.....................(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: నరసింహారెడ్డిగారూ, విజయరామారావుగారూ both of you, are senior members. దయచేసి అర్థంచేసుకోండి. మీరు లేవనెత్తిన అంశపైన సవివరంగా, సుదీర్ఘంగా మాట్లాడటానికి అవకాశం ఉన్నది. నేను బి.ఎ.సి.లోనే చెప్పాను. ఆ అవకాశాన్ని ఉపయోగించుకుని మాట్లాడండి. Now, this is Question Hour. గవర్నర్ ప్రసంగం, బడ్జెట్ ప్రసంగం సందర్భాలలో ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్స్‌పైన మాట్లాడటానికి అవకాశం ఉండదు. With due respect to the Floor Leaders I have read it out. Now, the listed business should be completed. I have made it abundantly clear and there is no ambiguity on this issue. It is very clear.

డా. జి. విజయరామారావు: ప్రభుత్వ సమాధానంలో అన్ని అంశాలు కవర్‌కావు.

MR. SPEAKER: You are getting into hypothetical mood. మీరు మొదలైతే మాట్లాడాలి కదా?

(అంతరాయం)

డా. ఎన్. జనార్ధనరెడ్డి (నాగర్ కర్నూలు): ఇది నిరుపేదలకు సంబంధించినది. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా ఉన్నాయి.

MR. SPEAKER: What do you want me to do on that?

Dr. N. JANARDHANA REDDY: You direct the Government. ప్రభుత్వాన్ని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి, మేము కూర్చుంటాము.

(ఈ దశలో పాఠశాల విద్యాశాఖామంత్రి శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి మొదటి ప్రశ్నకు (7118) సమాధానాన్ని చదివారు)

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మీరు అంత ఇంపార్టెంట్ అనుకున్నప్పుడు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చ సందర్భంలో ప్రస్తావించండి. This is not a responsible approach. I am giving you an opportunity to express your views in your allotted time. Kindly cooperate with me. .మీరు మాట్లాడటానికి అవకాశం వస్తుంది, అప్పుడు మాట్లాడండి. Now, supplementaries. మనోహర్‌గారూ, త్వరగా కంప్లీట్ చేయండి.

శ్రీ నాదెండ్ల మనోహర్ (తెనాలి): మీద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే ప్రైవేటు విద్యాసంస్థలు చాలా పెద్దయెత్తున ట్యూషన్ ఫీజులు వసూలు చేస్తున్న నేపథ్యంలో, విద్యార్థులవద్దనుండి సంవత్సరానికి దాదాపు రూ.15,000 ట్యూషన్ ఫీజు, బిల్డింగ్ ఫీజు, కంప్యూటర్ ఫీజుల రూపంలో వసూలు చేస్తున్నారు. దీనిపైన..................(అంతరాయం)

డా. జి. విజయరామారావు: అధ్యక్షా,.....................(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: దీనిపైన ఎక్కువ మాట్లాడటానికి అవకాశం లేదు. I am making it very clear. Beyond that don't disrupt the House. The House has to move on with the listed agenda. Kindly cooperate.

(ఈ సందర్భంగా టి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన శాసనసభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)

శ్రీ నాదెండ్ల మనోహర్: మీద్వారా మంత్రిగారిని కోరేదేమంటే ప్రైవేటు విద్యాసంస్థలు చాలా భారీ స్థాయిలలో ట్యూషన్ ఫీజులు విద్యార్థులనుండి వసూలు చేస్తున్నాయి. దీనివలన పేరెంట్స్‌పైన చాలా ఒత్తిడి కలుగుతుంది. రాష్ట్రప్రభుత్వంనుండి రికగ్నిషన్ తెచ్చుకున్న తరువాత ప్రైవేటు విద్యాసంస్థలు గ్రామాల్లో, అర్బన్ ఏరియాస్‌లో ఒక్కొక్క విద్యార్థినుండి సంవత్సరానికి సుమారు రూ.15,000 వసూలు చేస్తున్నాయి. అంత వసూలు చేస్తున్నప్పటికీ వారు విద్యార్థులకు కనీస వసతులు కల్పించటం లేదు.

(తెలుగుదేశంపార్టీ సభ్యులనుండి అంతరాయం)

ఉ.9.10

కాని ప్రైవేట్ కాలేజీ వాళ్లు విద్యార్థులకు డ్రింకింగ్ వాటర్, ప్లేగ్రౌండ్ లాంటి కనీస వసతులు కూడా ఏర్పాటు చేయటం లేదు.

(శ్రీ నాయిని నర్సింహారెడ్డి, డా.జి.విజయ రామారావు గారలచే అంతరాయం )

మిస్టర్ స్పీకర్: విజయరామారావు గారూ, ఇప్పడే నేను రూల్స్, ప్రొసీజర్స్, ప్రాక్టీసెస్ అన్నీ క్లియర్‌గా చెప్పాను. నిన్న బి.ఎ.సి.లో కూడా I have tried to tell all the Leaders. మీరు ధరల పెరుగుదలపైన అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. ఆ అంశాన్ని మీరు ఈ రోజే మాట్లాడటానికి అవకాశముంది. మీరు మాట్లాడిన తరువాత ప్రభుత్వం యొక్క రిప్లై వస్తుంది. After the reply, if you are not satisfied, options are available. Kindly utilise them. ఇప్పుడు ఆల్‌మోస్ట్ 45 నిమిషాలు మనం కోల్పోయాము. ఇప్పుడు మీకు మాట్లాడటానికి అవకాశం లేదంటే ఐ విల్ అగ్రీ. కాని ఈరోజే మాట్లాడటానికి అవకాశముందని చెబుతున్నాను కదా.

(తెలుగుదేశం సభ్యుల నుండి అంతరాయం )

పార్లమెంటరీ ప్రాక్టీసెస్ పైన ఇంత పెద్ద బుక్కు ఉంది. బికాజ్ మీకు తెలుసు కాబట్టి I need not go into it. ఈ రోజు క్వశ్చన్ అవర్ ఉంది. క్వశ్చన్ అవర్‌లో ఏమి చేస్తున్నాము? ప్రశ్నోత్తరాల తరువాత ఇమ్మీడియట్లీ గవర్నర్ గారి ప్రసంగంపైన చర్చ ప్రారంభిద్దామని చెప్పాను. మిగతా అజెండా కూడా ప్రక్కన పెట్టి ఈ అంశంపైనే మాట్లాడటానికి నిర్ణయం తీసుకున్న తరువాత what is that? Kindly understand. This is not proper.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

చంద్రబాబు గారూ with due respect, kindly understand. బి.ఎ.సి.లో ఏమి నిర్ణయం చేశామో you are aware of it. ఈ రోజే మాట్లాడండి మీరు. మీరు కో ఆపరేట్ చేస్తే తెలుగుదేశం పార్టీ వారికి

కూడా ఈ రోజే అవకాశం వస్తుంది. మీరు మాట్లాడండి. you are free to express your views. You utilize that opportunity. You all know that.

SRI D. NARENDRA KUMAR (Ponnuru) : You direct the Government. What we are requesting is ......

MR. SPEAKER: If you want to continue with the argument, I cannot help you. I am trying to bring the House to order. You have to understand. ఇప్పటిదాకా ఏమి చెప్పాను నేను? Don't get into argument. మిస్టర్ నరేంద్రా you have to understand. I am trying to bring the House in order. మీరు ఈ విధంగా ఆర్గ్యుమెంట్ చేస్తే ఎట్లా? If you want to disturb the House, I cannot help it. నేను మీకు రూల్స్, ప్రొసీజర్స్ అన్నీ చెప్పాను. This is not proper. Please try to understand. The House cannot be held to ransom. What is this? మొదటి రోజే ఈ విధంగా చేయటమేమిటండీ? I have given you opportunity to express your views. కాని మీరు చెప్పినట్లే నడవాలంటే ఎలా? ఈ రోజే మాట్లాడటానికి మీకు అవకాశం ఉంది.

(INTERRUPTIONS)

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు (కుప్పం): అధ్యక్షా, మేం అసెంబ్లీని ఏదో చేయాలనే ఉద్దేశం కాదు. అయితే నిన్న గవర్నర్ గారి అడ్రెస్‌లో ఈ ఇష్యూ లేదు. బయట చాలా ఆందోళన ఉంది. ఇది మీ ద్వారా ఈసభ దృష్టికి తేవాలనే తప్ప ఇంకొక ఉద్దేశం కాదు. అందుకనే మేం రిక్వెస్ట్ చేశాం. కనీసం మైక్‌లో కూడా ప్రొటెస్ట్ చేయకపోతే బాగుండదని మా అభిప్రాయం. ప్రొటెస్ట్ అనేది ప్రతిపక్షాల హక్కు. ఏ ఇష్యూ అయినా సరే రూల్స్ ప్రకారం ఫాలో కానప్పుడు కాని, అది మాకు నచ్చనప్పుడు కాని, ఆ విషయాలపై ఒకోసారి డిఫర్ అయినప్పుడు కాని ఆ స్వేచ్ఛ ఉంటుంది. ఆ స్వేచ్ఛ కోసం అడుగుతున్నాం. అడ్జర్న్‌మెంట్ మోషన్స్ చూస్తే గతంలో మనం ఒకటి రెండు సార్లు చర్చలు చేశాం. ఆ విధంగా మీకుండే హక్కులు గతంలో వినియోగించుకున్నారు. మేం మిమ్మల్ని కోరేది ఒకటే. ఇలాంటి ఇష్యూస్ వచ్చినప్పుడు మాకు మైక్ ఇస్తే మేం ప్రొటెస్ట్ చేసే అవకాశం ఉంటుంది.ఆ విధంగా హౌస్ సజావుగా నడవటానికి అవకాశముంటుంది. అది కూడా లేకపోతే....... మేం మైకులో కూడా ప్రొటెస్ట్ చేయకుండా బయటికి కపోతే .... అది ఈ హౌస్‌కు కూడా హుందాగా ఉండదు. మా హక్కులు కాపాడుకున్నటు కాదు. ఆ ఉద్దేశంతో చెప్పాను. ఈ రోజు ఏదైతే ప్రభుత్వ ప్రవర్తన నిత్యావసర వస్తువుల ధరల పైన సక్రమంగా లేకపోవటం వలన ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు ........

మిస్టర్ స్పీకర్: చంద్రబాబు నాయుడు గారూ, ఒక నిమిషం. One minute. I will come to you. You have raised a very important matter. మీరేమంటున్నారంటే మేం ఇంపార్టెంట్ ఇష్యూ పైన మాట్లాడాలనుకుంటున్నాం . దాని పైన మాట్లాడటానికి మాకు అవకాశం ఇవ్వటం లేదు. దానిపై కనీసం నిరసన తెలపటానికైనా మీరు మాకు మైకు ఇవ్వాలనే మాట మీరు చెప్పారు. మీరు మాట్లాడటానికి అవకాశమున్నదనే మాట నేను చాలా స్పష్టంగా చెప్పాను. రూల్స్, ప్రొసీజర్స్ నేను కోట్ చేశాను కూడా. మీరు లేవనెత్తిన అంశంపైన మీరు నిరసన తెలపటం కాదు. దానిపైన చర్చించండి. ఈ రోజే చర్చించండనే మాట కూడా నేను చెప్పాను. గవర్నర్ గారి ప్రసంగంలో ఏవైతే అంశాలు లిస్టవుట్ కాలేదో ఆ అంశాల పైన మాట్లాడటానికి మీకు స్కోప్ ఉంది. ఆ అవకాశాలు ఉపయోగించుకోకుండా, దానిపైన ప్రభుత్వం రిప్లై ఇచ్చిన తరువాత కూడా if you are not satisfied, the matter lies with you. అది ప్రొసీజర్. అది

సాంప్రదాయం. కాని మొదటి రోజే గవర్నర్ గారి ప్రసంగంపైన మాట్లాడక ముందే మీరు నిరసన తెలుపుతామనేది ఎక్కడ కూడా సాంప్రదాయం లేదు. If you go on like this, it is not proper. The matter is very clear. నేను మొదటి నుంచి చెప్పేదీ అదే. మీరు మాట్లాడటానికి అవకాశముంది. ఆ అంశం గవర్నర్ గారి ప్రసంగంలో లేకపోతే మీరు మాట్లాడి చెప్పండి ఇది లేదని that is the way you have to avail the opportunity. మీరు మాట్లాడకుండానే నిరసన తెలుపుతామంటే ఎట్లా? That is not proper. మనకు రూల్స్ ఉన్నాయి. ..... ప్రొసీజర్స్ ఉన్నాయి ..... ప్రాక్టీసెస్ ఉన్నాయి ...... ఏదైనా ఒకటి కోట్ చేయండి ...... ఈ ప్రొసీజర్ క్రింద మమ్మల్ని అలా చేయటం లేదని? You enlighten me. మీరు కేవలం హౌస్‌ను ఆపి ప్రొటెస్ట్ చేస్తామంటే it is not a good practice. మీరు మాట్లాడే అవకాశాలున్నాయి. ఆ అవకాశాలు ఉపయోగించుకోండి. నిన్న, ఈ రోజు జరిగిన సంఘటనల గురించి కూడా మీరు గవర్నర్ గారి ప్రసంగంలో మాట్లాడే స్కోప్ ఉంది.

SRI N. KIRANKUMAR REDDY (Vyalpadu): Sir, let him go through Kaul and Shakdher. It says, "The Adjournment Motion is not normally allowed during the Budget discussion or during the discussion on the Motion of Thanks of Presidential Address as Members have sufficient opportunity to focus the attention of the House to any matter during the discussion." It is very clear.

How can you get an Adjournment Motion? I request you sir, one hour డిస్కషన్ ఈ సెషన్‌లోనే అడ్జర్న్‌మెంట్ మోషన్ అంటే ఏమిటి? అడ్జర్న్‌మెంట్ మోషన్ ఏ రూపంలో తీసుకురావాలి అనే విషయాలపై ఒక డిస్కషన్ పెట్టండి. ఇప్పటికే 50 నిమిషాల టైం వేస్ట్ అయిపోయింది. గవర్నర్ గారి ప్రసంగం అంటే గవర్నమెంట్ ఏమి చేయాలని అనుకుంటున్నదో అదే ఉంటుంది. మీరు చేయాల్సిందేమంటే గవర్నర్ గారి ప్రసంగంలో ఏదైనా అంశం లేకపోతే మీరు గవర్నర్ గారి ప్రసంగంపై మాట్లాడే చర్చలో చెప్పండి. నిన్న బి.ఎ.సిలో లీడర్ ఆఫ్ ది అపోజిషన్ అంటారు మాకు పాఠాలు అక్కరలేదని. పాఠాలు అక్కర లేదనే వారికి ఎవరు చెప్పాలి సార్? ఈ హౌస్ సమయాన్ని 50 నిమిషాలు వేస్ట్ చేయటం ఏమి పద్ధతి సార్? 200 పైగా మెంబర్స్ ఉన్నారు. వాళ్లు డిస్కషన్ చేసే టైం పోతుంది సార్....... You know. Members are waiting for the discussion. First Hour is Question Hour.

(INTERRUPTIONS)

MR. SPEAKER: Question Hour is very important. నిన్న మీరందరు కూడా డిసైడ్ చేశారు.

ఉ.9.20

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఏదైనా ఇష్యూ వచ్చినపుడు లేదా వాయిదా తీర్మానం తిరస్కరించబడినపుడు దాని మీద ఫ్లోర్ లీడర్స్‌కు కనీసం ఒక మాట మాట్లాడి ప్రొటెస్ట్ చేయడానికి కూడా అవకాశం ఇవ్వకుండా పోవడం కరెక్ట్ కాదు. మీకు స్పీకర్‌గా విశేషాధికారాలున్నాయి. హౌస్‌లో సాంప్రదాయాలున్నాయి, వాయిదా తీర్మానాలకు సంబంధించి మీరు రూలింగ్ ఇవ్వండి, మాకు అభ్యంతరం లేదు. కిరణ్‌కుమార్‌రెడ్డి గారు ఏదో తనకొక్కనికే తెలిసినట్లుగా కౌల్ అండ్ షక్థర్ బుక్ తీసుకుని మాట్లాడే పరిస్థితి వస్తోంది. మేము సంప్రదాయాలు, పద్ధతి ప్రకారం పోతున్నాం . కనీసం ప్రతిపక్షాలు ఏవైనా విషయాల మీద మాట్లాడడానికి అవకాశం లేకుండా, ప్రొటెస్ట్ చేయడానికి కూడా అవకాశం లేకుండా పోయినందుకు నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాం .

(తెలుగుదేశం పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ యన్ . కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, ఇది చాలా శోచనీయం, సిగ్గుచేటు. తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తికి పార్లమెంటరీ ప్రాక్టీసెస్ నేర్పించాలంటే చాలా సిగ్గుచేటు . రూల్స్ పాటించకుండా మాట్లాడతామంటే ఎలా? This House runs by Practices and Rules. రూల్స్ వద్దు, ప్రాక్టీసెస్ వద్దంటే ఎలా? తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వున్న వ్యక్తికి ఇవి తెలియకుంటే I am ashamed of it.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## ప్రైవేటు/కార్పొరేట్ పాఠశాలలు అధిక ఫీజులను వసూలు చేయుట

ప్రశ్న నెం.1 (7118)

సర్వశ్రీ / శ్రీమతి నాదెండ్ల మనోహర్, వి. సునీతా లక్ష్మారెడ్డి –(నర్సాపూర్), గాలి ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు), బి. వేదవ్యాస్ (మల్లేశ్వరం), డి.కె. అరుణ (గద్వాల), పి. శశిధర్‌రెడ్డి (మెదక్), మాగుంట పార్వతమ(కావలి), ఆనం వివేకానందరెడ్డి (నెల్లూరు), కె. విష్ణువర్ధనరెడ్డి (అల్లూరు), ఆదాల ప్రభాకర్‌రెడ్డి (సర్వేపల్లి),ఎం.చంద్రశేఖరరెడ్డి (ఉదయగిరి), ఎన్. సుబ్రమణ్యం (సూళ్లూరుపేట), ఆనం రామనారాయణరెడ్డి (రాపూరు) – గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖమంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) ప్రైవేటు పాఠశాలలు, కార్పొరేట్ పాఠశాలలపై పాఠశాల విద్యాశాఖ నియంత్రణ కలిగి ఉండేందుకోసం ఆన్‌లైన్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టాలని నిర్ణయించిన విషయం వాస్తవమేనా?

ఆ) మేనేజ్‌మెంట్ ఒకే ఒక రిజిస్ట్రేషన్‌తో వివిధ ప్రదేశాలలో అనేక పాఠశాలలను నడుపుతున్న విషయం వాస్తవమేనా?

ఇ) ఈ ప్రైవేట్ / కార్పొరేట్ పాఠశాల మేనేజ్‌మెంట్లు విపరీతమైన ఫీజులు, భారీయెత్తున డొనేషన్లు, బిల్డింగ్ ఫండ్లువంటి వాటిని వసూలు చేస్తున్న విషయం కూడా వాస్తవమేనా?

ఈ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**పాఠశాల విద్యాశాఖా మంత్రి (శ్రీమతి ఎస్. రాజ్యలక్ష్మి):**

అ) అవునండీ. రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ వివరాలు, ఉద్యోగుల వివరాలను సేకరించడంకోసం పాఠశాల విద్యాశాఖ ఆన్‌లైన సిస్టమ్‌ను ప్రవేశపెట్టింది.

ఆ) అవునండీ.

ఇ) 1-1-1994 తేదీనాటి విద్యాశాఖ ఎమ్.ఎస్.నెం.1 జి.ఓ.లోని 18వ నియమం ప్రకరం సంస్థకు అనుబంధించి ఉన్న పాలకమండలి ఫీజుల విధానాన్ని నిర్ణయించేందుకు అధికారం కలిగి ఉన్నది.

ఈ) 1993, ఆంధ్రప్రదేశ్ విద్యాసంస్థల (స్థాపన, గుర్తింపు, పరిపాలన, ప్రైవేటు మేనేజ్‌మెంట్లక్రింద పాఠశాలల నియంత్రణ) నియమావళిని సమీక్షించేందుకోసం ఈక్రింది సభ్యులతో 2-1-2007 తేదీనాటి విద్యాశాఖ ఎమ్.ఎస్.నెం.2 జి.ఓ.ద్వారా ఒక కమిటీని ఏర్పాటుచేయడమయినది.

1) పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ --- ఛైర్మన్

2) ఎస్.పి.డి., ఎస్.ఎస్.ఎ. --- సభ్యుడు

3) ఎన్.సి.ఇ.ఆర్.టి., డైరెక్టర్ --- సభ్యుడు
4) ఎస్.ఎస్.ఎ. టెక్నికల్ కన్‌సల్టెంట్ --- సభ్యుడు
5) ఎ.పి.ఆర్.ఐ.ఇ.ఎస్. కార్యదర్శి --- సభ్యుడు

శ్రీ నాదెండ్ల మనోహర్ : అధ్యక్షా, ఈ ప్రైవేటు విద్యాసంస్థల విషయాన్ని నేను ఇంతకు ముందు కూడా మంత్రిగారి దృష్టికి తీసుకొచ్చాను. సంవత్సరానికి దాదాపు రూ. 15 వేలు విద్యార్థుల నుంచి ఫీజుల క్రింద వసూలు చేస్తున్నారు. ఆ స్కూల్స్‌కు రికగ్నిషన్ మన ప్రభుత్వం నుంచే ఇస్తున్నాం . ఆ స్కూల్స్‌లో కనీస సౌకర్యాలున్నాయా లేదా అనే విషయాన్ని సంబంధిత డిఇఓలు, ఎంఇఓ లు ఇన్‌స్పెక్ట్ చేస్తుంటారు. పాఠశాలల్లో పిల్లలకు అవసరమైన కనీస సదుపాయాలైన శానిటేషన్ సరిగా వుందా, త్రాగునీటి సదుపాయాలున్నాయా, ఆట స్థలం వుందా లేదా, టీచర్స్ ఏవిధంగా ట్రెయిన్ అయ్యారు తదితర అంశాలను పరిశీలించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. 1994 లో జారీ చేయబడిన జీ.ఓ . నెం . 1 ను కోట్ చేశారు. ఫీజులు ఏవిధంగా వసూలు చేయాలనే విషయాన్ని యాజమాన్యాలకే వదలేడం జరిగిందన్నారు, అది చాలా బాధాకరం . ఆ జీఓ జారీ చేసి దాదాపు 12 సంవత్సరాలు అయింది కాబట్టి, I request the Minister to re-look at the G.O. విద్యను అందరికీ అందుబాటులో ఉంచే ప్రయత్నం మనం చేయాలి. ప్రైవేటు యాజమాన్యాలు భయంకరంగా ఫీజులు వసూలు చేస్తూ తమ పాఠశాలలు పేదపిల్లలకు అందుబాటులో లేకుండా చేస్తున్నాయి. బస్సు ఛార్జీలు, కంప్యూటర్ ఫీజులు, ఇతర ఫీజులు అంటూ అన్నీ కలిపి భారీ స్థాయిలో వసూలు చేస్తున్నారు. దయ చేసి మినిస్టర్‌గారు ఈ విషయాలకు సంబంధించి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి : అధ్యక్షా, పెరుగుతున్న పోటీని దృష్టిలో వుంచుకుని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు, కార్పోరేటు స్కూల్స్‌లో చదివించాలని కోరుకుంటున్నారు. అయితే తల్లిదండ్రులకు ఈ కార్పోరేటు పాఠశాలలో చాలా ఖర్చు అవుతోంది పిల్లలను చదివించడానికి. పిల్లలను ఈ స్కూల్స్‌లో జాయిన్ చేసిన తర్వాత ఫీజులు కట్ట లేక మధ్యతరగతి, క్రింది తరగతుల వర్గానికి చెందిన పిల్లలు మధ్యలోనే బడి మానేస్తున్నారు. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా రూ. 15 నుంచి 20వేలు వసూలు చేస్తున్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్‌లోనైతే రూ. 40 నుంచి 45 వేలు వసూలు చేయడం జరుగుతోంది. తల్లిదండ్రులు ఫీజులు కట్ట లేని పరిస్థితి మూలంగా చాలా మంది డ్రాపవుట్స్ అయిన పరిస్థితులున్నాయి. ఫీజు కన్‌సెషన్ ఇప్పించండని పిల్లల తల్లిదండ్రులు మమ్మలను కోరుతున్నారు, పిల్లలు అదే విధంగా తల్లిదండ్రులు బాధపడే విధంగా ఈ సంస్థలు ఫీజలు వసూలు చేస్తున్నాయి, దీనిపై ప్రభుత్వానికి ఎటువంటి అజమాయిషీ లేదు. 1994 లో జారీ చేసిన జీ.ఓ. నెం . 1 ప్రకారం తమకు ఇష్టమైన ఫీజులు వసూలు చేసుకునే విధంగా యాజమాన్యాలకు అధికారం ఇవ్వడం జరిగిందని మంత్రిగారు చెబుతున్నారు. మనం ఆ విషయాన్ని మళ్లీ ఆలోచన చేసి దాన్ని కట్టడి చేయవలసిన అవసరం వుంది. నిబంధనల ప్రకారం ప్రతి స్కూలుకు ఆటస్థలం వుండాలి. ఆటస్థలం లేని పాఠశాలలు పిల్లలను బస్సుల్లో తీసుకెళ్లి వేరే చోట ఆడిపించే పరిస్థితి వుంది, ఆవిధంగా తీసుకెళుతున్నపుడు ప్రమాదాలు జరిగిన సందర్భాలు కూడా వున్నాయి. ఈ పాఠశాలల్లో సరైన తరగతి గదులు లేవు, శానిటేషన్ లేదు, టీచర్స్, ఇతర స్టాఫ్ సరిగా లేదు. మంచి ఉద్దేశ్యంతో ప్రైవేటు స్కూల్స్‌లో చదివించాలనే తల్లిదండ్రులకు నిరాశే ఎదురవుతోంది. సింగిల్ రిజిస్ట్రేషన్ ద్వారా అనేక బ్రాంచెస్ పని చేస్తున్నాయి, ఒక్కొక్క స్కూలుకు 10 నుంచి 15 బ్రాంచుల వరకు అన్నీ సిటీ లిమిట్స్‌లోనే ఉంటున్నాయి. అందువల్ల వీటిని కట్టడి చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ప్రైవేటు కార్పోరేటు పాఠశాలల్లో ఫీజుల తగ్గింపుకు చర్యలు తీసుకోవాలని , అదే విధంగా ఇవి సరైన పద్ధతిలో నడిచే విధంగా చూడాలని మంత్రిగారిని ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీమతి యన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, ఒక ప్రశ్నకు సంబంధించి నాలుగు ఉపప్రశ్నలు అడిగినా కూడా సభ్యులందరీ ఆందోళన ఏమంటే – ఈరోజు ప్రైవేటు కార్పోరేటు పాఠశాలల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను ఇబ్బంది పెడుతున్నాయి, తల్లిదండ్రుల మీద భారం తగ్గించమని తమ ఆవేద నను వ్యక్తం చేస్తున్నారు.

1.1.1994 తేదీ నాటి ప్రభుత్వ ఉత్తర్వు నెం .1 ద్వారా ప్రస్తుతం పని చేస్తున్న ప్రైవేటు పాఠశాలలకు సంబంధించినటువంటి నియమావళి రూపొందించడం జరిగింది. ఈ నియమావళి రూపొందించి చాలా సంవత్సరాలే అయింది. దీన్ని మళ్లీ పరిశీలించవలసిన అవసరం మాత్రం ఉన్నది. ఈ నియమావళిలోని రూల్–18 ఫీజు విధానాన్ని, ఫీజు ద్వారా వసూలైన మొత్తాన్ని పాఠశాలకోసం వినియోగించే విషయాన్ని తెలియజే స్తోంది. ఈ రూల్ –18 ప్రకారం ఫీజులు నిర్ధారించే విధానం, రెవెన్యూ కేటాయింపు ఎలా వుంటుందంటే – ప్రతి అన్ఎయిడెడ్ పాఠశాల లేదా అప్గ్రేడ్ చేయబడిన పాఠశాల వివిధ కోర్సులు, వివిధ తరగతులకు సంబంధించి తనదైన రీతిలో ఫీజులు వసూలు చేసుకోవడానికి ఇందులో వీలున్నది. ఆ పాఠశాల పాలకమండ లికి ఫీజు విధానాన్ని నిర్ధారించుకునే అధికారం కూడా వుంది. అయితే ఫీజులు నిర్ధారించుకున్నపుడు పాలక మండలి విధిగా కొన్ని విషయాలను పరిగణలోకి తీసుకోవాలి. అవి – సిబ్బంది జీతాలు, ఇతర బెనిఫిట్లకు సంబంధించి అయ్యే ఖర్చును వారు లెక్కలోకి తీసుకోవాలి. అలాగే పాఠశాల భవనానికి చెల్లించే అద్దె, బాగు చేయించడానికి అయ్యే ఖర్చు చూసుకోవాలి. విద్యుత్, నీటి ఛార్జీలకు అయ్యే ఖర్చు, స్టేషనరీ, స్టాంపులు మొద లైన ఆఫీసు అవసరాలకు అయ్యే ఖర్చు ఇందులో చూపించాలి. చాక్పీసులు, డస్టర్లు మొదలైన తరగతి గదు లకు అవసరమైన ఖర్చును కూడా చూపించాల. అంతేగాకుండా గ్రంథాలయ పుస్తకాల కొనుగోలు, ప్రయోగ శాలలకు కొనుగోలు చేసే రసాయనాలు, స్పెసిమెన్లకు అయ్యే ఖర్చు ఇందులో ఉంటుంది. ఎకౌంట్స్ను ఆడిట్ చేసే ఆడిటర్లకు చెల్లించే ఖర్చు, ఎడ్యుకేషన్ సెస్, ఇతర ఖర్చులు ఇందులోకి వస్తాయి. విద్యార్థుల నుంచి నెల వారీగా లేదా త్రైమాసికంగా లేదా అర్థ వార్షికంగా విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసే విషయంలో పాఠశాల యాజమాన్యం నిర్ణయం తీసుకోవచ్చు ఈ రూలు ప్రకారం . అయితే విద్యార్థుల నుంచి వసూలు చేసినటు వంటి ఫీజులో ఐదు శాతం ఫీజును యాజమాన్యం వ్యక్తిగత ఆదాయంగా , 15శాతం ఫీజును పాఠశాల అద్దె, విద్యుత్, నీటి ఛార్జీలు, స్టేషనరీ ఖర్చులు, ఆడిటర్స్ కు చేసే చెల్లింపులు, గ్రంథాలయ పుస్తకాల కొనుగోలు, ప్రయోగశాలలకు అవసరమైన రసాయనాలు, స్పెసిమెన్ల కొనుగోలు , పాఠశాల ఇతర అవసరాల కోసం వినియో గించాలి. అంతేగాకుండా మరొక 15 శాతం అదనపు కోర్సులు, తరగతుల సెక్షన్లు ప్రారంభించడానికి, అప్గ్రేడే షన్, అదనపు వసతి సౌకర్యాల కల్పన , ఖరీదైన ఫర్నీచర్ కొనుగోలు, సంస్థకు అవసరమైన స్థలం కొనుగోలుకు వినియోగించాలి. అంతేగాకుండా వసూలైన ఫీజులో 50 శాతం సిబ్బంది జీతభత్యాలకు వినియోగించాలి. మిగిలినటువంటి 15శాతం శాతం ఫీజులు మేనేజ్మెంటు కంట్రిబ్యూషన్ క్రింద సిబ్బంది గ్రాట్యుటీ, టీచర్స్ పిఎఫ్, గ్రూప్ ఇన్సూరెన్స్ మొదలైన బెనిఫిట్లకోసం ఉపయోగించవలసిన అవసరం వుంది. ఈ పాఠశాల విద్యా ఏజన్సీ ఒకటి లేదా రెండు బ్యాంకుల్లో.........

(అంతరాయం)

సమాధానమంతా వస్తుంది, మీరంగా కొద్దిగా ఓపిక పట్టి వింటే, ఏమేమి అడిగారో దానికి పూర్తిగా సమాధానం చెబుతాను, సమాధానం పూర్తిగా వస్తుంది, దయచేసి వినండి.

ఉ.9.30

(అంతరాయం )

ఇది భారతం కాదు. రూల్ కోడ్ చేసినప్పుడు ఆ రూల్‌లో ఉన్న నిబంధనలను సభ్యులు చదవలేదు. కాబట్టి చదువుతున్నాను. ఫీజు వసూలు చేసినప్పుడు ఏ విధంగా ఎంత పర్సెంట్ వినియోగించాలనేది స్పష్టంగా చెబుతున్నాను. సభ్యులు కొంత ఓపిక పట్టాలని కోరుతున్నాను. ఒకే శాఖ క్రింద ఎన్నో శాఖలు నడుపుతున్నారని గౌరవ సభ్యులు చెప్పారు. ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ జి.ఒ . నెం .1 ప్రకారం ఒక రిజిస్టర్డ్ సంస్థ ద్వారా ఎన్ని పాఠశాలలైనా నడిపే అవకాశం ఉంది. ప్రతి పాఠశాలకు కూడా ప్రత్యేకంగా ప్రభుత్వ గుర్తింపు తీసుకోవలసిన అవసరం ఉంది.

శ్రీ నాదెండ్ల మనోహర్‌: ప్రభుత్వ పాఠశాలలు అప్‌గ్రేడ్ చేయడానికి ఎన్నో నిబంధనలున్నాయి. ప్లేగ్రౌండ్ ఉండాలి. కాంపౌండ్ వాల్ కట్టడానికి ఎంతో ఇబ్బందిగా ఉంది. గవర్నమెంట్ స్కూల్సుకు ఇంత స్ట్రిక్ట్‌గా రూల్సు ఇంప్లిమెంట్ చేస్తున్నప్పుడు , ప్రయివేటు స్కూల్సుకు ఎందుకు ఇంప్లిమెంట్ చేయడం లేదు? హైకోర్టు కూడా రీసెంట్‌గా స్ట్రిక్చర్ పాస్ చేసింది. ప్రయివేటు స్కూల్సులో దీని మానిటరింగ్ జరుగుతుందా? ఫీజులు ఎలా వసూలు చేస్తున్నారు? పిల్లలకు సౌకర్యాలు కల్పిస్తున్నారా, లేదా?

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మిః ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ యాక్ట్ 82 సెక్షన్ 44-1 ప్రకారం ఇతర ఫీజులు వసూలు చేయకూడదు. అయితే పాఠశాల అభివృద్ధికి దాతల నుండి విరాళాలు స్వీకరించే అవకాశం ఉంది. వాటికి లెక్కలు చూపించవలసిన అవసరం ఉంది. ప్రయివేటు పాఠశాలల సంఖ్య కూడా బాగా పెరిగింది. దానికనుగుణంగా తనిఖీలకు సిబ్బంది ఎక్కువగా అవసరం ఉంది. దానికి సంబంధించి ఇటీవల డిప్యూటి ఇ.ఒ.లకు వాహన సౌకర్యం కల్పించాము. తనిఖీలు ముమ్మరం చేస్తున్నాము. ఆ దిశలో చర్యలు చేపడుతున్నాము.

## డి.ఎస్.సి. పరీక్షలలో అవకతవకలు

ప్రశ్న నెం . 2 (7299)

సర్వశ్రీ జి.ఎస్.ఎస్.శివాజీ (సోంపేట), కె.అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం), ఎస్.అమరనాథరెడ్డి (పుంగనూరు), సిహెచ్.బాబూ రమేష్ (ఎల్లవరం ), శ్రీమతి పి.సుజాత (ఆచంట), కె.జోగులు (పాలకొండ), దేవినేని రాజశేఖర్ (కంకిపాడు) - గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ. రాష్ట్రంలో డిఎస్‌సి పరీక్షలను నిర్వహించడంలో అనేక అవకతవకలు చోటు చేసుకున్న విషయం వాస్తవమేనా?

ఆ. సదరు స్కామ్‌కు కేంద్రమైన కడప జిల్లాలో చోటు చేసుకున్న అవకతవకలపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

ఇ. అనంతపురం జిల్లా డిఎస్‌సిలో అవకతవకలు చోటు చేసుకున్నట్లు వచ్చిన ఆరోపణలపై జిల్లాకలెక్టరు విచారణ జరుపుతున్న విషయం కూడా వాస్తవమేనా?

ఈ. సదరు పరీక్షను, ఆ పరీక్ష ద్వారా జరిపిన నియామకాలను కూడా రద్దు చేయాలన్నా ఏదైనా ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉన్నదా?

**పాఠశాల విద్యాశాఖామాత్యులు (శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి):**

అ. కడప జిల్లాలో 2006 డిఎస్‌సిలో 9.9.2006వ తేదిన జరిగిన ఎస్‌జిటి తెలుగు పరీక్షకు సంబంధించి ఓఎమ్ఆర్ షీట్లు ట్యాంపరింగ్ అయినట్లు కనుగొనడమైంది.

ఆ. నల్గురు ఉపాధ్యాయులు, ఒక ఉప విద్యాధికారి ఓఎమ్ఆర్ ఆన్సర్ షీట్లు ట్యాంపరింగ్‌కు బాధ్యులుగా కనుగొనడమయింది. ఆ ప్రకారంగా వారిని సస్పెన్షన్‌లో వుంచడమయింది. నెం .12/2007 గల ఒక క్రిమినల్ కేసును కడప వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో రిజిస్టరు చేయడమయింది. నిందితులను అరెస్ట్ చేయడమయింది. తదుపరి దర్యాప్తు జరుగుతున్నది.

ఇ. పత్రికలలోని వార్తల ఆధారంగా, అనంతపురం జిల్లా కలెక్టరు విచారణ జరిపి, డిఎస్‌సి-2006లో ఎటువంటి అవకతవకలు చోటు చేసుకోలేదని నివేదించారు.

ఈ. కడప జిల్లా విషయమై 9.9.2006వ తేదిన కడప జిల్లాలో జరిగిన ఎస్‌జిటి తెలుగు పరీక్షలను రద్దు చేయవలసిందని జిల్లా కలెక్టరు తన నివేదికలో సిఫారసు చేశారు. ఇది ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. డిఎస్‌సి 2006లో ఎటువంటి నియామకాలు ఇంతవరకు చేయలేదు.

శ్రీ కె.అచ్చన్నాయుడుః అధ్యక్షా, ఈ ప్రభుత్వం ఇచ్చిన అనేక హామీలలో ఈ డిఎస్‌సి కూడా ఒకటి. రాజశేఖర్ రెడ్డిగారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, తాము అధికారంలోకి వస్తే ప్రతిసంవత్సరం డిఎస్‌సి నిర్వహిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అంతేగాక వారు రిలీజ్ చేసిన మానిఫెస్టోలో కూడా ప్రతిసంవత్సరం డిఎస్‌సి నిర్వహిస్తామని ప్రకటించిన సంగతి రాష్ట్రంలోని నిరుద్యోగ యువకులందరికి తెలుసు. చంద్రబాబుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2003లో నిర్వహించిన డిఎస్‌సి పోస్టులు తప్ప ఒక్క ఉపాధ్యాయ పోస్టు కూడా ఫిలప్ చేయలేదు.

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మిః అధ్యక్షా, ప్రశ్న చాలా స్పష్టంగా వేశారు. నేను సమాధానం స్పష్టంగా చెప్పాను. ఏమి జరిగిందో మా నోటీసుకు వచ్చింది. సంబందిత అధికారులను సస్పెండ్ చేయడం జరిగింది. పారదర్శకతతో అందరికీ తెలిసేలా చెప్పాను. ఏమి చేయలేదని చెప్పలేదు. ఏమి జరగలేదని చెప్పలేదు. సభ్యులు ప్రతిసంవత్సరం జరపలేదని అన్నారు. ఉద్యోగాలు ఇవ్వలేదని ప్రక్కకు వెళుతున్నారు. వేసిన ప్రశ్నకు నేను పూర్తిగా సమాధానం చెప్పాను. ఇంకా సమాధానం కావాలంటే స్పెసిఫిక్‌గా అడిగితే చెబుతాను.

శ్రీ కె.అచ్చన్నాయుడుః ఒక్క ఉపాధ్యాయ పోస్టు కూడా భర్తీ చేయలేదు. వారు అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాలలో ఒకే ఒకసారి 2006లో డిఎస్‌సి నిర్వహించారు. వాటి నిర్వహణ ఎలా చేశారో రాష్ట్రంలోని యువకులందరికీ తెలుసు. ఒక్క డిఎస్‌సిని కూడా సక్రమంగా నిర్వహించలేని ఈ ప్రభుత్వాన్ని ఏమి అనాలో మీరే చెప్పండి. ముఖ్యమంత్రిగా ఆ స్థానంలో రాజశేఖర్ రెడ్డిగారు తప్ప ఏ వ్యక్తి ఆ స్థానంలో ఉన్నా సరే , జరిగిన దానికి వారు నిరుద్యోగ యువకులకు క్షమాపణ చెప్పేవారు. ముఖ్యమంత్రిగారి స్వంత జిల్లాలో అవినీతి కార్యక్రమం జరిగింది. కడప జిల్లాలోనే కాక అనంతపురం, నల్గొండ, ఈస్ట్ గోదావరి, విజయనగరం మొదలైన జిల్లాల్లో అవినీతి జరిగిందని పత్రికలలో చూశాము. ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంది? ఒక డిఇఓని, నలుగురు ఉపాధ్యాయులను సస్పెండ్ చేశామని అంటున్నారు. కడప జిల్లాలో 90 మార్కులు పైబడి వచ్చిన వారు 100 నుండి 150 మంది విద్యార్థులున్నారు. మీరు ఎంత మందిని విచారణ చేశారు? కేవలం 40 మందిని విచారణ చేశారు. అక్కడున్న పోలీసు అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం అక్కడున్న మిగిలిన విద్యార్థులకు కేసులు పెడతామని భయపెట్టి విచారణకు హాజరు కాకుండా చేశారు. దానికి కారణం ఏమిటి?

వారిని కూడా విచారణ చేస్తే బండారం అంతా బయట పడుతుందని ప్రభుత్వ నిర్ణయంతో అలా చేశారు. ఈ నలుగు ఉపాధ్యాయులు, డిఇఓనే కాక ఆ జిల్లాకు చెందిన శాసనసభ్యులు, ముఖ్యమంత్రిగారి సమీప బంధువులు కూడా ఇందులో ఇన్‌వాల్వ్ అయ్యారని పత్రికలలో వచ్చింది. ముఖ్యమంత్రిగారు దీనికి బాధ్యత వహించాలి.

ఉ.9.40

అధ్యక్షా, స్వయానా ముఖ్యమంత్రి గారి జిల్లాలో ఇది జరగడం .........

( అంతరాయం )

శ్రీమతి యన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, గౌరవసభ్యులు అచ్చన్నాయుడు గారు మాట్లాడుతూ ఒక డియస్‌సి., సక్రమంగా నిర్వహించలేని ప్రభుత్వాన్ని ఏమనాలో తెలియడం లేదని అన్నారు. నేను ఒక ప్రశ్న వేస్తున్నాను. ఆ ప్రభుత్వాన్ని ఏమనాలో నేను అడుగుతున్నాను. గత ప్రభుత్వ హయాంలో డియస్‌సి, 98 ని నిర్వహించినప్పుడు అనంతపురం జిల్లాలో జరిగినటువంటి అవకతవకల మీద 25.4.1998వ తేదీన పోలీసు సూపర్‌ఇన్‌టెండ్ంట్ ఒక నివేదిక ఇచ్చారు. నివేదిక చూస్తే పరీక్షల నిర్వహణలో జరిగిన అవకతవకలను గౌరవ సభ్యులు గమనించవచ్చు. సభ్యులు చదవమంటే ఆ నివేదికను నేను తప్పకుండా చదువుతాను. ఎన్ని తప్పులు కోట్ చేశారో నేను చదివి వినిపిస్తాను. అప్పట్లో పరీక్షను రద్దు చేశారు గాని, బాధ్యులైన వారి పైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. కాని మా ప్రభుత్వం అలా కాదు. ఎన్ని అవకతవకలు జరిగినా కూడా ...

( అంతరాయం )

MR.SPEAKER: Yes Minister garu do you like to add anything further.

శ్రీమతి యన్. రాజ్యలక్ష్మి : 2006, డిశెంబరు చివరి వారంలో జరిగిన డియస్‌సి., ఎస్.జి.టి., తెలుగు పరీక్షలకు సంబంధించి జరిగిన అవకతవకల మీద కడప జిల్లాలో క్యాంప్‌లో వున్న ముఖ్యమంత్రి గారు స్వయంగా విచారణకు ఆదేశించడం జరిగింది. వారు ఆదేశించిన తరువాత రిపోర్టులు వచ్చాయి. ఈ రిపోర్టులో వున్న నిందితులను సస్పెండ్ చేసి వారి మీద క్రిమినల్ కేసులు పెట్టడం జరిగింది. పెద్ద మొత్తంలో డబ్బును స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇంతకంటే పారదర్శకత ఈ ప్రభుత్వానికి ఏమి కావాలని నేను అడుగుతున్నాను. మీరు పర్మిట్ చేస్తే ఆ రోజు 98లో డియస్‌సి నిర్వహించినప్పుడు ఏ అలిగేషన్స్ అయితే వీరి మీద చూపారో, ఏ చర్యలు తీసుకోకుండా ......

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : అచ్చన్నాయుడు గారూ, మీరు నిరసన తెలుపుతామని అన్నారు. తెలపండి. మీరు నిరసన తెలపాలంటే తెలపండి.

శ్రీ కె. అచ్చన్నాయుడు : అధ్యక్షా, నేను ముఖ్యమంత్రి గారిని రెండు ప్రశ్నలు అడిగాను, సమాధానాలు రాలేదు. వంద నుండి నూట యాభై మార్కులు వచ్చిన వారు 150 మంది వుంటే వీరు 40 మందికే ఎందుకు విచారణ చేశారని అడిగాను. దానికి సమాధానం రాలేదు. యాక్షన్ తీసుకున్నామని మీరు అంటున్నారు. ఎవరి మీద యాక్షన్ తీసుకున్నారు? చిన్న, చిన్న అధికారుల పైన యాక్షన్ తీసుకున్నారు. దీని వెనుక చాలామంది

యంయల్ఏలు, ముఖ్యమంత్రి బంధువులు వున్నట్లుగా స్పష్టంగా ఆరోపణలు వచ్చాయి. దయచేసి ముఖ్యమంత్రి గారు ఒక్క నిమిషం ......

మిస్టర్ స్పీకర్ : మీరు స్పెసిఫిక్‌గా ఆరోపణలు చేస్తున్నారు. ఏదైనా వుంటే మీరు స్పెసిఫిక్‌గా నోటీసు ఇచ్చి చెప్పండి. దయచేసి కూర్చోండి.

శ్రీ కె. అచ్చన్నాయుడు : పత్రికలలో వచ్చిన దీని పైన చాలా మంది ఉపాధ్యాయులు చర్చించుకుంటున్నారు. ముఖ్యమంత్రి గారి సొంత జిల్లాలో జరిగింది కాబట్టి ముఖ్యమంత్రి గారి నిజాయితీని నిరూపించుకోవలసిన అవసరమున్నది. వెంటనే ముఖ్యమంత్రి గారు దీనిలో జోక్యం చేసుకొని, ఈ డియస్‌సిని రద్దు చేసి ఒక హైకోర్టు జడ్జి చేత విచారణ చేయిస్తే,, దీని పైన స్పష్టంగా ఎవరెవరి పాత్ర వుందో, ఎవరు ఇందులో ప్రముఖ పాత్ర వహించారో స్పష్టంగా తెలుస్తుంది. ముఖ్యమంత్రి గారికి నిజాయితీ వుంటే వెంటనే ఈ రెండింటికీ ఒప్పుకుంటే ఇది బయట పడుతుంది. ఆ రోజు జరిగిన డియస్‌సిని రద్దు చేయాలి, వెంటనే ఎంక్వయిరీ చేసి ఇందులో వున్న పెద్దలందరి పైనా యాక్షన్ తీసుకోవాలని ప్రభుత్వాన్ని నేను డిమాండ్ చేస్తున్నాను. మంత్రిగారిని సమాధానం చెప్పమనండి.

MR.SPEAKER: After 9.30 a.m. Single Supplementaries. Question No. 6937 is postponed at the request of the Member.

శ్రీమతి యన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, అచ్చన్నాయుడు గారు అచ్చు తప్పులు మాట్లాడుతున్నారు. డియస్‌సి., 2006లో కడప జిల్లాలో జరిగినప్పుడు, ఆరోపణలు అందగానే వెంటనే ముఖ్యమంత్రి గారు విచారణకు ఆదేశించారని నేను చెప్పడం జరిగింది. దీని పైన కడప జిల్లా కలెక్టర్, పోలీసు సూపర్‌ఇన్‌టెండెంట్‌ని, డిప్యూటీ సూపర్ ఇన్‌టెండ్ంట్‌ని ఇన్‌వెస్టిగేషన్ అధికారులుగా నియమించి విచారణ జరిపించారు. ఇందులో 46 మంది అభ్యర్థుల విషయంలో మాత్రమే ఈ పత్రాలలో తప్పులు జరిగినవని రుజువు అయింది. మా ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు నిరుద్యోగులకు క్షమాపణలు చెప్పాలని అచ్చన్నాయుడు గారు అన్నారు. అనంతపురంలో 1998లో జరిగిన డియస్‌సి.,లో జరిగిన అవకతవకల పైన వారి నాయకులు, ప్రతిపక్ష నాయకులు విచారణకు ఆదేశించలేదు. కేవలం పరీక్షను మాత్రం రద్దు చేసి ఊరుకున్నారు.

( తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల నుండి అంతరాయం )

ఓపిక లేకపోతే ప్రశ్నలు వేయవద్దు. ఆన్సర్ వినేటట్లు వుంటే కూర్చోండి, నేను చెబుతాను.

MR.SPEAKER: Don't try to stall the Question Hour.

శ్రీమతి యన్. రాజ్యలక్ష్మి : కలెక్టరు గారు నియమించిన అధికారుల ఇన్‌వెస్టిగేషన్‌లో కేవలం 46 మంది విద్యార్థులు తప్పు చేసినట్లు, వారి దగ్గర నుండి నిజాలు రాబట్టాము. వారు ఇచ్చిన డబ్బులు తిరిగి రికవరీ చేయడం జరిగింది. దీనిలో ప్రొద్దుటూరు ఉప విద్యాశాఖాధికారి సత్యనారాయణ మూర్తి, అంధుల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు శంకరయ్య, సుందరయ్య, ప్రకాశ్‌నగర్ ఎయిడెడ్ యంయల్‌టిసి., స్కూల్ ఉపాధ్యాయులు చంద్రమౌళి, సత్యనారాయణలను దోషులుగా నిర్ధారించడం జరిగింది. వారు తప్పులు ఒప్పుకోవడం జరిగింది. 17.1.2007న వారిని అరెస్ట్ చేసి జ్యూడీషియల్ కస్టడీకి పంపించడం జరిగింది. వారు

తప్పు చేశారు. తప్పు చేసిన వారికి శిక్ష వేశారని అంటే దీనిని రాజకీయం చేస్తున్నారు. కేవలం కడప పేరు వుంది కాబట్టి రాజశేఖర్ రెడ్డి గారిని దోషులుగా నిర్ధారించాలనే ఆలోచన తప్ప వారికి వాస్తవాలు అక్కర లేదు. 23 జిల్లాలలోని ప్రతి ఒక్క కలెక్టరుకు కూడా లెటర్స్ వ్రాసి రిపోర్టులను తెప్పించడం జరిగింది. శ్రీకాకుళం కానివ్వండి, విజయనగరం కానివ్వండి, అనంతపురం కానివ్వండి కేవలం పేపర్లలో వచ్చిన వార్తలు తప్పితే అవన్నీ అసత్యాలు, ఎటువంటి కంప్లెయింట్స్ రాలేదని చెప్పి అందరు కలెక్టర్స్ కూడా మాకు రిపోర్టులు పంపించడం జరిగింది. ఈ రిపోర్టులు మా దగ్గర వున్నాయి. ఇంతకంటే ఏమి రుజువు కావాలి.
ఉ.9.50

మిస్టర్ స్పీకర్: మీరు మీ నిరసన తెలిపారు. That is over now. That is enough. You have to understand. Kindly understand. క్వశ్చన్ అవర్‌లో సింగిల్ సప్లిమెంటరీస్ అనే మాట చెప్పాను. నాలుగు సప్లిమెంటరీస్ అడిగారు. At 10.00 a.m., the question hour will be closed. Chada Venkat Reddy Garu, please register your protest.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, ఈ డి.ఎస్.సికి సంబంధించి మంత్రి గారు సమాధానం చెప్పారు. డిప్యూటి డి.ఇ.ఒ అలాగే నలుగు టీచర్లు మాత్రమే బాధ్యులని చెప్పారు. ఎనభై మంది విద్యార్థుల వద్ద నుండి ఒకొక్కరి దగ్గర మూడు లక్షల రూపాయలు కలెక్ట్ చేశారు. కేవలం 46 ఆన్సర్ షీట్స్ మాత్రమే దిద్దారు. మిగిలిన ఆన్సర్ షీట్స్ దిద్దలేదు. దీనిపై పూర్తి సమాచారం రాబట్టవలసిన అవసరం ఉంది. వేలాది మంది జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు.

మిస్టర్ స్పీకర్: ఇది క్వశ్చన్ అవర్. క్వశ్చన్ అవర్‌లో సాంప్రదాయాలు, పద్ధతులు మీకు తెలుసు. ఇష్యూ పెద్దదని మీరు భావిస్తే వేరే సమయంలో వివరంగా చర్చించండి. ప్రశ్నోత్తరాల సమయంలో దీనిని ఒక చర్చ రూపంగా తీసుకురావాలనుకుంటే మిగతా క్వశ్చన్స్ నష్టపోతారు. ఉదయం 9.30 తరువాత సింగిల్ సప్లిమెంటరీస్ అనే సాంప్రదాయం పెట్టుకున్నాము. మిగతా ప్రశ్నలకు కూడా అవకాశం వస్తుందని మనం దీనిని పెట్టుకున్నాము. ఉదయం 10.00 గంటలకు ఇది క్లోస్ అవుతుంది. ఇవన్నీ మీటింగ్‌లో మనం అనుకున్నాము. In spite of that, if you want to continue, I will leave it to your wisdom. Kindly continue and register your protest. At 10.00 a.m., the question hour will be closed today.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, ఎనభై మంది విద్యార్థుల దగ్గర డబ్బులు తీసుకున్నారు. ఆధారాలు కూడా ఉన్నాయి. కేవలం 46 మంది ఆన్సర్ షీట్స్ మాత్రమే దిద్దారు. మిగతా వారివి దిద్దలేదు. ఈ సమస్య వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించి సమగ్రమైన పరిశీలన చేయించాలని, సి.బి.ఒ ఎంక్వయిరీ జరిపించాలని మేము కోరుతున్నాను. మంత్రి గారి సమాధానం సరిగ్గా లేదు కాబట్టి మా సి.పి.యం పార్టీ సభ్యులు నిరసన తెలుపుతున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ప్రశ్నకు, మంత్రి గారి సమాధానానికి పొంతన లేదు. కడప జిల్లాకు సంబంధించి ఈ డి.ఎస్.సికి సంబంధించి అవకతవకలు జరిగాయి. ఈ విషయం పై అన్ని పత్రికలలో వచ్చింది. ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా కూడా వచ్చింది. కడప జిల్లా ముఖ్యమంత్రి గారి జిల్లా. ఆ రకంగా అక్కడ జరిగిందంటే రాష్ట్ర వ్యాప్తంగా పరిస్థితి ఏమిటి? అధికారులు ఏ రకంగా చేశారు? పెద్ద తలకాయలు ఎవరున్నారు? ఇది ముఖ్యమంత్రి గారికి ప్రశ్నార్థకం. కాబట్టి దీనికి సంబంధించి జుడీషియల్ ఎంక్వయిరీ వేయించండి. డి.ఇ.ఒ కోట్లాది రూపాయలు వసూలు చేయగలిగారు. ప్రభుత్వం అటువైపు చూడాలని

కోరుతున్నాను. నిరుద్యోగులకు అన్యాయం జరిగింది. మెరిట్ ఈజ్ కిల్డ్. వాస్తవ విషయాలు దాచిపెడుతున్నారు. ఇది తీవ్రమైన సమస్యగా మా పార్టీ భావిస్తుంది. ఈ డి.ఎస్.సికి సంబంధించి సమగ్ర విచారణ జరిపించాలని కోరుతున్నాను. అనంతపురం, కడప, నల్గొండ జిల్లాలలో కూడా జరిగింది. మంత్రి గారి సమాధానం సంతృప్తికరంగా లేనందున, మేము ఎంత చెబుతున్నా ప్రభుత్వం వినడం లేదు కాబట్టి సి.పి.ఐ (యం) పార్టీ సభ నుండి వాకవుట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా సి.పి.ఐ (యం) పార్టీ సభ్యులు నుండి వాకవుట్ చేశారు)

డా.జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్): అధ్యక్షా, ఇది ఉపాధ్యాయుల ఎంపికకు సంబంధించిన అంశం. ఒక జిల్లాలో అవకతవకలు జరిగినట్లు చాలా స్పష్టంగా నిర్ధారణ జరిగినా సమగ్రమైన విచారణ జరగలేదని భావిస్తున్నాము. మెరిట్ ప్రకారం సెలక్షన్స్ జరగాలి. మెరిట్ కలిగిన వారు ఉపాధ్యాయ ఉద్యోగాలలో జాయిన్ అవ్వవలసిన అవసరం ఉంది. డబ్బులను, పైరవీలను ఆధారం చేసుకొని ఈ ఎంపికను కలుషితం చేశారు. వాళ్లను వెనకేసుకు రావడానికి సమగ్రమైన విచారణ జరిపేందుకు ప్రభుత్వం ఎందుకో ముందుకు రావడం లేదు. ఎక్కడెక్కడైతే ఈ గందరగోళాలు, ఆరోపణలు జరిగాయో ప్రత్యేకంగా ముఖ్యమంత్రి గారి జిల్లా ఉంది కాబట్టి ప్రభుత్వం సమగ్రమైన విచారణ జరిపి, సి.బి. సి.ఐ.డి ద్వారా ఎంక్వయిరీ చేయించాలని కోరుతున్నాము. మెరిట్ కలిగిన వారికి న్యాయం చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావడం లేదు కాబట్టి మా పార్టీ వాకవుట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యులు సభ నుండి వాకవుట్ చేశారు)

శ్రీ జి. కిషన్‌రెడ్డి (హిమాయత్‌నగర్): అధ్యక్షా, ఉపాధ్యాయులకు సంబంధించి సెలక్షన్స్ విషయంలో పొరపాటు, అవినీతి జరిగిందనే విషయం వాస్తవం. ఇందులో రాజకీయ నాయకులు, పాలక పార్టీకి సంబంధించిన పెద్ద వాళ్ల చేతులు ఉన్నాయని వివరాలు వచ్చాయి. ఆ అధికారులను సస్పెండ్ చేసి ముగించాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఖచ్చితంగా దాని పై న్యాయ విచారణకు ఆదేశించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దీని పై ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించాలని కోరుతూ మంత్రి గారు చెప్పిన సమాధానం డొంకతిరుగుడుగా ఉంది కాబట్టి మా పార్టీ వాకవుట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా బి.జె.పికి చెందిన శాసనసభ్యులు సభ నుండి వాకవుట్ చేశారు)

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి): అధ్యక్షా, డి.ఎస్.సి మీద చర్చ జరిగంది. పోలీస్ ఎంక్వయిరీ చేయించి, దోషులను శిక్షించేందుకు చర్య తీసుకున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. దీనిని కేవలం రాజకీయం చేస్తున్నారు. ప్రభుత్వం పొరపాట్లు చేస్తుందని అపోజిషన్ పార్టీ వాళ్లు అంటున్నారు. ప్రభుత్వ పరంగా అధికారుల పై చర్య తీసుకున్నారు. కాబట్టి న్యాయవిచారణ అవసరం లేదు ఆపోజిషన్ పార్టీ వారు చేసిన వ్యాఖ్యలకు నేను ప్రొటెస్ట్ చేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్): అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్న ఉద్యోగ సమస్య తమకు తెలియనిది కాదు. అనేక మంది నిరుద్యోగులు ఉద్యోగాలు లేకుండా బాధపడుతున్నారు. ఒక డి.ఎస్.సి అడ్వర్టైజ్ చేస్తే లక్షలాది మంది నిరుద్యోగులు అప్లై చేస్తున్నారు. నిరుద్యోగులకు సంబంధించిన అతి కీలకమైన సమస్య ఇది. ప్రతి సంవత్సరం డి.ఎస్.సి పెడతామని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత చెప్పారు. కాని పెట్టలేదు. జరిగిన డి.ఎస్.సి

పరిస్థితి ఈ విధంగా ఉంది. మేమేదో రాజకీయం చెయ్యాలని మాట్లాడడం లేదు. దీనికి సంబంధించి ఒక పుస్తకం తయారయ్యింది. ఈ విధంగా పుస్తక రూపంలో మా దగ్గర సమాచారం ఉంది. ఈ విధంగా అతి పెద్ద కుంభకోణంగా బయటకి వచ్చింది. డబ్బు కూడా రికవరీ అయ్యింది. సెకెండ్ ఫేజ్‌కి మాత్రమే రికవరీ అయ్యింది. దీని వెనకాల రాజకీయ నాయకులు, ఐ.ఎ.ఎస్ అధికారి, జిల్లాకు సంబంధించిన రాజకీయ నాయకులు అందరూ మూడు లక్షల రూపాయల చొప్పున కలెక్ట్ చేసి పంచుకున్నారని ఆరోపణలు వచ్చిన తరువాత ఒక చిన్న అధికారిని మాత్రమే సస్పెండ్ చేసి చేతులు దులుపుకోవాలని చూస్తున్నారు. మా పార్టీ పరంగా మేము డిమాండ్ చేసాము. జుడీషియల్ ఎంక్వయిరీ వేయించమని చెప్పాము. బాధ్యులపై క్రిమినల్ చర్య తీసుకోవాలి. లక్షలాది మంది నిరుద్యోగులకు అన్యాయం జరిగింది. ముఖ్యమంత్రి గారి స్వంత జిల్లా కాబట్టి ఎంక్వయిరీ సరిగ్గా చేయలేనట్లయితే ఈ ప్రభుత్వం మీద నిరుద్యోగులకు నమ్మకం ఏర్పడదని ఆలోగచ చెయ్యాలి. వెంటనే జుడీషియల్ ఎంక్వయిరీ వేయించాలని వెంటనే కోరుతున్నాను. నా దగ్గర వివరాలు ఉన్నాయి. చదవమంటే చదువుతాను. ఆరుగురు ఎం.ఎల్.ఏలు ఉన్నారు. రిపోర్ట్స్ నా దగ్గర ఉన్నాయి. దీనిపై జుడీషియల్ ఎంక్వయిరీ వేసి దోషులను కఠినంగా శిక్షించాలి. అదే విధంగా మళ్లీ ఎగ్జామినేషన్ కండక్ట్ చెయ్యాలని మేము డిమాండ్ చేస్తున్నాము. ప్రభుత్వం ఎంక్వయిరీకి ఒప్పుకోడానికి సిద్ధంగా లేదు కాబట్టి మేము ప్రొటెస్ట్ చేస్తూ వాకవుట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ నుండి వాకవుట్ చేసింది)

ఉ.10-00

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి: అధ్యక్షా, ఏ సభ్యులు మాట్లాడినా పత్రికల్లో వచ్చిన సమాచారాన్ని బేస్ చేసుకొనే మాట్లాడారు. అంత నిజాయితీపరులైతే వారే విచారణ నిర్వహించి ఎందుకు అసలైన దోషులను పట్టుకోలేకపోయారనేది నేను వారినే ప్రశ్నిస్తున్నాను. అన్ని విషయాలను దృష్టిలో పెట్టుకొని, వచ్చిన ఆరోపణలకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి జిల్లాలో కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ వేసి విచారణ జరిపించడం జరిగిందని చెప్పాను. అలాగే కడప జిల్లాలో మొదట కంప్లైంట్ వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు వెంటనే స్పందించి వారే విచారణకు ఆదేశించారు. దాని మీద కమిటీ వేసి రిపోర్టు తెప్పించడం జరిగిందని, దోషులను గుర్తించామని, వారి మీద చర్య తీసుకొన్నామని చెప్పాను. వారి మీద క్రిమినల్ కేసు పెట్టడం, జ్యుడిషియల్ కస్టడీ పంపడం జరిగిందని చెప్పాను. అంతేగాకుండా మేం తీసుకొన్న చర్యలు కూడా తెలియజేస్తున్నాను. ఎస్‌జీటీ తెలుగు పరీక్షలో అధిక శాతం మార్కులు పొందిన అభ్యర్థుల ఓఎంఆర్ షీట్లను ఫోరెన్సిక్ పరీక్షకు కూడా పంపడం జరిగింది. సభ్యులందరూ చాలా బాధపడిపోతున్నారు. అభ్యర్థుల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని ఓఎంఆర్ పేపర్ల స్కాన్ డేటాను అభ్యర్థులకు అందజేసే ఏర్పాటు చేయడం జరిగింది. మొత్తం 1150 మంది అభ్యర్థులు నిర్ణీత ఫీజు చెల్లించి తమ ఓఎంఆర్ సమాధాన పత్రాల స్కాన్ డేటాను పొందారు. దానిమీద 16 మంది అభ్యర్థులు తమ అభ్యంతరాలు ఇవ్వడం జరిగింది. దీనిని పరిశీలించడానికి ముగ్గురు అధికారులతో ఒక కమిటీని నియమించడం జరిగింది. వీరికి ముప్పై రోజులలో తగిన సమాధానం ఇచ్చే దానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందని మీద్వారా సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, యాక్చువల్‌గా తమరు పది గంటలకు కొశ్చన్ అవర్ క్లోజ్ చేస్తామన్నారు. నేను కొశ్చన్ అవర్ మీద మాట్లాడడం గాదు. జనరల్‌గా ఈ సభలో కొన్ని ప్రతిపక్షాలు ప్రధానంగా పనిగట్టుకొని ఏదైనా ఒక సంఘటన జరగగానే అది ముఖ్యమంత్రిగారికి అంటగట్టడానికి ప్రయత్నిస్తున్నారు. నాకు

తెలిసినంతవరకు ఆయనగానీ, మీరుగానీ, నేను గానీ ఫలానా జిల్లాలో పుట్టాలని కోరుకొని పర్మిషన్ తీసుకొని పుట్టినవారము కాదు. ఒక్కొక్కరు ఒక్కో జిల్లాలో పుడతారు. కడపలో ఆయన పుట్టాడు. కడపలో ఏదైనా దుర్మార్గం జరిగితే, ఉపేక్షిస్తే ముఖ్యమంత్రిగారిని ఆక్షేపించడం మీకు గానీ, మాకు గానీ అందరికీ సబబు. ఒక హత్య జరిగింది. నేను పేరు చెప్పను. ఒకానొక శాసనసభ్యునికి సంబంధించిన బంధువుల ఇంట్లోనే హత్య జరిగింది. అలా ఆరోపణలు ఎన్నో వచ్చాయి. ఆ ఆరోపణలన్నీ చదివి ఇక్కడ వినిపించమంటారా? ఈ పద్ధతి బాగాలేదు. అందరికీ బంధువులుంటారు, ప్రత్యర్థులుంటారు, అయినవారుంటారు, కానివారుంటారు. కానీ, డైరక్ట్‌గా కొశ్చన్ ఉద్దేశం సభా సమయంలో సమాధానాలు రాబట్టడానికి, సమాధానం కనుక సంతృప్తికరంగా లేకపోతే మరలా ఇంకొక కోర్స్ ఆఫ్ యాక్షన్ తీసుకోవాలనేది వారికి స్వేచ్ఛ ఉంటుంది. అలా కాకుండా అసలు కొశ్చన్ వేసే తీరు గానీ, కొశ్చన్ పైన ఉపప్రశ్నలు వేసే తీరు గానీ ఈ విధమైన పద్ధతి గానీ వారికి గౌరవం కాదు, మాకూ గౌరవం కాదు. ఏ ఇన్సిడెంట్ జరిగినా అక్కడినుంచి ఒక ఎమ్మెల్యేగానీ, ఎంపీగానీ, మంత్రిగానీ, ప్రతిపక్ష నాయకుడుగానీ ఉండి తీరతారు. తిరుపతిలో పవిత్రమైన దేవాలయాల దగ్గర జేబుదొంగలు దొరికారు. ఫలానావారి జిల్లా కాబట్టి , జేబు దొంగలతో వారికి సంబంధం ఉందని అంటామా. లేదు ఒక హత్య జరిగితే వారికి సంబంధం ఉందంటామా? కొశ్చన్ అవర్‌గురించి తమరు నిన్న చెబితే సంతోషపడ్డాను. ఒకరకమైన ఆలోచన మారింది, సభను సజావుగా జరుపుకుంటామనే ధోరణికి వచ్చారు. మీ ఎదుట కూడా ఎక్స్‌ప్రెస్ చేశాను. ఈ విషయాన్ని పత్రికల్లో కూడా చూశాను. ఎందుకంటే మీరు పద్ధతి మార్చుకుని సభను సవ్యంగా నడిపిద్దామని అనుకున్నారని అంటే మీకు ఎవరు చెప్పారు, మేం చెప్పామా అని అంటారని, అయ్యా, పత్రికల్లో వచ్చింది, దానిని చూసి సంతోషపడ్డాను అన్నాను. కానీ, అధ్యక్షా, మొట్టమొదటిరోజే ఇలా జరగడం చాలా బాధాకరం . తమరు ఎన్నిసార్లు కంట్రోల్ చేసే దానికి ప్రయత్నించినా, ఆది నుంచి తుదివరకు కూడా ఒకటిన్నర గంట సమయాన్ని వారి ప్రవర్తన మూలంగా సభ వృధా చేసుకుంది. నేను ప్రభుత్వ పక్షాన చెప్పేదేమంటే ఇలాంటి కేసులలోనే కాదు, ఏ ఆరోపణ వచ్చినా, దానిలో ప్రైమాఫసీగా కేసు ఉందంటే లోతుగా పరిశీలన చేసి, తగినటువంటివారిని శిక్షించేందుకు ఈ ప్రభుత్వం ఎప్పుడూ వెనకాడదు. డిఎస్పీలో దోషులెవరైనా ఉంటే ఇంతకు మునుపు వెంకటరెడ్డిగారు కూడా చెప్పారు మరికొందరున్నారని, వారిమీద తప్పకుండా చర్య తీసుకుంటాం. అంతేగానీ, వారిని వెనకేసుకరావలసిన దుస్థితి గానీ, ఆరకమైన పద్ధతిగానీ మాకు లేదని సభకు తెలియజేసుకుంటున్నాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు (అనుబంధము -1)

MR.SPEAKER: Except 8th question, rest of the questions are deemed to have been answered. Now tea break for ten minutes.

(Then the House adjourned at 10-07 a.m.)

(టీ విరామనంతరం, సభ తిరిగి ఉదయం 10 గం.16 ని.లకు ప్రారంభమయింది. అధ్యక్ష స్థానంలో గౌరవ సభాపతి ఉన్నారు )

డా.ఎన్. జనార్ధన రెడ్డి : సార్ క్వశ్చన్స్ అన్నింటిని deemed to have been answered అంటే ఎట్లా? పోస్ట్‌పోన్ అయినా చేయకపోతే ఎట్లా?

MR. SPEAKER : I will take up.

## ప్రకటన
## ప్యానల్ అధ్యక్షుల గురించి

MR. SPEAKER : I am to announce the House that I am nominating the following Members on the Panel of Chairmen for the IX Session of the XII Assembly.

1. Sri U. Purushotham Reddy
2. Sri B.Vedavyas
3. Smt G.Kuthuhalamma
4. Sri Nadendla Manohar
5. Sri D.Narendra Kumar
6. Sri A. Govinda Naik

I have one more announcement. I am to acquaint the House that on 12th February 2007, His Excellency, the Governor was pleased to address the Members of this House and a true copy of the address has been laid on the Table of the House.

I have one more announcement. I am to announce the House that the amendments to the motion of thanks to the Governor's address will be received by the Secretary to the State Legislature up to 12 noon of 14th February, 2007.

Now Zero Hour

డా.ఎన్. జనార్ధన రెడ్డి : సార్, క్వశ్చన్స్ పోస్ట్‌పోన్ చేయండి.

MR. SPEAKER : It is all over Janardhan Reddy garu.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి : మా పార్టీకి చెందిన ముఖ్యమైన ప్రశ్నలు ఉన్నాయి. హౌసింగ్ మీద మా క్వశ్చన్ ఉంది. దానిని రేపైనా తీసుకోండి.

MR. SPEAKER : Yesterday I have made it very clear.

డా.ఎన్. జనార్ధన రెడ్డి : మళ్లీ మేము ఎట్లా రావాలో చెప్పండి.

MR. SPEAKER : You come and meet me, I will advise you.

## జీరో అవర్

శ్రీమతి పి. అరుణ (గజపతినగరం) : అధ్యక్షా, నా నియోజకవర్గంలో మైనర్ ఇరిగేషన్ కింద 1999 సం.లో నాలుగు కోట్ల రూ.లతో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారు గుర్లా ప్రాజక్టు పనులకు శ్రీకారం చుట్టారు. రెండు కోట్ల రూ.లతో కాలువ ఒక దానిని త్రవ్వారు. కాని దీనికి సంబంధించి ఇప్పటి వరకు భూ సేకరణ జరగలేదు. ఈ ప్రాజక్టును ఈ ప్రభుత్వం ఇప్పటి వరకు కంప్లీట్ చేయలేకపోయింది. ఈ ప్రాజక్టు కంప్లీట్ అయితే కనుక గిరిజన ప్రాంతంలో 1500 ఎకరాలు అదనంగా సాగులోకి వస్తుంది. ఈ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని మాటలు మాత్రం చెపుతున్నది. కాని వాస్తవ రూపం దాల్చటం లేదు.

మీ ద్వారా ఇంకొక విషయాన్ని సభ దృష్టికి తీసుకుని వస్తున్నాను. మీడియం ఇరిగేషన్ కింద 2003వ సం.లో 1.08 కోటి రూ.ల అంచనాలతో ఆంధ్ర హై లెవల్ ఛానల్ ప్రాజక్టును అప్పటి ప్రభుత్వం శాంక్షన్ చేసింది. దానిని కూడా ఈ ప్రభుత్వం ఇప్పటి వరకు పూర్తి చేయలేదు. దాని వల్ల అక్కడి రైతులు సాగునీరు అందక చాలా ఇబ్బందులు పడుతున్నారు. మీ ద్వారా సభ దృష్టికి, మంత్రి దృష్టికి తీసుకుని వస్తున్నాను-- ఈ ప్రాజక్టు సత్వర నిర్మాణం కొరకు రిప్రజెంటేషన్లు కూడా ఇవ్వడం జరిగింది.
ఉ.10.20

జీరో అవర్‌లో జవాబులు జీరోనే. రిప్రజెంటేషన్స్ ఇచ్చినా దానికి ఇప్పటికీ జవాబులు ఇవ్వడం లేదు. అటువంటివి చాలా ఎక్కువగా ఉన్నాయి. జీరో అవర్‌లో ఇచ్చిన తమ రూలింగ్‌ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. అది చాలా దురదృష్టకరం. ఎందుకంటే, వారం రోజులు అన్నారు. 15 రోజులయినా జవాబు రావడం లేదు. దానికి నిరసన తెలియచేస్తున్నాను.

శ్రీ ఎస్. విజయరామరాజు: గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాలు నోట్ చేసుకున్నాను. తగు సమధానాలు తెలియచేయడం జరుగుతుంది.

శ్రీమతి పి. అరుణ: నేను రెండు ప్రాజెక్టుల గురించి చెప్పాను.

మిస్టర్ స్పీకర్: వారు నోట్ చేసుకున్నారు.

శ్రీ టి. హరీష్‌రావు (సిద్దిపేట) : రాష్ట్రంలో మూడు ప్రాంతాల్లో మూడు యూనివర్సిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాయలసీమలో వేమన యూనివర్సిటికి రు.100 కోట్లు కేటాయించి పనులు పూర్తి చేయడం జరిగింది. రాజమండ్రిలో నన్నయ్య యూనివర్సిటికి రు.25 కోట్లు కేటాయించారు. పనులు జరుగుతున్నాయి. తెలంగాణా యూనివర్సిటీకే వివక్ష చూపుతున్నారు. తెలంగాణాకే పెద్ద పీట వేస్తున్నామని

అంటున్నారు. నిధులు ఎక్కువగా ఇస్తున్నామని అంటారు. నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణా యూనివర్సిటీకి రు.1.50 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇప్పటి వరకూ స్థలం నిర్ణయించలేదు. అక్కడున్న యూనివర్సిటి అద్దె భవనంలో పి.జి. సెంటర్ నడుస్తోంది. కనీస సౌకర్యాలు లేవు. ప్రొఫెసర్ల రిక్రూట్‌మెంట్ లేదు. ల్యాబ్స్ లేవు. విద్యార్థులు చెట్ల క్రింద చదువుకుంటున్నారు. మూడు యూనివర్సిటీలను నిర్మించేటప్పుడు తెలంగాణా యూనివర్సిటీకి ఇంత తక్కువ కేటాయిస్తే తెలంగాణాకి పెద్ద పీట ఎలా అవుతుంది? తెలంగాణా ప్రాంతం పట్ల ఈ యూనివర్సిటీకి కేటాయించింది నిర్లక్ష్యమే అవుతుంది. ఈ పనులు పూర్తి చేయడానికిగాను పూర్తి స్థాయిలో రు.100 కోట్లు కేటాయించి ఈ విద్యా సంవత్సరంలో పూర్తి చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు: ప్రభుత్వం తెలంగాణా ప్రాంతానికి అన్యాయం చేయడం లేదు. తప్పకుండా వారు చెప్పిన దానికి సమాధానం నోట్ ద్వారా పంపిస్తాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): జనవరి 29వ తేదీన భద్రాచలంలో గిరిజనులపై కాల్పులు జరిపారు. శాంతియుతంగా అక్కడున్న గిరిజనులు తమ బాధ చెప్పుకుంటున్నారు. పోలవరం ప్రాజెక్టు కట్టడానికి వీలు లేదని సుప్రీం కోర్ట్ సాధికారిక కమిటి తీర్పు ఇచ్చింది. దానికి భిన్నంగా ప్రభుత్వం గ్రామాలలోకి వచ్చి భూమి సర్వే, ఇతర సర్వే పేరుతో బలవంతంగా దర ఖాస్తులు, అగ్రిమెంట్లు వ్రాయిస్తున్నారు. ఇది నిలుపుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియచేయాలని సబ్ కలెక్టర్‌కు ఇవ్వాలని శాంతియుతంగా అక్కడున్న ప్రజలందరూ, గిరిజనులు వస్తే, పోలీసులు అమానుషంగా కాల్పులు జరిపారు. ముగ్గురు గిరిజనులకు కాళ్లూ, చేతులూ విరిగాయి. కుంటా నర్సయ్య కాలు నుజ్జు నుజ్జయింది. మచ్చా పుల్లయ్య వేలు తెగింది. మరకం నారాయణకు బులెట్ దుసుకుపోయింది. వందల మందిని భారీ హింసలు పెట్టారు. పోలీసులు అమానుషంగా, అక్రమంగా కాల్పులు జరిపారు. ఈ విధంగా కాల్పులు జరిపిన వారిని సస్పెండ్ చేయాలి. ప్రజలపై కేసులు పెట్టి నిర్భంధం చేయడానికిగాను అధికారులు ప్రయత్నిస్తున్నారు. అక్రమ కేసులు ఎత్తివేయాలి. శాంతియుతంగా ప్రజలందరూ చేస్తూ ఉంటే ప్రభుత్వం చాలా బీభత్సానికి పూనుకుంది. నా మీద కూడా చేశారు. నేను దెబ్బలు తగిలిన నా తోటి గిరిజనులను ఆసుపత్రికి వెళ్లి చూడాలని వెళుతూ ఉంటే నన్ను అమానుషంగా నడిరోడ్డుమీద లాక్కువెళ్లారు. నాకు దెబ్బ తగిలింది. ( దెబ్బ తగిలిన మోచేయి చూపించారు ) ఎం.పి.,ని, ప్రజా ప్రతినిధి అయిన నన్ను అరెస్ట్ చేశారు. బీభత్సకాండ సృష్టించారు. దానికిప్రభుత్వమే బాధ్యత వహించాలి. అక్రమ కేసులు ఎత్తివేయాలి. గాయపడిన, తూటాల గాయాలకు బలైన గిరిజనులకు రు.2 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి. సంఘటనకు బాధ్యులైన అడిషనల్ ఎస్.పి., రమేష్‌బాబుగారిని సస్పెండ్ చేయాలి. కాల్పులకు బాధ్యులైన వారిని తక్షణమే సస్పెండ్ చేయాలి. ఆంధ్ర దేశంలో ఏజెన్సీలో 60 సంవత్సరాల్లో ఎప్పుడూ కపటమనేది లేదు. వీరంతా శాంతియుతంగా చెప్పుకోవాలని వెళితే ఇలా చేశారు. చాలా దుర్మార్గమైన రోజు ఆ రోజు. అటువంటి సంఘటనలో పాల్గొన్న అధికారులను సస్పెండ్ చేయాలి. వారిపై న్యాయ విచారణ జరిపించాలి. కాల్పులకు గురైన వారిపైన పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి. మా డివిషన్ కార్యకర్తలను, కనపడిన వారిని అరెస్ట్ చేశారు. దీనిపై న్యాయం జరిపించాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తప్పకుండా సంబంధించిన శాఖవారికి తెలియచేయడం జరుగుతుంది. తగు చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పల్లా వెంకటరెడ్డి (మునుగోడు): అధ్యక్షా, ఉత్తర్వు నెం: 12 ను రద్దు చేసి ఉత్తర్వు నెం:314ను అమలుచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. జీవిత ఖైదీలుగా అనుభవిస్తున్నవారు ఈనాడు జైళ్లలో మగ్గుతున్నారు. గతంలో అనేక సందర్భాలలో సత్ప్రవర్తన కలిగిన వారినందరిని విడుదల చేసిన చరిత్ర మన రాష్ట్రానికి ఉంది. మొన్న డిసెంబర్‌లో ఉత్తర్వు నెం:314ను విడుదల చేశారు. 7 సంవత్సరాల పైన జైలులో మగ్గుతున్న సత్ప్రవర్తన కలిగిన వారిని

విడుదల చేస్తామని చెబుతూ విడుదల చేశారు. దానికోసం భారత కమ్యూనిస్ట్ పార్టీ, ఇతర రాజకీయ పార్టీలు 5 సంవత్సరాలు శిక్ష పూర్తి చేసిన వారిని విడుదల చేయాలని అడగడం జరిగింది. కానీ ప్రభుత్వం 7 సంవత్సరాలు పూర్తి చేసిన వారిని విడుదల చేయడానికి అంగీకరించారు. ఉత్తర్వు నెం:314ను విడుదల చేశారు. కానీ ఎన్నో రాజకీయ పార్టీలు విమర్శలు చేస్తున్నాయనే కారణంతో 314 ఉత్తర్వును సస్పెండ్ చేశారు. జనవరి 26వ తేదీ కోసం ఎదురు చూస్తున్న సమయంలో ఈ ఉత్తర్వు విడుదల చేశారు. ఉత్తర్వు నెం .12 వల్ల ఖైదీలందరిని విడుదల చేసేది ఆపారు. అందుకుగాను అనేక వేలాది మంది జీవిత ఖైదీల కుటుంబ సభ్యులు వారి కోసం ఎదురుచూస్తున్న తరుణంలో ఈ ఉత్తర్వు వచ్చింది. హైదరాబాద్ నగరంలో వారి కుటుంబ సభ్యులు రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు. వారి కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని, మానవతా దృక్పథంతో 5 సంవత్సరాలు పూర్తి చేసిన వారినందరిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వం చెప్పేకారణం ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి కాబట్టి ఆ ఉత్తర్వును సస్పెండ్ చేస్తున్నామని చెప్పడం సబబు కాదు. అనేక విమర్శలు వస్తున్నాయి. వాటన్నింటిని ఆపడం లేదు. ఈ విషయం గమనించి ఉత్తర్వు నెం:314ను విడుదల చేసి అమలు చేసి వారి కుటుంబాలకు ఊరట కలిగించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖకు పంపించి తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరుగుతుంది.

جناب اکبرالدین اویسی ۔ وقف جائیدادوں کے تعلق سے میں پہلے بھی اس مسئلہ کو ایوان میں اٹھایا تھا۔ وقف جائیدادیں تباہ و برباد ہو رہی ہیں۔ اُن پر ناجائز قبضے ہو رہے ہیں ۔ میں حکومت سے خواہش کرتا ہوں کہ وقف بورڈ کی تشکیل جلد سے جلد عمل میں لائے۔ وقف بورڈ کی تشکیل کیلئے حکومت کوئی توجہہ نہیں دے رہی ہے۔ یہ کہا جاتا ہے کہ وقف بورڈ کی تشکیل کا مسئلہ ہائی کورٹ میں زیر التواء ہے اس لئے تشکیل عمل میں نہیں لائی جارہی ہے۔ اگر حکومت چاہی تو ضرور وقف بورڈ کو تشکیل دے سکتی ہے۔ اس ایوان کی اقلیتی بہبود کمیٹی نے حالیہ عرصہ میں وقف کی جائیدادیں دیکھنے کیلئے رنگا ریڈی کا دورہ کئے تھے۔ اس کمیٹی میں ضلع کلکٹر رنگا ریڈی اور ضلع کلکٹر حیدرآباد کو بھی بلائے تھے۔ ضلع رنگا ریڈی میں وقف کی زمینات تقریباً 11 ہزار ایکڑ ہیں۔ میٹنگ میں یہ ثابت کردیا گیا تھا کہ یہ جائیدادیں وقف کی ہیں وقف کے پاس اس کا ریکارڈ نہیں تھا۔ ریونیو میں اس کا ریکاڈ تھا جو ہماری جانب سے پیش کیا گیا۔ کلکٹر ضلع رنگا ریڈی نے یہ زمینات وقف بورڈ کو واپس کرنے کیلئے راضی ہوگئے تھے۔

---

In and around Hyderabad disrtrict and in Ranga Reddy District in particular Darga Hussain Shahvali, total 1630 acres of land is Wakf land. Part of it has been given to IMG, part of it has been encroached by ISB, part of it by Micro Soft and part of it by Wipro. All Multinational Compaies are enjoying that land.

اسی طریقہ سے وشاکھا پٹنم میں وقف کی زمین کو بھی فروخت کردیا گیا۔ ضلع نظام آباد میں بڑا پہاڑ کی زمین کو فروخت کردیا گیا۔ میں حکومت سے یہ مطالبہ کرتا ہوں کہ فوری وقف بورڈ کی تشکیل عمل میں لائی جائے۔ دوسری بات یہ ہے کہ وزیر اقلیتی بہبود اور وزیر ریونیو کلکٹر ضلع رنگاریڈی کے ساتھ میٹنگ طلب کریں۔ وقف زمینات کی جو نشاندہی کی گئی ہے فوری اُن زمینات کو وقف بورڈ کے حوالہ کی جائے۔

جناب محمد فرید الدین۔ معزز رکن اسمبلی نے جو تجاویز ایوان میں پیش کئے ہیں اُس پر کاروائی کی جائے گی۔

---

ఉ.10.30

శ్రీ జి. కిషన్ రెడ్డి:- అధ్యక్షా, నిత్యావసర వస్తువుల పంపిణీ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అవుతోంది. కిరోసిన్ సప్లయ్ తెలుగు దేశం పార్టీ ప్రభుత్వ హయాములో 23 లీటర్ల నుంచి 18 లీటర్లు చేశారు. ఈ రోజు 18 నుంచి 15 లీటర్లు, 15 నుంచి 10 లీటర్లు చేశారు. దీపం పథకం ఉన్న వారికి రెండు లీటర్లు, ఒక సిలిండరు ఉన్న వారికి ఒక లీటరు ఇస్తున్నారు. రెండు సిలిండర్లు ఉన్నవారికి అసలు ఇవ్వడం లేదు. తెల్ల కార్డులు ఉన్న వారికి పింక్ కార్డులు ఇస్తున్నారు. గ్యాస్ బుక్ చేసుకున్న నెల రోజులకు కూడా గ్యాస్ రావడం లేదు. ఈ సిలిండర్ల విషయంలో ఆడపడచులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. అదే విధంగా పింక్ కార్డులు ఇచ్చారు. ఇది ప్రపంచంలో ఇంతకంటే పెద్ద వింత ఇంకొకటి లేదు. పింక్ కార్డులకు ఏ రకమైన రేషన్ సప్లయ్ చేయడం లేదు. ఈ రేషన్ కార్డులు ఎందుకు ఇచ్చారో ఇంతవరకు అర్థం కావడం లేదు. కిరోసిన్ కోత విషయంలో కానీ వంట గాస్ సప్లయ్ చేసే విషయంలో కానీ పెరిగిపోతున్నటువంటి అధిక ధరల మోత విషయంలో కానీ పనికి రాని పింక్ కార్డులతో ప్రజలకు పెడుతున్న వాతల విషయంలో కాని ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవలసిందిగా నేను మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్:- గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. సంబంధించిన శాఖకు తెలియజేస్తాను.

శ్రీ ఎన్. ఉత్తమకుమార్ రెడ్డి (కోదాడ) :- అధ్యక్షా, పోయిన నెల 25 న నాగార్జునసాగర్ ఎడమ కాలువకు మేజర్ బ్రీచ్ ఏర్పడింది. 2 లక్షల 70 వేల ఎకరాలకు సాగర్ ఆయకట్ క్రింద నీరు నిలిపివేశారు. మంత్రి గారిని నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. ఇప్పుడు వాటర్ రిలీజ్ చేశారు కానీ సుమారు లక్ష ఎకరాలకు నీరు చేరడం లేదు. ప్రత్యేకంగా మట్టంపల్లి మండలంలో 20 నుంచి 30 వేల ఎకరాలలో పత్తి, మిరప ఎండిపోయే ప్రమాదం ఉంది. తప్పనిసరిగా వాటర్ మేనేజ్మెంట్‌లో అధికారులను ఒక ప్లాన్ ప్రకారం వాటర్ రిలేజ్ చేయమని చెప్పి రిక్వెస్ట్ చేస్తున్నాను. అదే విధంగా నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ మీద ఉన్న ప్రైవేట్ హైడ్రో పవర్ ప్రాజెక్టులకు ఇల్లీగల్‌గా వాటర్ డైవర్ట్ చేస్తున్నారు. ఈ విషయం ఎన్.ఎస్.పి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లాము. వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మంత్రి గారిని ఈ రెండు విషయాల మీద స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:- గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాలలో మొదటి అంశం కాలువ గట్టు బ్రీచ్ కావడం. దాని మీద రొటేషనల్ సిస్టంగా ఇంజనీరింగ్ అధికారులు కాపలా ఉండడం కోసం, నీటి సరఫరా అందించే విషయంలో ఇప్పటికే అధికారాలు జారీ చేశాము. రెవిన్యూ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. రెండు విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చారు. వాటిని పరిశీలించి తప్పక చర్యలు తీసుకుంటాము.

డా. జి. కుతూహలమ్మ (వేపంజరి):- అధ్యక్షా, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ మంత్రి గారికి సంబంధించిన విషయం. రాష్ట్రంలో ఎస్.సి., ఎస్.టి., బ్యాక్‌లాగ్ పోస్టులను ఫిలప్ చేస్తామని చెప్పడం అనేక పర్యాయాలు పేపర్లలో చదువుతున్నాము కానీ ఏ జిల్లాలో ఎన్ని ఖాళీలు ఉన్నాయి అన్నది లెక్కలు తేల్చడం కానీ, భర్తీ చేయడానికి చర్యలు కానీ తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. కనీసం ఏప్రిల్ 14 వ తేదీనాటికి డాక్టర్ అంబేద్కర్ గారి జయంతి నాటికి ఈ ఖాళీలు భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటారా అని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్:- అధ్యక్షా, గౌరవ సభ్యురాలు కుతూహలమ్మ గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ విషయం మీద ప్రత్యేకంగా సమీక్షించారు. మొత్తం రాష్ట్రంలో ఉన్న ఖాళీలను భర్తీ చేయమని చెప్పి క్లియర్‌గా ఆదేశాలు ఇచ్చారు. తప్పక ఖాళీలను భర్తీ చేయడం జరుగుతుంది.

MR.SPEAKER: All the papers are deemed to have been laid and placed on the Table of the House.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

1. A copy of the Audit Report of the Andhra Pradesh State Financial Corporation for the year 2004-2005, as required under Section 619(A)(2) of the Companies Act, 1956 and

2. A copy of the Notification issued in G.O.Ms.No.97, Social Welfare (CV.2) Department, dated 29.12.2006, as required under Section 20(1) of the Andhra Pradesh (Scheduled Castes, Scheduled Tribes and Backward Classes) Regulation of issue of Community Certificate Act, 1993.

## సభా సమక్షములో పెట్టిన పత్రములు

A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 12th February, 2007.

## గవర్నరుప్రసంగముపై ధన్యవాదములు తెలిపే తీర్మానముపై - చర్చ

MR.SPEAKER: Now motion on Address by the Governor. Sri N.Kiran Kumar Reddy will move the motion.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి:- గవర్నరు గారికి ఈ క్రింది విధంగా అభినందన పత్రమును సమర్పింప కోరుతున్నాను. 12.2.2007 వ తేదీన శాసన సభను ఉద్దేశించి గవర్నరు గారు దయతో చేసిన ప్రసంగానికి ఆంధ్రప్రదేశ్ శాసన సభ 9 వ సమావేశానికి హాజరైన సభ్యులు ప్రగాఢ కృతజ్ఞతాబద్ధులై ఉన్నారు.

MR.SPEAKER: Motion moved Before you begin, I have to recall your time also. It is now 10.35 a.m. Your party has two hours time. మీరు ప్రపోజ్ చేస్తున్నారు. శ్రీ దేవినేని రాజ శేఖర్ ఈ ప్రతిపాదనను బలపరుస్తారు. keeping that in view you continue. You have time till 12.35 p.m.

శ్రీ దేవినేని రాజశేఖర్: నేను ఈ ప్రతిపాదనను బలపరుస్తున్నాను.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి:- మా పార్టీకి రెండు గంటలు ఇచ్చారు. ఆ టైములో కంక్లూడ్ చేస్తాను.

గవర్నగారి అడ్రసు ముఖ్యంగా ప్రభుత్వ విధానాలు, ప్రభుత్వం ఏమి చేసింది, రెవ్యూ ఏమి చేయబోతున్నది అనే విధంగా ఏ విధంగా గవర్నరు గారి ప్రసంగం జరిగిందో ఖచ్చితంగా ప్రభుత్వం వచ్చిన మూడు సంవత్సరాలలో ఈ రాష్ట్రంలో ఏమి జరిగిందో ఈ ప్రభుత్వం రాకముందు పరిస్థితి ఏ విధంగా ఉన్నదో చెప్పవలసిన బాధ్యత నా పైన ఉంది. ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు మొట్టమొదటిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గత 15, 20 సంవత్సరాల నుంచీ తీవ్రమైన కరవు పరిస్థితులు ఏర్పడి రైతులు *చితికిపోయి ఉన్న పరిస్థితులలో ఎలక్షన్స్ రావడం జరిగింది. ప్రజలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చారు. ప్రభుత్వం వచ్చి* రెండున్నర సంవత్సరాలయింది. ఈ రెండున్నర సంవత్సరాలలో గాడి తప్పిన వ్యవసాయానికి, రైతులకు ఏమి జరిగింది, ఏమి చేశాము అని చెప్పవలసిన అవసరం ఉంది.

ముఖ్యంగా ప్రభుత్వం వస్తూనే ఒక క్యాబినెట్ సబ్‌కమిటీ కాన్‌స్టిట్యూట్ చేసి ఆ క్యాబినెట్ సబ్ కమిటీ ద్వారా ఉన్న ఇబ్బందులు ఏమిటి, రైతుల ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయి అని ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్‌పెట్టుకుని వారి దగ్గర రిపోర్టు తీసుకుని, దాని తరువాత జుడిషియల్ ఎంక్వయిరీ వేసి కమిషనర్ ఆఫ్ ఎంక్వయిరీ దగ్గర నుంచీ కూడా రిపోర్టు తీసుకుని వాటితోబాటు జయంతీఘోష్ , కమిషనర్ ఆఫ్ ఫార్మర్స్ వెల్ఫేర్ నుంచీ ఏమి చేస్తే రైతులకు మేలు అవుతుందీ అనే ఉద్దేశ్యంతో ఈ రికమెండేషన్స్ తీసుకోవడం జరిగింది. ఇది రైతుల, రైతు కూలీల ప్రభుత్వం. వారికి సహాయం చేసే ప్రభుత్వం అని చెప్పి దానిలో ఈ ప్రభుత్వం పూర్తిగా వారికి మేలు చేసే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. వాటిలో మొట్టమొదటిగా ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలకు ముందర ఉన్న తెలుగు దేశం పార్టీ హయాములో కూడా 1.50 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది. వారి పిల్లలకు సోషల్‌వెల్ఫేర్ హాస్టల్స్‌లో అడ్మిషన్ ఇచ్చి వారి కుటుంబాలకు పెన్షన్స్ ఇవ్వడం జరిగింది. ఐ.ఎ.వై క్రింద ఇళ్లు, ఎకనామిక్ సపోర్టు ఈ కుటుంబాలకు ఇచ్చి కాపాడాలని ముఖ్య ఉద్దేశ్యం పెట్టుకోవడం జరిగింది. వీటితోబాటు ఉచిత విద్యుత్ ఇవ్వడం కోసం దగ్గర దగ్గర రు.1200 కోట్లు ఏవైతే బకాయిలు ఉన్నాయో రైతులు కట్టలేని పరిస్థితిలో ఉన్నారని వాటిని మాఫీ చేయడం జరిగింది. వీటితో బాటు ఉన్న 20 లక్షల పంప్‌సెట్స్‌కు ఉచితంగా కరెంటు ఇవ్వడం జరిగింది. క్రాప్ ఇన్‌స్యూరెన్స్ సక్రమమైన పద్ధతిలో ఉండాలి, గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకోవాలని ఎక్స్‌పెరిమెంటల్‌గా 5 జిల్లాల్లో గ్రామాలలో కూడా ఇన్స్యూర్ చేయడం జరిగింది. అది మేలుగా ఉందని ఇతర జిల్లాలు కూడా చేయాలని ప్రభుత్వం స్పష్టంగా ఉంది. ఇవన్నీ కాకకుండా అగ్రికల్చర్ డిపార్టుమెంట్‌లో కూడా పెద్ద ఎత్తున బడ్జెట్ పెంచడం జరిగింది. ఎక్కడైతే ఎక్స్‌టె

న్షన్ ఆఫీసర్స్, అగ్రికల్చర్ ఆఫీసర్స్ ఉన్నారో వారిని రిక్రూట్ చేయడం జరిగింది. వారికి వెహికల్స్ ఇవ్వడం జరిగింది. చాలా ఇన్సెంటివ్స్, చాలా ఇనీషియేటివ్స్ అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో ప్రొడక్టివిటీ పెంచేదానికి ఇవ్వడం జరుగుతున్నది.

ఉ.10.40

వీటితో బాటు ఫుడ్ గ్రెయిన్ ప్రొడక్షన్ కూడా ఈ సంవత్సరం 169.5 లక్షలు, అంటే ఎప్పుడూ లేనంత ప్రొడక్షను పెరగడం జరిగింది. ప్రొడక్టివిటీ క్రాప్‌వైజ్ తీసుకుంటే, వీరు తీసుకున్న సీడ్ మార్పిడి గాని, పొలంబడి గాని ఇతర ఇన్సెంటివ్స్‌గాని అన్నీ పెరగడం జరిగింది. ఈ సంవత్సరం ఎక్స్‌పెక్టెడ్ ప్రొడక్షన్ 172.5 లక్షల మెట్రిక్ టన్నులున్నది. వీటితో బాటు ఫార్మ్ మెకనైజేషన్ పెద్ద ఎత్తున తీసుకోవడం జరిగింది. ముఖ్యమైన ఇబ్బంది ఏదంటే, రిపోర్టులో వచ్చిన ప్రకారం, రైతులకు క్రెడిట్ బ్యాంకుల నుంచి సక్రమంగా రావడం లేదని ముఖ్యమంత్రి గారి స్థాయిలో రెవ్యూ చేసి, పెద్ద ఎత్తున దగ్గర దగ్గర గత రెండు మూడు సంవత్సరాలలో రైతులకు ఇచ్చే క్రెడిట్‌ని రెండు మూడింతలు చేయడం జరిగింది.

ఇవన్నీ ఒక పక్క చేస్తూ వుంటే, టెనెన్సీ ఫార్మర్స్ విషయంలో ఒక్క రూపాయి కూడా వారి చేతికి వచ్చే పరిస్థితి లేదు. అటువంటి వారి విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకుని అందరికీ లోన్సు వచ్చే విధంగా చేయడం జరిగింది. ఇవన్నీ ఒక పక్క అయితే, బడ్జెట్‌లో అగ్రికల్చర్‌కి కేటాయింపులు రెట్టింపు చేయడం జరిగింది. ఈ సారి ఇంకా ఎక్కువ వచ్చే పరిస్థితి ఉంది. వ్యవసాయాన్ని ఒక పద్ధతి ప్రకారం కాపాడాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కేంద్రం నుంచి కూడా పెద్ద ఎత్తున సహాయం కోరడం జరిగింది. దాని ద్వారా ప్రధాన మంత్రి ' ప్యాకేజ్ ఫర్ ఫార్మర్స్ ఇన్ సూయిసైడ్ సెన్సిటివ్ డిస్ట్రిక్ట్స్' ద్వారా 16 జిల్లాలకు గాను రూ. 9,650 కోట్లు వచ్చే 3 సంవత్సరాలలో రైతులకు ఇచ్చే లోన్సుగా గాని, ఇతర ఇన్సెంటివ్స్ విషయంలో గాని ఇవ్వడం కొరకు తీసుకోవడం జరిగింది. రాయలసీమలో 4 జిల్లాలు, తెలంగాణాలో 9 జిల్లాలు, ఆంధ్రలో 3 జిల్లాలు దీని కిందకు రైతుల కొరకు తీసుకురావడం జరిగింది. అదే విధంగా ఇంట్రెస్టు మాఫీ విషయంలో 50 శాతం సెంట్రల్ గవర్నమెంటు, 50 శాతం స్టేట్ గవర్నమెంటు భరించే పరిస్థితి ఉంది.

రెండవ ముఖ్య అంశం, ఈ వ్యవసాయ భూముల ల్యాండ్ హోల్డింగ్ మనం చూస్తే, చాలా తక్కువ హోల్డింగ్ ఉంది. 101 కోట్ల 6 లక్షల ల్యాండ్ హోల్డింగ్స్ ఉంటే ఏవరేజ్ హోల్డింగ్ 3 నుంచి 3.5 ఎకరాలు మాత్రమే ఉంది. 60 శాతం రైతులకు 3 ఎకరాల లోపు ల్యాండ్ హోల్డింగ్ ఉంది. అందుకని పెద్ద ఎత్తున సముద్రంలోకి కలిసిపోతున్న నీటిని మనం ఉపయోగించుకుంటే తప్ప ఈ రాష్ట్రం సస్యశ్యామలం కాదు. అందుకని పెద్ద ఎత్తున ఇరిగేషన్ ప్రాజెక్టులను జలయజ్ఞం పేరున తీసుకుని, గత 3 సంవత్సరాలుగా ప్రభుత్వం చేస్తున్న దానికి మంచి ఫలితాలు వచ్చాయి. వాటిలో కృష్ణా నది నుంచి ప్రతి సంవత్సరం 500 టిఎంసి, గోదావరి నది నుంచి 3 వేల టిఎంసి నీరు సముద్రంలో కలిసిపోతున్నాయి. అంటే ప్రతి సంవత్సరం 3,500 టిఎంసి నీరు సముద్రంలో కలిసిపోతోంది. జలయజ్ఞం ద్వారా ఈ ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మించాలనే ఒక నిశ్చయంతో ప్రభుత్వం అతి ఎక్కువ మొత్తాన్ని బడ్జెటులో పెట్టాలని ప్రయత్నిస్తోంది. పోయిన బడ్జెటులో రూ.10 వేల కోట్లు పెట్టడం జరిగింది. స్టాటిస్టిక్సు తీసుకుంటే స్వాతంత్ర్యం రాక ముందు మన రాష్ట్రంలో మేజర్, మైనర్, మీడియం అన్ని ప్రాజెక్టులు కలిపి 66 లక్షల ఎకరాలు సాగులో ఉంటే, స్వాతంత్ర్యం వచ్చేక ఈ మైనర్, మేజర్, మీడియం లలో 58 లక్షల ఎకరాలు మాత్రం ఈ 50 సంవత్సరాలలో అదనంగా చేయడం జరిగింది. కాని ఇప్పుడు తీసుకున్న ఇనీషియేటివ్ వల్ల వచ్చే 5 సంవత్సరాలలో అన్ని ప్రాంతాలలో ఒక పక్క తెలంగాణా అభివృద్ధి, కోస్తా ఆంధ్ర అభివృ

ద్ధి చేస్తూ, స్టెబిలైజ్ చేస్తూ, కరువు పీడిత రాయలసీమలో ఎక్కువగా కాన్‌సెంట్రేట్ చేయాల్సిన అవసరం ఉంది. తెలంగాణా కంటే, రాయలసీమ ప్రాంతంలో చిత్తూరు, అనంతపూర్ జిల్లాలలోని డ్రౌట్ ప్రౌన్ ఏరియాస్‌లో ఇంకా ఎక్కువ చేయాల్సిన అవసరం ఉంది. ఈ ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ ఈ 5 సంవత్సరాలలో ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రాంగా 3 సంవత్సరాలకు 12 లక్షల ఎకరాలు, తర్వాత 10 లక్షల ఎకరాలు ఆ విధంగా టైమ్‌బౌండ్‌గా తీసుకుని 75 లక్షల ఎకరాలను అదనంగా సాగులోకి తేవాలని ప్రభుత్వం ప్రణాళిక తయారు చేసి తప్పకుండా పూర్తి చేయడానికి కృషి చేస్తోంది. రూ.13, 14 వేల కోట్ల అతి ఎక్కువ బడ్జెటును ఈ రంగానికి పెట్టబోతున్నాము.

రైతులలో అతి తక్కువగా 3 ఎకరాల హోల్డింగ్స్ ఉన్నవారున్నారు. వీరు 60 శాతం పైన ఉన్నారు. ఈ ప్రాజెక్టుల వల్ల చిన్న, సన్నకారు రైతులకు ఎక్కువ లాభకరంగా ఉంటుంది. నీటిని సక్రమంగా వాడుకునే విధంగా ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఒక సబ్మిషన్. ఇది చాలా ప్రాధాన్యతతో కూడుకున్న తీర్మానం. ప్రభుత్వ విధానానికి సంబంధించిన తీర్మానం. దీని మీద ధన్యవాదాలు పలికేటప్పుడు కేవలం నలుగురు మంత్రులు మాత్రమే సభలో ఉన్నారు. ఇదెక్కడి న్యాయం? గవర్నరు గారి ప్రసంగం గురించి మాట్లాడుతున్నపుడు సభలో నలుగురు మినిస్టర్సు మాత్రమే ఉన్నారు.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్‌రెడ్డి : సముద్రంలో కలిసి పోతున్న నీటిని వినియోగించుకుంటూ, మనం తీసుకున్న ప్రాజెక్టులన్నింటినీ సరైన సమయంలో పూర్తి చేయాల్సిన అవసరం ఖచ్చితంగా ఉంది. 50 సంవత్సరాలలో చేయలేని ప్రాజెక్టులను పెద్ద ఎత్తున తీసుకుని, వాటిని పూర్తి చేయడానికి కంకణం కట్టుకున్నాము. అందుకు అపోజిషన్ వారు సహకరించాలి. కొన్ని సమస్యలు ఖచ్చితంగా ఉంటాయి. వాటిని అధిగమించడానికి ఇతర రాష్ట్రాలలో అన్ని పక్షాల వారు కలిసి ప్రభుత్వానికి సహకరిస్తున్నారు. కర్ణాటకలో ట్రిబ్యునల్ ఆర్డరు వస్తే దానికి వ్యతిరేకంగా అన్ని పార్టీల వారు కలిసి ఉద్యమించారు. అలాగే తమిళనాడులో అన్ని పార్టీల వారు కలిశారు. ఇక్కడ కూడా ప్రాజెక్టులన్నీ పూర్తి చేయడానికి అన్ని పార్టీల వారు కలిసిరావాలని కాంగ్రెసు పార్టీ తరపున కోరుతున్నాను. ఎప్పుడూ లేని విధంగా రూ.10 వేల కోట్లకు పైగా ఎక్స్‌పెండిచర్‌తో ఇరిగేషన్ ప్రాజెక్టులకు కేటాయింపులు చేయడం జరిగింది. ఒకసారి ఈ ప్రాజెక్టులను పూర్తి చేసుకోగలిగితే, చాలావరకు రైతులకు మేలు చేసినవారం అవుతాము.

వీటితో బాటు ఒక ప్రధామైన అంశం రిహేబిలిటేషన్ ప్యాకేజి. అపోజిషన్ వారు, ఒకరని కాదు, రైతులను రెచ్చగొడుతున్నారు. ఈ ప్యాకేజి దేశంలోనే అతి మంచి ప్యాకేజి. భూములు కోల్పోతున్న వారికి అందరికీ ఎక్కడ వీలుంటే అక్కడ ప్రభుత్వం ఇస్తోంది. ప్రభుత్వానికి ఏమైనా సజెషన్సు ఉంటే చేయండి. ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి. ఎస్‌టి లకు కావాలంటే భూమికి భూమి ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇళ్లు కోల్పోయిన వారికి ఇళ్లు కట్టించే విధంగా, కాంపెన్సేషను ఎక్కువ ఇచ్చే విధంగా మీ సలహాలు ఏమైనా ఉంటే ప్రభుత్వానికి ఇవ్వండి. వాటిని స్వీకరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ( వామ పక్షాల వారిని ఉద్దేశించి) తలలు ఊపుతున్నారు గానీ, వెస్ట్ బెంగాల్‌లో మీ పరిస్థితి చూడండి. ప్రభుత్వానికి సహకరించండి. అభివృద్ధిలో మీరు కూడా కలిసిరావాలని కోరుకుంటున్నాను.

**ఉ. 10 . 50**

అధ్యక్షా, స్పష్టంగా ఒక అంశం చెప్పాలి . అది చెప్పకపోతే నా డ్యూటీలో నేను విఫలం అయినట్లు అవుతుంది . మా లీడరాఫ్ అపోజిషన్ మా చిత్తూరుజిల్లాకు చెందినవారు . వారు అధికారంలో ఉన్న 9 సంవత్సరాలలో ఒక ఎకరం కూడా అదనంగా సాగులోకి తేలేదు . హంద్రీ-నీవా, గాలేరు నగరి ప్రాజెక్టు మొదలుపెట్టడానికి నీళ్లు ఎక్కడ ఉన్నాయి అన్నారు . ఇప్పుడు పోతిరెడ్డిపాడు వచ్చి 1 లక్ష 50 వేల ఎకరాలు చిత్తూరు జిల్లాకు వస్తుంటే మీపార్టీ వైఖరి దానిపై చెప్పాల్సి ఉంది .

( అంతరాయం )

మీ వైఖరి ఏమిటి ? చెప్పండి . 1 లక్ష 50 వేల ఎకరాలు సాగులోకి వస్తుంటే, మీ పార్టీ లీడరు, రాష్ట్రానికి చెందిన లీడరు మరి చిత్తూరు జిల్లాకు వచ్చే నీటికి ఎందుకు అడ్డుపడుతున్నారు, మీపార్టీవారు అడ్డుపడుతుంటే మీ వైఖరి చెప్పే బాధ్యత మీకు లేదా ? మీకు సంబంధం లేదా ? పోతిరెడ్డిపాడును ఎందుకు వ్యతిరేకిస్తున్నారు ? ఒక స్పష్టమైన వైఖరితో రండి .

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః వారి పార్టీ వ్యూ వారు చెబుతున్నారు . మీకు అవకాశం వస్తే మీరు మాట్లాడండి . మీరు మాట్లాడేప్పుడు చెప్పండి .

శ్రీ ఎన్ . కిరణ్‌కుమార్ రెడ్డి ః అధ్యక్షా, నేను ఆ జిల్లావాసిగా కోరాల్సిన బాధ్యత నాకు ఉంది . వారు లేచినపుడు వారి వైఖరి చెప్పమనండి . పాలారు ప్రాజెక్టు కుప్పంలో ఉంటే రు . 55 కోట్లతో మేమే మొదలుపెట్టాము . ఈ మధ్యనే శాంక్షన్ చేయడం జరిగింది .

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః మీకు అవకాశం వచ్చినపుడు మీరు మాట్లాడండి . జనార్ధన రెడ్డిగారూ, ఒక్క నిముషం వినండి. గవర్నరుగారి ప్రసంగంపైన ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై వారు మాట్లాడుతున్నారు . వారి పార్టీ స్టాండ్ వారు చెబుతున్నారు . He is only telling his party's view. వారు మాట్లాడే సమయంలో కొన్ని ప్రశ్నలు వేస్తున్నారు . తప్పనిసరిగా మీకు సమాధానం చెప్పడానికి అవకాశం ఉంది . కానీ మినిట్ టు మినిట్ ప్రతిసారీ డిస్టర్బ్ చేస్తే డిస్కషన్ పూర్తి కాదు . Let him complete his speech first and after that you will get an opportunity.

శ్రీ ఎన్ . కిరణ్‌కుమార్ రెడ్డి ః Sir, if any body wants to clarify, it is none other than the Leader of the Opposition. ఆయన మాట్లాడేప్పుడు ఆయన స్టాండ్ చెప్పమనండి . చంద్రబాబు నాయుడు గారూ, చిత్తూరు జిల్లాకు వచ్చే నీటికి మీరు వ్యతిరేకమా ? దీనిని మీరు సపోర్ట్ చేస్తారా, చేయరా ? చిత్తూరు జిల్లాకు వచ్చే నీటికి అడ్డుపడే విధంగా మీపార్టీవాళు, చేస్తూంటే మీ స్టాండ్ చెప్పాల్సిన బాధ్యత మీకు ఉంది . What is his stand? Let him clarify first?

డా . ఎన్ . జనార్ధన రెడ్డి ః సార్, పోతిరెడ్డి పాడు ప్రాజెక్టు సందర్భంగా మేము క్లియర్‌గా అడిగాము . రాష్ట్రంలో మీ జలవిధానం చెప్పమని అడిగాము . ఈ ప్రభుత్వానికి ఒక జలవిధానం లేదు .

వారు చేపట్టిన చర్యల వలన ప్రాంతాల మధ్య, జిల్లా జిల్లాకు మధ్య చిచ్చు పెట్టే కార్యక్రమం ప్రభుత్వం చేపట్టింది . స్పష్టంగా జలవిధానం చెప్పమనండి . మేము పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుకు వ్యతిరేకం కాము. శ్రీశైలం జలాశయం నుండి పోతిరెడ్డిపాడుకు 30 రోజులు ఫ్లడ్ ఉన్నపుడు, అదే కల్వకుర్తికి 30 దినాలు ఉంటే .............

మిస్టర్ స్పీకర్ : మీకు అవకాశం వస్తుంది . వచ్చినపుడు మీరు మాట్లాడండి .

శ్రీ ఎన్ కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, వారి పార్టీ స్టాండ్ అవసరం లేదు . చంద్రబాబు నాయుడిగారి స్టాండ్ చెప్పమనండి . ఒక్కొక్క జిల్లాకు ఒక్కొక్క స్టాండ్ అవసరం లేదు . ఆయన స్టాండ్ చెప్పమనండి . కుప్పంలో పాలారు ప్రాజెక్టును రు . 55 కోట్లతో ప్రారంభిస్తున్నాము . జలయజ్ఞంలో భాగంగా సుమారు 10 వేల ఎకరాల వరకు సాగులోకి తేవడానికి ప్రయత్నం చేస్తున్నాము. మా జిల్లాలో వేసవికాలంలో పూర్తిగా ఇబ్బంది వస్తే కేవలం త్రాగునీటి ట్రాన్స్‌పోర్టేషన్‌కే రు . 1 కోటి ఖర్చుచేస్తున్నాము . అటువంటిది హంద్రీ నీవాకు నీళ్లు వస్తే ఎందుకు ఆలోచిస్తున్నారు ?

( అంతరాయం )

పలమనేరు, మదనపల్లె మీ ప్రాంతాలకు కూడా నీళ్లు వస్తున్నాయి . హంద్రీ –నీవా తెలుగుగంగ ద్వారా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత టెండర్లు జరిగాయి, పనులు కూడా కొన్ని జరిగాయి . టెండర్లు కొన్ని జరిగాయి . మీకు ఆ ఆలోచన కూడా లేదు . సుమారు 20 సంవత్సరాల క్రితం ఫౌండేషన్ స్టోన్ వేసిన దాని గురించి మీకు ఆలోచన లేదు . అటువంటిది ఈ ముఖ్యమంత్రిగారు ..........

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మీరు మాట్లాడేప్పుడు చెప్పండి .

శ్రీ ఎన్ . కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, చిత్తూరు జిల్లా ప్రజలకు కాంగ్రెస్‌పార్టీ పట్ల, డా . వై ఎస్ రాజశేఖర రెడ్డిగారి పట్ల పూర్తి నమ్మకంతో ఉన్నారు .

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మీరు మాట్లాడేప్పుడు రిప్లయి ఇవ్వండి . వారి పార్టీ స్టాండ్ వారు చెబుతున్నారు . మీరు మాట్లాడేప్పుడు మీరు కూడా చెప్పండి . మీకు అవకాశం ఉంటుంది . అప్పుడు మీరు మాట్లాడండి .

( అంతరాయం )

శ్రీ ఎన్ . కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, రెండవ ముఖ్య అంశం .

మిస్టర్ స్పీకర్ : కిరణ్‌కుమార్ రెడ్డిగారూ, కంటిన్యూ చేయండి .

శ్రీ ఎన్ . కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, ఈ ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే మొట్టమొదట రైతాంగం ఇబ్బందులలో ఉందని, 20 లక్షల పంపుసెట్లకు ఉచితవిద్యుత్ ఎనౌన్స్ చేశారు . దాని తరువాత

95 శాతం మంది రైతులకు ఉచితంగా విద్యుత్ ఇస్తున్నారు . దానితోపాటు 5 శాతం మంది ఇన్‌కం ట్యాక్స్ కట్టే పెద్దరైతులకు కొంచెం చార్జీ వారికి వేస్తున్నారు .

(కరంటే లేదు, ఎక్కడ నుండి ఇస్తున్నారు అని తెలుగుదేశం పార్టీ నుండి కొందరు సభ్యుల కామెంట్ )

శ్రీ ఎన్ కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, రైతాంగానికి ఉచితంగా కరంటు ఇవ్వడంతో మాత్రమే ఆగకుండా మీరు గమనించాల్సిన విషయం ఇండ్లకు చార్జీలు పెంచలేదు . ఈ రెండున్నర సంవత్సరాలలో పరిశ్రమలకు కరంటు చార్జీలు 13 శాతం వరకు తగ్గించాము . కమర్షియల్‌కు పెంచలేదు . అదే తెలుగుదేశం పార్టీ హయాములో 9 సంవత్సరాలలో 7 సార్లు కరంటు రేట్లు పెంచారా లేదా ? రైతుల నుండి కూడా మీరు ఎంతరేటు కలక్ట్ చేశారో ఒకసారి ఆలోచన చేయాలి . రైతులకు ఇచ్చే సబ్సిడీ .................

( అంతరాయం )

MR. SPEAKER : He is expressing the views of his party. మీరు ఈ విధంగా డిస్టర్బ్ చేస్తూ పోతే ఎట్లా ? మీకు కూడా అవకాశం వస్తుంది . మీరు మాట్లాడుతుంటారు . If you wants to continue like this, then I am sorry. It is not proper. మీకు కూడా మాట్లాడే అవకాశం వస్తుంది .

*శ్రీ ఎన్ కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, 25 లక్షల కనెక్షన్ల పైన ఏదైతే ఉన్నాయో, వాటిలో పోయిన సంవత్సరం ఇచ్చిన సబ్సిడీ తీసుకుంటే 2004-05 లో రైతులకు ఇచ్చిన సబ్సిడీ డైరెక్ట్ గానీ, క్రాస్ సబ్సిడీ గానీ రు . 1929 కోట్లు ఇవ్వడం జరిగింది . 2005- 06 కు రు . 2063 కోట్లు ఇవ్వడం జరిగింది.

ఉ.11.00

2006-07 సంవత్సరానికి ఇచ్చిన మొత్తం సబ్సిడీ చూసుకుంటే, డైరెక్ట్ సబ్సిడీ బడ్జెట్‌లో పెట్టింది రు.912 కోట్లు. ఇప్పుడు పవర్ షార్టేజ్ ఇస్యూ వచ్చింది కాబట్టి రు.1150 కోట్లను 4 రోజుల క్రితం అదనంగా రిలీజ్ చేయడం జరిగింది. దీనితోపాటుగా రు.2062 కోట్లు డైరక్ట్ సబ్సిడీ, రు.2229 కోట్లు ఇన్‌డైరక్ట్ సబ్సిడీ, మొత్తం కలిపి రు. 4,291 కోట్లను మన రాష్ట్రంలో వ్యవసాయానికి సంబంధించి రైతాంగానికి ఇస్తున్న సబ్సిడీ. వీటిలో గమనించాల్సిన విషయం ఒకటుంది. పవర్ షార్టేజ్ ఖచ్చితంగా కొన్ని రోజులు మన రాష్ట్రంలో వుంది. అది ఎందుకు వచ్చిందంటే ...

శ్రీ కె.సుబ్బారాయుడు (నర్సాపురం): అధ్యక్షా, ఒక్క విషయంలో క్లారిఫికేషన్ ...

MR. SPEAKER : I am sorry, this is not proper. You can not continue like this. If you find anything objectionable, then you can raise it through a Point of Order. సుబ్బారాయుడు గారూ, మీ పార్టీకి సంబంధించి మీకు కూడా అవకాశం వస్తుంది. మీరేదైనా చెప్పాలనుకున్నపుడు మీరు అప్పుడు చెప్పవచ్చు. Every Member is entitled to express his views and it should be allowed by the Chair.

---

* An asterisk before the name indicates confirmation by the Member

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి : ఆ 25 లక్షల కనెక్షన్లలో 2.5 లక్షల అనాథరైజ్డ్ కనెక్షన్లు వున్నాయి. వారు పంటలు వేసుకున్నారు, వాటిని కాపాడాలనే ఉద్దేశ్యంతో ఆ అనాథరైజ్డ్ పవర్ కనెక్షన్లకు పవర్ సప్లయ్ చేయడం జరిగింది. అసలు మనకు విద్యుత్ సమస్య ఎందుకు వచ్చిందంటే, ప్రతి సంవత్సరమూ వేసవి కాలం వచ్చినపుడు కేవలం 15 నుంచి 17 లక్షల బోర్లు మాత్రమే పని చేస్తాయి, మిగిలినవి ఎండిపోతాయి. కాని మనకు ఇప్పుడు మొత్తం 25 లక్షల బోర్లలో ప్రతి బోర్‌లోనూ నీరు వుంది, అన్నీ పని చేస్తున్నాయి. అది ముఖ్యం. అందుకనే మనకు ఎలక్ట్రిసిటీ షార్టేజ్ వచ్చింది. దానితోపాటు రైతులు మామూలుగా ఏర్పాటు చేసుకున్న హార్స్ పవర్ కంటే ఎక్కువ కెపాసిటీ వుండే హార్స్ పవర్ మోటార్లను పెట్టుకోవడం జరిగింది. 5 హెచ్.పి. మోటార్లు వుండే వారు 7.5 హెచ్.పి. మోటార్లు పెట్టుకున్నారు, 7.5 హెచ్.పి. వుండే వారు 10 హెచ్.పి. మోటార్లు పెట్టుకున్నారు. దీనివల్ల అదనంగా రు.1150 కోట్లు ఖర్చయింది. కాబట్టి ఈ ప్రభుత్వం ఒక్కొక్క యూనిట్ రు.6.50 చొప్పున కొనుగోలు చేసి కొన్ని చోట్ల సరఫరా చేయడం జరిగింది.

అట్లాగే సింగిల్ బల్బ్ వున్న చోట్ల నెలకు, ఒక్కొక్క ఇంటికి రు.10 చొప్పున కన్సెషన్ ఇచ్చే కార్యక్రమంలో మొత్తం 14 లక్షల ఇళ్లకు ఆ విధంగా కన్సెషన్లు ఇవ్వడం జరుగుతోంది. వాటి తోపాటు ఎస్.సి./ఎస్.టి. కాలనీలకు రు.36 కోట్ల మేరకు సర్‌ఛార్జ్ మాఫీ చేయడం జరిగింది. అదే విధంగా 6.45 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఎస్.సి., ఎస్.టి. కాలనీల వారివి వుంటే, వారు కరెంటు బిల్లులు కట్టలేని పరిస్థితులలో వున్నారు కాబట్టి వారికి ఎంత బిల్ వస్తే, అంత మొత్తమూ మాఫీ చేయడం జరుగుతోంది. ఆ విధంగా దాదాపుగా రు.146 కోట్ల మొత్తం మేరకు వారి విద్యుత్ బిల్లులను మాఫీ చేయడం జరిగింది.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

వారికి పాలసీలు తెలియవు, ఏమీ తెలియవు, I can only pity them. I can not say more than that. కాబట్టి ఆ విధంగా ఎస్.సి., ఎస్.టి. లకు సంబంధించిన విద్యుత్ ఛార్జీలు మొత్తం రు.182 కోట్లను మాఫీ చేయడం జరిగింది.

( తిరిగి అంతరాయం )

అసలు ఇంత ఇబ్బంది ఎందుకు వచ్చిందంటే, మన డిమాండ్‌కు సరిపడా ఉత్పత్తిని పెంచలేదు. అప్పుడున్న ప్రభుత్వం ప్రైవేటు వారికి గ్యాస్ లేకపోయినా అనుమతినివ్వడం వల్ల ఇబ్బంది వచ్చింది.

శ్రీ కె.సుబ్బారాయుడు : సర్ నేను చాలా సీరియస్‌గా దీనిని అబ్జెక్ట్ చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : నేనేమి చెప్పాను, ఒక పార్టీ తరపున వారు మాట్లాడుతున్నారు. ఆ తరువాత మీ పార్టీ తరపున మీరు మాట్లాడుకోవచ్చు.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి : మీ హస్తమే వుంది, మీ లీడర్ హస్తమే వుంది అందులో. మీరు ప్రైవేటు వారికి అనుమతులు ఇచ్చారు. ఇది మీరు చేసిన ఘన కార్యమే.

( తిరిగి అంతరాయం )

MR. SPEAKER : This is not proper. Mr. Subbarayudu, he is only expressing his party's view. వారు మాట్లాడిన తరువాత మీకు అవకాశం వస్తుంది. Then you can raise your party's view. వారు కాంగ్రెస్ పార్టీ తరపున మాట్లాడుతున్నారు. మీరు తెలుగుదేశం తరపున మాట్లాడవచ్చు. It is not a Government's reply.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తిరిగి అంతరాయం )

మన ప్రొసీడింగ్స్‌లో ప్రొసీజరల్ డివియేషన్స్ వుంటే, మీరు పాయింట్ ఆఫ్ ఆర్డర్ చెప్పవచ్చు.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి : పవర్ క్రైసిస్ రావడానికి వున్న ఇబ్బంది ఏమిటనేది చెప్పవలసిన బాధ్యత వుంది. అంతే కాకుండా, ప్రైవేటు గ్యాస్ బేస్డ్ జనరేటర్స్ వారితో ఒక ఒప్పందం కుదుర్చుకున్నారు. ఒక్క యూనిట్ జనరేట్ చేయకపోయినా కూడా రు.1020 కోట్లను సంవత్సరానికి చెల్లించే విధంగా మీరు అగ్రిమెంట్లు కుదుర్చుకుంటే ఈ ప్రభుత్వం వారితో నెగోషియేట్ చేసి వాటిని పూర్తిగా రద్దు చేయడం జరిగింది. ఆ అగ్రిమెంట్ ప్రకారం ఇవ్వనక్కర లేదు, గ్యాస్ వచ్చిన తరువాత, ప్రొడక్షన్ వుంటేనే తీసుకునే విధంగా అగ్రిమెంట్ చేసుకోవడం జరిగింది. అందువల్ల ఈ ప్రభుత్వానికి నష్టం వచ్చింది. మీరు ఆ రకమైన అగ్రిమెంట్లు చేసుకున్నారు కాబట్టే ఈ రోజు ఈ రకమైన పరిస్థితులు మనకు వచ్చాయి. అప్పుడే మీరు ఎ.పి. జెన్‌కో వారికి మీరు జనరేషన్ ఇచ్చి వుంటే, ఈ పరిస్థితి వచ్చి వుండేది కాదని చెప్పవలసిన బాధ్యత నా మీద వుంది. మీరు అనుసరించిన విధానాల వల్లనే ఈ రోజు పవర్ షార్టేజ్ వచ్చింది.

( తెలుగుదేశం సభ్యులచే అంతరాయం )

ఇంకొక విషయం గమనించవలసిన అవసరం ఎంతైనా వుంది. అది ట్రాన్స్‌మిషన్ మరియు డిస్ట్రిబ్యూషన్ లాసెస్ 1999-2000 లో 37.9 శాతం వుంటే, దానిని ప్రతి సంవత్సరమూ తగ్గించుకుంటూ వచ్చి, ప్రస్తుత సంవత్సరంలో అంటే, 2006-07 సంవత్సరానికి 19.3 శాతానికి తగ్గించడం జరిగింది. 1 శాతం ట్రాన్స్‌మిషన్ మరియు డిస్ట్రిబ్యూషన్ లాసెస్ వల్ల రు.94 కోట్లు ఖర్చవుతుంది. అటువంటిది 18, 19 శాతం మనం తగ్గించుకోగలిగాము. ఈ సంవత్సరం 18.5 శాతం మనం టార్గెట్‌గా పెట్టుకోవడం జరిగింది. 1 శాతం తగ్గించుకోవడం వల్ల రు.94 కోట్లు ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌కు ఆదా అయి, ఆ శాఖ పరిస్థితి మెరుగయ్యే అవకాశం వుంటుంది. ఆ శాతాన్ని ఇంకా తగ్గించవలసిన బాధ్యత ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ మీద వుంది, వారు ఆ పని చేస్తున్నారు. అందుకు అందరూ సహకరించాలని కోరుతున్నాను. వీటితోపాటుగా జన రేషన్‌కు 5 సంవత్సరాల ప్రణాళిక వేసుకుని, ప్రస్తుత సంవత్సరం నుంచి రాగల 5 సంవత్సరాలలో సుమారు 12000 మెగావాట్ల విద్యుత్‌ను అదనంగా ఉత్పత్తి చేయాలని సంకల్పించడం జరిగింది.

జెన్‌కో నుంచి 5,700 మెగావాట్లు, ప్రైవేటు రంగంలో 860 మె.వా., సెంట్రల్ షేర్ క్రింద 2,120 మె.వా., నెడ్‌క్యాప్ క్రింద 309 మె.వా., ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ ద్వారా 620 మె.వా., అల్ట్రా మెగా ప్రాజెక్ట్‌ల ద్వారా 1600 మె.వా., ఇట్లా వచ్చే 5 సంవత్సరాలలో 11, 987 మె.వా. అదనంగా విద్యుదుత్పత్తి చేయాలని ఎ.పి.జెన్‌కో లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. ఆ లక్ష్యాన్ని నెరవేర్చవలసిన బాధ్యత కూడా ఆ సంస్థ మీద వున్నది. ఆ విధంగా లక్ష్యాన్ని చేరినపుడు మాత్రమే మన కరెంట్ షార్టేజ్ తగ్గే పరిస్థితి వుంటుంది. ఇక ఇరిగేషన్, పవర్, తరువాత అతి ముఖ్యమైన కార్యక్రమం ఇందిరమ్మ కార్యక్రమం.

ఉ. 11.10

గత ఏబది సంవత్సరాలుగా మనం నిరుపేదలకు ఇళ్లు కట్టించలేని పరిస్థితి వుంది. కేవలం ఐదు నుండి పది శాతం వరకు మాత్రమే ఇళ్లు యిచ్చే పరిస్థితి వుంది. మొట్టమొదట కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో తయారుచేసినప్పుడు 35 లక్షల నుండి 110 లక్షలవరకు గల నిరుపేదలకు గుడిసెలు వుండేవి. ఈ ఐదు సంవత్సరాల్లో సంవత్సరానికి 8 లక్షల చొప్పున ఇళ్లు కట్టిస్తే ఇళ్ల కొరత తీరుతుందని ఒక ఫిగర్‌కి రావడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మొట్టమొదటి రెండు సంవత్సరాల్లో 12 లక్షల ఇళ్లను పూర్తి చేయడం జరిగింది. గ్రామాలను, మునిసిపల్ వార్డులను తీసుకొని, అక్కడి నిరుపేదలకు కులం, మతం, లింగవివక్ష, పార్టీ అన్నింటినీ పక్కకు పెట్టి గుడిసెలు వున్న వారందరికీ ఇళ్లు యిచ్చే కార్యక్రమం చేస్తున్నాము. దానికి గాను గత సంవత్సరం బడ్జెట్‌లో రు. 7725 కోట్లు పెట్టడం జరిగింది. దీనికి అనుగుణంగా 1/3 వ వంతు గ్రామాల్లో అంటే 8026 గ్రామాల్లో , 1317 వార్డులలో గృహనిర్మాణ కార్యక్రమం చేపట్టి మొత్తం 20 లక్షల ఇళ్లకు గాను రూరల్ ఏరియాస్‌లో 17 లక్షల 85 వేల ఇళ్లు , అర్బన్ ఏరియాస్‌లో 2 లక్షల 34 వేల ఇళ్లు తీసుకోవడం జరిగింది. వీటికి గాను 14 లక్షల ఇళ్లు మొదలై పనులు జరుగుతున్నాయి. ఇంకా 5, 6 లక్షల ఇళ్లు మొదలుకాని పరిస్థితిలో వున్నాయి. మిగతా ఇళ్లను కూడా పూర్తి చేయడానికి ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. కొత్తగా యిన్సెంటివ్స్ కూడా యివ్వవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుంది. ఒకసారి మిస్ అవుతే మరలా ఈ గ్రామాలు రావు కాబట్టి ఈ ఇళ్లను పూర్తి చేయడానికి పూర్తి చర్యలను చేపట్టవలసిందిగా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా ఫ్లడ్స్‌కు సంబంధించి వీటికి అదనంగా మరొక 2 లక్షల 80 వేల ఇళ్లను ఇవ్వడం జరిగింది. వీటిలో 70 వేల ఇళ్లు మొదలైనాయి. మిగతా ఇళ్లు మొదలుకావలసి వున్నది. వీటికి సంబంధించి పూర్తి చర్యలు తీసుకొని మండల స్థాయిలో, కాన్‌స్టిట్యుయెన్సీ స్థాయిలో రెవ్యూ చేసి, పెట్టుకున్న టార్గెట్‌ను ఎఛీవ్ చేయడానికి అన్ని విధాల కృషి చేయవలసిందిగా కోరుతున్నాను. మొన్న మా కాన్‌స్టిట్యుయెన్సీలో రెవ్యూ చేస్తూ వుంటే కొన్ని చిన్న చిన్న సమస్యలు వున్నట్లుగా బయటపడింది. ఒక గంట సమయం ప్రజా ప్రతినిధులు గ్రామాలలో ప్రజలతో గడుపుతే ఆ సమస్యలు తీరే పరిస్థితి వుంది. అన్ని పార్టీల ఎంఎల్ఏలు అటువంటి సమస్యల విషయంలో చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

ఇళ్ల స్థలాలకు సంబంధించి నిరుపేదలకు 6 లక్షల పైచిలుకు ఇళ్ల స్థలాలను యివ్వడం జరిగింది. ఈ సంవత్సరం చరిత్రలో మున్నెన్నడూ జరగని విధంగా నిరుపేదలకు ఇంటి పట్టాల కోసం, ఇంటి స్థలాల కొనుగోలు కోసం రు. 500 కోట్లు బడ్జెట్‌లో యివ్వడం జరిగింది. వీటితోబాటు త్రాగునీరు, రోడ్స్, స్కూల్ బిల్డింగ్స్ , అంగన్‌వాడీ స్కూల్స్ యివన్నీ యివ్వడం విషయంలో ఒక్కసారి గతప్రభుత్వంతో కంపేర్ చేయదలచుకున్నాను. హౌసింగ్‌కు సంబంధించి గత 20 సంవత్సరాల్లో ఈ రాష్ట్రంలో 47 లక్షల ఇళ్లు కట్టగా – ఇందులో తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలు కూడా వున్నాయి – ఈ ప్రభుత్వ హయాంలోని మొట్టమొదటి రెండు సంవత్సరాల్లోనే పూర్తయిన ఇళ్ల సంఖ్య 12 లక్షలు. ఈ సంవత్సరం ఇంచుమించు ఫ్లడ్స్ ఇళ్లు కూడా కలుపుకొని 23 లక్షల ఇళ్లు తీసుకోవడం జరిగింది. గత 20 సంవత్సరాల్లో చేసిన కార్యక్రమం ఒక్క సంవత్సరంలో పూర్తి చేయాలని ఈ ప్రభుత్వం సంకల్పించింది.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

ఇది చాలా కష్టసాధ్యమైన పని అయినా చేయవలసిన బాధ్యతల మనపైన వుంది. ఇది చేసే తీరాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

విద్యుత్తుకు సంబంధించి ఇందిరమ్మ గ్రామాలలో ఇళ్లకు ' రాజీవ్ గాంధీ విద్యుదీకరణ' పథకం క్రింద రు. 125 కే కరెంట్ యివ్వడం జరుగుతుంది. అన్ని స్కూల్స్‌కు, అంగన్‌వాడీ కేంద్రాలకు త్రాగునీటిని యుద్ధప్రాతిపదిక మీద యివ్వడం జరుగుతోంది. వచ్చే రెండు సంవత్సరాల్లో ఈ రాష్ట్రంలో నిరుపేదలు ఎవరూ వుండకూడదు అనే వుద్దేశంతో యివన్నీ చేయడం జరుగుతోంది. వీటితోబాటు అతి ముఖ్యమైన విషయం పెన్షన్స్.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, నిరుపేదలు వుండకూడదా, లేక పేదరికం వుండకూడదా? వారిని చెప్పమనండి.పేదలు లవుండకూడదా? పేదరికం వుండకూడదా? వారు పేదలు వుండకూడదని అంటున్నారు.

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి: అధ్యక్షా, ప్రతి ఒక పేదవానికి, గుడిసె వుండే వారికి ఇళ్లు యివ్వాలనే ఆశయం ఈ ప్రభుత్వానికి వుంది. వారి మాదిరిగా ' ఇండియా షైనింగ్' అనే నినాదం మాది కాదు. పేద ప్రజలకు గృహకల్పన, ఉపాధి కల్పన, త్రాగునీరు, ఉచిత విద్యుత్తు అనేవి మా నినాదం . ' ఇండియా షైనింగ్ ' నినాదం మాది కాదు.

(' సామాన్యుడికి గజం స్థలం కూడా లేదు, 100 రూపాయల సిమెంట్ బస్తా రు. 200 అమ్ముతోంది, ఇంకెక్కడి గృహం' అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి కామెంట్స్ )

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి: వారి పార్టీకి అవకాశం వచ్చినప్పుడు వారిని మాట్లాడమనండి. మధ్యలో యింటరప్ట్ చేస్తే ఎలా?

మిస్టర్ స్పీకర్: మీ పార్టీకి అవకాశం యిస్తాను. మీకు అవకాశం వచ్చినప్పుడు మీరు మాట్లాడండి.

( శ్రీ నాయని నర్సింహారెడ్డి నుండి యింటరప్షన్స్ )

మిస్టర్ స్పీకర్: మీకు మాటమాటకు మధ్యలో లేచి మాట్లాడడం అలవాటయింది. గవర్నర్ గారి ప్రసంగం మీద మాట్లాడడానికి ప్రతి పార్టీకి అవకాశం వస్తుంది. మీకు అవకాశం వచ్చినప్పుడు మీరు మాట్లాడండి. వారు వారి పార్టీ వ్యూ ఎక్స్‌ప్రెస్ చేస్తున్నారు.

. శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి: 5 లక్షల ఇళ్లు యింకా మొదలుకావలసి వుంది అధ్యక్షా. శాంక్షన్ చేసిన ప్రతి ఇంటి నిర్మాణం పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాము.

పెన్షన్స్ విషయంలో వాటి పరిస్థితి ఏమిటి? గత ప్రభుత్వంలో ఏ కార్యక్రమం జరిగినా వృద్ధులు వచ్చి తమకు పెన్షన్స్ కావాలని అడుగుతే ' మీకు యిప్పుడు యివ్వడం లేదు. మీ గ్రామంలోని ఎవరైనా చనిపోతే పిటిషన్ పెట్టండి. యిస్తాము' అనేవారు. ఇటువంటి దయనీయమైన పరిస్థితి వుండకూడదనే వుద్దేశంతో ముఖ్యమంత్రిగారు ఇందిరమ్మగ్రామాలలో అర్హులైన వారందరికీ ఒకేసారి పెన్షన్ శాంక్షన్ చేస్తున్నారు.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

మొట్టమొదట రు. 100 చేశాము. పోయిన సంవత్సరం నుండి రు. 200 చేశాము. ఇప్పుడు మరొక 9 లక్షల పెన్షన్స్ అదనంగా యిస్తున్నాము. రు. 50, రు. 75 పెన్షన్ వున్న వారికి ఇందిరమ్మ కార్యక్రమం ద్వారా ముసలివారికి, వితంతువులకు, వికలాంగులకు రు. 200 మనం యిస్తున్నాము. గత ప్రభుత్వం యిచ్చిన దానికంటే 9 లక్షల పెన్షన్స్ అదనంగా యిస్తున్నాము. ఈ విషయం గమనించవలసిందిగా కోరుతున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం వున్నప్పుడు వారి బడ్జెట్ పెన్షన్స్ కొరకు రు.175 కోట్లు కాగా మేము రు. 477 కోట్లు బడ్జెట్ పెట్టుకున్నాము.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

దాన్ని కూడా క్రిటిసైజ్ చేసే పరిస్థితి వుంటే ఏమీ చేయలేము.

రైతుల కొరకు జలయజ్ఞం, విద్యుత్తు, ఇందిరమ్మ కార్యక్రమం, వాటితోబాటు పేదలకు ఉపాధి యిబ్బందికరంగా వున్న మహబూబ్‌నగర్, చిత్తూరు మొదలైన జిల్లాలవారు వలసలు పోతున్నందున కేంద్రంపై ఒత్తిడి తెచ్చి జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. దీని ద్వారా జాబ్ కార్డ్స్ 49 లక్షల జాబ్స్ కొరకు యిస్యూ చేయడం జరిగింది. అందులో 2 లక్షల 70 వేల వర్క్స్ కొరకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ చేయడం జరిగింది. వీటిలో 63 వేల పనులు పూర్తి అయినాయి. వేల్యూ ఆఫ్ ది వర్క్స్ రు. 380 కోట్లు. ఇవి పూర్తయినాయి. ఇంకా రు. 1019 కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయి. వీటికి సంబంధించి మినిమం వేజ్ రు. 83. ఉపాధి హామీ పథకం క్రింద మినిమం 100 పని దినాలు కల్పించడం జరుగుతోంది.

ఉ.11.20

18 లక్షల కుటుంబాల వారు ఈ పనులు చేస్తున్నారు. 26 లక్షల ఇండివిడ్యువల్స్ ఈ పనులు చేస్తున్నారు. ఎక్కడైనా వ్యవసాయానికి కూలీలను పిలిస్తే, మగ వారికి ఎక్కువ ధర, ఆడువారికి తక్కువ ధర కట్టి, కూలి ఇచ్చే ఆనవాయితి అన్ని జిల్లాల్లోనూ ఉంది. నేడు ఉపాధి హామీ పథకం లో అందరికి సమానమైన రేటు ఇవ్వడం జరుగుతోందని నేను తెలియజేస్తున్నాను. ఈ 26 లక్షల ఇండివిడ్యువల్స్‌లో కూడా 51% మహిళలు, 41 శాతం పురుషులు ఉన్నారు. దీన్ని కూడా గమనించాలి.

(అంతంరాయం)

మా కార్యక్రమాల గురించి చెపుతుంటే మీకు కోపం వస్తుంది. ఈ కార్యక్రమంలో ద్వారా దాదాపు 30 లక్షల బ్యాంకు అకౌంట్స్ ఓపెన్ చేయించి, వారికి వచ్చే ఉపాధి సొమ్మును అందులో జమ చేయడం జరుగుతోంది. సోషల్ ఆడిట్ కుడా చేస్తున్నాము. మీరు వదిలి వెళ్లిన, మీ లెగసీ ని కరక్టు చేయడానికి మాకు చాలా సమయంపడుతోంది. ఆ లెగసీని కరక్టు చేసే విధంగా మేము సోషల్ ఆడిట్ చేస్తున్నాము. చాలా కఠినంగ కలక్టర్లను వ్యవహరించమని ముఖ్యమంత్రి గారు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఖచ్చితంగా కూలీ చేసే వారికే ప్రతి పైసా వెళ్లాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొంటోంది.

గత 25 సంవత్సరాలుగా చిన్న చెరువుల విషయం నెగ్లెక్ట్ కాబడింది. ఇందిరమ్మ చెరువులకు గాను, పంచాయితీరాజ్ తక్కువ రేటుతో, తక్కువ వ్యవసాయానికి ఉపయోగపడుతాయో అటువంటి చెరువులు సుమారు 11,817 చెరువులను తీసుకోవడం జరిగింది. దీనికి గాను రూ.900 కోట్లతో ఈ చెరువులను

మరమ్మత్తులను చేసి, సాగునీరు తక్షణమే వచ్చే విధంగా ఉపయోగ పడే విధంగా చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం కూడా మన ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని ప్రస్తుతిస్తూ, ఇతర రాష్ట్రాలకు చెపుతోంది. ఇతరరాష్ట్రాల వారిని మన రాష్ట్రానికి పంపి, స్టడీ చేయించి చర్యలు తీసుకోవాల్సిందిగా కూడా ఆయా రాష్ట్రాలను ఆదేశించిందని తెలియజేస్తున్నాను. 13వేల మంది ఫీల్డ్ అసిస్టెంట్స్‌ని 19 వేల మంది టెక్నికల్ అసిస్టెంట్స్‌ని వీటిలో పెట్టడం జరిగింది. 650 మంది ప్రోగ్రాం ఆఫీసర్స్‌ని పెట్టి, ప్రత్యేకంగా వారికి అవసరమైన మేరకు కూలీలకు ఇది కల్పించాలని ఉద్ధేశ్యంతో చేపట్టడం జరుగుతోంది. ఉపాధి హామీ పథకం బాగా జరుగుతోంది కాబట్టే వేరే జిల్లాల వారు కూడా అడుగుతున్నారు. వీటికి కూడా ఈ కార్యక్రమాన్ని విస్తరించాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ల్యాండ్ డిస్ట్రిబ్యూషన్ విషయానికి వస్తే, ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మూడు విడతల్లో 4లక్షల37వేల ఎకరాల భూమిని పంచడం జరిగింది. 1969లోచట్టం వచ్చిందనుకొంటాను. 1969వ సంవత్సరం నుండి భూములు పంపిణి చేసినా కూడా అవి వ్యవసాయానుకూలంగా లేకపోవడం వల్ల, ఈ ప్రభుత్వం 'ఇందిరమ్మ ప్రభ' అనే ఒక కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగింది. ఆ భూములను వ్యవసాయానుకూలంగా మార్చే విధంగా, భూమిదారులే పనులు చేసుకొని చిన్న బండ్స్, కుంటలు చేసుకొని వాటిని వ్యవసాయానుకూలంగా చేసుకొనే నిమిత్తం రూ.500కోట్లు ఈ కార్యక్రమానికి కేటాయించడం జరిగింది. దీంట్లో 8100 బ్లాక్సు తీసుకోవడం జరిగింది. 7వేల 800 బ్లాకులల్లో గ్రౌండ్ అయింది. వీటిలో 2లక్షల33వేల ఎకరాల భూమి అభివృద్ధి చేయడం జరిగింది. 2లక్షల 67వేల కుటుంబాలు దీంట్లో కవర్ కావడం జరిగిందని తెలియజేస్తున్నాను.

భూయజ్ఞం లో అసైన్డ్ భూముల క్రింద ఇచ్చినవి 45 లక్షల ఎకరాలు. వీటిలో ప్రతి చోట, పేద వారి నుండి వారికి అవసరానికి ధన వంతుల చేతుల్లోకి వెళుతున్నాయి. సిటి, వాటి చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో పరిశ్రమల నిమిత్తం కొనుగోలు చేసి ఈ అసైన్డ్ భూముల్ని కూడా ఎవరికైతే, ఏ ఉద్ధేశ్యంతో అయితే ఇచ్చారో అది నెరవేరక చేతులు మారాయి. అసలు ఈ భూములను ఇచ్చిన ఉద్ధేశ్యమే మారింది. ఈ విషయాన్ని ఈ ప్రభుత్వం అసైన్డ్ భూములను అందరికి పంచాలని మ్యానిఫెస్టోలో పెట్టడం జరిగింది. భూములు కలిగి ఉండడంవల్ల ఆ కుటుంబానికి గౌరవం లభిస్తుంది. ఆర్థికంగా వారికి ఉపయోగాకరంగా ఉంటుంది. రైతులకు సంబంధించిన ఈ అసైన్డ్ భూములు 15 నుండి 20 శాతం వరకు ఇతరుల చేతుల్లో ఉన్నాయి. నేడు చేపట్టిన భూ యజ్ఞం ద్వారా, మళ్లీ అందరికి ఇవ్వాలన్న సంకల్పంతో ముందుకు వెళ్లడం జరుగుతోంది. ఏవైతే భూములు వ్యవసాయానికి అనుకూలంగా లేవో వాటిని ప్రభుత్వం తీసుకోడానికి చట్టము చేయడం జరిగింది. పోయిన శాసనసభ సమావేశాల్లో ఒక చర్చ చేశాము. ముఖ్యమంత్రి గారు తన వద్ద ఉన్న 997 ఎకరాలు కోడూరు దగ్గర ఉన్న తిమ్మాపురం భూములు కానీ, ఇరుకుల పాలెంలో అభివృద్ధి చేసిన భూములను, ప్లాంటేషన్ చేసిన భూములు, ఎక్కువ డబ్బు ఖర్చు చేసిన వాటిని కూడా వారు ఆదర్శవంతంగా ఉండాలనే ముఖ్యోద్ధేశంతో వారు, వారి కుటుంబాలు భూములను ఇచ్చివేయడం జరిగింది.

(అంతరాయం)

డా. ఎన్. జనార్ధనరెడ్డి :- అవి ఎవరి భూములు. పేదవారి భూములు కావా.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి :- మీ నాయకుడు భూములను అమ్మేశామని పత్రాలు చూపించారు. అది మంచిదా, ఇది మంచిదా. మీ నాయకుడు 'నేను భూములు అమ్మేశాను, నా దగ్గర ఒక్క ఎకరం భూమి కూడా లేదని' ఇదే సభలో చెప్పారు. ఎస్.సి. ల్యాండ్స్ అమ్మేయడం మంచిదా, లేక ఉచితంగా వెనక్కి ఇచ్చివేయడం మంచిదా చెప్పండి.

(అంతరాయం)

ఇంత పెద్ద ఎత్తున భూయజ్ఞం ద్వారా నిరుపేదలు ఎవరైతే ఉన్నారో 15,20 లక్షల ఎకరాలు ఏవైతే ఉన్నాయో, ఒక పద్ధతి మేరకు, ఒక ప్రణాళిక మేరకు పేదవారికి ఇవ్వాలని కోరుతున్నాను. ఇది సులభమైన విషయం కాదు. దీంట్లో అన్ని పార్టీల వారు ఉంటారు. ఖచ్చితంగా కఠినంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకొని, ఈ భూములను ఎవరికైతే చెందుతాయో వారికి ఇవ్వాల్సిన బాధ్యత మన పైన, ప్రభుత్వం పైన ఉంది. ఆ భూములను వెనుకకు ఇవ్వాలని కోరుతున్నాను.

వీరు స్కాలర్‌షిప్స్ గురించి పదే పదే మాట్లాడుతున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో 204 సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌ని అదనంగా మొదలు పెట్టడం జరిగింది. అలాగే 38వేల మంది ఎస్.సి. ఎస్.టి. బి.సి. విద్యార్థులు అదనంగా అడ్మిషన్స్ తీసుకోవడం జరిగింది. రెండు సంవత్సరాలలో ఇంతమంది రావడానికి కారణం, ఈ ప్రభుత్వం తీసుకుకొంటున్న ఇనీషియేటివే నని దాన్ని గమనించాలని కోరుతున్నాను. మెస్ ఛార్జీలను నెలకు 25 శాతం పెంచడం జరిగింది. ఇంకా అదనంగా కావాలంటున్నారు. ఖచ్చితంగా బి.సి. వెల్ఫేర్‌కి పెంచుతామని అంటున్నారు. ప్రభుత్వం ప్రతి ఒక్క విద్యార్థిపై ప్రత్యేకంగా ఎస్.సి. ఎస్.టి. మరియు బి.సి. విద్యార్థులు చదువుకోవాలని, వారికి చదువు నేర్పించాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉంది. ఇది యింప్లిమెంట్ చేయాలి. ప్రాచీన కాలంలో ఆస్థులు ఉంటే విలువనిచ్చేవారు. నేడు చదువుకే విలువ ఉంది. చదువుకొంటే అది ఎక్కడికీ పోదు. చదువే వారికి ఆస్థి అనే విధంగా వారిని తీర్చిదిద్దాలనే బాధ్యత మనపైన ఉంది. హయ్యర్ ఎడ్యుకేషన్ విషయంలో కూడా మనం అనేక చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత మనపైన ఉందని తెలియజేస్తున్నాను.

ఉ.11.30

అదే విధంగా హైయ్యర్ ఎడ్యుకేషన్ విషయంలో మన రాష్ట్రంలో, రాజమండ్రి, నిజామాబాద్, కడపలలో కొత్త యూనివర్శిటీలను మూడింటిని మొదలు పెట్టడం జరిగింది. దానితోబాటు తిరుపతిలో వెటర్నరీ యూనివర్సిటీని మొదలు పెడుతున్నారు. నల్గొండ, మహబూబ్ నగరాల మధ్య 2007-08 సంవత్సరాలలో ఒక యూనివర్సిటీని త్వరలో మొదలు పెట్టడం జరుగుతుంది. ఇంజనీరింగు కాలేజీలు, విజయనగరం, కరీంనగర్, పులివెందుల ప్రాంతాలలో మొదలు పెట్టడం జరిగింది. విజయనగరరలో ఇంజనీరింగు కాలేజీని జెఎన్‌టియు ద్వారా మొదలు పెట్టాము. అదే విధంగా హార్టీకలక్చర్ యూనివర్సిటీని మొదలు పెట్టడం జరిగింది.

శ్రీమతి పడాల అరుణ : అధ్యక్షా,

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి : అమ్మా, ఇప్పుడు కూర్చోవమ్మా, మీ పార్టీ తరఫున మీకు మాట్లాడటానికి అవకాశం వస్తుంది. అప్పుడు మాట్లాడుదురుగాని.

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు) : అధ్యక్షా, ఏమిటి సార్? కూర్చోండి కూర్చోండని అంటారు.

మిస్టర్ స్పీకర్ : నరేంద్ర గారూ మీరు కూర్చోండి. Please sitdown .

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి : అధ్యక్షా, 15 సంవత్సరాల తర్వాత యూనివర్సిటీలలో 1000 పోస్టుల రిక్రూట్‌మెంట్ చేయడం కోసం ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అదే విధంగా, ప్రిస్టేజియస్ యూనివర్శిటీ అయిన ఐఐటిని మన రాష్ట్రానికి తీసుకు రావడం జరిగింది. ఇనిసియేషన్ తీసుకుని ఈ ప్రభుత్వం ఐఐటి ని ఈ రాష్ట్రానికి తీసుకు రావడం జరిగింది. దానితోబాటు బిట్స్ పిలానీ ఒక దానిని మన రాష్ట్రానికి తీసుకు రావడం జరిగింది. ఇవన్నీ మన రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి, మన రాష్ట్ర స్టూడెంట్సుకు మేలు కలుగడానికి చేయడం కోసం తీసుకు రావడం జరిగింది. ఎందుకంటే నాలెడ్జి ఈజ్ వెల్త్. ఈ రోజు మనకు అన్నింటి కంటే ఎక్కువైంది చదువు. దానికై ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నది. ఇక 21 ఫస్ట్ సెంచరీ గురుకులం ఒక దానిని బాసరలో పెడుతున్నారు. ఇటువంటివి ఎక్కువ చేయడం ద్వారా ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ ఎక్కువగా ఉంటుంది. ఆ విధంగా ఖచ్చితంగా ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ ఉండటానికి ఈ ప్రభుత్వం కోరుకుంటున్నది.

శ్రీ జి. కిషన్ రెడ్డి : బాసరలో పెట్టడం ఫైనల్ అయిందా?

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి : కిషన్ రెడ్డి గారూ మీరు వినలేదనుకుంటాను. ముఖ్య మంత్రి గారు 21 ఫస్ట్ సెంచరీ గురుకులాన్ని పెడుతున్నట్టుగా అనౌన్సుమెంటు ఈ అసెంబ్లీలోనే చేశారు. మీరు వినలేదనుకుంటాను.

ఇందిరా క్రాంతి పథకం ద్వారా దగ్గర దగ్గర 80 లక్షల మంది సభ్యులు ఉన్నారు. గౌ. పి.వి. నరసింహా రావు గారు ఆరోజు మొదలు పెట్టిన ప్రతి గ్రామంలో, కుగ్రామంలో కూడా ఎక్కువ గ్రూప్పును తయారు చేసి 6 లక్షల 32 వేల గ్రూపులు, దగ్గర దగ్గర 80 లక్షల మంది సభ్యులు ఇందులో ఉన్నారు. గమనించ వలసిన విషయం ఒకటి. 99 శాతం రికవరీ ఇందులో ఉంది. ఆ ఒక్క శాతం తగ్గడానికి కారణం ముందు డబ్బులు ఇవ్వడం. అందులో డీ ఫాల్టు వచ్చింది. కానీ మళ్లీ అదే ప్రోగ్రాం పెద్ద ఎత్తున మహిళల అవసరాల కోసం ఈ డబ్బులు ఈ సంవత్సరం 3 వేల 500 కోట్ల రూపాయలు మహిళా గ్రూపులకు ఇవ్వడం జరిగింది.

ఎంపవర్‌మెంట్. ఈ దేశంలో ఎక్కడా, ఏ రాష్ట్రంలో లేనంత పెద్ద ఎత్తున మన రాష్ట్రంలో చేయడం జరిగింది. దీనిని ఇంకా ముందుకు తీసుకు పోవలసిన బాధ్యత, అవసరం మన మీద ఉంది. వీటిలో ముఖ్యంగా రికవరీ 99 శాతం వస్తున్నది. అందుకు కారణం పావలా వడ్డీని మనం ఇవ్వడమే . ఆ విధంగా ప్రతి ఒక్కరూ పావలా వడ్డీని కడితే 50 పైసలు ఏదైతే తగ్గుతుందో ఇదాని వల్ల రికవరీ మనకు రావడం జరిగింది. ఈ కార్యక్రమం సక్సెస్ కావడానికి ఈ పావలా వడ్డీయే కారణం . డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెసు పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని ప్రతి మహిళా ఈ రాష్ట్రంలో అభినందిస్తున్నది.

డా. రాజశేఖర రెడ్డి గారు చదువు మేరకు డాక్టరు గారు. కానీ ఆయన కొన్ని రోజులు ప్రాక్టీసు కూడా చేశారు. ముఖ్యమంత్రిగా వారు ఈ రోజు కూడా ప్రాక్టీసు చేస్తున్నారు. ప్రతి రోజూ ఒక రెఫరల్ హాస్పిటల్ మాదిరిగా ముఖ్యమంత్రి గారు 45 నిమిషాలు పేషెంట్సును చూస్తారు. రోగులు ఎవరైతే వారికి కలిగిన జబ్బుకు కావలసిన ధనాన్ని ఎఫర్ట్ చేయలేరో, వారి ప్రాణం పోయే రోగాలు కలిగి ఉన్నారో అటువంటి రోగులందరి కోసం గత రెండున్నర సంవత్సరాల కాలంలో 121 కోట్ల 74 లక్షలరూపాయలు శాంక్షన్ చేయడం జరిగింది. నీడ్ ఉన్న 42 వేల మంది రోగులకు ఈ రిలీఫ్ ఫండ్ ఇవ్వడం జరిగింది. దీనిలో యావరేజ్ తీసుకుంటే ప్రతి సంవత్సరం రూ. 49 కోట్ల రూపాయలు చొప్పున ఈ రెండున్నర సంవత్సరాలుగా సి.ఎమ్ రిలీఫ్ ఫండు నుంచి వచ్చింది.

నేను 5 సంవత్సరాల కాలం అపోజిషన్ పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నాను. అప్పుడు నా వద్దకు ఒక కేసు వచ్చింది. నేను మా జిల్లాకు సంబంధించిన వారు ముఖ్యమంత్రిగా ( చంద్రబాబు నాయుడు ) ఉన్నారని, వారు కనికరం చూపుతారని ఆశించి, వారిని రిలీఫ్ ఫండు అడిగితే, రూ. 10 వేలు వారు శాంక్షన్ చేశారు. ఆ ఒక్క కేసుకూ నేను ఎమ్మెల్యేగా 5 సంవత్సరాలు ఉన్నప్పటికీ , ఆ 5 సంవత్సరాలు గడచిపోయినప్పటికీ డబ్బు రాలేదు. అపోజిషన్ పార్టీ లీడరుగా డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి ద్వారా కూడా నేను వారికి లేఖ రాయించడం జరిగింది. అయినప్పటికీ డబ్బు రిలీజ్ కాలేదు. దురదృష్టవశాత్తూ రోగి చనిపోవడం జరిగింది. అటువంటి పరిస్థితులు అప్పుడు ఉండేవి. కానీ ఈ నాడు డాక్టరే సి.ఎం కాబట్టి, ఈ రోజు ఈ విధంగా సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి రోగులకు డబ్బు శాంక్షన్ చేయడం జరిగిందని స్పష్టంగా చెప్పాలి.

అదే విధంగా ఛైల్డ్ హార్ట్ ఆపరేషన్సు విషయాన్ని ఒకసారి ఒక ఉద్యమం ద్వారా ముఖ్యమంత్రి గారి నోటీసుకు తీసుకురాగానే , వారు 12 సంవత్సరాల కంటే తక్కువ వయసు కలిగిన పిల్లలు హార్టు డిసీజ్ కలిగి ఉంటే , అటువంటి వారందరికీ కూడా తప్పకుండా ఆపరేషన్సు చేయించాలని చెప్పడం జరిగింది.

హాస్పిటల్సును అప్‌గ్రేడ్ చేయడం ఒక్కటే కాకుండా, ప్రయివే టు హాస్పిటల్సును కూడా భాగస్వామ్యులను చేసి దగ్గర దగ్గర 5వేల 851 ఆపరేషన్సు ఇంటర్‌వెన్షన్స్ ఇప్పటి వరకూ చేశారు. రెండవ సారి మరి కొంత మందిని గుర్తించడం జరిగింది. దానిలో ఇంకో 6 వేల మంది వచ్చారు. వారికి ప్రణాళికా బద్ధంగా ఖచ్చితంగా ఇవన్నీ చేయడానికి మా ప్రభుత్వం సిద్ధంగా ఉందని , పేదవారు, ప్రాణాలను కాపాడవలసిన బాధ్యత మా ప్రభుత్వానికి ఉంది. ప్రభుత్వం వారి రెస్క్యూకు వస్తున్నదనే ఈ సి.ఎం రిలీఫ్ ఫండును, ఛైల్డ్ ఆపరేషన్స్ ఫండుగా తీసుకునేందుకు ప్రభుత్వం చేస్తున్నది. పిల్లలకు ఆపరేషన్సు చేస్తున్నది.

ఇండస్ట్రీస్ కు సంబంధించి. ఐ.టిలో 50 శాతం పెరుగుదల ఉంది. ఎస్ఇజెడ్ పెద్ద ఎత్తున ప్రభుత్వం ఆర్థికంగా మేలు కలిగించే విధంగా ఉంది. ఈ రాష్ట్రానికి వ్యవసాయం, వ్యవసాయంతోబాటు అన్ని అంశాలలో పేద వారికి ఒక ప్రక్క మేలు చేస్తూ, పేద వారికి గృహం కల్పిస్తూ, సాగు నీరు, త్రాగు నీరు ఇస్తూ, నివసించేందుకు మంచి ప్రదేశం ఉండే విధంగా , జబ్బులకు వారు దూరంగా ఉండే విధంగా కార్యక్రమాలను ఈ ప్రభుత్వం చేస్తున్నది. ఖచ్చితంగా ఈ ప్రభుత్వం ఇంకా ఇందులో ముందుకు తీసుకు పోవలసిన బాధ్యత మనపైన ఉంది. కాబట్టి దానిని గురించి రాబోయే రెండు సంవత్సరాలలో ఖచ్చితంగా డా. రాజశేఖర రెడ్డి గారు ముందుకు తీసుకు పోతారు. వారిని మనం అభినందించక తప్పదు. ఇది డబ్బుతో కూడిన స్కీము. అయినా కూడా వారు చాలా ధైర్యంగా, డైనమిక్‌గా ముందుకు పోతున్నారు. వారిని మనం అభినందించక

తప్పదు.   దీనిని ఇంప్లిమెంట్ చేయడంలో ఇంకా ప్రభుత్వం శ్రద్ధ చూపాలని ప్రభుత్వాన్ని కోరుకుంటూ, నాకు అవకాశం ఇచ్చినందుకు అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER: Rajasekhar garu - you will second the Motion. Please complete by 12.30.

శ్రీ దేవినేని రాజశేఖర్ : అధ్యక్షా, ఈ నాడు ప్రవేశ పెట్టిన గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ, సోదరులు ఈ కిరణ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడిన దానిని నేను బలపరుస్తూ, కొన్ని విషయాలనుల నేను మీ దృష్టికి తీసుకు వస్తున్న విషయాలు ఉన్నాయని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ.11.40

అధ్యక్షా, 1994-2004 లో రాష్ట్రం చవిచూసిన రెవెన్యూ లోటును సరిదిద్దడంలో 2 1/2సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన లక్ష్యాలలో ఒకటి. మీకు తెలియచెప్పవలసిన అవసరం వున్నది. మీరు మేము అందరం కూడా ఆ రోజు సభలో సభ్యులంగానే ఉన్నాము. చంద్రబాబునాయడుగారు ఈ రాష్ట్రంలో అధికారం చేపట్టే నాటికి దరిదాపుల 15,137 కోట్ల రూపాయలు అప్పులో వుంది. అప్పటికి వడ్డీ కూడా 1529 కోట్ల రూపాయలు చెల్లిస్తున్నాము.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యాక్షా, చిన్న రిక్వెస్టు, వాళ్లు వున్నది 40 మంది సభ్యులు, మేము దగ్గర దగ్గర 180 మంది సభ్యులం, మేము మాట్లాడేటప్పుడు అడ్డు తగిలితే, మీరు ఒక్కనిముషం కూడా ఈ అసెంబ్లీలో మాట్లాడలేరు. మా డిబేట్ మేము చెప్పుకుంటాము, మీ డిబేటు మీరు చెప్పుకోండి మాకు అభ్యంతరం లేదు.   మా వ్యూస్ మేము చెప్పుకుంటాము, మీ వ్యూస్ మీరు చెప్పుకోండి. 2003-04లో ఆయన మాకు ప్రభుత్వం అప్పచెప్పేటప్పటికే 56 వేల కోట్ల రూపాయల అప్పుల్లో ఉన్నాము. అప్పుడు దరిదాపు 7 వేల కోట్ల రూపాయలు వడ్డీ చెల్లిస్తున్నాము. ఈ విషయాలు నేను ఎందుకు చెబుతున్నాను అంటే ఈ రాష్ట్రంలో రాజశేఖరరెడ్డిగారు అధికారంలోకి వచ్చిన తరువాత జల యజ్ఞం తీసుకున్నాము. అదే విధంగా చంద్రబాబునాయుడుగారి టైమ్‌లో ఈ 57 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి మహత్తరమైన కార్యక్రమాలు, నీరు-మీరు, వాటర్ షెడ్డ్, అవి అన్ని కూడా తీసుకున్నారు. వాటి అన్నిటిలోకి వెళదాము.   ఈ రాష్ట్రం జలయజ్ఞం ప్రాజెక్టులలో వాళ్లు 9 సంవత్సరాల కాలంలో 10వేల కోట్ల రూపాయులు ఖర్చుపెట్టారు. మేము 3 సంవత్సరాల కాలంలో 13 వేల కోట్ల రూపాయులు ఖర్చు పెట్టారు. ఈ 3 సంవత్సరాల కాలంలో కొత్తగా సాగులోకి తీసుకొచ్చింది 12 లక్షల ఎకరాలు.

( శ్రీ నాదెండ్ల మనోహర్ అధ్యక్షస్థానంలో ఉన్నారు)

నేను ఒకటే అడుగుతున్నాను, ఇవాళ పులిచింతల కట్టాలంటే కొంతమంది అభ్యంతరం పెడతారు. పోలవరం కట్టాలంటే కొంతమంది అభ్యంతరం పెడతారు, అదేవిధంగా పోతిరెడ్డిపాడు కట్టాలంటే కొంతమంది అబ్జక్షన్ పెడతారు. మా విధానాన్ని మేము పూర్తిగా చెబుతున్నాను. మా విధానం పులిచింతల కట్టాలి, పోలవరం కట్టాలి, గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేయాలి, అదే విధంగా పోతిరెడ్డిపాడు కట్టాలి . నీళ్లు లేని వాళ్లకి నీళ్లు ఇవ్వాలి. తెలంగాణా ప్రాంతం మొత్తాన్ని అభివృద్ధి పథంలో కావలసిన ప్రాజెక్టులన్ని కడతాము మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. ఇక్కడ నేను చెప్పేది ఒకటే, ఇవాళ వారి పేపరే ఈ నాడు పేపర్, నేను కాదనడంలేదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

దాంట్లో కొన్ని ఆర్టికల్సు వచ్చాయి. మీకు చెబుతున్నాను అయ్యా, మీ పేపరే రాసింది చెబుతున్నాను.

(అంతరాయం)

ఈ నాడు పేపర్లో కొన్ని ఆర్టికల్సు వచ్చాయి. ఈ నాడు పేపర్లో నీటిపారుదల రంగానికి చెందిన అటువంటి నిపుణులు చెప్పారు. దాంట్లో వీరయ్యగారు, ఎం .ఎల్. నరసింహమూర్తి, ఎన్.లక్ష్మీనారాయణశాస్త్రిగారు, వి. హనుమంతరావుగారు, జి.నాగేశ్వరరావుగారు, మీ క్యాబినెట్ మాజీ వ్యవసాయశాఖ మంత్రి వడ్డేశోభనాద్రీశ్వరరావు, మీ పార్టీ అధికార ప్రతినిధి మైసూరారెడ్డిగారు, వీళ్లు అందరు పోతిరెడ్డిపాడులో తీసుకెళ్లే వరదనీరు ఎవ్వరికి అభ్యంతరంలేదని చెప్పారు. అది ఒక సంవత్సరానికి దరిదాపుల 500, 700 టిఎంసిలు నీరు కృష్ణా నదిలో వృధాగాపోతుంది. దానిని పోనియకుండా అడ్డుకట్టవేసి త్రాగునీటికి, సాగునీటికి ఆ వరద నీటిని మళ్లించుకోవాలని ఉద్దేశ్యంతో అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావుగారు పెట్టినటువంటి ఒక టిఎంసి వాటర్‌ను ఈ రోజు 4 టిఎంసి వాటర్‌గా పెట్టి అక్కడ సస్యశ్యామలం చేసుకోవడం తప్పా, నిపుణులు చెప్పారు. మీ పార్టీ వారు మైసూరారెడ్డి గారు చెప్పారు, మీ క్యాబినెట్ మాజీ మంత్రి శోభనాద్రీశ్వరరావుగారు చెప్పారు, ఆర్టికల్సు రాసారు. ఇవాళ మీలో మీకు భిన్నమైనా అభిప్రాయాలు ఉన్నాయి. ఇవాళ పోలవరం కట్టాలని చెప్పి మీసోదరుడు, మాసోదరుడు, నేను కూడా ఆ రోజు కలసి ఉన్నాము. వడ్డే వీరభద్రరావుగారు రాజమండ్రి నుంచి పోలవరం ప్రాజెక్టు కట్టాలని కాలినడకన హైద్రాబాదుకు వచ్చారు. చంద్రబాబునాయుడుగారు ఆ వేళ పోలవరం కట్టాలని రిప్రజంటేషన్ ఇచ్చారు.పోలవరం కట్టాలనేదే నా ధ్యేయం అవి చంద్రబాబునాయుడు గారు అన్నారు. అది ఎక్కడికి వెళ్లిందో తెలియదు. మొన్న మా మిత్రులు సిపిఎం పార్టీ వారు పోలవరం వద్దు అని చెప్పి అక్కడ ధర్నా చేశారు.

ఉ.11.50

అక్కడ లాఠీఛార్జ్ జరిగింది. బంద్‌కు పిలుపనిచ్చారు. పోలవరంవద్ద జరిగినదానికి తెలుగుదేశంపార్టీవారు కూడా సహకరించారు. నేను ఒక్కటే అడుగుతున్నాను. 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన గౌరవనీయులైన చంద్రబాబునాయుడుగారిని ఒకే ఒక్క మాట అడుగుతున్నాను. మా జలవిధానం మేము చెప్పాము. ఇవి కట్టాలని మేము చెప్పాము. పోలవరంనుండి నీరు తీసుకువచ్చి 80 టి.ఎమ్.సి.లు కృష్ణానదిలో కలపాలని చెబుతున్నాము. పులిచింతల, పోతిరెడ్డిపాడు, దేవాదుల, దుమ్ముగూడెం, నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్, ప్రాణహిత, గాలేరు–నగరి, కె.సి. కెనాల్, శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ వరదనీటి కాలువ మొదలగునవి కడతామని అంటున్నాము. మాయొక్క జలవిధానం దాచుకోవటంలేదు.

డా. ఎన్. జనార్దనరెడ్డి: మంత్రిపదవి ఇస్తారులే, కూర్చో.

శ్రీ దేవినేని రాజశేఖర్: అధ్యక్షా, ఆయనకు ఇంకొకసారి చెబుతున్నాను. నీకు గుర్తు ఉందో, లేదో నాకు తెలియదు. నేను కేబినెట్ మంత్రిగా ఉన్నప్పుడు నువ్వు శాసనసభ్యుడుగా ఉండగా నేను, చంద్రబాబునాయుడు కలసి నీ జిల్లాకు వచ్చాము. ఆవేళ సత్యం అనే ఎమ్.ఎల్.ఎ. చనిపోయాడు. ఆరోజు కేబినెట్ మినిస్టర్ నెహ్రూ బ్రహ్మాండంగా పనిచేస్తున్నాడని నువ్వూ, చంద్రశేఖర్ అన్నారు. తరువాత మేము విజయనగరం వెళ్లాము. డాల్ఫిన్ హోటల్‌లో చంద్రబాబునాయుడుగారు పిలిచారు. వారి విధానం చెప్పారు. నేను క్లియర్‌గా చెప్పాను. ఎన్.టి. రామారావుగారు పార్టీ పెట్టుకున్నారు……………..

(తెలుగుదేశం సభ్యులనుండి అంతరాయం)

మంత్రి కావాలనుకుంటున్నానని మీరే అన్నారు కదా? నాకు మంత్రి కావాలో, వద్దో చెప్పాలి కదా అధ్యక్షా.

CHAIRMAN: Let him explain. మీరు కూర్చోండి.

శ్రీ దేవినేని రాజశేఖర్: అధ్యక్షా, డాల్ఫిన్ హోటల్‌కు పిలిచి వారియొక్క విధానం చెప్పారు. దానితో నేను వ్యతిరేకించాను. నేను ఒకటే చెప్పాను. ఎన్.టి. రామారావుగారు పార్టీ పెట్టుకున్నారు. ఎన్.టి. రామారావుగారు మాలాంటి వందలమందిని తయారుచేశారు. ఆయన మీద నేను తిరుగుబాటు చేయను, తిరుగుబాటు చేయవలసిన అవసరం కూడా లేదని ఆరోజు నేను మంత్రిపదవిని కూడా కాదనుకుని వచ్చాను.

(తెలుగుదేశంపార్టీ సభ్యులనుండి అంతరాయం)

అధ్యక్షా గుమ్మడికాయల దొంగలెవరంటే భుజాలు ఎందుకు తడుముకుంటున్నారు?

(తెలుగుదేశంపార్టీ సభ్యులు ఈ సందర్భంగా తమ సీట్లను వదలి గౌరవ సభాపతి పోడియంవద్దకు వచ్చారు)

శ్రీ కె. సుబ్బారాయుడు: ఏమి మాట్లాడుతున్నారండీ?

శ్రీ డి. నరేంద్రకుమార్: ఎవరెవరు ఏమేమి చేశారో బయట మాట్లాడదాం రమ్మనండి. సబ్జెక్ట్‌పైన మాట్లాడమనండి.

ఛైర్మన్: కూర్చోండి.

శ్రీ కె. సుబ్బారాయుడు: ఏమి కూర్చోవాలి సర్? ఆయన ఏమి మాట్లాడుతున్నాడండీ?

CHAIRMAN: I request all of you to go back to your respective seats.

(ఈ సందర్భంగా పోడియంవద్దకు వచ్చిన తెలుగుదేశంపార్టీ గౌరవసభ్యులు పోడియంను వదిలి తమతమ సీట్లలో ఆశీనులయ్యారు)

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి: అధ్యక్షా, రన్నింగ్ కామెంట్రీ వద్దు. ఆయనకు వారి భాగోతం అంతా తెలుసు కాబట్టి ఆయన చెబుతారు. రన్నింగ్ కామెంట్రీ లేకుండా గమ్మున కూర్చుంటే సభ సజావుగా జరుగుతుంది సర్.

ఛైర్మన్: నెహ్రూగారూ, డిబేట్‌లోకి వెళ్లండి, on the subject please.

శ్రీ దేవినేని రాజశేఖర్: అధ్యక్షా, నేను డిబేట్‌లోకే వెళుతున్నాను. పూర్తిగా డిబేట్ మీదే కాన్‌సన్‌ట్రేట్ చేస్తున్నాను. డిబేట్‌లో ఉన్న నిజాలు చెబుతున్నాను. ఆ నిజాలు చెబుతుంటే మంత్రిపదవి అని అంటారేమిటి? నేను చెప్పేదేమంటే ఆరోజు మిమ్మల్ని, మంత్రిపదవిని తృణప్రాయంగా వదలాను. మీలాగా వెన్నుపోటు పొడవలేక నేను నా ఎన్.టి. రామారావుగారి ప్రక్కన నిలబడి ఇటువైపుకు వచ్చానని చెబుతున్నాను.

శ్రీ డి. నరేంద్రకుమార్: లక్ష్మీపార్వతికోసం సూట్‌కేసులు మోసింది కూడా మాకు తెలుసు.

శ్రీ దేవినేని రాజశేఖర్: నీకేమి తెలుసు? నువ్వు ఆ రోజు పుట్టలేదు.

శ్రీ డి. నరేంద్రకుమార్: నువ్వు సూట్‌కేసులు తీసుకుపోయిన రోజు మేము ఉన్నాము.

శ్రీ దేవినేని రాజశేఖర్: ఈ రాష్ట్రం మొత్తం మీద జలవిధానం పెట్టి ప్రతి ఏరియాకు నీరు అందాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిగారు దగ్గర ఉండి పరిశీలిస్తూ ఈనాడు ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లు కడుతుంటే వారికి చీమలు, జెర్రులు కుడుతున్నాయి. ముఖ్యమంత్రిగారిని ఒకటే కోరుతున్నాను. అయ్యా, మీరు హెలికాప్టర్‌లో సర్వే చేస్తున్నారు. మా నెల జీతాలు ఇస్తాము. వాటితో ఇంకొక హెలికాప్టర్‌లో ప్రతిపక్ష నాయకులుగా ఉన్న చంద్రబాబునాయుడుగారు, నర్సింహయ్యగారు, ఇక్కడ ఉన్న పెద్దలందరునూ తీసుకెళ్లి ఈ ప్రాజెక్ట్‌లు ఎంతవరకు పూర్తయ్యాయో దగ్గర ఉండి చూపించాలని కోరుతున్నాను.

డా. ఎన్. జనార్దనరెడ్డి: రెడీ, మేము స్వాగతిస్తున్నాము.

శ్రీ దేవినేని రాజశేఖర్: అధ్యక్షా, ఒక చిన్న ఎగ్జాంపుల్ చెబుతాను. కావేరి నదీజలాల విషయమై ట్రిబ్యునల్ తీర్పు వచ్చింది. అక్కడ పరిస్థితి మనలాగా లేదు. అన్ని పార్టీలు ఏకత్రాటిపై నిలబడ్డాయి. అక్కడ చిన్న గుంట కట్టాలన్నా ఒకే మాట, ఒకే బాట. ఎక్కడకు వెళ్లాలన్నా, ఏమి చేయాలన్నా, ఆలమట్టి ఎత్తు పెంచుకోవాలన్నా, కావేరి లేక ఇతర నదీజలాలు కావాలనుకున్నప్పుడు వారంతా కలసి పోరాడుతున్నారు. అధ్యక్షా, ఇక్కడ పరిస్థితి ఏవిధంగా ఉన్నది? ఇక్కడ ఏదైనా ప్రాజెక్ట్ కట్టాలంటే దానికి కోర్టులో ఏవిధంగా అడ్డుపడాలి, లేదా ఇక్కడ ఉన్న రహస్యాలన్నింటినీ ప్రక్క రాష్ట్రాలలో ఏవిధంగా చేరవేయాలి, ఆ రాష్ట్రాలతో ఏవిధంగా అబ్జక్షన్స్ రెయిజ్ చేయాలి, ఆ ప్రాజెక్ట్‌లు కట్టకుండా ఏవిధంగా చేయాలనే ఆలోచనే తప్ప మరొకటి లేదు. వారిని చూసైనా సిగ్గు తెచ్చుకుందాము. వారు ఏవిధంగా ఉన్నారు, వారి రాష్ట్రానికి కావలసిన జలవిధానాన్ని ఏవిధంగా సాధించుకుంటున్నారు, మనం ఏవిధంగా సాధించుకోవాలి, మనమంతా కలసికట్టుగా ఉండి ఏవిధంగా తెచ్చుకోవాలనే ఆలోచన చేయాలని సభ్యులందరినీ కోరుతున్నాను.

అధ్యక్షా, తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు దేవగౌడను ప్రధానమంత్రిని చేసిన పెద్దలు చంద్రబాబునాయుడుగారు. అది మనమందరం ఒప్పుకోవాలి. అదేవిధంగా ఆయనను మార్చి గుజ్రాల్‌ను ప్రధానమంత్రిగా చేసింది కూడా ఆయనే. వాజ్‌పేయి అధికారంలో ఉన్నప్పుడు కంప్లీట్‌గా సపోర్ట్ చేసింది చంద్రబాబునాయుడే. ఆరోజు వారందరినీ వాటేసుకుని ఉన్నారు. అటువంటివారు ఆనాడు ఈ రాష్ట్రానికి తెచ్చిన అనుమతులు ఎన్ని? 17 మాత్రమే. మాయొక్క రెండున్నర, మూడు సంవత్సరాల వ్యవధిలో 79 ప్రాజెక్ట్‌లకు అనుమతులు తెచ్చాము. ఈ దేశం మొత్తంలో చక్రం తిప్పామని అన్నారు. కొల్లేరు ప్రక్షాళన చేయటం వారి వల్ల కాలేదు. 1999-2004 సంవత్సరాల లోపు కొల్లేరును పూర్తిగా ఆక్రమించారు. ఒక గజం స్థలం కూడా లేకుండా చెరువులే చెరువులు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆజ్ఞలతో రాజశేఖరరెడ్డిగారి పుణ్యాన ఈరోజు కొల్లేరు ప్రక్షాళన చేయబడింది. విదేశీ పక్షులు వస్తున్నాయి. విహారయాత్రా స్థలంగా, టూరిజం ప్లేస్‌గా అది అభివృద్ధి చెందుతోంది. గోదావరి డెల్టా, కృష్ణా డెల్టా ప్రక్షాళన, మోడ్రనైజేషన్ చేయటానికై ఒక్కొక్క జిల్లాకు రూ.5,000 కోట్లు పెట్టటం జరిగింది. ఎక్స్‌పర్ట్స్ కమిటి వచ్చింది. వాటిని ఫైనలైజ్ చేశారు. బుడమేరును కూడా ప్రక్షాళనచేసిన ఘనత ఏదైనా ఉందంటే ఈ రాష్ట్రప్రభుత్వానికి, రాజశేఖరరెడ్డిగారికే దక్కుతుందని మనవిచేస్తున్నాను.

మ.12.00

వారి హయాంలో ఎక్కడా ఒక కాలువ త్రవ్వ లేదు. ఒక చెరువు నిర్మించలేదు. అదేమంటే నీరు-మీరు, ఇంకుడు గుంతలు అన్నారు. నేను చెబుతున్నది సోదరులు ఒకసారి మనస్సాక్షితో ఆలోచించమని కోరుతున్నాను. మీరు పెట్టిన ఇంకుడు గుంతలు ఈ రాష్ట్రంలో ఎక్కడైనా ఉన్నాయా? మీరు చేసిన నీరు-మీరు కార్యక్రమంతో ఏమైనా చేయగలిగారా? మీరు పెట్టిన వాటర్‌షెడ్ కార్యక్రమాలతో ఏమైనా అభివృద్ధి జరిగిందా?

(తెలుగుదేశం వైపు నుండి అంతరాయం )

నేను ఎస్టిమేట్స్ కమిటీ పర్యటనలో చంద్రబాబు నాయుడు గారి సొంత జిల్లా అయిన చిత్తూరు జిల్లా వెళ్లాను. అక్కడ వాటర్‌షెడ్ కార్యక్రమం క్రింద ఒక్క ప్రోగ్రాం కూడా లేదు. దాని కోసం రు. 110 కోట్లు ఖర్చు పెట్టారు. కాని నామరూపాలు కూడా లేవు. ఆ డబ్బులు ఏమయ్యాయో తెలియదు. నేనది ఒకటే. మేం అప్పులు తీసుకొస్తున్నాం. ఖర్చు పెడుతున్నాం. మీరూ అప్పులు తెచ్చారు. దాదాపు రు. 45 వేల కోట్లు తెచ్చారు. కాని ఒక్క ప్రాజక్ట్ అయినా కనపడుతోందా? ఏదైనా చూపించగలరా? ఈ రోజు నేను రాజశేఖర రెడ్డి గారిని ఒక్కసారి ఈ ప్రభుత్వంలో పనులు ఎలా జరుగుతున్నాయో మీ అందరినీ హెలికాప్టర్‌లో తీసుకెళ్లి చూపించమని కోరుతున్నాను.

(తెలుగుదేశం వైపు నుంచి అంతరాయం )

ఇవ్వాళ ప్రతి ఊరిలోని చెరువులు బాగు చేయాలనే ఉద్దేశంతో దరిదాపుగా రు. 572 కోట్లు ఖర్చు పెడుతున్నారు. అదే విధంగా మా జిల్లాలో బ్రహ్మయ్యరంగం అనేచెరువుంది. ఇంతవరకు అది నండిన పాపాన పోలేదు. మా ప్రభుత్వం వచ్చిన ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో ప్రతి సంవత్సరం కూడా చెరువును నింపుతూనే ఉన్నాం. అంతేకాదు ఆ చుట్టుప్రక్కల ప్రాంతం మొత్తానికి కూడా సాగునీరు అందిస్తున్న విషయం మీరు కాదని చెప్పగలరా అని అడుగుతున్నాను. నీరు -మీరు క్రింద మీరు ఎంత ఖర్చు పెట్టారు? దరిదాపుగా మీరు రు. 1600 కోట్లు ఖర్చు పెట్టారు. కాని అవి ఎక్కడైనా కనపడుతున్నాయా? అదేవిధంగా పనికి ఆహారం

పథకం క్రింద చెరువుల కోసం రు. 560 కోట్లు ఖర్చు పెట్టారు. ఎక్కడైనా ఒక్క రూపాయి పని జరిగిందా? అదేవిధంగా వాటర్‌షెడ్ పథకం క్రింద రు. 2000 కోట్లు ఖర్చు పెట్టారు. అందులో జరిగిన దుర్వినియోగం అందరికీ తెలిసిందే. ఏ జిల్లాలోనైనా వాటర్‌షెడ్ పని చేస్తున్నదా? ఇవ్వాళ మేం చేస్తున్న జలయజ్ఞానికి మా హైకమాండ్ ఉంది. పార్టీ అధ్యక్షురాలు ఉన్నారు. మా అబ్జర్వర్స్ ఉన్నారు. ఈ రాష్ట్రానికి వస్తున్నారు.జలయజ్ఞం ఏ విధంగా జరుగుతుందనేది చూస్తున్నారు.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

దిగ్విజయ్ సింగ్ గారు వచ్చారు. సోనియా గాంధి గారు వచ్చారు. వాళ్లు వచ్చి ఒకరు రాజశేఖర రెడ్డి గారిని భగీరథుడని పొగిడితే చంద్రబాబు నాయుడు గారు కుర్చీలో కూర్చోలేరు. ఆయనకున్నంత అసహనం ఎవరికీ లేదు. దిగ్విజయ్ సింగ్ గారు వచ్చి వినోబా భావే వంటి వారని అంటే ఆయన ఎందుకు ఫీల్ అవుతున్నారో నాకు అర్థం కావటం లేదు. మన్మోహన్ సింగ్ గారు వచ్చి ఆయనను పొగిడితే ఆయనకెందు కంత బాధో నాకు అర్థం కావటం లేదు. మా పార్టీ వాళ్లు పాపం జనార్ధన్ రెడ్డి గారు, శశిధర్ రెడ్డి గారు పొగడుతుంటే అరే, మనం ఇంత గొడవ చేస్తున్నామే ..... రాజశేఖర రెడ్డి గారిని పొగడుతున్నారేమిటని బాధ పడాలి కాని మీరెందుకు బాధ పడతారు? మా నాయకులు వచ్చి మేం చేస్తున్న పనుల గురించి పొగడుతూ వుంటే ..... అంత బలమైన నాయకుడు ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉంటే ఇంకో పది సంవత్సరాలు ఈ కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రాన్ని ఏలుతుందనే ఉద్దేశంతో ఈ రాష్ట్రంలో వారి యొక్క నాయకులు వచ్చి పొగిడితే వాళ్లకి అధికారం దక్కదనే ఉద్దేశంతో బాగా అసూయ ఆయన ముఖంలో కనపడుతోంది.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

చెప్పనివ్వండయ్యా ..... కంటిన్యుటీ పోతుంది .....

( కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం )

అధ్యక్షా, నా పాత మిత్రులందరికీ ఒక చిన్న సలహా ఇస్తున్నాను ...... నేనేదో క్రిటిసైజ్ చేస్తున్నాని బాధపడకండి ....... మీ అంతట మీరే ఒకసారి ఆలోచించుకోండి ...... పార్టీ అంటే ఎదుటి పార్టీ వ్యతిరేకత మీద పునాదుల కట్టుకోవటం నేర్చుకోకండి ..... మీ ఆర్గనైజేషన్‌ను మీరు డెవలప్ చేసుకోండి ..... ఎంత సేపూ రాజశేఖర రెడ్డి గారిని ఏమి చేద్దామా అని ఆలోచించకండి .......

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

కూర్చోవయ్యా ..... కూర్చోండి ...... ఈనాడు పేపర్లో వంద కోట్ల రూపాయలు ఎక్సెస్ అని పడిందనుకోండి. మధ్యాహ్నానికి ఎన్‌టిఆర్ భవన్‌లో ప్రెస్ మీట్ ఉంటుంది. కాబట్టి ఫస్ట్ మీ ఆర్గనైజేషన్ మీద మీరు కాన్‌సంట్రేట్ చేసుకోండి. అంతేకాని మీరు మీడియా మేనేజ్‌మెంట్ మానేసి మీ పునాదులు మీరు కట్టుకుంటే రాబోయే కాలంలో ఏదైనా ఆశ ఉంటుంది. అధికారంలోకి వచ్చే అవకాశం ఉంటుంది. ఆ విషయాన్ని గుర్తు పెట్టుకోండి.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

అధ్యక్షా, నోముల నర్సింహయ్య గారు కూడా ఇక్కడున్నారు .... అయ్యా, నర్సింహయ్య గారూ, నిజాలు, నిర్వాకాలు మీరు రిలీజ్ చేసిన పుస్తకమే ఇది ....... లాస్ట్ టైం అనుకుంటాను .... ఇప్పుడు మీ మిత్రపక్షమైన చంద్రబాబు నాయుడు గారిని చెప్పమని అడుగుతున్నాను.

(ఈ దశలో తను మాట్లాడటానికి అవకాశమివ్వాలని శ్రీ నోముల నర్సింహయ్య గారు కోరసాగారు ..... )

నేను ఒక విషయం చెబుతాను. తరువాత మీరు మాట్లాడుదురు గాని ........ అధ్యక్షా, మా జిల్లాలో పుచ్చలపల్లి సుందరయ్య గారు గన్నవరం కాన్స్టిట్యుయన్సీనుంచి కంటెస్ట్ చేశారు. నేను నా చిన్నతనంలో నిక్కర్లు వేసుకునే కాలంలో ఆయన మా జిల్లాలో ప్రముఖ పాత్ర పోషించారు. ఆయన మీటింగ్ ఉందంటే నిక్కర్లు వేసుకునే కాలంలో కూడా పరుగెత్తుకుని వెళ్లే వాళ్లం. అట్లాగే చంద్ర రాజేశ్వర రావు గారు కూడా. ఆ విధంగా స్ఫూర్తి నిచ్చిన లీడర్స్ వాళ్లిద్దరూ. నిజంగా ఈ దేశానికి అలాంటి నాయకత్వం దొరకడమనేది చాలా కష్టం . దురదృష్టమేమంటే అలాంటి వారు ఈ నాడు మన మధ్యలో లేకపోవటమే. తరువాత ఆ స్థాయిలో నేను రాఘవులు గారిని ఊహించుకున్నాను. నిజంగా పుచ్చలపల్లి సుందరయ్య గారు లేనప్పటికి కూడా రాఘవులు గారి లాంటి వారు రెండవ పుచ్చలపల్లి సుందరయ్య గారి లాగా ఈ రాష్ట్రంలో పుట్టారు కాబోలు అనుకున్నాను. ఆ విధంగా ఫైటింగ్ నేచర్ ఉన్న వారు అనుకున్నాను.

మ.12.10

కాని ఈరోజు మీరు ఏమి మాట్లాడుతున్నారు? పెట్టుబడిదారీ వ్యవస్థకు మీరు కొమ్ముకాస్తున్నారా? లేక పేద ప్రజల కోసం పోరాడుతున్నారా మీరు? ఎటు వెళుతున్నారు మీరు ఈరోజు? రాఘవులు గారంటే మాకు చాలాచాలా అభిమానం ఉండేది . కాని మొన్న జరిగిన జడ్పిటిసి ఎన్నికల్లో ఏమి చేశారు? రాజశేఖర్ రెడ్డిగారి పాలసీలు మీకు నచ్చలేదంటే అభ్యంతరం లేదు. మీరు రెండు జడ్పిటిసి స్థానాలు ఇస్తారా, ఇవ్వరా? లేకపోతే తెలుగుదేశం పార్టీతో జతకట్టమంటారా, అని అడిగారు రాఘవులుగారు. ఇది కూడా ఒక పాలసీ యేనా? అంతటి గౌరవం వున్న రాఘవులగారు ఆవిధంగా వ్యవహరించడం వల్ల నా మనసుకు బాధ కలిగింది, నాలో ఉన్న బాధను వ్యక్తం చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, పాపం మన నెహ్రూగారు(దేవినేని రాజశేఖర్) పోయిన శాసనస భలో లేరు. పెద్దలు రాజశేఖర్ రెడ్డిగారి వెంట నేను, ఇతర ప్రతిపక్షాల సోదరులు, ఇప్పుడు అధికార పక్షంలో ఉన్న సోదరులు పదకొండు రోజులు కఠినమైన ఉపవాసం, నిజమైన ఉపవాసం చేశాం . నేను చెప్పదలుచుకు న్నదేమంటే, సుందరయ్యగారి వారసత్వాన్ని రాఘవులుగారు గాని, నేను గాని కాదనం . ఖచ్చితంగా మేము ఆయన వారసులమే . అయితే అది వారికి ఎటువైపు అద్దాలుపెట్టుకుంటే అటువైపు కనబడుతుంది. మమ్ము లను ఏదో వారితో(తెలుగుదేశం) జత కట్టేశారు. మేము వారితో జటకట్టి ఉంటే మీ మన్మోహన్సింగ్ గారు అక్కడ ప్రధానమంత్రిగా వుండరు, అది మీరు మరచిపోతున్నారు. కేంద్రంలో కనీస ఉమ్మడి కార్యక్రమం పెట్టుకుని మిమ్ములను అక్కడ మోస్తున్నాం . కేంద్ర మంత్రులుగా మన రాష్ట్రానికి చెందిన వారు కూడా ఉన్నారు. కనీస ఉమ్మడి కార్యక్రమం ఒకటి వుంది కాబట్టే ఈరోజు ఉపాధి హామీ పథకాన్ని తీసుకొస్తే భుజాలు ఎగేసుకుంటున్నారు. మీ రాజీవ్గాంధీగారు వున్నపుడు 400 సీట్లు వచ్చినా అది రాలేదు. మా రాజకీయ ఎదు గుదలకు అనేక రకాలుగా ప్రజా తోడ్పాటుంది. మీకు అధికారం వచ్చిన తర్వాత భస్మాసుర హస్తాన్ని మా నెత్తి మీద పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు, మీ ప్రభుత్వం కూలిపోతుందనడానికి జడ్పిటిసి ల విషయమే కాదు,

మీరు కోఆపరేటివ్ ఎన్నికలలో ఏమి చేశారో ఒకసారి చూసుకోండి. దాని తర్వాత జరిగిన గ్రామ పంచాయ తీలు, మున్సిపల్ ఎన్నికలలో ఏమి చేశారు? స్థానికంగా మీరు చిచ్చుపెడితే మా పార్టీ ఎదుగుదలకు మేము చేసిన దాన్ని తప్పు పడుతూ మమ్ములను తెలుగుదేశం పార్టీ మిత్ర పక్షమంటే ఎలా? అసలు మిత్ర పక్షం మీరే. తొమ్మిది సంవత్సరాలు పోరాటం చేసి, అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడిచిపోయిన తర్వాత కూడా మీరంటున్న ఇందిరమ్మ రాజ్యం రాష్ట్రంలో దేవతావస్త్రంలో అగుపడుతోంది. అది మరచిపోయి మాట్లాడుతు న్నారు, నెహ్రూగారు మీరు మీ ప్రభుత్వానికి సలహా ఇచ్చేది పోయి ఈవిధంగా చెప్పడం భావ్యం కాదు, మేము కనీస ఉమ్మడి కార్యక్రమంలో ఇంకా ఉన్నాం, మేము కాంగ్రెస్ పార్టీని వదలిపెట్టి వుంటే మీ ప్రధానమంత్రి ఈరోజు అక్కడ వుండరు. అది గమనించకుండా మమ్ములను వేరే వాళ్లతో జతకట్టకండి .

శ్రీ దేవినేని రాజశేఖర్ : రాఘవులుగారు మామిత్రులని చెబుతున్నాను . అధ్యక్షా, 2001 లో ఈనాడు పేపరులో ఒక ఆర్టికల్ వచ్చింది. చంద్రబాబు నాయుడుగారు పెట్టిన పథకాలపై ఆర్టికల్ వచ్చింది.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం-అధికారంలోకి వచ్చి మూడేళ్లయినా మీరు ఏమి చేశారని అన్నారు )

కంపేర్ చేసుకోవాలా వద్దా? మీరు తొమ్మిది సంవత్సరాలు అధికారంలో వున్నారు కదా? మీరు ఏమి చేశారో చెబుతున్నాను. వారి హయాంలో కొన్ని సంక్షేమ పథకాలు పెట్టారు. ఎస్‌సి, ఎస్‌టిలకు ముందడుగు, చైతన్యం స్కీములు, అల్పసంఖ్యాకులకు రోష్నీ అన్నారు, బిసి లకు ఆదరణ పథకమన్నారు, యువతకు సిఎంఇవై, వికలాంగులకు చేయూత, మహిళలకు దీపం పథకమని చెప్పారు. వీటి గురించి ఈనాడు దినపత్రికలో ఒక ఆర్టికల్ వచ్చింది. నాగం జనార్ధన్‌రెడ్డిగారు అప్పుడు కేబినెట్ మినిష్టర్‌గా చేశారు, అసలు ఈ కార్యక్రమాలు వారికి గుర్తున్నాయో లేదో చెప్పాలని కోరుతున్నాను. సరిగ్గా ఒకదానికైనా మీరు బడ్జెటు ఎలాట్ చేశారా? ఈ విషయం నేను చెప్పలేదు, ఈనాడు ఆర్టికల్‌లో చెప్పారు. ఈ కార్యక్రమాలు అటకెక్కాయా అని అడిగారు, ఎందుకు మీరు పేపరు మీద పెడుతున్నారని అడిగారు. మేము ఇందిరమ్మ గ్రామాలను ప్రకటించాం . ఇందిరమ్మ గ్రామాలను రాష్ట్రమంతటా పెడతామని అనలేదు. పేపరు మీద ప్రకటన కోసం పెట్టలేదు. ప్రాక్టిక ల్‌గా మొదటి విడతగా జనాభాలో 30 శాతం, రెండో విడతలో 30 శాతం, మూడో విడత క్రింద మరో 30 శాతం పెడుతున్నాం . పక్కా ఇళ్లు 17 లక్షలు పూర్తి చేశాం, కొత్తవారికి సంబంధించి తొమ్మిది లక్షల వృద్ధాప్య పింఛన్లు ఇచ్చాం . సీనియర్ సభ్యులు జనార్ధన్ రెడ్డిగారు ఇక్కడే ఉన్నారు, రామకృష్ణుడుగారు కూడా ఉండివుంటే బాగుండేది. 1983 నుంచి నేటి వరకు, ఒక్క నాలుగు సంవత్సరాలు మినహా , నేను శాసనసభ్యునిగా వున్నాను. ఏనాడు కూడా ఒక్క గజం స్థలం పంచలేదు . కాని ఈరోజు మా అదృష్టం , గ్రామాల్లో మేము పంచు తున్నాం . ఇందిరమ్మ గ్రామాల్లో భూమిని సేకరించి ఎవరికైతే ఇళ్లు, ఇళ్ల స్థలాలు లేవో వారికి పంచుతున్నాం, ఎవరికైతే మరుగుదొడ్లు, ఎలక్ట్రిసిటీ కనెక్షన్, నీటి కనెక్షన్ లేవో వారికి ఇవన్నీ ఇందిరమ్మ గ్రామాలలో ఇస్తున్నాం . ఇందిరమ్మ గ్రామాలలో ఈ వసతులన్నీ కల్పిస్తున్నారు, అయితే అయ్యా, ముఖ్యమంత్రిగారూ, ఈ విలేజెస్‌లో డ్రైనేజీ వ్యవస్థను కూడా ఈ పథకంలో కలిపితే బాగుంటుందని నా సూచన . దానికి సెపరేటుగా బడ్జెటు లేదు కాబట్టి ఈ పథకంలో కలిపి టేకప్ చేయాలి. పట్టణ ప్రాంతాలలో జెఎన్ఎన్‌యుఆర్ఎం క్రింద టేకప్ చేస్తున్నారు కాబట్టి ఇందిరమ్మ గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థను కూడా టేకప్ చేయాలని ముఖ్యమంత్రిగారికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

అదేవిధంగా రాజీవ్ యువశక్తి పథకానికి సంబంధించి ముఖ్యమంత్రిగారికి ఒక సూచన చేస్తున్నాను. ప్రభుత్వం తరపున మీరు సబ్సిడీ ఇస్తున్నారు కాని బ్యాంకర్స్ ఎవ్వరూ కూడా రియాక్ట్ కావడం లేదు. దాని వల్ల ఈ పథకం విఫలమవుతోంది. దాన్ని మనం సరిజేసుకోవలసిన అవసరం వుంది. బ్యాంకర్స్‌తో మాట్లాడి, ఏదైతే సబ్సిడీ రిలీజ్ చేస్తున్నామో దానికి అనుగుణంగా బ్యాంకర్స్ రియాక్ట్ అయ్యే విధంగా ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను.
మ.12.20

పట్టణ ప్రాంతాలలో జెఎన్ఎన్‌యుఆర్ఎమ్ పథకాలను 2006-07 సంవత్సరాలకు సుమారు 35 ప్రాజెక్టులకు సెంట్రల్ గవర్నమెంట్ సహకారంతో రు.1875 కోట్లు, పేద ప్రజల మౌలిక సదుపాయాల కోసం రు.1108 కోట్లు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెడుతుంది. భూగర్భ డ్రెయినేజి, మంచినీరు, రోడ్లు, ఇళ్లు లేని వారికి ప్రతి చోట పక్కా ఇళ్లు పట్టణ ప్రాంతాలలో చేస్తున్నాము. పరిపాలనలో ఒక మిస్ అండర్‌స్టాండింగ్ జరిగింది. సగటున ప్రతి మనిషి ఎంత నీరు వాడుతున్నారో , ఏ విధంగా డిస్ట్రిబ్యూషన్ చేయాలనేది జెఎన్ఎన్‌యుఆర్ఎమ్‌లో ఒక కండిషన్. దానిలో భవంతులలో ఉండేవారు షవర్సు, లాన్స్, స్విమ్మింగ్‌పూల్సుకు ఇష్టం వచ్చినట్లుగా నీరు వాడుతున్నారు. ముఖ్యమంత్రిగారు మా విజయవాడ వచ్చినప్పుడు మధ్య తరగతి నుండి క్రింది తరగతి ప్రజానీకానికి నీటి మీటర్సు ఉన్నా ఛార్జ్ వసూలు చేయమని, వారికి కావలసిన వాటర్ ఎంతైనా ఇస్తామని అన్నారు. మిడిల్ క్లాస్ నుండి ఉన్నత స్థాయి వారందరికీ నీటి మీటర్సు పెట్టి విచ్చలవిడిగా నీరు వాడుకుంటున్న వారికి మీటర్సు పెట్టి ఛార్జ్ వసూలు చేస్తామని ముఖ్యమంత్రిగారు అన్నారు. ఉచిత విద్యుత్ ఇచ్చి పేద రైతులను ఎలా ఆదుకున్నారో పట్టణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి వారికి కావలసిన నీరు, ఇళ్లు, డ్రెయినేజి వ్యవస్థ, రోడ్సు ఏర్పాటు చేస్తున్నారు. అటువంటి కార్యక్రమాలను అప్రిషియేట్ చేయండి. ధనవంతులకు మీటర్సు పెట్టడాన్ని సపోర్టు చేయండి. మేము చేసే కార్యక్రమాలను బలపరచండి.

గవర్నర్ ప్రసంగంలో ఎస్ఇజెడ్‌లకు మాగాణి భూములను అక్వైర్ చేయము అని చెప్పారు. సాధ్యమైనంత వరకు పనికిరాని భూములను అక్వైర్ చేస్తామని అన్నారు. మాగాణి భూముల జోలికి వెళ్లకుండా పనికి రాని భూములలో ఎస్ఇజెడ్‌లను ఏర్పాటు చేస్తే మాకు అభ్యంతరం లేదు. మాగాణి భూములను యాక్సెప్ట్ చేయవద్దని ముఖ్యమంత్రిగారికి విన్నవిస్తున్నాను.

ఈ ప్రభుత్వం గొర్రెల పెంపకందార్లకు 50 శాతం సబ్సిడీ ఇచ్చి భీమా పథకం చేస్తుంది. పశువులకు కూడా అదేవిధంగా చేస్తున్నారు. ఆ విధంగా రాష్ట్రంలో ఉన్న పాడి పరిశ్రమను, కోళ్ల పరిశ్రమను, గొర్రెల పెంపకమును అభివృద్ధి చేయాలి. ఆ విధంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లాలి. ఆ విధంగా పేద రైతాంగాన్ని ఆదుకుంటూ సోనియాగాంధీగారి నాయకత్వంలో రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వం పనిచేస్తుందని మీ ద్వారా చెబుతున్నాను.

చివరిగా, మనం అంతా బాధ్యత గల పదవులలో ఉన్నాము. మనకు మనం ఎగతాళి చేసుకుంటుంటే, రాజకీయ నాయకుడంటే, ఎమ్ఎల్ఏ అంటే చాలా చులకనగా ఉంది. కొన్ని ఛానల్సులో మాయాబజార్లు, వికటకవులుగా చూపిస్తూ ఉంటే మనం అబాసుపాలు అవుతున్నాము. ఈ రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీ అయినా అధికారంలో ఉండవచ్చు. ముఖ్యమంత్రిగా చంద్రబాబుగారు కాని రాజశేఖర్ రెడ్డిగారు కాని ఎవరైనా

అధికారంలో ఉండవచ్చు. మనం శాసనసభలో ఉండి ప్రజలకు కావలసిన శాసనాలు చేయడం మన శాసనసభ్యుల కర్తవ్యం . ఆ శాసనాలు ఏ విధంగా అమలు చేయాలో రాజశేఖర్ రెడ్డిగారు చెబుతున్నారు. ఏ ముఖ్యమంత్రీ చేయని విధంగా ఈ రాజశేఖర్ రెడ్డిగారు చేస్తున్నారు. ప్రతి జిల్లాలో రెవ్యూ మీటింగ్ పెడుతున్నారు. కొన్ని జిఓలు విరుద్ధంగా ఉంటే వాటికి ఓరల్ డెసెషన్సు ఇచ్చి చేయాలని చెప్పడం జరిగింది. ఇరిగేషన్ స్థలాలు ఇరిగేషన్‌కు పనికి రాకపోతే రెగ్యులరైజ్ చేద్దాము. ఇళ్లు కట్టించాలంటే ఇళ్లు కట్టించండి. నలభై సంవత్సరాల నుండి దేవస్థాన భూములలో ఉంటే వాటిని రెగ్యులరైజ్ చేయాలని అన్నారు. ఆ విధంగా సమస్యలుంటే జిల్లా రెవ్యూ మీటింగ్స్ పెట్టి ఆర్డర్సు పాస్ చేసిన వ్యక్తి ఒక్క రాజశేఖర్ రెడ్డిగారు మాత్రమే. మనం ఇన్ని చేస్తున్నా అమలు చేయవలసిన బాధ్యత క్షేత్రస్థాయిలో వున్న ఎమ్ఆర్ఓ, ఎమ్డిఓ, ఆర్ఐల్పై ఉంటుంది. వారు ఏ మాత్రం వదలి వేసినా క్షేత్ర స్థాయిలో ప్రజలకు చేయవలసిన కార్యక్రమాలు సఫలీకృతం కావు. అవి ఫెయిల్యూర్స్ క్రిందకు వస్తాయి. ఎమ్ఆర్ఓలు తహసీల్దారులయ్యారు. ఆ వ్యవస్థను ఎప్పటికప్పుడు చెక్ చేస్తే బాగుంటుంది. పేద ప్రజల కోసం మనం చేపట్టే కార్యక్రమాలను తుచ తప్పకుండా అమలుపరుస్తాము. రాబోయే కాలంలో మీరు చేపట్టిన జలయజ్ఞం, భూయజ్ఞం కార్యక్రమాలు సఫలీకృతం అవుతాయి. మాతండ్రిగారు ఎప్పుడో భూములు కొన్నారు. అసలు నా భూములు ఏమి ఉన్నాయోనని చూసుకుంటున్నాను. అవి అసైండ్ ల్యాండ్స్ అని నాకు తెలియదు. అసైండ్ ల్యాండ్స్ అన్నీ కూడా ఈ రాష్ట్రంలో ఎంతోమంది పెద్ద పెద్ద వారి చేతులలో , ఇండస్ట్రీస్ చేతులలో ఉన్నాయి. వాటిని వెలికితీసి పేదలకు పంచాలని ముఖ్యమంత్రిగారు భూ యజ్ఞం చేపట్టారు. మొదటగా తన భూములను చెక్ చేసుకున్నారు. వారి తాతలు, తండ్రులు కొన్న 1300 ఎకరాలు అసైండ్ ల్యాండ్స్ ఉన్నాయని తెలుసుకొని భూయజ్ఞం ద్వారా పేద ప్రజలకు పంచారు. ఆ విధంగా ప్రతి ఒక్కరూ 90 రోజులలో పంచాలని కోరుకుంటున్నాను. ఈ రోజు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

(అంతరాయం)

(గౌరవసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, తమరు ఏ పార్టీకి, ఎవరికి ఎంత టైమ్ అనేది చెప్పారు. తీర్మాన ప్రతిపాదన అయిన తరువాత ప్రతిపక్ష నాయకుడు ప్రసంగం చేయడం సాంప్రదాయం . వారికి అవకాశం ఇవ్వకుండా మరొకరికి అవకాశం ఇస్తే సవ్యంగా ఉండదు. ఒక గంట టైమ్ చాలదంటే ఇంకో పది నిమిషాలు తీసుకొని మాట్లాడమనండి. బైపాస్ చేసి ప్రధాన ప్రతిపక్షం కాకుండా వేరే వారికి అవకాశం ఇవ్వడం బాగుండదు. స్టాట్యుటరీగా కొన్ని నిబంధనలున్నాయి.

మ.12.30

రెండు రోజులలో చర్చ అయిపోవాలి. మూడవ రోజున ముఖ్యమంత్రి గారు జవాబు చెప్పాలి. This is an agreement. నిన్న తమరు చెప్పిన దానికి అక్కడ అందరం ఒప్పుకొని వచ్చాము. తెలుగుదేశం పార్టీ తరపున ఎవరు మాట్లాడినా ఇంకా ఎక్కువ టైం కావాలని వారు అడిగారు. వున్నటువంటి టైంను సంఖ్యాపరంగా క్యాలిక్యులేట్ చేసి శాస్త్రీయమైనటువంటి పద్ధతిలో ఈ పార్టీకి ఇంత, ఈ పార్టీకి ఇంత టైం ఇవ్వాలని నిన్న చెప్పారు. మనకున్నటువంటి సాంప్రదాయ పద్ధతులు విడనాడకుండా దయచేసి కోఆపరేట్ చేయండి. ప్రతిపక్ష నాయకులు కాకపోతే, వారు నామినేట్ చేసినటువంటి మీరు మాట్లాడండి, సుబ్బారాయుడు గారు మాట్లాడండి. పార్టీలో ఎవరు మాట్లాడవచ్చు అనే స్వేచ్ఛ మీ ఇష్టం. కాని మీరు కాకుండా కొమిరెడ్డి రాములు గారిని మాట్లాడండి అని అంటే అంత గౌరవ ప్రదంగా వుండదు.

శ్రీ ఇ. దయాకర రావు (వర్ధన్నపేట) ః అధ్యక్షా, మేము రెండు గంటల సమయం అడిగాము. ప్యానల్ స్పీకర్ గారు గంట టైం ఇస్తామని చెప్పారు. సార్ ప్రిపేర్ అవుతున్నారు. రెండు గంటల సమయం వరుసగా ఇస్తామని అంటే ...

( అంతరాయం )

1.30 గంటలకు ముఖ్యమంత్రి గారికి ఆకలి అవుతుంది.

మిస్టర్ స్పీకర్ ః బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో వన్ అవర్ అని డిసైడ్ చేశారు. 5 నిమిషాలు అటూ, ఇటూగా అవుతుంది. This is not proper. మీరు మాట్లాడండి. ఎవరు మాట్లాడాలి అనేది మీ ఇష్టం. లీడర్ ఆఫ్ ది అపోజిషన్ మీ పార్టీ నుండి మాట్లాడతారు అని అంటే మాకు అభ్యంతరం లేదు.

శ్రీ యన్. కిరణ్ కుమార్ రెడ్డి ః అధ్యక్షా, మైకు లేనప్పుడు మాట్లాడుతారు, మైకు వున్నప్పుడు ఎందుకు మాట్లాడడం లేదు. లీడర్ ఆఫ్ ది అపోజిషన్ మాట్లాడుతారో, లేక మీరెవరైనా మాట్లాడుతారో మీ ఇష్టం. మీ పార్టీ నుండి మాట్లాడండి.

శ్రీ కె. రోశయ్య ః దయాకర్ రావు గారూ, మీరు కూడా వినండి. ఒక సబ్‌మిషన్ సార్. నేను చెప్పింది పద్ధతి ప్రకారంగా నడుపుకుందామని. ఒక మాట అంటే దెప్పి పొడిచినట్లుగా మరలా ఇవతల నుండి ముఖ్యమంత్రి గారికి 1.30కి ఆకలి అవుతుందని అంటున్నారు. 1.30 గంటలకు ముఖ్య మంత్రి గారికి ఆకలి అవుతుందని ఈ సి.యం., గారు వచ్చిన తరువాత పెట్టిన రూలా ఇది? ఎక్స్‌ప్షనల్‌గా ఇంకొక పది నిమిషాలు తీసుకోండి, అంటే 1.30కి అనా? 2.30 గంటలకా, 3 గంటలకా అనేది నేను కాదు నిర్దేశించేది, స్పీకర్ గారు నిర్దేశించాలి. వారు ఎంత టైం ఇస్తే , అంత సేపు వారిని మాట్లాడించండి. మాకు అభ్యంతరం లేదు. గవర్నమెంట్ వైపు నుండి మేము డిక్టేట్ చేయలేదు. మీకు చెప్పి చేయిస్తున్నారని నిన్న ఎవరో అన్నారు. అది కరెక్ట్ కాదు. అటువంటి ఆక్షేపణీయమైనటువంటి మాటలు ఎవరి దగ్గరి నుండి కూడా రాకూడదు. స్పీకరు గారికి వుండవలసిన గౌరవాన్ని , ప్రతిపత్తిని అందరమూ కలిసి కాపాడాలి.

మిస్టర్ స్పీకర్ ః ఈ రోజు you can take some more time. Beyond 1.30 also you can talk and complete it. It will not be a problem.

శ్రీ యన్. జనార్ధన రెడ్డి ః మీ కంటే ఎక్కువ మాట్లాడుతాము. మాట్లాడకుండా వెనక్కి పోయేది లేదు. 12 గంటలు అయితే మాకు చెప్పండి. 12.30 గంటల వరకూ కొనసాగించారు. మేము ఒక్క గంటలో ముగించలేము. టైం చాలదని మా అభిప్రాయం.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, మేము మీకు రిక్వెస్ట్ చేశాము. 12 గంటల లోపల అయితే మేము మాట్లాడుతాము. లేకపోతే కాదని చెప్పి రిక్వెస్ట్ చేయమని మా వారితో చెప్పి పంపించాను.

మిస్టర్ స్పీకర్ః వారు కూడా చెప్పారు. వారితో నేను ఏమి చెప్పానంటే 12.30కి వారిది అయిపోతుంది, ఒక్క గంట టైం వుంటుంది అని చెప్పాను.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు ః మా రిక్వెస్ట్ ఏమిటంటే 12 గంటల లోపు అయితే మేము మాట్లాడుతాము. లేకపోతే వేరే వారికి ఇవ్వండి. రేపు మాట్లాడతామని రిక్వెస్ట్ చేసాము. ఇది మీకు యాక్సప్టబుల్ అయితే ఓ.కె. అదర్‌వైజ్ మీరు ఫోర్స్ చేస్తే మాట్లాడతాను. This is a Parliamentary Democracy. రిక్వెస్ట్ చేసినప్పుడు దానిని హౌస్‌లో ఒక ఇష్యూగా చేస్తే చాలా బాధ వేస్తుంది. ఫైనాన్స్ మినిష్టరు గారు ఏదేదో మాట్లాడుతున్నారు. మాకు కనీసం ఒకటిన్నర గంటల సమయం కావాలని అన్నాము. రేపు మేము కంటిన్యూగా మాట్లాడతామని అన్నాము. దీనిని మీరు యాక్సెప్ట్ చేశారనే ఉద్దేశ్యముతో నేను గమ్మున వున్నాను. దాని పైన ఈ విధంగా అనడం శోచనీయం.

MR. SPEAKER : The issue is Chandababu Naidu garu, we are only trying to follow the traditions.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు ః మీ ఇష్టం. I am not disobeying. నేను కాదని అనడం లేదు. నేను చెప్పింది ప్రజాస్వామ్యంలో. ప్రజాస్వామ్య సాంప్రదాయాల ప్రకారం అంతవరకే చెప్పాను.

మిస్టర్ స్పీకర్ ః నార్మల్‌గా ప్రపోజల్స్ అయిన తరువాత లీడర్ ఆఫ్ ది అపోజిషన్ మాట్లాడుతారు. టైం అనేది ప్రాబ్లం అవుతుందని నేను చెప్పాను. సమయం ఎక్కువ కావాలని అన్నారు. 1.30 గంటల తరువాత కూడా we can take up. You can continue for 10 to15 minutes. అది ప్రాబ్లం లేదు. మీరు పూర్తి చేయండి అని చెప్పాను. So, if you want to do it, you can do it today. 1.30 తరువాత కూడా you can continue. I will leave the option to you.

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ ఫైనాన్స్ మినిష్టరు గారు ఏదేదో మాట్లాడారని అన్నారు. దయచేసి మీరు సరిగా వినలేదు. ఆక్షేపణీయంగా నేను ఒక్క మాట కూడా మాట్లాడలేదు. చాలా గౌరవ ప్రదంగా ప్రతిపక్ష నాయకులు మాట్లాడడం సాంప్రదాయం, దానిని విడనాడవద్దు అని అన్నాను. మీతో గౌరవంగా మాట్లాడాను కాని, మిమ్ములను అగౌరపర్చడం, కించపరచడం కానే కాదు. టైంకి సంబంధించినంత వరకూ నేను కాదు నిర్ణయించేది, స్పీకరు గారు నిర్ణయిస్తారు. ఇది కూడా ఆక్షేపణీయం అయితే మొత్తం నేను మాట్లాడినవన్నీ కూడా విత్‌డ్రా చేసుకుంటాను.

మిస్టర్ స్పీకర్ ః చంద్రబాబు నాయుడు గారూ, మీరు మాట్లాడండి.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, రోశయ్య గారికి ఒక అలవాటు. చెప్పేవన్నీ చెప్పి అన్నీ విత్‌డ్రా చేసుకుంటాననడం అలవాటు అయిపోయింది. ఎందుకంటే అన్నీ ఎలక్ట్రానిక్ మీడియాలోకి పోతుంది కాబట్టి మరలా విత్‌డ్రా చేసుకుంటామని అంటారు. ఒక సాంప్రదాయం వుండాలి. నేను మిమ్ములను 10.30, 11.00 గంటలకు రిక్వెస్ట్ చేసాను. It is on record. ఒక్క గంట కంటే ఎక్కువ సమయం కావాలని నిన్న కూడా చాలా స్పష్టంగా చెప్పాము. ఇదే హౌస్‌లో 26 మంది సభ్యులు వున్నప్పుడు కూడా ప్రతిపక్ష నాయకులు రెండు, మూడు గంటలు మాట్లాడారు. నేను అంత టైం అడగలేదు. నేను మిమ్ములను కోరింది ఏమిటంటే సమయం తక్కువగా వుంటుంది కాబట్టి రెండు సార్లు మాట్లాడడం, రెండు రోజులు మాట్లాడడం బాగుండదు అని రేపు ఇనీషియేట్ చేస్తామని అన్నాను. ఈ రోజున గవర్నర్ అడ్రెస్ చూస్తే ఇది నాల్గవ గవర్నర్ గారి అడ్రస్.

ఈ గవర్నర్ గారి ప్రసంగములో ఇంకా తెలుగుదేశం పార్టీని ఆడిపోసుకోవడం కోసం, విమర్శించడం కోసం సరిపెట్టుకున్నారు తప్ప, చేసింది చెప్పుకోలేని పరిస్థితి ఈ ప్రభుత్వానిదని చాలా స్పష్టముగా వుంది. ఎప్పుడూ కూడా వీరు ఏమైనా మంచి పనులు చేస్తే ఆ మంచి పనులు చెప్పుకోడానికి అవకాశం వుంటుంది. అది ఈ ప్రభుత్వానికి ఒక అలవాటు అయిపోయింది. ప్రతి ఒక్కసారీ ఎదురుదాడి చేస్తూ కాలయాపన చేస్తున్నారు తప్ప ఇంకొకటి కనపడదు. ఈ రోజున గవర్నర్ గారి అడ్రెస్ చూస్తే పేదల కోసం గాని, సామాన్య ప్రజానీకం కోసం గాని పెద్దగా పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ రోజున రాష్ట్రంలో అతి ముఖ్యమైన సమస్య ధరల పెరుగుదల. ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ధరల పెరుగుదల వలన ఈ రోజున సామాన్య ప్రజానీకం, మధ్య తరగతివారు, ఇంకొక ప్రక్క పేదవారు చాలా ఇబ్బంది పడుతున్నారు. అలాంటి ప్రధాన సమస్యల మీద ఎక్కడా కూడా ఈ ప్రభుత్వం ఒక్క మాట కూడా మాట్లాడలేదు. వీరికి పేద ప్రజల పైన, మధ్యతరగతి పైన, సామాన్య ప్రజల సమస్యల పైన ఎంత అవగాహన వుందో దీనిని బట్టి అర్థమవుతుంది. ఈ గవర్నర్ అడ్రెస్‌లో మీరు చూస్తే విమానల గురించి, ఏర్‌పోర్టుల గురించి మాట్లాడారు గాని రోడ్ల విషయాలు మాట్లాడలేదు.

మ. 12.40

అధ్యక్షా, ఇంకొక పక్క చూస్తే అతి ముఖ్యమైన సమస్య అయినటువంటి త్రాగునీరు పై మాట్లాడే పరిస్థితే లేదు. ఫ్లోరైడ్ కంటెంట్స్ ఉన్నటువంటి జిల్లాలు ఉన్నాయి. నల్గొండ, కృష్ణా ఈ విధంగా చాలా ప్రాంతాలు ఉన్నాయి. అలాంటి త్రాగునీటి సమస్య గురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం శోచనీయం. గవర్నర్స్ అడ్రెస్ చూస్తే పర్ క్యాపిటా ఇన్‌కమ్ పెరిగిందని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పాపులేషన్ కంట్రోల్ చేశాము కాబట్టి ఆటోమ్యాటిక్‌గా పర్ క్యాపిటా ఇన్‌కం ఆల్ ఇండియా లెవల్‌లో పెరిగింది. మూడు సంవత్సరాలు గ్రోత్ రేట్ ఆల్ ఇండియా లెవల్ కంటే తక్కువ ఉంది. ఈ సంవత్సరం కూడా తక్కువగా ఉంది. గవర్నర్స్ అడ్రెస్ అనేది ప్రభుత్వం యొక్క డైరెక్షన్, వాళ్ల అభిప్రాయాలు తెలియజేసే పాలసీ మ్యాటర్. ఆ విధంగా పాలసీ డాక్యుమెంట్‌ని ఎప్పటికప్పుడు రిలీజ్ చెయ్యడం తప్ప మళ్లీ పట్టించుకున్న పాపాన్న పోలేదు. మొట్టమొదటి సారిగా 1984లో గవర్నర్స్ అడ్రెస్ చెప్పించారు. గవర్నర్స్ అడ్రెస్ అనేది ఆయన ఏదో ఓన్‌గా తయారుచేసుకున్నది కాదు. క్యాబినెట్ అప్రూవ్ చేస్తారు, గవర్నమెంట్ తయారుచేస్తారు. దాని సాంక్టిటీ కోసం, పవిత్రం కోసం గవర్నర్ ప్రసంగం చేస్తారు తప్ప గవర్నర్ తయారుచేసుకొని ఆయన డిస్క్రిషన్‌లో ఉన్నది కాదని నేను తెలియజేసుకుంటున్నాను. నాలుగు సార్లు గవర్నర్స్ అడ్రెస్ చెప్పించారు. చెప్పిన విషయాలు చూస్తే ఏ కొన్ని కూడా అమలుకు నోచుకోలేదు. చెప్పిందే మళ్లీ గవర్నర్‌తో చెప్పించారంటే ఈ పవిత్రతపై ఎంత నమ్మకం ఉందో అర్థం అవుతుంది. మొదటిసారి 2004 జూన్‌లో గవర్నర్స్ అడ్రెస్ శాసనసభలో చెప్పించారు. మరో మూడు సంవత్సరాల కాలంలో గ్రామీణ ప్రాంతాలలోని జనావాసాలను పూర్తిగా విద్యుదీకరించాలనే లక్ష్యాన్ని సాధించడానికి కృషి చెయ్యడం జరుగుతుందని చెప్పించారు. వీటికి అదనంగా గ్రామీణ ప్రాంతాలలో 2005 సంవత్సరం నాటికి నిరంతర విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం ఉద్దేశించింది. ఎన్ని ఏళ్లయ్యింది, నాలుగేళ్లు అయ్యింది. తెలుగుదేశం పార్టీ ఆ రోజు ఒకటి ఆలోచించాము. గ్రామీణ ప్రాంతాలలో 24 గంటలు కరెంట్ ఇవ్వాలని అనుకున్నాము. వ్యవసాయానికి, ఇళ్లకి ఇచ్చే కరెంట్‌ని సెపరేట్‌గా ఫీడర్‌ని పెట్టి ఎక్కడికక్కడ కరెంట్ ఇవ్వాలని అనుకున్నాము. దానిని స్ఫూర్తిగా తీసుకొని అయిపోతుందని 2005 నుండి 24 గంటలు, గ్రామాలకు

కరెంట్ ఇస్తామని చెప్పారు. ఈరోజు కరెంట్ దొరకకుండా ఆంధ్రప్రదేశ్ అంధకారంగా తయారయ్యింది. గ్రామీణ ప్రాంతాలలో కాదు చివరికి హైదరాబాదులో కూడా కరెంటు కోత, కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుంతో ఎవరికి తెలియదు. కనీసం సెక్రటేరియేట్‌లో కూడా కరెంట్ లేని పరిస్థితి ఉందంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం అవుతుంది. ఈ ప్రభుత్వం వ చ్చినప్పటి నుండి మాటలు చెబుతున్నారు. ప్రకటించిన సార్వత్రిక ఆరోగ్య బీమా పథకాన్ని అమలుపరచడం కోసం అవసరమైన నిధులు సమకూర్చుకోవడం కోసం ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందిస్తుంది అని 2004లో చెప్పారు. కంటిన్యూగా మళ్లీ రెండు, మూడు సార్లు మళ్లీ చెప్పారు. ఆరోగ్య భద్రతకయ్యే వ్యయాన్ని తట్టుకునేందుకు ప్రజల్లోని నిరుపేద వర్గాలకు ఆర్థిక పరమైన రక్షణ కల్పించడం పట్ల తక్షణం దృష్టి సారించాలని నా ప్రభుత్వం గుర్తించింది. తక్షణ అవసరాలు తట్టుకునేందుకు రూపొందించిన ఆరోగ్య బీమా పథకాన్ని ప్రభుత్వం త్వరలో ఆమోదిస్తుంది అని 2006 లో చెప్పారు. 2007 లో చూస్తే తెల్ల రేషన్ కార్డుదారులకు రెండు లక్షల రూపాయల వరకూ బీమా వర్తింప చేస్తూ ఆరగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టాలని నా ప్రభుత్వం నిర్ణయించింది. 2006 లో అనౌన్స్ చేశారు, మళ్లీ పేరు మార్చి 2007 లో అరోగ్య శ్రీ అని అనౌన్స్ చేశారు. గవర్నర్స్ అడ్రెస్ తయారుచేస్తున్నప్పుడు ఏమి చెప్పారు, ఏమి చేశారో ఒక సారి రెవ్యూ చేసుకునే సమయం ఈ ప్రభుత్వానికి లేదంటే ఏ విధంగా పరిపాలన చేసున్నారో ముఖ్యమంత్రి గారు చెప్పాలి. ముఖ్యమంత్రి గారు నవ్వుతున్నారు. ఆయనక ఏ సమస్య అయినా తమాషాగా ఉంటుంది. ఆయన ఎదురుదాడి చెయ్యడంలో సుప్రసిద్ధులు. పనిచయ్యడంలో లేదు. వ్యవస్థని భ్రష్టు పట్టించారు. వారి జీవితాశయం నెరవేరింది. వారు ముఖ్యమంత్రి కావాలనుకున్నారు. అయిపోయారు. ఈ రాష్ట్రం ఏమైనా బాధ లేదు. మాకు ఆవేదన ఉంది. బాధ ఉంది. ఎక్కడ చూసినా పేద వాళ్లకు అన్యాయం జరుగుతుంది. 2004లో వీళ్లు చెప్పింది చూడండి. బి.సి, ఎస్.సి, ఎస్.టి, అల్పసంఖ్యాక వర్గాల అభివృద్ధి కోసం నా ప్రభుత్వం దృడ సంకల్పంతో ఉందని చెప్పారు. వీరి విషయంలో ఎన్నికలకు పూర్వం మానిఫెస్టోలో వాగ్ధానాలు చేశారు. నాలుగు బడ్జెట్‌లు అయిపోయాయి. ఇది నాలుగవ బడ్జెట్. ఇంకొకటి మాత్రమే ఉంది. ఎన్నికల మ్యానిఫెస్టో రిలీజ్ చేశారు. ఏది అమలుచేశారో చెప్పమనండి. వ్యవసాయ రంగానికి ఇచ్చే రుణాల పై వడ్డీలో సబ్సిడీ ఇస్తాము, పావలా వడ్డీకే ఇస్తామని అన్నారు. ఎక్కడ పావలా వడ్డీ ఉందో ఆలోచించాలని కోరుతున్నాను. ఎలక్షన్ మ్యానిఫెస్టోలో కేంద్రప్రభుత్వం అనౌన్స్ చేశారు. సార్వజనీన ఆరోగ్య బీమా పథకాన్ని ప్రతి కుటుంబానికి వర్తింప చేస్తామని ఆరోజు అనౌన్స్ చేశారు. ఎలక్షన్ మ్యానిఫెస్టో ఎలక్షన్ మ్యానిఫెస్టోగా ఉంది. ఓట్ల కోసం, ప్రజలను మభ్య పెట్టడానికి వెళ్లడం తప్ప ఏమి పట్టించుకోలేదు. రైతులకు వన్ టైం సెటిల్‌మెంట్ ఇస్తామని చెప్పారు. అది ఎక్కడ ఉందని అడుగుతున్నాను. బిందు సేద్యం, తుంపర సేద్యంలో 90 పర్సెంట్ రాయితీ ఇస్తామని అన్నారు, ఎక్కడ ఉంది. 1060 కోట్ల రూపాయలతో 5 లక్షల హెక్టార్లకు బిందు సేద్యం, అదే మాదిరిగా డ్రిప ఇరిగేషన్, స్ప్రింకిల్ ఇరిగేషన్ చేస్తామన్నారు అదీ లేదు. ఇంటికి ఉచిత కరెంట్ ఇస్తామని అన్నారు. అదీ పోయింది. జనతా చీరలు, దోవతల పథకం పునరుద్ధరిస్తామని అన్నారు. ఫిషర్‌మెన్‌కు డీజిల్ ట్యాక్స్ తీసి వేస్తామని అన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన ఆరు మాసాలలో యాభై వేల ఎస్.టి, డెబ్బై వేల బి.సి బ్యాక్‌ల్యాగ్ పోస్టులు భర్తీ చేస్తామని అన్నారు. బ్యాక్ లాగ్ పోస్టులు ఎన్ని భర్తీ చేశారని అడుగుతున్నాను. ఇది నాల్గవ సంవత్సరం. ప్రజలను మోసం చేస్తున్నారని ప్రజలకు క్షమాపణ చెప్పాలని నేను తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, మహిళలకు సిలెండర్‌కి వంద రూపాయల చొప్పున రాయితీ ఇస్తామని చెప్పారు, ఎందుకు రాయితీ ఇవ్వలేదని అడుగుతున్నాను. బెల్ట్ షాప్స్ క్లోస్ చేస్తామని, దశల వారీగా మద్యపాన నిషేధం అమలుచేస్తామని చెప్పారు. అది ఎందుకు చెయ్యలేదని అడుగుతున్నాను. రెండు లక్షల యాభై వేల మందికి

ఆరు నెలలలో ఉద్యోగాలు ఇస్తామని అన్నారు. ఎన్ని సార్లు ఉద్యోగాలిచ్చారని అడుగుతున్నాను. డి.ఎస్.సి ఒకటి అనౌన్స్ చేశారు. 2003లో డి.ఎస్.సి పరీక్షలు కండక్ట్ చేసి, ఇంటర్వ్యూలు పెట్టారు. మొట్టమొదటిసారి డి.ఎస్.సి పెడితే పరీక్షా పేపర్స్ లీక్ అయ్యాయి. ముఖ్యమంత్రి గారు కొల్యూడ్ అయ్యారని, వంద శాతం మార్కులు వేశారని అదీ ముఖ్యమంత్రి గారి జిల్లాలో ఉన్న పరిస్థితి అంటే చాలా శోచనీయం.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి: ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎట్లా ?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, హౌస్‌లో కూర్చొని వాళ్లు ఏమి చెబితే అది వినాలా?
మ.12-50

మీరు చెప్పేది మేం నేర్చుకొని మాట్లాడాలా? నాకు తెలియనట్లు మాకు వీళ్లు నేర్పిస్తున్నారు.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మీరంతా కూర్చోండి. You please sit down. చంద్రబాబు నాయుడు గారూ, మీరు ఇప్పుడు గవర్నర్ ప్రసంగంపై మాట్లాడుతున్నారు. You are entitled for your expression, but you are also aware. మీకు కూడా పూర్తి అవగాహన ఉంది. When you make an allegation, more so if it is a direct allegation, you know that you have to give a notice. Opportunity should be given for explanation. అది చాలా స్పష్టంగా, క్లియర్‌గా ఉంది నోటీసు లేకుండా మాట్లాడడం బాగుండదు.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి: కడపలో జరిగినదానికి ముఖ్యమంత్రికి సంబంధం ఉంటే చిత్తూరులో సీకేబాబుపై జరిగిన హత్యా ప్రయత్నంపైన చంద్రబాబు నాయుడుకు సంబంధం ఉందా?

(తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు సీట్లనుంచి లేచి నిలబడి నిరసన వ్యక్తంచేశారు. అనంతరం పోడియంవద్దకు వచ్చారు)

మిస్టర్ స్పీకర్: ఏమిటిది? నేను మీకు ఏమి చెప్పాను. మీకు ఏమి కావాలి. ఈ సభను నేను నడిపించాలా? మీరు నడిపిస్తారా? Go back to your seats. ఇది ఏమి మర్యాద? దీనిలో అభ్యంతరం ఏముందండీ? మీరు ఎవరిపైనైనా ఆరోపణలు చేయాలనుకుంటే చేయండి. వ్యక్తిగత ఆరోపణలు చేసేటప్పుడు నోటీసు ఇవ్వండని చెబుతున్నాను. I am only throwing light on the rule. ఈ విధమైన pressurisation will not work. మీరు వెళ్లి కూర్చోండి. Please go back to your seats. కిరణ్‌కుమార్‌రెడ్డిగారైనా, ఎవరైనా... I have been very clear. If there is any personal allegation, you have to give a notice అని చెబుతున్నాను. It applies to everybody and every member in the House.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈ రోజు నేను మాట్లాడింది డీఎస్సీలో అవినీతి జరిగిందని, అవకతవకలు జరిగాయని. ఈ రోజు ఉదయమే మంత్రిగారు ఒప్పుకున్నారు. అది కూడా సాక్షాత్తూ ముఖ్యమంత్రిగారి జిల్లాలోనే జరిగింది. దానిమీద ఎంక్వయిరీ వేసిన తరువాత అది కూడా ఆగిపోయింది. దీనికి

ముఖ్యమంత్రికి బాధ్యత లేదా? నేను స్ట్రెయిట్‌గా మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. నేను ఆ విషయం చెబితే పాపం వారికి చాలా బాధ . లక్షలాది మంది నిరుద్యోగులు ఉద్యోగాలు రాకరాక వచ్చాయని ఆశపడితే మూడు లక్షల రూపాయలకు ఒక్కో పోస్టు అమ్ముకున్నారంటే నిరుద్యోగులు ఎంత బాధపడతారో మరొకసారి ఆలోచించండి. ఇది జరిగిన తర్వాత ఎంక్వయిరీ వేయవలసిన బాధ్యత ముఖ్యమంత్రికి లేదా? అక్కడి రాజకీయ నాయకులపైన ఆరోపణలు వచ్చాయి. ఎమ్మెల్యేలపైన వచ్చాయి, ఈయన కుటుంబ సభ్యులపైన ఆరోపణలు వచ్చాయి. నిరూపించుకోవలసినది, తప్పు జరగలేదని నిరూపించుకోవలసిన బాధ్యత ముఖ్యమంత్రిపై ఉంది. ఆ బాధ్యతను విస్మరించారు కాబట్టి నేను ఆ విషయాన్ని ఇక్కడ రిఫర్ చేస్తున్నాను. లేక లేక కండక్ట్ చేసిన ఒకే ఒక్క డిఎస్సీ కూడా పూర్తిగా అవినీతిలో కూరకపోయిందని, నిరుద్యోగులు దగా కాబడ్డారనే బాధతోనే చెప్పాను తప్ప ఇంకొకటి కాదు.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిః చంద్రబాబు నాయుడుగారూ, ఎంక్వయిరీ వేయలేదని అంటున్నారా మీరు. నోటికి ఏది వస్తే అది మాట్లాడడమేనా? The moment it was brought to my notice, immediately I ordered an enquiry. అర నిమిషం కూడా వేస్ట్ చేయలేదండీ. ఎంక్వయిరి వేయలేదని ఒకసారి అంటున్నారు, ఎంక్వయిరీ ఆగిపోయిందని రెండోసారి అంటారు. అసలు మీరు మాట్లాడే దానికి పొంతన ఉందా? లేదా? తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నారు కదా ఎప్పుడైనా, ఎక్కడైనా ఒకచోట తప్పు జరిగితే మాటిమాటికీ ముఖ్యమంత్రి జిల్లా అంటున్నారు. చిత్తూరు జిల్లాలో జరిగిన ప్రతిదానికి మీరే రెస్పాన్సిబులా? మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చిత్తూరు లో జరిగిని వాటన్నింటికి మీరే రెస్పాన్సిబులా? What nonsense you speak?

(అంతరాయం)

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఎప్పుడైనా సరే, ఏదైనా ఆరోపణ వచ్చినప్పుడు, ఆ ఆరోపణలో వాస్తవం లేదని నిరూపించుకోవలసిన బాధ్యత ముఖ్యమంత్రిపైన ఉంది. డిఎస్సీలో డబ్బులు వసూలైన మాట వాస్తవం . డబ్బు రికవరీ చేసిన మాటా వాస్తవం . డిఎస్సీలో అవకతవకలు జరిగిన మాట వాస్తవం . *★★

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిః చంద్రబాబు నాయుడుగారూ, ఒక్క నిమిషం ఉండండి. మా సోదరుడు ఎట్లాంటి వాడో, ఇంకొక ఎమ్మెల్యే నో ఈ విధమైన వారు అవునో, కాదో మీ మనస్సాక్షిని అడగండి చెబుతుంది. ఏమైనా అర్థం ఉందయ్యా. ఎవరో ఒకరు పనికిమాలిన పేపర్‌వారు రాస్తే, వాటిని పట్టుకొని మీరు మాట్లాడుతున్నారంటే ★★ కూర్చో.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

(తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు దూసుక వచ్చి ముఖ్యమంత్రిగారు సారీ చెప్పాలని నినాదాలు చేశారు)

* Expunged as order by the Chair

మిస్టర్ స్పీకర్: వన్ మినిట్. మీరు వెళ్లి కూర్చోండి. I will set the record straight. You please go back to your seats. Let me straighten the record. రికార్డ్స్‌ను నేను స్ట్రెయిట్ చేస్తున్నాను. మీరు నన్ను మాట్లాడనివ్వండి. నాకు మాట్లాడే అవకాశం ఇవ్వాలి కదా. I will set the record straight.

మ.1.00

I will set the record straight. In the course of the debate when you are quoting somebody.. నేను ఇంతకు ముందే చెప్పాను. అటు వైపు నుండి కాని ఇటు వైపు నుండి గాని పర్సనల్ అలిగేషన్స్ చేసేటప్పుడు కొన్ని కొన్ని సందర్భాల్లో heated exchanges చోటు చేసుకుంటాయి. There will be personal allegations at times.

(డా.ఎన్ .జనార్దన రెడ్డి నుండి అంతరాయం )

Let me complete. Let me set the record straight మీరు దయచేసి వినండి. అటు వైపు నుండి కాని, ఇటు వైపు నుండి కాని మాట్లాడేటప్పుడు అప్పుడప్పుడు పర్సనల్ అలిగేషన్స్ చేయవచ్చు. దానిపైన it can be an emotional issue. మాటలు జారే అవకాశం ఉంది. మాటలు జారుతారు. All these issues which come up will be expunged from the record.

(ఈ దశలో తిరిగి తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు పోడియం దగ్గరకు వచ్చి కూర్చొన్నారు)

Please go back to your seats. నేను చాలా స్పష్టంగా చెప్పాను. Anything which has to be expunged will be expunged from the record. Any personal allegations have to be made under a notice.

(ముఖ్యమంత్రిగారు క్షమాపణలు చెప్పాలంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు నినాదాలివ్వసాగారు)

We will leave it here. చంద్రబాబునాయుడుగారూ we will continue now. I have made the record very straight.

(ముఖ్యమంత్రిగారు క్షమాపణలు చెప్పాలంటూ తిరిగి టి.డి.పి. సభ్యులు నినాదాలివ్వసాగారు)

(తెలుగుదేశం పార్టీ సభ్యులు ముఖ్యమంత్రిగారూ .........అనగానే, కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు జిందాబాద్ అనసాగారు)

మీరు దయచేసి కూర్చొండి. If at all anything unparliamentary has been said, it will be expunged. If any personal allegations have to be made they have to be made with proper notice. Otherwise any personal allegation made without notice will be expunged from the record.

(" చెప్పాలి చెప్పాలి క్షమాపణలు " అంటూ తిరిగి తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు నినాదాలివ్వసాగారు)

చంద్రబాబునాయుడుగారిని మాట్లాడమని చెప్పాను. మీరు దయచేసి వెళ్లి కూర్చొండి.

(పోడియం దగ్గర కూర్చొన్న తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుండి నినాదాల కొనసాగింపు)

I am making it abundantly clear. ఇప్పుడు ఈ హౌజ్ సాఫీగా నడవడానికి let us continue with the debate. If at all there is anything unparliamentary, it will be expunged from the record. Please continue. I have made it very clear. Please go back to your seats. Devender Goud Garu, let the Leader of the Opposition speak. Let me put the House in order. I myself have set the record straight.

(చెప్పాలి చెప్పాలి ముఖ్యమంత్రిగారు క్షమాపణలు చెప్పాలి అంటూ నినాదాలు )

డా.ఎన్. జనార్ధన రెడ్డి: మాకు అయితే ఒక రూల్, వారికయితే ఒక రూలా?

MR.SPEAKER: Rule is clear for everyone. ప్రతి ఒక్కరికి ఒకే రూల్ ఉంటుంది. నేను క్లియర్‌గా చెప్పాను. Personal allegation or anything unparliamentary if at all said, I will look into the record and expunge it.

(అంతరాయం కొనసాగింపు)

The matter is over here. Please continue. Devender Goud Garu, you can speak on behalf of your leader. But let the House come to order. I have called him.

(ఈ దశలో శ్రీ నాయిని నర్సింహారెడ్డి నుండి అంతరాయం )

నర్సింహారెడ్డిగారూ, మీరు ఎట్లా మాట్లాడుతారు ఈ హౌజ్ ఈ పరిస్థితిలో ఉంటే? మీరు మాట్లాడకన్నా ముందే నేను రెండు మూడు విషయాలు క్లియర్‌గా చెప్పాను. రికార్డుల నుండి వేటినయితే ఎక్స్‌పంజ్ చేయదగ్గవి ఉన్నాయో, I will examine the record and expunge them.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి : సార్, మా అందరి అభిప్రాయాలు తీసుకోండి.

(పోడియం దగ్గర కూర్చొన్న టి.డి.పి. సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు)

MR.SPEAKER: Whatever has to be expunged, will be expunged from the record. ఈ పట్టింపులు అవసరం లేదు. మనం ఇప్పుడు డిబేట్ మధ్యలో ఉన్నాము. నేను ఇందాకే రికార్డు క్లియర్ చేశాను. అయితే చర్చ సాఫీగా జరగడానికి వీలుగా ఏవైనా సూచనలు చేయదలచుకుంటే చెప్పండి నర్సింహారెడ్డిగారూ.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి : సార్, అసెంబ్లీలో జరుగుతున్న చర్చ మంచిగా జరగడం లేదు. చాలా అన్యాయంగా ఉంది. ఎందుకంటే, ప్రతిపక్షం ఎప్పుడూ ఆరోపణలు చేస్తుంది. కాని అధికారపక్షానికి సహనం ఉండాలి. వారు అధికారంలో ఉన్నారు. వారు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారు. అధికార పక్షం ఎప్పుడు మాట్లాడినా రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నది. అది మంచి పద్ధతి కాదు. అధ్యక్ష స్థానంలో ఉన్న మీరు వారిని కంట్రోలు చేయండి. తప్పకుండా యాక్షన్ తీసుకోండి. ఇమ్మిడియేట్ యాక్షన్ తీసుకోండి. గౌ.ముఖ్యమంత్రిగారికి చాలా అనుభవం ఉంది.

మ. 1.10

వారు చాలా సంవత్సరాలుగా రాజకీయాల్లో వున్నారు. వారు ముఖ్యమంత్రిగా వుండి' పనికిమాలిన పేపర్ వ్రాస్తే, తప్పుడు ఆరోపణలు చేయడానికి ★★ అంటారా? ప్రతిపక్షనాయకులను ★★ అనడం తప్పు సర్. ప్రజాస్వామ్యంలో వెంటనే ముఖ్యమంత్రి ఆ మాటలు విత్‌డ్రా చేసుకోవాలి.

MR. SPEAKER : I will set the records straight అని చెప్పాను కదా.

( ఇంటరప్షన్స్)

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, తమ ద్వారా సభకు, సభా నాయకులకు, ప్రతిపక్షంలో వున్న నాయకులు అందరికీ విజ్ఞప్తి చేసేది ఏమంటే నిన్న బిఎసిలో రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌కు సంబంధించిన అనేక అంశాలు మాట్లాడుకున్నాము. కొంత రెగ్యులేట్ చేయడానికి మీరు ప్రయత్నం చేస్తున్నారు. నా అభిప్రాయం ఏమంటే ప్రొసీజర్ అన్నా వుండాలి, సాంప్రదాయం అన్నా వుండాలి . ప్రొసీజర్ తీసుకున్నప్పటికీ నేను ఎవరి మీద అయినా డైరెక్ట్‌గా మాట్లాడాలన్నప్పుడు ముందుగా నోటీస్ యివ్వాలి. ఆ తరువాత ఖచ్చితంగా మాట్లాడాలి. నోటీస్ యివ్వకుండా మాట్లాడడం ప్రొసీజరల్‌గా సరికాదు. సాంప్రదాయాలు వుంటే వుండవచ్చు. సభానాయకులు కొంత స్లిప్ కాకుండా ముందు మాట్లాడారు. రెండవసారి మాట్లాడుతూ ఒక మాట స్లిప్ అయినారు. అది సభానాయకునికి గౌరవం కాదు. ★★ అంటే అందరూ కలిసివస్తారు. వారు ఆ పదం విత్‌డ్రా చేసుకుంటే హుందాగా వుంటుంది. తమరు ఎక్స్‌పంజ్ చేసినందుకు సంతోషం .

శ్రీ చాడా వెంకటరెడ్డి: నిన్న బిఎసిలో మనం ఈ సభను రెగ్యులేట్ చేయడం కోసం సుదీర్ఘంగా చర్చ చేశాము. తమరు కొన్ని సూచనలు చేశారు. అనవసరంగా రాద్ధాంతం చేసుకునే పద్ధతులు మానుకోవాలని, సబ్జెక్ట్ మీద మనం మాట్లాడుకోవడం సబబుగా వుంటుందని అనుకున్నాము. ప్రధాన ప్రతిపక్షంగాని, అధికార పక్షం గాని విమర్శలు, ప్రతివిమర్శలతో సభా సమయం వృధా చేస్తున్నదని గత సెషన్స్‌లో చెబుతూ వచ్చాము, యిప్పుడు చెబుతున్నాము. ఈనాడు ముఖ్యమంత్రిగారు చాలా ఓపికగా ' నాకు కోపం అనేనరం తెగిపోయింది' అని చెబుతూ వచ్చారు. ఈరోజు ఎందుకు హర్ట్ అయినారో తెలియదు గాని ' పేపర్‌కు ★★ అనే పదం వాడడం అనేది సరికాదు. వారు ఆ పదం వాపస్ తీసుకుంటే హుందాగా వుంటుంది.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, వారందరినీ దయచేసి కూర్చోమనండి. వారిని కూర్చోమని చెప్పండి అధ్యక్షా.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: మీరు చెప్పేది చెప్పండి.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: వారిని కూర్చోమనండి అధ్యక్షా.

( తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వదిలి తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు)

('చంద్రబాబునాయుడు చెబితే వినలేదు, సియం చెబితే వింటున్నారు' అంటూ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి కామెంట్స్ )

నా పద ప్రయోగం ★★ అనే మాట I am withdrawing. దానిలో ఏమాత్రం అనుమానం లేదు నాకు. ★★ అని చాలా పరుషంగా మాట్లాడాను నేను. నా వుద్దేశమల్లా ఏదయినా ఒక ఎలిగేషన్ చేసేటప్పుడు దానికి కొన్ని పద్ధతులు వుంటాయి అధ్యక్షా. ముందుగా నోటీసు యివ్వాలి. కానీ నోటీసు యివ్వలేదు. కడప జిల్లాలో ఏమి జరిగినా ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి తమ్ముడు, రూలింగ్ పార్టీ ఎంఎల్ఏలు – ఆరు మంది ఎంఎల్ఏలు అట – వీరి మీద ఏదంటే అది వ్రాస్తూ వుంటారు. కొన్ని పత్రికలు పనిగట్టుకొని అదే పనిగా మా పైన వ్రాస్తున్నాయి. అటువంటి పత్రికలు ఏమీ ఆధారం లేకుండా, నిరాధారంగా ఏదో ఒకాటి వ్రాస్తే దాన్ని తీసుకువచ్చి విత్ అవుట్ ప్రాపర్ నోటీస్ ఈ హౌస్‌లో మాట్లాడడం సబబు కాదు. ఏదయినా ప్రూఫ్ వుంటే చెప్పమనండి. నా తమ్ముడికి, మా పార్టీ ఎంఎల్ఏలకు దీనితో ఏమాత్రం రిమోట్ సంబంధం వున్నా ప్రూఫ్ వుంటే యివ్వమనండి, I will get it enquired. నా దృష్టికి తీసుకువచ్చింది మా తాండూరు జడ్‌పిటిసి మోహనరెడ్డి. నేను మా ఎస్టేట్ నుండి క్రిస్టమస్ తరువాత హైదరాబాదుకు వచ్చే టైమ్. బహుశా 26, 27 తేదీలు అనుకుంటాను. చాపర్తి దగ్గరకు వచ్చినప్పుడు – ఇప్పుడు జడ్‌పి ప్రెసిడెంటో, మండల్ ప్రెసిడెంటో నాకు గుర్తు లేదు – మోహన్‌రెడ్డి అనే వ్యక్తి ' నా పరిస్థితి ఈ రకంగా వుంది. డియస్‌సిలో కంప్లయింట్ వుంది. ఇలా జరిగింది అని అంటున్నారు' అంటే నా పక్కనే వున్న యస్‌పి, జిల్లా కలెక్టర్‌లతో ' ఈ విషయాలు మీ దృష్టికి వచ్చాయా' అంటే ' పేపర్లలో వస్తున్నాయి' అని అన్నారు. వెంటనే ఎంక్వయిరీ చేయండి. ఎవరు తప్పు చేసినా, ఏ ఒక్కరు తప్పు చేసినా, ఏ కొంచెం తప్పు చేసినా , you do not spare them. Let the whole thing be enquired into, at the earliest. అని చాలా గట్టిగా చెప్పడం జరిగింది. బాగా ఎంక్వయిరీ చేశారు. ఎంక్వయిరీలో ఎవడు, ఎవడు అవినీతి చేశాడో, అవన్నీ బయటకు వచ్చాయి. కొన్ని లక్షల రూపాయల డబ్బు దొరికింది. నా దృష్టికి విషయం వస్తూనే ఎంక్వయిరీ జరిగింది. తప్పు చేసిన వారిని పట్టుకున్నారు అనేది వుండాలి తప్ప , అందుకు మమ్ములను అభినందించాలి తప్ప , పత్రికల్లో ఏదో ఒకటి వ్రాస్తే వాటిని పట్టుకొని అసెంబ్లీలో విత్ అవుట్ ఎనీ ప్రూఫ్ లేవనెత్తడం సరికాదు. పత్రికల దగ్గర ఏ కొంచెం అయినా ప్రూఫ్ వుందేమో చెప్పమనండి. ' ఎవరికో సంబంధం వుందని అంటున్నారు' అని పత్రికల్లో అంటున్నారు. దీన్నే బట్ట కాల్చి ముఖం మీద వేయడం, తెల్లటి బట్ట కాల్చి ముఖం మీద వేయడం అంటారు. తుడుచుకో నీకర్మ అంటారు. ముఖం మీద కాల్చిన బట్ట పడితే తుడిచినా నల్లగానే అవుతుంది. బట్ట కాల్చి ముఖం మీద వేసి తుడుచుకో అనే పద్ధతి చేయవద్దు. వేరే వారు, చాడా వెంకటరెడ్డి చేసినా అర్థం వుంది. వారు మొట్టమొదటిసారి ఎంఎల్ఏగా వచ్చారు. మీరు మూడవసారో, నాల్గవసారో వచ్చారు. తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వున్నారు. ఇప్పుడు మీరు ఈవిధంగా మాట్లాడడం మర్యాదా చంద్రబాబూ? ★★ అంటే లిటరల్‌గా అది తీసుకోవద్దండీ పరుషంగా అంటే. మీకు విజ్ఞత లేదు, మీ విజ్ఞతకు వొదిలివేస్తున్నాను అనేది నా అభిప్రాయం తప్ప మరొకటి కాదు .

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మీరు మా ఆవేదన గురించి కూడా ఆలోచించాలి.

( ఇంటరప్షన్స్ )

ఎందుకంటే ఈ సభలో అందరికీ సమాన హక్కులు వున్నాయి. ఇదే హౌస్‌లో నేను కూడా సభా నాయకుడిగా వారు చెప్పిన ప్రకారమే ఎనిమిది సంవత్సరాల కొన్ని నెలల కొన్ని రోజులు ముఖ్యమంత్రిగా వున్నాను. వారు నవ్వినా, బాధపడినా నాకు బాధ లేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా వుండే అవకాశం ప్రజలు నాకు యిచ్చారు. నేను అందుకు గర్వపడుతున్నాను, సంతోషపడుతున్నాను.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )
( అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

నన్ను ఎగతాళి చేయడంలో వారి నాయకుడిని వారు ఫాలో అవుతున్నారు. నాయకుడి సాంప్రదాయాన్ని, కల్చర్‌ను వారు పాటిస్తున్నారు. ఆ నాయకుడిని ప్లీజ్ చేయాలి కాబట్టి యింకా ఎక్కువగా ఎగతాళి చేస్తారు, నాకు తెలుసు. వారికి సత్సంప్రదాయాలు, పద్ధతులు, కల్చర్ వుండవు. నేను ఏమన్నాను? ఛీఫ్ విప్ గారు మాట్లాడుతూ మమ్ములను తిడుతూ వుంటే ముఖ్యమంత్రిగారు ముసిముసి నవ్వులు నవ్వుతూ , ఆనందపడుతూ వారిని ఏవిధంగా రెచ్చగొట్టారో రికార్డులు చూడండి. నా పేరు వారు ఎత్తినప్పుడు ఎన్నిసార్లు నోటీస్ యిచ్చారు? ఏ సభ్యుడు వారి పార్టీ నుండి మాట్లాడినా నా పేరు తెస్తారు కానీ నాకు నోటీసు యివ్వరు. నోటీసు యివ్వకుండా మాట్లాడతారు. నేను ముఖ్యమంత్రిగా రాజశేఖర రెడ్డిని అనడం లేదు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఈ డ్యూటీలో ఫెయిల్ అయినారంటే నేను నోటీస్ యివ్వాలా? ముఖ్యమంత్రికి, ప్రతి మంత్రికి నోటీసు యిచ్చి ఎలా మాట్లాడతాము? ఇది వ్యక్తిగత ఆరోపణ కాదు, డియస్‌సికి సంబంధించిన ఆరోపణ. ముఖ్యమంత్రిగారు ఒక మాట అన్నారు. ఎక్కడ నుండి వచ్చింది? ఏదో ఒకటి కాల్చి ముఖాన వేస్తున్నారు అని అన్నారు. ఏమాత్రం వాస్తవాలు లేవు అన్నారు. పేపర్‌లో వార్త వస్తే ఎంక్వయిరీ వేసి డియివోను టీచర్స్‌ను సస్పెండ్ చేసి డబ్బు రికవరీ చేశారు. వాస్తవాలు అలా బయటకు వచ్చాయి. మీకు వ్యతిరేకంగా వ్రాస్తే పనికిరాని పత్రిక. హైదరాబాదులో గురుకుల్ ట్రస్ట్ విషయం చూశారు. గురుకుల్ ట్రస్ట్‌లో వీరి సోదరుడి పేరు వచ్చింది. అక్కడ ప్రజలు తిరగబడ్డారు. ముందు మా ఇళ్లు కొట్టవద్దు, ముఖ్యమంత్రి సోదరుడి ఇల్లు కొట్టండి అని అన్నారు.

మ 1.20

తరువాత మా ఇళ్లకు రమ్మన్నారు. ఇంతవరకు మీరు ఏమైనా యాక్షన్ తీసుకున్నారా? మీరు ఎందుకు తీసుకోలేదండి? మీ వెనుక ఛీఫ్ విప్ ఉన్నారు. ఆయన ప్రభుత్వ భూమి ఆక్యుపై చేసుకున్నారు. మా మీద ఎన్ని ఎంక్వయిరీలు వేసారండి? వారి మీద ఎందుకు వేయలేదు? ఆ లైన్ తీసుకుంటాముని మాట్లాడుతు న్నారు. అంటే మీ సభ్యులకు ఒక రూలు. మీకు ఒక రూలు. ఇప్పటికి ఎన్ని ఎంక్వయిరీలు వేశారు రాజశేఖర రెడ్డి గారూ మా మీద? ఒక్క ఎంక్వయిరీ కాదు. ఒక్కోసారి ఉరిమి చూస్తారు మమ్ములను. మీరు చూస్తే మేము భయపడిపోతాము అని. ఒక్కోసారి నవ్వుతారు. ఒక హుందాతనం మీకు ఉండాలి. మీరు కూడా ఒకటి గుర్తు పెట్టుకోండి.

(అంతరాయం)

MR. SPEAKER : Confine to the subject please.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు:- మా బాధ కూడా మీరు వినాలి. ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తిని ★★ అని మాట్లాడడం, చాలా తక్కువ చేసి మాట్లాడడం అన్నది మీరే ఆలోచించుకోవాలి. ప్రజల కోసం ఆయన తిట్టినా, ఎవరు తిట్టినా మేము పడతాము. దాని గురించి బాధ లేదు. కానీ ఒక హుందాతనం ముఖ్య మంత్రికి ఉండాలి. కానీ ఆ హుందాతనం లోపించింది అన్న బాధ మాత్రం మా అందరికీ ఉంది అని మీకు తెలి యజేస్తున్నాను. Now I will go to subject.

(అంతరాయం)

I am not yielding. నేను ఆరోపణలు చేయలేదు. వాస్తవాలు చెప్పాను.

SPEAKER : You took his name, so that he will be given an opportunity to speak.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి:- ఇప్పుడు చంద్రబాబు నాయుడు గారు కొంచెం తెలుసుకునైనా మాట్లాడితే బాగుండేది. ఏదంటే అది మాట్లాడి గాలిలో మాటలు మాట్లాడవద్దండి. నేను ప్రభుత్వ భూమి ఏమీ ఆక్యుపై చేయలేదు. సొసైటీకి డబ్బు కట్టి ఎలాట్‌మెంట్‌కి ----

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచి ఓహో, ఓహో అన్న మాటలు)

(అంతరాయం)

ప్రభుత్వానికి పర్మిషన్ వస్తే ప్రభుత్వం నిర్ణయించిన రేటు ప్రకారం నేను తీసుకుంటాను అని అప్లికేషన్ పెట్టి డబ్బు కట్టి తీసుకున్నాను. Chandrababu Naidu is liable for prosecution. చంద్రబాబు నాయుడికి ఎమ్.ఎల్.ఏస్ కాలనీలో ఒక సైట్ ఉంది ఇప్పటికి కూడా ఉంది. ఎమ్.ఎల్.ఏగా ఇచ్చారు. జూబిలీ హిల్స్ సొసైటీలో సైట్ తీసుకుని రెండు సొసైటీలలో సైట్ ఎట్లా పెట్టుకుంబారు ఆయన? He is liable for prosecution. I am not liable for prosecution. నేను అప్లికేషన్ పెట్టాను. ప్రభుత్వం ఇస్తే నేను ప్రభుత్వ రేటుకు నేను తీసుకుంటాను అని చెప్పాను. రెండు సొసైటీలలో మీకు భూమి ఎట్లా ఉందండి?

(అంతరాయం)

జూబ్లి హిల్స్‌లో, ఎమ్.ఎల్.ఏ కాలనీలో నీకు సైట్ ఎట్లా ఉంది. అది చెప్పు ఫస్ట్.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఎస్. చంద్రబాబు నాయుడు గారు. పబ్జెక్ట్ పై చర్చ.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ఇప్పుడు మెంబరు చెప్పిన దానిలో మీరు ఆలోచిస్తే అధ్యక్షా, నేను అప్లికేషన్ పెట్టుకున్నాను. ముందుగా కాంపౌండ్ వాల్ కట్టుకున్నాను. తరువాత అప్లికేషన్ పెట్టాను. అంటే ఇది ల్యాండ్ గ్రాబింగ్ కాకపోతే ఏమవుతుంది అధ్యక్షా? నాకయితే అర్థం కావడం లేదు. అది ముఖ్యమంత్రి గారిని చెప్పమనండి. ఇది ఎక్కడి న్యాయుం? ఇంకా ఎక్కడ కూర్చోవాలి? రైట్ ఉంటేనే కాంపౌండ్ వాల్ వేసుకుంటారు. కనీసం వారికి మనస్సాక్షి ఉంటే వారిని చెప్పమనండి. వారికి ఎదురు దాడి చేయడం అలవాటైపోయింది. ఏమన్నా ఎదురు దాడికి దిగుతున్నారు.

మిస్టర్ స్పీకర్:- మీరు మాట్లాడితే మళ్లీ వారు మాట్లాడతారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ముఖ్యమంత్రి గారికి ఒక రూలు. అధికార పార్టీ ఎమ్.ఎల్.ఏలకి ఒక రూలు. సాధారణ ప్రజానీకానికి ఒక రూలు. అది జరగదు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాము. మీ దౌర్జ

న్యాలు సాగవు. అది కూడా మీరు గుర్తు పెట్టుకోవాలి. మీరు దౌర్జన్యాలు చేస్తే పెత్తందారీ వ్యవస్థలో పోతే అయి పోతుంది అనుకుంటున్నారు. అది కాదు.

(అంతరాయం)

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి:– అధ్యక్షా,

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– దయచేసి వారు కూర్చోవాలి అధ్యక్షా. I am not yielding. ఎన్ని కల కంటే ముందు ––

(అంతరాయం)

I am not yielding. మీరు ఇస్తానంటే ఇవ్వండి. What are you saying I am not yielding.

మిస్టర్ స్పీకర్:– మనం వ్యక్తిగత ఆరోపణలు మానేసి సబ్జెక్ట్ పైన వెళదాము. We will go on to the subject.

డా. ఎన్. జనార్థన్ రెడ్డి:– వారికి ఎందుకు చెప్పలేదు. మాకే ఎందుకు చెబుతున్నారు?

మిస్టర్ స్పీకర్:– మాట్లాడే వారు మీరు. ఎవరు మాట్లాడితే వారికి చెబుతున్నాను నేను. Leave personal matters. No personal matters. పర్సనల్ మ్యాటర్స్ రెయిజ్ చేసేది ఉంటే త్రూ నోటీసు. Please resume your seats. Please complete.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– కంప్లీటా సర్. కంప్లీట్ అంటే కూర్చుంటాను.

MR. SPEAKER: Please continue to complete.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– ఇంకా one and half an hour అవుతుంది అధ్యక్షా. మీరు పర్మిట్ చేస్తాను అంటే ఒ.కె. లేదు అంటే రేపు చెబుతాను.

MR. SPEAKER:- I have already told you. After 1-30 PM I will adjourn the House.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– నాకు ఇంకా one and half an hour పడుతుంది.

మిస్టర్ స్పీకర్:– మీరు one and half an hour అని స్టార్టింగ్‌లోనే చెప్పారు. మళ్లీ ఇప్పుడు స్టార్ట్ కాబోతున్నారు. Please conclude now.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– I will complete tomorrow. కాదంటే one and half an hour పడుతుంది.

MR. SPEAKER:- Today we will complete.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- దయచేసి మధ్యలో మళ్లీ ఎవరూ ఇంటర్‌ఫియర్ కావద్దు. ఈ రోజు ఎలక్షన్ మ్యానిఫెస్టో నేను చెప్పాను అధ్యక్షా. అందులో వచ్చినప్పుడు ఇవన్నీ వస్తున్నాయి. యువతకు 2 1/2 లక్షల ఉద్యోగాలు ఇమీడియట్‌గా ఇస్తాము అన్నారు. ఇంతవరకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. ఆరు నెలల లోపలఇ స్తామని చెప్పడం జరిగింది. రెండవది అధ్యక్షా, కొలేటరల్ సెక్యూరిటీ లేకుండా రు.500 కోట్లతో ఒక ఫండ్ ఏర్పాటు చేసి అందరికీ కూడా డబ్బులు ఇప్పిస్తాము అని చెప్పారు. ఇప్పటి వరకు ఏ యువతకు కొలేటరల్ సెక్యూరిటీ లేకుండా ఉపాధి అవకాశాలు ఎక్కడా కూడా ఇప్పించ లేదు. ఎక్కడా కూడా లోన్స్ ఇప్పించలేదు. రెండవది. బి.సి రిజర్వేష్లకు 24 వేల ఆదాయం ఉండే మైనారిటీల అందరి కోసం 10 శాతం రిజర్వేషన్ ఇప్పి స్తాము అన్నారు. ఈ సారి బడ్జెట్‌లో మాత్రం మర్చిపోయారు. అంతకు ముందు మాట్లాడారు కానీ ఇప్పుడు మాట్లాడడం కూడా మాని వేశారు. అదే మాదిరిగా గవర్నరు గారి అడ్రసులో మైనారిటీలు ఉండే ప్రాంతాలలో వారి ప్రపోర్షనేట్ ప్రకారం వారికి ఇళ్లు ఇస్తాము అన్నారు. అది కూడా ఎక్కడా అమలు చేసిన పాపాన పోలేదు. ఇంకో పక్కన మైనారిటీ అభివృద్ధి కోసం ఒక ప్రత్యేకమైన ప్యాకేజీ ఇస్తాము అన్నారు. అది కూడా ఎక్కడా అమలు చేసిన సంఘటన లేదు. ఈ రోజు ఇంతకు మునుపే వారి ఎలక్షన్ మ్యానిఫెస్టో చదివాను. అదే విధంగా గవ ర్నరు గారి అడ్రసు మూడు నాలుగు లైన్లు చదువుతాను అధ్యక్షా. 2004 లో వీళ్లు చెప్పింది నేను ఇంతకు ముందే చెప్పాను. బి.సి., ఎస్.సి., ఎస్.టి మైనారిటీల కోసం వేము ఎన్నికల మ్యానిఫెస్టోలో ఏదైతే చెప్పామో దానికి కట్టుబడి ఉన్నాము అని చెప్పారు. అని చెప్పిన తరువాత రెండవసారి మీరు చూస్తే ఇది 2005. 2005 లో మాట్లాడుతూ మళ్లీ అదే చెప్పారు. ప్రభుత్వం ఎస్.సి, ఎస్.టి సంరక్షణ సంక్షేమం అభివృద్ధి కోసం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. ఎస్.సి, ఎస్.టి ల విద్యావకాశాలు పెంచడం కోసం వీలుగా ప్రభుత్వం కొత్త కాలేజీల హాస్టళ్ల తోబాటుగా కొత్త విద్యా సంస్థలు ఏర్పాటు చేస్తుంది. ఎస్.సి, ఎస్.టి కులాలకు చెందిన విద్యార్థులు మధ్యలోనే చదువులు మాని వేయకుండా ఉండే విధంగా చూడడానికి అవసరమైన పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ కూడా సమ కూర్చగలుగుతుంది. వారు సత్వరమే ప్రగతిని సాధించేట్లు చేసే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అనేక ఆర్థిక, సామాజిక కార్యక్రమాలు రూపొందించింది, అని రెండవసారి చెప్పారు. అదే మాదరిగా ఇప్పుడు చూస్తే డబ్బులు ఏ విధంగా తగ్గించి వేశారో నేను క్రానలాజికల్‌గా వెల్ఫేర్‌లో వస్తాను. మూడవ సారి మళ్లీ మాట్లాడినప్పుడు ఇది 2006. 2006 లో మళ్లీ అదే మాదిరిగా మాట్లాడినప్పుడు సేమ్. ఎస్.సి లకు, ఎస్.టి లకు ఇవన్నీ చేస్తామని మళ్లీ మాట్లాడారు. అదే మాదరిగా ఇప్పుడు ఈ సంవత్సరం చూస్తే ఏమనుకున్నారో ఏమో కానీ వెల్ఫేర్‌కు బాగా తగ్గించి వేశారు. కేవలం 42 పేజీలలో ఒక్క పేజీ కూడా పేద వారి గురించి మాట్లాడే ఓపిక కానీ పేద వారి గురించి ఆలోచించే పరిస్థితి కానీ ఈ గవర్నరు గారి అడ్రసులో లేదు అంటే వీరి యొక్క ఆలోచనా విధానం చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. వీరు ఏమీ చేయలేదు. గడచిన ఒక సంవత్సరంగా పేదవారు రోడ్డు మీదకు వచ్చే పరిస్థితికి వచ్చారు.

మ.1.30

అన్ని రాజకీయ పార్టీలూ దీనిని అపోజ్ చేశారు. ఇన్ని జరిగేక కనీసం పేదవాడి గురించి ఆలోచిస్తారంటే, ఈ సారి బడ్జెట్‌లో ఏమీ చెప్పే పరిస్థితి లేదు. మళ్లీ వీళ్లు చెప్పేది చూస్తే, నెక్స్ట్ ఇయర్‌కి అంటే 4వ సంవత్సరం బడ్జెట్‌లో స్కాలర్‌షిప్పు లిస్తామన్నారు. పోయినసారి చెప్పింది ఈసారి బడ్జెట్‌లో ఇస్తామని. అంతకు ముందు బడ్జెట్‌లో చెప్పింది, తప్పకుండా ఆదుకుంటామని. ఈ సారి, నెక్స్ట్ ఇయర్‌లో వెనుకబడిన వర్గాల వారందరికీ స్కాలర్‌షిప్పు లిస్తామనే పరిస్థితి వచ్చింది. ఈ గవర్నరు ప్రసంగంలో చూస్తే ఫస్టు టైమ్ 2005లో ' Girl Child Protection Scheme ' గురించి మాట్లాడేరు. ఒక బాలికా శిశువుతో కుటుంబం పరిమితం చేసుకున్నవారికి గణనీయంగా అధిక ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా బాలికా శిశు సంక్షేమ సంరక్షణ

పథకాన్ని మరింత పటిష్ట పరచడానికి నా ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉంది అని. బీమా పథకాన్ని వర్తింప చేస్తూ బాలికా శిశు సంక్షేమ పథకాన్ని వర్తింపచేయడం జరుగుతుంది అని. ఇది ఏప్రిల్ 2005, 1వ తేదీ నుండి అమలు అవుతుందని అన్నారు. ముఖ్యమంత్రి గారూ, మీరు చెప్పాలి. మీరు చెప్పింది ఏప్రిల్ , 2005, అంటే ఇప్పటి వరకూ 2 సంవత్సరాలు అయిపోయింది. ఇంకా మీరు అమలు  చేయలేదు. దీని మీద మీరు ఏమి సమాధానం చెబుతారో ఆలోచించాలి.

ఒకసారి చూస్తే, మీరు చెప్పింది, బడ్జెట్‌లో పేదవాళ్లకు ఇస్తామని ఎలెక్షన్ మ్యానిఫెస్టోలో చెప్పారు. ఆ రోజు మీరు ఓట్ల కోసం చెప్పారు. ఈ రోజు పూర్తిగా మరిచిపోయారు. పేదవాళ్లంటే చులకన, లెక్కలేని తనంగా ఈ రోజు గవర్నరు గారి అడ్రసులో వాళ్ల గురించి కనీసం మెన్షన్‌కి నోచుకోలేదంటే బాధాకరం.

ఇవన్నీ చూస్తే, ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి చాలా సమస్యలు వచ్చాయి. ఈ రోజు ఆర్థిక సంస్కరణలతో ముందుకుపోతున్నాము. నేను చాలాసార్లు చెప్పాను. ఆర్థిక సంస్కరణలను మేము కూడా ఫాలోఅప్ చేశాము. టెక్నాలజీని మేము తెలుగుదేశం పార్టీగా, నేను ముఖ్యమంత్రిగా ప్రమోట్ చేశాము. ఈ రోజు మీరు రాసుకున్నారు. ఆ రోజు మేము ఏం ప్రమోట్ చేశామో దాని ఫలితాలే తప్ప మీరు కొత్తగా ఇన్నోవేటివ్‌గా  చేసింది పెద్దగా ఏమీ లేదని నా అభిప్రాయం. మీరు చెప్పిన కంపెనీలు ఆ రోజే వచ్చాయి. అదే కాకుండా ఆ రోజు నేను దూరదృష్టితో ఆలోచించి, 90 వేల ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్‌ను 8 వేల నుంచి 90 వేలకు ప్రమోట్ చేశాము. ఈ రోజు అందరికీ ఉపాధి అవకాశాలు వచ్చాయి. గవర్నమెంటుకి రెవెన్యూ పెరుగుతోంది. చాలా సంతోషం .

ఈ రోజు చేసిన నిర్ణయాల ఫలితాలను చూస్తే పేద వారి పరిస్థితి ఏమిటో మనం ఆలోచించాలి. ఆర్థిక సంస్కరణల యొక్క ఫలితాలు సామాన్య ప్రజానీకానికి అందాలి. పేదరికం పోవాలి. రైతులకు మేలు జరగాలి. చేతివృత్తుల వారికి న్యాయం జరగాలి. ఆ దిశలో గవర్నరు ప్రసంగం ఉందా అని అడుగుతున్నాను. గవర్నరు గారి ప్రసంగమే ఇట్లా ఉంటే, రేపు మీరు పెట్టే బడ్జెట్ ప్రావిజన్స్, డీటెయిల్సు ఇంతకంటే భిన్నంగా ఉంటాయని అనుకోడానికి లేదు.

ఈ రోజు కేంద్రంలో యు.పి.ఎ. ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వం ఉండి కూడా పేద వాళ్లను పూర్తిగా  విస్మరిస్తున్నారు. పేదరికం నిర్మూలన కోసం మీరు ఆలోచించడం లేదు. ఒక పక్క మీకు ఆదాయాలు పెరుగుతున్నాయి. పెరిగిన ఆదాయం ప్రయారిటీస్ చూస్తే, 80 శాతం ఉండే పేద వాళ్ల పైన డబ్బు ఖర్చు పెట్టే పరిస్థితి లేకుండా పోయింది. ఇది చాలా శోచనీయం. ఇంకోపక్క రాజ్యాంగపరంగా షెడ్యూల్డు కులాలకు, తెగలకు కొన్ని అధికారా లున్నాయి. కొన్ని వనరులు వారికి పెట్టవలసిన అవసరం ఉంది. వారికి చదువు చెప్పించవలసిన అవసరం ఉంది. దానికి భిన్నంగా మీరు ప్రవర్తిస్తున్నారు.

ఇంకోపక్క పేదవాళ్లకు ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఈ రోజు వాళ్లు టాక్సులు కడుతున్నారు. మీరు టాక్సులు విపరీతంగా పెంచేశారు. 'వ్యాట్' వేశారు. అది అందరికీ వర్తిస్తుంది. ఐ.టి. పెరిగింది. ఇంకో పక్క సర్వీస్ టాక్సు వేశారు. రాష్ట్రంలోను, దేశంలోను ఈ సర్వీసు టాక్సు ద్వారా పేదవాళ్లను దోపిడీ చేసే పరిస్థితి వస్తోంది.

మనం మన రాజ్యాంగాన్ని వెల్ఫేర్ స్టేట్‌గా రాసుకున్నాము. ఆర్థిక సంస్కరణలు కావాలని అనుకుంటున్నాము. అయితే ఆర్థిక సంస్కరణల ఫలితాలు పేద వారికి చేర్చకపోతే సమాజం మనలను క్షమించదు. ఒక విషయం ఆలోచించాలి. 9.25 శాతం ఆల్ ఇండియా గ్రోత్ లెవెల్ వచ్చింది. మన రాష్ట్రంలో 7.2 కి వచ్చింది. ఆ రీజన్స్ ఎనలైజ్ చేద్దాము. వర్షాలు బాగా పడినప్పటికీ సరిగా చేసుకోలేకపోయారు. 9.2 శాతం గ్రోత్ రేటు వస్తే దాని ఫలితాలు ఎవరికి పోతున్నాయి? 2.3 శాతం ఎవరైతే ఉన్నారో వారి వద్ద సంపద కేంద్రీకృతం అయ్యే పరిస్థితి వస్తోంది. దీనిని గురించి ఆలోచించాల్సిన పరిస్థితి వస్తోంది.

పేదవారికి, మధ్య తరగతి వారికి సమస్యలు ఉన్నాయి. ఆదాయం కొంతమందికే పరిమితం అయితే, అది మొత్తం రెఫ్లెక్ట్ అవుతుంది. అది నేను చెప్పేది కాదు, ప్రభుత్వం చెప్పవలసిన అవసరం ఉంది. మీరు పెట్టిన డబ్బు గురించి 'కాగ్' ఆక్షేపించారు. పోయిన సంవత్సరం 2006లో 3,197.20 కోట్లు కేటాయిస్తే దానిలో మీరు ఖర్చు చేసింది 1,022.70 కోట్లు. అంటే సుమారు 31.99 లేక 32 శాతం ఖర్చు చేశారు. పేదవాళ్ల బడ్జెట్ గురించి ఆర్థిక మంత్రి గారు ఆలోచించుకోవాలి. పేద వాళ్ల బడ్జెటు గురించి అడిగేవారు లేరు కాబట్టి క్లియర్ చేయరు. డబ్బులు ఖర్చు చేయరు. ఇది నేను కాదు, 'కాగ్' చెప్పింది. దీనికి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. ఒక్కొక్క డిపార్టుమెంటులో చూస్తే, హౌసింగ్‌లో రూ.921 కోట్లకు రూ.235 కోట్లు ఖర్చు చేశారు. సాంఘిక సంక్షేమ శాఖ లో రూ.1032 కోట్లకి రూ.383 కోట్లు ఖర్చు చేశారు. గిరిజన సంక్షేమ శాఖలో రూ.650 కోట్లకు గాను రూ.203 కోట్లు ఖర్చు చేశారు. వెనుకబడిన వర్గాలకు మీరు ఇచ్చేది రూ.19 కోట్లు అయితే రూ. 5 కోట్లు ఖర్చు చేశారు. మాతా శిశు సంక్షేమం, వికలాంగుల శాఖలో రూ.571 కోట్లు ఇస్తే, రూ.199 కోట్లు ఖర్చు చేశారు. దీనిని మీ ప్రభుత్వం ఏ విధంగా సమర్థించుకుంటుంది? మీరు చెప్పాల్సిన అవసరం ఉందా లేదా అని అడుగుతున్నాను.

బడ్జెట్ కాకుండా, మనకు కేంద్రం నుంచి రావలసిన నిధులను రాబట్టలేకపోయారు. 2005-06లో రూ.315 కోట్లు కేంద్రం నుంచి వచ్చే డబ్బు మనకు రాలేదు. అందులో కూడా ఎస్.సి.ఎ. స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ రూ.45 కోట్లు. పోస్టు మెట్రిక్ రూ.150 కోట్లు. రెసిడెన్షియల్ స్కూల్స్ కి రూ.118 కోట్లు. మొత్తం రూ.315 కోట్లు రావాలి. 2006-07లో రూ.402 కోట్లు మనకు రావలసిన డబ్బు రాలేదు. ఆ విధంగా పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్పులకు గాను ఎస్.సి.ఎ. గాని షేర్ క్యాపిటల్ గాని మొత్తం రూ.402 కోట్లు రావాలి. ఈ రోజు సాంఘిక సంక్షేమ శాఖలో ఇంత డబ్బు మనకు రావలసి ఉంటే, న్యూస్ పేపర్లో చూశాను, ముఖ్యమంత్రి గారు ఢిల్లీ వెడుతున్నారు. కేంద్రంలో మా ప్రభుత్వం ఉందంటున్నారు. ఎందుకు ఈ డబ్బు తెచ్చుకోలేకపోయారు? కనీసం ఎస్సి, ఎస్‌టిలకు ఇవ్వవలసిన డబ్బు తెచ్చుకోలేకపోతే, ఏ విధంగా సమర్థించుకుంటారు? మొన్న ముఖ్యమంత్రి గారు స్పందిస్తూ రూ.100 కోట్లు రిలీజ్ చేయమన్నారు. మీరు ఖర్చు చేయాల్సింది వేల కోట్ల రూపాయలు. వంద కోట్లు ఏ మూలకు చాలుతుంది?

ఈ రోజు కనీసం షెడ్యూల్డు కులాలు, తెగల పిల్లలు చదువుకోలేని పరిస్థితి క్రియేట్ చేశారు. ఇది చాలా బాధాకరం. ఎస్సి, ఎస్‌టి బ్యాక్‌లాగ్స్ గురించి మీరు చెప్పాలి. తెలుగుదేశం ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా నేను ఉన్నపుడు 22,689 పోస్టులు వేకెంట్‌గా ఉంటే, వాటిలో 21,663 పోస్టులు మేము ఫిలప్ చేశాము. మీరు చెప్పారు, 50 వేల బ్యాక్‌లాగ్ పోస్టులున్నాయి, అన్నీ ఫిలప్ చేస్తామని. ఎన్ని చేశారు? మీరు వచ్చి 3 సంవత్సరాలు అయింది. ఎన్ని ఉద్యోగాలు మీరు ఇచ్చారో చెప్పాల్సిన అవసరం ఉంది. అదే మాదిరిగా వెనుకబడిన వర్గాలకు 70 వేల ఖాళీలు ఉన్నాయన్నారు. ఎన్ని పోస్టులు ఇచ్చారో చెప్పాలి.

హౌసింగ్ గురించి, నిన్న చూశాము. 'ఇందిర ప్రభ ' ఒక ఆర్భాటం. పేర్లకైతే ఢోకా లేదు. మాకే కన్ఫ్యూజన్గా ఉంది. ఏ పేరు దేనికి వర్తిస్తుందో తెలియదు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ అంటూ ఒక కుటుంబాన్ని .. నేను ఏ లీడర్ని అగౌరవపరచడం లేదు. దానికి కూడా పరిమితి ఉంటుంది.

మ. 1.40

దానికి కూడా ఒక పరిమితి ఉంటుంది. రాజకీయ స్వప్రయోజనాల కోసం ఇరవై నాలుగు పేర్లు చెప్పారు. మాకు పేర్లతో కన్ఫ్యూజ్ అయ్యే పరిస్థితులలో ఉన్నాము. ఇందిర ప్రభ ఒక ఆర్భాటం తప్ప అమలులో ఎక్కడా, ఏమీ లేదు. దీనికి సంబంధించి 427 కోట్ల రూపాయలు అనౌన్స్ చేశారు. వీళ్లు ఖర్చు పెట్టింది మాత్రం 82 కోట్ల రూపాయలు. మా ఫ్రెండ్ దయాకర్ రావు చెప్పినట్లు అందులో సగం అవినీతికి పోయింది. అది బూడిదలో పోసిన పన్నీరయ్యింది. ఏ విధంగా ఈ ప్రోగ్రామ్స్ని సమర్థించుకుంటున్నారో ఆలోచించాలని మనవి చేస్తున్నాను. నిధులు పెట్టడం, బడ్జెట్లో మాట్లాడమే కాని ఏమాత్రం కూడా అమలు చేయడం లేదని చెబుతున్నాను. అదే విధంగా ఇందిరమ్మ గృహాలు. ఇది ఒక పెద్ద ఫాల్స్. తెలుగుదేశం పార్టీ చాలా ప్రౌడ్గా చెబుతున్నాము. ఆరోజు మేము చాలా గృహాలు కట్టాము. సుమారు 38 లక్షల 29 వేల 777 ఇళ్లు కట్టాము. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సుమారు ముప్పై లక్షల పదిహేను వేల ఇళ్లు కట్టాము. మీరు కట్టిన ఇళ్లు ఎక్కడున్నాయో వెతుక్కునే పరిస్థితి వచ్చింది. మేము ఒక పద్ధతి ప్రకారం కట్టాము. మేము కట్టిన వాటికి బిల్లులు ఇచ్చాము. వీళ్లు మాత్రం పాత వాటికి సున్నం కొట్టి బిల్లులు ఇస్తున్నారు. ఒకొక్కరికి రెండు, మూడు ఇళ్లు ఇచ్చారు. అవి కూడా తొందరలో బయటకి వస్తాయి. వాస్తవాలు మరుగున పెట్టలేరు. రిజర్వేషన్స్ పాటించలేదు, ఇష్టప్రకారం ఇచ్చారు. గవర్నర్ ప్రసంగంలో 21 లక్షల ఇళ్లు కడతామని ప్రపోజ్ చేశారు. పోయిన సంవత్సరం 12 లక్షల ఇళ్లు కడతామని చెప్పారు. ఏడు లక్షల ఇరవై ఒక్క వేల ఇళ్లు మాత్రమే నిర్మించామని చెప్పారు. మిగిలిన నాలుగు లక్షల డెబ్బై రెండు వేల రెండు వందల ఎనభై ఇళ్లు 2006-07 సంవత్సరంలో చేపడతామని చెప్పారు. 27 లక్షల 81 ఇళ్లు కడతామని అనౌన్స్ చేశారు. మంజూరయ్యింది 24 లక్షల డెబ్బై వేల ఇళ్లు. వాళ్లు కట్టింది నాలుగు లక్షల నాలుగు వందల నలభై అయిదు ఇళ్లు. దీనిపై ముఖ్యమంత్రి గారు, మంత్రి గారు సమాధానం చెప్పాలి. 2005-06లో ఒక లక్ష ఇళ్లు పూర్తి కాగా, ఈ సంవత్సరం రెండు లక్షల పదిహేను వేల తొమ్మిది వందల తొంభై రెండు ఇళ్లు నిర్మించారు. టార్గెట్లో పద్నాలుగు శాతం కంప్లీట్ చేసి గొప్పలు చెప్పుకుంటున్నారు. ఈ ఫిగర్స్ నేను చెప్పడం కాదు. వారే వెబ్సైట్లో పెట్టారు. ఆ వెబ్సైట్లోని పేపర్స్ నా దగ్గర ఉన్నాయి. నిన్నటి నుండి ఆ వెబ్సైట్ కూడా తీసేసారు. ట్రాన్స్పరెన్సీకి మారుపేరు ఈ గవర్నమెంట్ అధ్యక్షా. ఈ ప్రొక్యూర్మెంట్, ట్రాన్సాక్షన్స్, జి.ఒలు అన్నీ వెబ్సైట్లో పెట్టే ప్రయత్నం చేసాము. నాకు ఫిగర్స్ మీద డౌట్ వచ్చి మొన్న రాత్రి చూసాను. నిన్న వెబ్సైట్లో ఇవన్నీ తీసివేశారు. నా దగ్గర కాపీ ఉంది. ఈ కాపీని కాదనలేరు. వాళ్లు చెప్పింది తప్పుడు సమాచారం. ఆ తప్పుడు సమాచారాన్ని కప్పి పుచ్చుకోవడం కోసం ఆన్లైన్లో డాటాని తీసివేసే ప్రయత్నం చేశారంటే ఎక్కడికి పోతున్నారో అర్థం కావడం లేదు. చెప్పేది ఒకటి, చేసేది ఒకటి. ఇది చాలా బాధాకరం.

అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు, జానారెడ్డి గారు మాట్లాడుతూ ఈ ఇళ్లు కట్టడం పెద్ద భారం అయిపోయింది, మేము కట్టలేమని చెప్పారు. అధ్యక్షా, ఈ రాష్ట్రంలో హౌసింగ్కి ఎంత మంది స్టాఫ్ ఉన్నారు. వాళ్లు ఒక ఇంటిని సూపర్వైజ్ చెయ్యాలంటే ఎంత మంది కావాలి. ఎక్కడికక్కడ డ్రైవ్ పెట్టారు. 2009కి అందరికీ

ఇళ్లు ఇస్తామని ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. వారు చెప్పే మాటలకు స్టాఫ్, ఇంజనీర్స్ కావాలి. నీతివంతంగా ఖర్చు పెట్టాలంటే ఒక పద్ధతి ప్రకారం ఖర్చు పెట్టాలి. ఈ హౌసింగ్ అంతా బోగస్‌గా తయారయ్యింది. అయిదు వేల కోట్ల రూపాయలు కావాలి. బడ్జెట్ ఫిగర్స్ ఒకసారి చూడాలని కోరుతున్నాను. అధ్యక్షా, ఇందులో పెట్టిన డబ్బులు చాలా వరకు దుర్వినియోగం అయ్యాయి. అది ఒకసారి ఆలోచించుకోవాలి. ఇది ప్రభుత్వ ధనం. ముఖ్యమంత్రి గారి సొంతమో, మంత్రుల సొంతమో కాదు. ఒక పద్ధతి ప్రకారం ఖర్చు పెట్టాలి, అకౌంటబిలిటీ ఉండాలి. ఎలా పడితే అలా ఖర్చు పెడితే చాలా దారుణంగా ఉంటుంది. అది మంచిది కాదు. అధ్యక్షా, ఇంకొక పక్క వెనుకబడిన వర్గాల వారున్నారు. వెనుకబడిన వర్గాలకు 2003-04లో 349 కోట్లరూపాయలు ఖర్చు పెడితే 2004-05లో 230 కోట్లకి వచ్చారు. 112 కోట్ల రూపాయలు తగ్గించారు. బి.సి స్కాలర్‌షిప్స్‌కి 2005-06కి ఎనభై కోట్ల రూపాయలు కావాలి. 2006-07కి 180 కోట్ల రూపాయలు కావాలి. ఈ సంవత్సరం కూడా స్కాలర్‌షిప్స్ లేవు, నెక్ట్స్ ఇయర్ పెడతామని అన్నారు. రాబోయే సంవత్సరంలో వాళ్లకి స్కాలర్‌షిప్స్ ఇస్తే అంతవరకూ చదువు మానేసి ఇంట్లో కూర్చోవాలా? అదే విధంగా హైకోర్టు ఏప్రిల్ 24న చెప్పారు. అయినా కూడా పట్టించుకోవడం లేదు. స్కాలర్‌షిప్స్ కావాలని అడిగితే వాళ్లను లాఠీ ఛార్జ్ చేస్తున్నారు. వాళ్ల రక్తం చూసే పరిస్థితి వచ్చిందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవాలి. కొంతమంది పిల్లలు రక్తాన్ని అమ్ముకొని పరీక్ష ఫీజులు కట్టారు. అధ్యక్షా, వారికి కనికరం లేదా అని అడుగుతున్నాను. వారి దగ్గర డబ్బులు లేవా అని అడుగుతున్నాను. ఎందుకు వెనుకబడిన వర్గాల పై ఇంత కక్ష అని అడుగుతున్నాను. వారు చదువుకుంటుంటే చూసి ఓర్వలేరా? ఇంజినీరింగ్ కాలేజీలు పెట్టినప్పుడు వాళ్లకు కూడా ఇరవై అయిదు శాతం రిజర్వేషన్స్ ఇవ్వాలని మేము ఆలోచించాము. వెనుకబడిన తరగతుల కులాల వారు, షెడ్యూల్డ్ కులాల వారు బాగా చదువుకుంటారు, డబ్బు ఉన్న పిల్లలతో సమానంగా వారు చదువుకుంటారనే ఉద్దేశ్యంతో స్కాలర్‌షిప్స్ ఇవ్వాలని అనుకున్నాము. ఈరోజు స్కాలర్‌షిప్స్ ఇవ్వకుండా, వారిని చదువుకోనివ్వకుండా కక్ష కడుతున్నారు. అన్ని రాజకీయ పార్టీల వారూ మాట్లాడారు, మిమ్మల్ని అడుకున్నాము, ఎన్నో సార్లు ఆందోళన చేసాము. అయినా కూడా ఇసుమంత కనికరం కూడా లేదంటే ఏమనుకోవాలో అర్థం కావడం లేదు. ఇది చాలా దారుణం.

అధ్యక్షా, రాజీవ్ అభ్యుదయ యోజన అని అనౌన్స్ చేశారు. ముఖ్యమంత్రి గారికి, వెనుకబడిన తరగతుల మంత్రి వర్యులకి జ్ఞాపకం ఉందో లేదో నాకు తెలియదు. 13 వందల కోట్ల రూపాయలతో 10 లక్షల మంది లబ్ధిదారులకి 5 సంవత్సరాలలో ఇస్తామన్నారు. నాలుగు సంవత్సరాలు అయిపోతుంది. పోయిన సంవత్సరం అయిదు కోట్ల రూపాయలు పెట్టారు. 21 వేల మందికి ఇస్తామన్నారు. కాలుక్యులేట్ చేస్తే సుమారు 250 సంవత్సరాలు అవుతుంది. ఈ ముఖ్యమంత్రి గారు ముఖ్యమంత్రిగా లేకపోవచ్చు, అసలు బ్రతికి ఉంటారో కూడా తెలియదు. ఆ విధమైన బడ్జెట్ పెట్టి వెనుకబడిన వర్గాలను మోసం చేసే పరిస్థితి తెస్తున్నారు. ఇది చాలా దారుణం. మేము ఆదరణ, చేయూత, ముందడుగు, చైతన్య కార్యక్రమాలను పెట్టాము. బడుగు, బలహీన వర్గాలను ఆదుకోకుండా, మోసం చేసే పరిస్థితికి తెస్తున్నారు. ఇది చాలా బాధాకరమైన విషయం. బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరిగే వరకూ తెలుగుదేశం పార్టీ ఉద్యమం చేస్తాము.

మ.1.50

వదిలిపెట్టే సమస్యే లేదు. నేను అడుగుతున్నాను ఈ ప్రభుత్వాన్ని. ఈ మధ్య మనకు సునామీ వచ్చి చాలా మంది నష్టపోయారు. సునామీ వల్ల 105 మంది చనిపోయారు. రు.317 కోట్ల నిధులు మనకు సెంట్రల్

గవర్నమెంట్ నుంచి వచ్చాయి. ప్రజలు ఇళ్లు కోల్పోయారు. నేను అడుగుతున్నాను. మీరు ఇప్పటికీ కూడా మత్స్యకారుల కుటుంబాలకు ఇళ్లు కట్టించలేకపోతున్నారు. వారికి పునరావాసం ఇవ్వలేకపోతున్నారు. వారు రోడ్ల మీదకు వచ్చే పరిస్థితి వస్తోంది. గీత కార్మికులు తెల్ల చొక్కాలు వేసుకుంటే మీరు చూసి ఓర్వలేకపోతున్నారు. వారు చెట్లు ఎక్కి కల్లు తెచ్చుకుని అమ్ముకుని బ్రతుకుదామంటే మీరు వారిని బ్రతకనీయని పరిస్థితికి తెస్తున్నారు.

ఈ రాష్ట్రంలో మనం ఒకప్పుడు ప్రొహిబిషన్ పెట్టాము. మేము మద్య నిషేధం పెట్టినపుడు కూడా గీత కార్మికులను ఆదుకున్నాము. ఆ రోజున కూడా మేము కల్లు పరిశ్రమను దెబ్బ తీయలేదు. ఎందుకో తెలియదు కాని, వారు కావాలని కక్ష కట్టి 767 జి.ఓ. తీసుకువచ్చారు. ముఖ్యమంత్రి గారు కక్ష కట్టో, లేక కల్లు గీత కార్మికుల మీద కోపంతోనో 767 జిఓ తీసుకువచ్చారు. అయ్యా, మీకు నేను కనపడుతున్నాను, నా ప్రక్కన వున్న మా మిత్రుడు దేవేందర్‌గౌడ్ కనపడుతున్నారు. ఆయన మీద కోపంతో, గీత కార్మికులందరి పొట్ట కొట్టే పరిస్థితి తెస్తున్నారు, ఇది చాలా దారుణమని మీకు తెలియ చేసుకుంటున్నాను, దయచేసి ఆ పని మాత్రం చేయవద్దని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. మమ్మల్ని నమ్ముకున్న వారినీ, మా పార్టీని నమ్ముకున్న వారిని ఎటువంటి కక్ష సాధింపు చర్యలకూ గురి చేయవద్దని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

అదే మాదిరిగా, చేనేత కార్మికులు ఈ రాష్ట్రంలో ఎంత బాధాకరమైన పరిస్థితులలో వున్నారంటే, ఇప్పటికే 450 మంది చేనేత కార్మికులు ఆకలి చావులతో, ఆత్మహత్యలతో చనిపోయారు. ఈ రోజు ఇండియా గ్రేట్ అని చెప్పారు. మేము ఒప్పుకుంటున్నాము. భారత దేశం రాబోయే 25 సంవత్సరాలలో అగ్ర దేశంగా తయారవుతుందని మీరు ఈ రోజు చెప్పడం కాదు, నేను 10 సంవత్సరాల క్రితమే చెప్పాను. ఆ రోజు మీరు నన్ను ఎగతాళి చేసారు. ఈ రోజు మీరు అదే పాట పాడుతున్నారు.

ఈ రోజు మన రాష్ట్రంలో వుండే చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుని, ఆకలి చావులకు గురవుతుంటే అవి మనకు కనపడవా అని అడుగుతున్నాను. మీరు గవర్నర్ ఎడ్రస్‌లో చేనేత కార్మికులను ఏ విధంగా ఆదుకుంటారో, వారి ఆత్మ హత్యలను, ఆకలి చావులను ఏ విధంగా అదుపు చేస్తారో ఒక్క మాట కూడా చెప్పే పరిస్థితులలో లేరు. మీరు వచ్చిన తరువాత చేనేత పరిశ్రమ సంక్షోభంలో పడిపోయింది. మీరు ఆ రోజు చెప్పారు మీ ఎన్నికల మాని ఫెస్టోలో, చీర, ధోవతి సగం ధరకే ఇస్తామని. ఏమైంది ఆ కార్యక్రమమని అడుగుతున్నాను. దానికి సమాధానం చెప్పే పరిస్థితి లేదు.

మేము, మా ప్రభుత్వం వున్నపుడు గొర్రెలకు డీ వార్మింగ్ కార్యక్రమాన్ని జన్మభూమి కార్యక్రమంలో చేసే వారం. దాని వల్ల వారికి కొంత వరకూ ఉపయోగం వుండేది. ఇటీవలి కాలంలో గొర్రెలకు జబ్బు సోకి సుమారు 12 లక్షల వరకూ చనిపోతే ముఖ్యమంత్రి గారు కాస్తో, కూస్తో,ఆర్థిక సహాయం చేయడం కోసం ముందుకు రావలసింది పోయి, రాబోయే రోజులలో ఎప్పుడో ఇన్‌సూరెన్స్ కడతామని అంటున్నారు. మనిషి చనిపోయిన తరువాత ఏమి పెడతారు ? ఈ రోజు వారు పూర్తిగా నష్టపోయారు. అటువంటి పేద గొర్రెల కాపరులు రు.240 కోట్ల మేరకు నష్టపోతే కాస్తో, కూస్తో, ఆర్థిక సహాయం చేసి మళ్లీ మామూలు మనుషులను చేయడం పోయి, ఏ మాత్రమూ పట్టించుకోలేదు.

ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత సుమారు 4 సంవత్సరాలలో రు.1250 కోట్లు సాంఘిక సంక్షేమం బడ్జెట్‌లో పెట్టారు, చాలా తక్కువ మొత్తాలను ఖర్చు పెట్టారు. బడ్జెట్‌లో చాలా ఘనంగా చూపిస్తారు, నిధులు ఖర్చు చేసే సమయానికి మాత్రం కట్ చేసేస్తారు. 2004-05లో రు.166 కోట్లు, 2005-06లో రు.324 కోట్లు, 2006-07లో రు.700 కోట్లు ఇప్పటి వరకూ కట్ చేసారు, ఇంకా ముందు ముందు ఎంత కట్ చేస్తారో తెలియదు. ఈ విధంగా కట్ చేసారు. ఎస్.సి. విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల విషయంలో చాలా మటుకు ఈ సమస్య వచ్చింది. నిన్న కూడా మాట్లాడారు. మెస్ ఛార్జీలు, డైట్ ఛార్జీలు పెంచుతామని చెప్పారు, లాస్ట్ టైమ్ కూడా చెప్పారు, 25 శాతం పెంచుతామని చెప్పారు. కేవలం పేపర్ మీదనే ఇచ్చారు తప్ప వాస్తవంగా నిధులను రిలీజ్ చేయలేదు. వారు అర్థాకలితో వున్నారు.

చదువుకోడానికి వచ్చిన పిల్లలు అనారోగ్య పరిస్థితుల వల్ల, సరియైన వాతావరణం, సరియైన తిండి లేక 250 మందికి పైగా హాస్టల్స్ పిల్లలు చనిపోయారంటే, మీ ప్రభుత్వం కనికరంతో ఆలోచిస్తుందా అని అడుగుతున్నాను. ఈ రోజు డైట్ ఛార్జెస్ కోసం రు.53 కోట్లు కావాలి. అది ఇవ్వకుండా పోవడం వల్ల ఏక్కడికక్కడ చాలా భయంకరమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. మీరు వస్తానంటే, ఈ రోజే హైదరాబాదులో వుండే బి.సి. హాస్టల్‌కు వెళ్లదాము. అక్కడ రు.2 కోట్లు కరెంట్ ఛార్జెస్ కట్టకపోవడం వల్ల కరెంట్ తీసేసారు. రాష్ట్రం మొత్తం మీద చాలా హాస్టల్స్‌లో కరెంట్ లేక చదువుకోలేని పరిస్థితి వస్తోందంటే, అది చాలా దారుణమైన విషయం, ముఖ్యమంత్రి గారు దానికి సమాధానం చెప్పాలి.

మేము ఆ రోజున ఎస్.సి., ఎస్.టి. కమీషన్‌ను వేసాము. జస్టిస్ పున్నయ్య గారిని వేసాము. వారు చాలా మంచి రిపోర్ట్ ఇచ్చారు. అందులో చాలా సమస్యలను గురించి ప్రస్తావించారు. చాలా గ్రామాలలో ఇంకా 2 గ్లాసుల వ్యవస్థ వుంది. ఎస్.సి.లు టీ త్రాగడానికి వెళితే వారి ఒక గ్లాసు, ఊర్లో వారికి ఒక గ్లాసు ఇస్తారు. దేవాలయాలలో వారికి ఎంట్రీ లేకుండా చేయడం, ఊర్లో వారు వాడుకుంటున్న బోర్ నుంచి వారు నీళ్లు తెచ్చుకోకుండా చేయడం వంటి సమస్యలు చాలా వున్నాయి. దీనికి ఒక పద్ధతి పెట్టుకుని వారు చాలా చాలా రికమండేషన్లు ఇచ్చారు. ఎం.ఆర్.ఓ. /ఎస్.ఐ. లు ఆ గ్రామాలలో తిరగాలి. ఇదే హౌజ్‌లో ప్రతిపక్ష నాయకులుగా వుండి, ఇప్పుడు ముఖ్యమంత్రిగా వున్న ఆయన ఆ రోజున చాలా బ్రహ్మాండంగా వుందని అభినందించి, అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి అయిన తరువాత చైర్మన్‌ను తీసివేయడానికి ఒక చట్టాన్ని తీసుకొచ్చారు. ఫరవాలేదు. వారు వేరే వారినెవరినైనా వేసారా అంటే వేయలేదు. దీనిని బట్టే ఎస్.సి.ల మీద వారికి ఎంత ప్రేమ వుందో, అభిమానం వుందో మనకు తెలుస్తుంది, అందుకు ఇది ఒక ఉదాహరణ.

గిరిజనులకు బడ్జెట్‌లో రు.204 కోట్లు కట్ చేసారు. ఐ.టి.డి.ఎ. లలో కార్యక్రమాలు సక్రమంగా జరగడం లేదు. మైనారిటీల బడ్జెట్ పూర్తిగా తగ్గిపోయింది. మా ప్రభుత్వ హయాంలో 5 రకాలైన కార్యక్రమాలను మైనారిటీల కోసం పెట్టడం జరిగింది. మైనారిటీ విద్యార్థులకు వడ్డీ లేకుండా రుణాలు, మహిళలకు కొలేటరల్ సెక్యూరిటీ లేకుండా రుణాలు, యువకులకు స్వయం ఉపాధి, ప్రతిభ కలిగిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, వితంతువులు, వికలాంగులైన మైనారిటీ మహిళలకు ఆర్థిక సహాయం పెడితే ఇవన్నీ తీసేసారు. షాదిఖానాలు కాని, మసీదులుకు రిపేర్లు కాని, అటువంటి ఎన్నో కార్యక్రమాలను చేసాము. హజ్ హౌజ్‌కు సంబంధించి, అక్కడ 5 స్టార్ హొటల్‌కు పర్మిషన్ ఇచ్చారు. స్టార్ హొటల్‌లో ఏమి చేస్తారో అందరికీతెలుసు. ఒక పవిత్రమైన స్థలంలో స్టార్ హొటల్‌ను మంజూరు చేసే పరిస్థితి వుంది అంటే మైనారిటీల పట్ల మీ ఆలోచనా విధానమేమిటో అర్థమవుతోంది.

ఎన్నికలకు ముందు వారికి 10 శాతం రిజర్వేషన్లు ఇస్తామని అన్నారు, కాని ఎలక్షన్లు అయిపోయిన తరువాత 5 శాతం రిజర్వేషన్లు ఇస్తున్నామని చెప్పారు. నేను ఆ రోజే చెప్పాను, మీరు తొందర పడుతున్నారు, డిస్కస్ చేసి, లీగల్ ఒపీనియన్ తీసుకోమని చెప్పాను. అవసరం లేదు, మేము పెడతామని అన్నారు. పెట్టిన తరువాత హై కోర్టులో కొట్టేసారు. ఆ రోజు మళ్లీ చెప్పాము, మీరు తొందరపడుతున్నారు, వారిని పిలిపించి మాట్లాడమని చెప్పాను. మా ఎలక్షన్ మానిఫెస్టోలో 3 శాతం పెట్టాము. అందరినీ పిలిచి నేను మాట్లాడాను.
మ.2.00

అందరూ చెప్పింది, 3 శాతం రిజర్వేషన్లు పెట్టండి, ఇది అమలవుతుందని, హర్డిల్స్ రావని చెప్పారు. ఇది అమలు చేసిన తరువాత అవసరమైతే మళ్లీ పెంచుకుందామని అంటే, మీరు కావాలని, రాజకీయ లబ్ధి కోసం, మైనారిటీలను మోసం చేయడం కోసం ఎప్పుడు ఎన్నికలు వస్తే అప్పుడు వాగ్దానం చేస్తూ, 5 శాతం రిజర్వేషన్లను ముస్లిమ్‌లకు కేటాయించారు. ఇప్పుడు వారికి 5 శాతం రాలేదు, 3 శాతం అసలే లేదు. అసలుకే మోసం వచ్చింది. మీరు రిజర్వేషన్లు కావాలని అంటారు, కేంద్రంలో వుండే మీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇది ఆచరణ సాధ్యం కాదని, సుప్రీం కోర్టులో అఫిడవిట్ వేసిన పరిస్థితి వుంది. దీనికి సమాధానం ఏమి చెప్పాలో ముఖ్యమంత్రి గారు ఆలోచించుకోవాలి. మీరు మాకు ఇక్కడ చెప్పవచ్చు కాని, ప్రజలకు కూడా బయట సమాధానం చెప్పుకోవలసిన అవసరం వుంది. మీకు మంద బలం వుండవచ్చు, దౌర్జన్యం చేయవచ్చు కాని ప్రజలకు సమాధానం చెప్పుకోవాలి కదా ?

ఇక మహిళా సంక్షేమం విషయానికికొస్తే, మేము 27 లక్షల గ్యాస్ కనెక్షన్లను ఇచ్చాము. ఈ రోజు వారికి గ్యాస్ రావడం లేదు. దాని మీద ఆలోచిస్తే, రేషన్ కార్డులకూ, గ్యాస్‌కూ లింక్ పెట్టారు. 25, 30 రోజులకు కానీ ఎక్కడా గ్యాస్ వచ్చే పరిస్థితి లేదు. ఆ విధంగా పరిస్థితి చాలా దారుణంగా వుంది. ఇక వికలాంగుల సంక్షేమంలో ...

మిస్టర్ స్పీకర్ : మీరు ఇంకొక 15 నిమిషాలలో కంప్లీట్ చేయండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను. మీరు ఎప్పుడు కూర్చోమంటే అప్పుడు కూర్చుంటాను. నేను 12.30 కే చెప్పాను, నాకు ఒకటిన్నర గంటల సమయం కావాలని.

మిస్టర్ స్పీకర్ : మీరు స్టార్ట్ చేసినపుడు ఒకటిన్నర గంటలు కావాలని చెప్పారు. నేను మీకు గుర్తు చేస్తున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : నేను ఒక గంటే మాట్లాడతాను, ఎక్కువసేపు మాట్లాడను. మీరు ఒకవేళ వీలు కాదంటే, ఎప్పుడు కూర్చోమంటే అప్పుడు కూర్చుంటాను.

మిస్టర్ స్పీకర్ : నేను మీ ఉపన్యాసం మధ్యలోకి రావాలని అనుకోవడం లేదు. నిన్న మనం బి.ఎ.సి.లో ఒక గంట అనుకున్నాము. ఈ రోజు మీరు ఒకటిన్నర గంటల సమయం కావాలని అన్నారు. మీరు 12.30కు స్టార్ట్ చేసారు. మధ్యలో వున్న డిస్టర్‌బెన్స్ 15 నిమిషాలు వేసుకున్నా కూడా మీరు త్వరగా ముగించాలి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : నేను అందుకనే ఒకటిన్నర గంటలు కావాలని అడిగాను. ఇప్పటికి కేవలం 25 నిమిషాలు మాత్రమే మాట్లాడాను. నేను తప్పకుండా సమయం పాటిస్తాను. దయచేసి కోపరేట్ చేయమని మిమ్మల్ని నేను కోరుతున్నాను.

అధ్యక్షా, ప్రభుత్వం ఈ రోజు పేద వారి సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించింది. వరదలు వచ్చిన సందర్భంలో 2.70 లక్షల గృహాలను అనౌన్స్ చేస్తే, ఇప్పటికి పూర్తి అయినవి కేవలం వందలలో కూడా లేవు. సునామీ బాధితులకు కాని, వరద బాధితులకు కాని, ఎక్కడా ఇళ్లు కట్టే కార్యక్రమాలు జరగలేదు. అవన్నీ పేపర్ల మీద జరిగాయి తప్ప మరొకటి కాదు.

ఈ రోజు ఉదయం కూడా మేము నిత్యావసర వస్తువుల ధరల గురించి చెప్పాము. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పేద వారికి గతంలో మేము ఇచ్చే రేషన్ కట్ చేసేసింది. గతంలో మేము ఇచ్చే రేషన్ నుంచి మనిషికి ఒక్కొక్క కె.జి. చొప్పున 5 కె.జి.లు తగ్గించారు. కేంద్ర ప్రభుత్వం యొక్క ఫుడ్ సెక్యూరిటీ నిధులను తగ్గించారు. దానిని ఆధారంగా చేసుకుని 25 కిలోల బియ్యం ఇస్తూ వుంటే, దానిని 20 కిలోలకు తగ్గించారు. అదే మాదిరిగా 5 లీటర్ల కిరోసిన్ ఇస్తుంటే, దానిని వైట్ కార్డ్ పైన 3 లీటర్లకు తగ్గించారు. 18 లీటర్ల కిరసనాయిలు హైదరాబాదులో ఇస్తూ వుంటే, దానిని 8 లీటర్లకు తగ్గించారు. పట్టణాలలో 8 లీటర్లు ఇస్తుంటే, దానిని 5 లీటర్లకు తగ్గించారు. చక్కెర ఇప్పుడు ఇవ్వడమే లేదు. గోధుమలను మేము ఇచ్చేవారము. మామూలుగా బజారులో ఇచ్చే ధరల కంటే తక్కువగా బియ్యాన్ని మేము పేద వర్గాల వారికి ఇచ్చేవారం. ఇప్పుడు ఆ స్కీమ్స్ లేనే లేవు.

ఇప్పుడు ఏ పరిస్థితి వచ్చిందంటే, రాష్ట్రంలో 9 సంవత్సరాల పాటు కరువు వచ్చినపుడు కూడా మేము ఆంధ్రా బియ్యమే ఇచ్చాము తప్ప, పంజాబు బియ్యం ఇవ్వలేదు. మొట్టమొదటి సారిగా ఆంధ్ర రాష్ట్ర ప్రజలు మన బియ్యం కంటే చాలా తక్కువ క్వాలిటీ వున్న పంజాబు బియ్యాన్ని, ఎవరూ యాక్సెప్ట్ చేయని బియ్యాన్ని, వంటకు సరిగా పనికి రాని బియ్యాన్ని వాడుకునే పరిస్థితి వచ్చింది. చౌక ధర దుకాణాలను రాజకీయం చేసారు. మీకు కావలసిన వారిని వేసారు. నేను కావాలంటే ప్రూవ్ చేస్తాను. రాజకీయం చేసి, మీకు కావలసిన వారిని వేసి, బ్లాక్ మార్కెట్‌లో నిత్యావసరాలను అమ్ముతున్నారు. ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో చౌక దుకాణాల బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌లో అమ్మిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కింది. ఇది చాలా విచారించ దగ్గ విషయం.

నేను విమర్శించాలని విమర్శించడం లేదు. మీ సిద్ధాంతాలను మార్చుకోవలసిన అవసరం వుంది. ఆంధ్రప్రదేశ్‌లో వుండే ప్రజా పంపిణీ వ్యవస్థ భారత దేశంలోనే చాలా మంచి వ్యవస్థ. ఆ రోజు కిలో రెండు రూపాయల బియ్యం పెట్టినపుడు డిమాండ్ చేసి మరీ తీసుకున్నారు. ఆ విధంగా పెర్‌ఫెక్ట్‌గా తయారు చేసి చౌక దుకాణాల ద్వారా బియ్యం, చక్కెర, కిరసనాయిలు, నిత్యావసరాలు అన్నీ ఇవ్వాల్సి వుండగా, ఆ విధానానికి స్వస్తి చెప్పి, ప్రజలను చాలా దారుణంగా మోసం చేసే పరిస్థితి వచ్చింది. అది ఈ రోజు చాలా పతనావస్థలో వుంది. ఇక మేము రైతు బజార్లను పెట్టాము. రైతు బజార్ల ద్వారా కూరగాయలను విక్రయించి, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా చేసి, వినియోగదారులకు, రైతులకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకున్నాము. అది కూడా వేరే ప్రాపర్టీగా కన్‌వర్ట్ చేస్తామని అంటున్నారు, అది చాలా దారుణమైన విషయం.

ఇక నిత్యావసర వస్తువుల ధరల విషయానికొస్తే, అవి 100 శాతం నుంచి, 200 శాతానికి పెరిగాయి. రేట్లు చూస్తే, ఎంత భయంకరంగా పెరిగాయంటే, 2003 నాటికీ, ఇప్పటికీ అసలు పోలికే లేదు. బియ్యం కిలో రు.12 నుంచి 21కి పెరిగింది. కందిపప్పు రు.20 నుంచి 42కు పెరిగింది. మినపపప్పు రు. 20 నుంచి 61కి పెరిగింది. పెసర పప్పు 24 నుంచి 60కి పెరిగింది. శనగపప్పు రు.22 నుంచి 46కు పెరిగింది. ఎండు మిర్చి రు.24 నుంచి 80 కి పెరిగింది. ఉల్లిపాయలు రు.4 నుంచి 15కు పెరిగాయి. చింతపండు రు.29 నుంచి 60కి పెరిగాయి. వేరుశనగ నూనె రు.40 నుంచి 63కు పెరిగింది. చక్కెర రు.13 నుంచి 21కి పెరిగింది. గ్యాస్ రు.265 నుంచి 305కు పెరిగింది. పెట్రోల్ లీటరు రు.36-20 నుంచి రు.51-07కు, డీజిల్ లీటరు రు.24.08 నుంచి రు.34-92 వరకూ పెరిగాయి.

నేను ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను, పేద వారు ఈ రోజు ఎట్లా బ్రతకాలి ? ఏ విధంగా పేదవారి ఆదాయం పెరిగిందని అడుగుతున్నాను. వారి కూలీ పెరిగిందా, వారి ఆదాయం పెరిగిందా ? వారి కూలీ, ఆదాయం పెరగకుండా ధరలు మాత్రం విపరీతంగా పెంచుకుంటూ పోతే పేద వారు ఏ విధంగా బ్రతకాలని అడుగుతున్నాను. మన రాష్ట్రంలో పెట్రోలు, డీజిల్ ల మీద పేద, మధ్య తరగతి, ఉన్నత వర్గాల వారందరూ మొత్తం రు.6300 కోట్లు కట్టారు. ఎలక్షన్లు ముందు మీరేమి చెప్పారు ? నిత్యావసరాలు, పెట్రోలు, డీజిల్ ధరలు పెరగవని అన్నారు. ఫ్లక్చువేయన్స్ ఫండ్ పెట్టి, మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ పెట్టి ధరలను స్థిరీకరిస్తామని అన్నారు. కాని వాస్తవంలో వుండేవి కూడా తీసేసారు. మేము పెట్టిన రు.100 కోట్ల మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్‌ను కూడా తీసేసే పరిస్థితికి వచ్చారు.

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్ కంప్లీట్ చేయండి

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : మీరు బాధ పడితే నేనేమి చేయలేను. మీరు ఎప్పుడు కూర్చోమంటే నేను అప్పుడే కూర్చుంటాను.

మిస్టర్ స్పీకర్ : చెప్పడం నా డ్యూటీ, కాబట్టి చెప్పాను. త్వరగా ముగించండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : మీరు కూర్చోమంటే నేను కూర్చుంటాను, నాకు ఇబ్బంది లేదు. కాని మీరు అందరికీ ఒకే రూల్ పెట్టండి.

మిస్టర్ స్పీకర్ : నిన్న బి.ఎ.సి.లో మనం ఏమి సమయం డిసైడ్ చేసాము ?

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : సర్, ఒకసారి గత చరిత్ర చూడండి. మామూలుగా గవర్నమెంట్‌లో ముఖ్యమంత్రి మాట్లాడినపుడు అవకాశం ఏ విధంగా ఇస్తారో, అదే విధంగా, కొంత వరకూ ప్రతిపక్ష నాయకుడు మాట్లాడినపుడు కూడా ఇస్తారు. నేను అనవసరంగా ఏ ఇష్యూ అంటే ఆ ఇష్యూ గురించి మాట్లాడడం లేదు. కొన్ని సెలక్ట్ చేసుకున్న టాపిక్స్ మీద మాత్రమే మాట్లాడుతున్నాము. అటువంటి సబ్జక్ట్‌లకు కూడా మీరు సమయం ఇవ్వకపోతే ఎట్లా ?

మిస్టర్ స్పీకర్ ః మీరు 12.35కు స్టార్ట్ చేసారు. స్టార్ట్ చేసినప్పటి నుండీ ఒకటిన్నర గంటలంటే, మీ సమయం ఇప్పటికే అయిపోయింది.

మ. 2.10

మిస్టర్ స్పీకర్ :- మ.12.30ని.లకు ప్రసంగం ప్రారంభించేప్పుడు, గంటన్నర సమయం కావాలని మీరన్నారు. మీరు మాట్లాడుతున్నప్పుడు మధ్యలో 15,20 నిమిషాల పాటు డిస్టర్బ్ అయింది. మీరడిగిన సమయాన్ని గురించే నేను చెపుతున్నాను. I am not

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- ఎప్పుడూ, రెండున్నర, మూడు గంటలపాటు మాట్లాడడం వేరు. నేను రిక్వెస్ట్ చేసేది ఏమిటంటే, ఒక సబ్జక్టు తీసుకొని మాట్లాడుతుంటే, మధ్యలో కమెంట్ చేస్తుంటే మాట్లాడే ఫ్లో తగ్గిపోతుంది. సబ్జక్టు కూడా డీవియేట్ అవుతుంది. ఈ విషయాన్ని ఆలోచించండి. నేను పర్పస్‌ఫుల్‌గా ఏ అంశంపైనంటే ఆ అంశంపైన మాట్లాడడం లేదు. ఈ రోజు ఈ అంశంపై మాట్లాడుతున్నాను. దాదాపు 45 ని.ల నుండి గంట పాటు ఇంటరప్షన్స్ లో మీరు నాకు ఇచ్చిన సమయం వృధా అయింది. నేను 1.30ని.లకు మాట్లాడబోయేప్పుడే చెప్పాను, చర్చపై మరో గంటన్నర సేపు మాట్లాడి ముగిస్తానని చెప్పాను. మీరు మూడు నాలుగు పర్యాయాలుగా ఇంటరప్ట్ చేస్తున్నారు. ఈ విధంగా చేస్తే మాట్లాడే ఫ్లో ఏ విధంగా వస్తుంది. ఏ విధంగా సబ్జక్టు ముందుకు పోతుంది. ముఖ్యమంత్రి గారు ఆనందపడిపోతున్నారు. ఆయన శ్యాడిజంకి అంతులేకుండా పోతోంది.

(ముఖ్యమంత్రి గారు సభ నుండి బయటకు వెళ్లారు )

ఆయన వెళితే నాకు ఇబ్బంది లేదు. నేను ప్రజల గురించి మాట్లాడుతున్నాను. ఆయనకు ఆకలి అవుతోందేమో. పాపం ఆయనకు నాపై చాలా కోపం ఉంది. వీలైతే ఏమైనా చేయగల్గుతారు, కానీ వీలు కాకనే బాధపడుతూ లేచి వెళ్లి పోయారు. అధ్యక్షా, నేను 3.10ని.ల లోపు నా ప్రసంగాన్ని పూర్తి చేస్తాను.

మిస్టర్ స్పీకర్ :- మీరు చెపుతున్నారు కాబట్టి I should advise you. మీరు తీసుకొంటే అభ్యంతరం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- మీరు మధ్యలోఇంటర్వీన్ కాకుండా ఉంటే నేను ముగిస్తాను.

మిస్టర్ స్పీకర్ :- బి.ఎ.సి.ని మనం ఎందుకు పిలుస్తాము. సమయపాలన నిమిత్తమే కదా. బి.ఎ.సి.లో మీరు కూడా అగ్రీ అయ్యారు. ఇప్పుడు ఇంకా అదనంగా సమయం కావాలని అంటున్నారు. I said OK..................

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- మీరు ఏమి చెప్పినా మేము వింటున్నాము. మా సెంటిమెంట్స్‌ని....

MR.SPEKER : I am considering in spite of the fact that we have decided something else in the Business Advisory Committee. With due respect to you.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- ఒకసారి మీరు మాట్లాడింది, నేను మాట్లాడింది దయచేసి రికార్డులు చూడండి. ఎన్ని సార్లు ఇంటరప్షన్స్ వచ్చాయో చూసి చెప్పండి. నేనంతకంటే ఎక్కువ చెప్పను. మేము ఏదో చిన్న బడి పిల్లవాడి మాదిరిగా ఇక్కడకు రాలేదు. ఒక బాధ్యతతో వచ్చాము. ప్రజా సమస్యలపై మాట్లాడుతున్నప్పుడు, మీరు కూడా రెస్పెక్ట్ చేయాల్సిన అవసరం ఉంది. అది రావడం లేదనే బాధ ఉంది. మీరు ఒక సమయం చెప్పారు. Every 5 minutesకి బెల్ కొడితే ఏ విధంగా ఉంటుందో మీరే ఆలోచించండి. వీలైనంత త్వరలో పూరి చేస్తానని చెప్పాను. లేకపోతే రేపు మాట్లాడడానికి అవకాశం ఇవ్వమని చెప్పాను. మీరు కాదన్నారు. ఇప్పుడే మాట్లాడమని ఫోర్స్ చేశారు. నేను మాట్లాడుతున్నాను. ప్రతి ఒక్కరికి ఒక్కో సెంటిమెంట్ ఉంటుంది. మా సెంటిమెంట్‌ని గౌరవించకపోతే ఎట్లా. ఈ హౌజ్ హుందాగా నడపడానికి మేము కూడా మీకు కో -ఆపరేట్ చేయాలి, ఒక పక్షమే కో-ఆపరేట్ చేస్తే చాలదు.

మిస్టర్ స్పీకర్ :- ఈ అంశాలన్నింటిపై బి.ఎ.సి.లో ఒక మాట చెపితే సరిపోయేది కదా.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :-మీరు బి.ఎ.సి. బి.ఎ.సి. అని అంటున్నారు. గతంలో ఇదే సభలో బి.ఎ.సి. జరగలేదా. మీరంతా మాట్లాడలేదా. ఎట్లా మాట్లాడారు. ఇవన్నీ క్రొత్తగా మాట్లాడుతున్నామా ఏమిటి.

మిస్టర్ స్పీకర్ :- ఈ అంశాలన్నీ బి.ఎ.సి.లో మాట్లాడారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- మీరు మాకు పాఠాలు నేర్పిస్తున్నారా? ఏమిటి ఇవన్నీ?

మిస్టర్ స్పీకర్ :- మీరు ఈ విధంగా ఇరిటేట్ అవుతే ఎట్లా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అందరి కన్‌సెన్‌సెస్‌తో, కో-ఆపరేషన్‌తో జరిగే సభ ఇది. వన్ సైడెడ్ గా జరిగేది కాదు. మీరు అవసరం లేదు, వద్దంటే మేము కూర్చొంటాము. ఈ హౌజ్‌లో అడుగడుగునా నాకు అవమానాలా మాకు, ఏమిటండి ఇది.

మిస్టర్ స్పీకర్ :- నేను ఏమిచెప్పాను. ఈ సమయం విషయం బి.ఎ.సి.లో డిసైడ్ చేశాము. Iam only reminding you. ఈ ఛైయిర్ నుండి రెగ్యులేట్ చేయాలంటే, ప్రతి ఒక్కరికి అటుసైడ్ (ప్రతిపక్షం)గానీ, ఇటు సైడ్ (పాలకపక్షం ) కానీ I made it very clear. Please complete.

(అంతరాయం)

చంద్రబాబునాయుడు గారు మీరు దయచేసి పూర్తి చేయండి. Fine, you complete till you exhaust. మీరు ఎగ్జాస్ట్ అయ్యే వరకు మాట్లాడండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, ఫైనల్‌గా మా సెంటిమెంట్స్‌ని మీరు అర్థం చేసుకోవాలని రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈ రోజు రాష్ట్రంలో మార్క్‌ఫెడ్, జి.సి.సి. అలాగే ఏవైతే ఏజన్సీలు ఉన్నాయో, అవి మార్కెట్ ఇంటర్వెన్షన్ కోసం ముందుగానే ప్రొక్యూర్ చేయాల్సి ఉండగా, వారు పూర్తిగా చేయడం లేదు. సిమెంట్ ధర రూ.90 నండి 200లకు పెరిగింది. స్టీలు టన్ను ధర రూ.30 వేలకు పెరిగింది. మరో ప్రక్క చూస్తే, మెటల్,

ఇసుక, బ్రిక్స్ ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. ఇవన్నీ చూస్తే ఈ రాష్ట్రంలో పేదవారు, మధ్యతరగతి వారు పూర్తిగా చితికి పోయే పరిస్థితి వస్తోంది. ఎవరైనా ఇల్లు కట్టుకోవాలంటే అది ఒక కలగానే మిగిలిపోయే పరిస్థితి వస్తున్నది. పరిస్థితి చాలా దారుణంగా ఉంది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కొన్ని భూములు, ఇళ్ల స్థలాలు ఇస్తే, ఆ ఇంటి స్థలాలను లక్షల పేరుతో క్యాన్సిల్ చేశారు. పేద వారు ఇళ్లు కట్టుకో కూడదా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఒకవేళ ఇల్లు కట్టుకొంటే, స్థలం వారికి ఉండకూడదనేదేమైనా మీ ఉద్దేశ్యమా. ఏమిటి మీ ఆలోచన. పేద వారికి అసైన్‌మెంట్ పట్టా ఇచ్చాము. పేద వారు అసైన్‌మెంట్ భూములు ఇచ్చిన ముఖ్య కారణమేమంటే, వారు వేరే వారికి అమ్ముకొంటారు, అప్పుడు అది చెల్ల కుండా వారికే చెందేట్లు చట్టంలో మనం పెట్టాము. అటువంటి ఈ పేదవారి భూములను ప్రభుత్వం తీసుకోవాలని అనుకొంటోంది. మధ్యవర్తులుగా మీరు యాక్ట్ చేసే పరిస్థితి వ స్తున్నది. ఒకప్పుడు వ్యవసాయ నిమిత్తం పేద వారికి భూములు ఇచ్చాము. ఇప్పుడు వారు వాటిని కమర్షియల్‌గా వాడుకొంటున్నారు. పేద వారికి ఒకటి రెండు ఎకరాల భూమి ఇచ్చాము. నేడు వాటి విలువ పెరిగింది. ఆ పేద వారు ఆ డబ్బు ఎంజాయ్ చేయడానికి అర్హులు కారా అని అడుగుతున్నాను. రెండవ విషయం, ఒకవేళ వేరే వారి అనుభవంలో ఉంటే ఆ భూములు తీసి వీరికే ఇవ్వండి. అసైన్డ్ పట్టా కాకపోతే , మామూలు పట్టా రెగ్యులర్ పట్టా ఇవ్వండి. వారు మార్కెట్ రేటుకి అమ్ముకొంటారు. వారు కూడా మామూలు మనుషులుగా ఉంటారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అసైన్‌మెంట్ పట్టా పేరుతో, పేద వారిని దగా చేస్తూ, మొత్తం మీరు తీసుకొనే పరిస్థితి వస్తున్నది. ఇది మంచిది కాదు. మా పార్టీ చాలా స్పష్టమైన వైఖరితో ఉంది. అసైన్డ్ భూముల ఏ ఉద్దేశ్యంతో, ఏ స్ఫూర్తిలో ఇచ్చారో అదే స్ఫూర్తితో పేద వారికి చెందాలి తప్ప మీరు తీసుకోడానికి వీల్లేదు. ప్రభుత్వం మధ్య దళారుల్లాగా వ్యవహరించడానికి వీలు లేదని తెలియజేస్తున్నాను. ఈవిధంగా ఈ ప్రభుత్వ హయాంలో పేద వారికి చాలా అన్యాయం జరుగుతోంది.

వ్యవసాయం గురించి పదే పదే మాట్లాడతారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రకృతి వైపరీత్యాలు వస్తే............

(అంతరాయం)

చాలా ఉత్సాహ పడుతున్నారు. మీరు బయటకు వెళ్లి మాట్లాడితే మీ ఉత్సాహమంతా తెలుస్తుంది. మీ లాంటి వారు చాలా మందిని నేను కూడా చూశాను. నీవు కొత్తగా వచ్చావు. కొంత ఉషారు తగ్గించు. నీ ఆరోగ్యానికి మంచిది. లేకపోతే, అతిగా ఎగిరెగిరి పడితే ప్రజలే చూసుకొంటారు. నీకు ఏ బాధా లేదు. మేము పద్ధతి ప్రకారం మాట్లాడుతున్నాము. నీకు ఉత్సాహం ఎక్కువైంది. పాపం నీకు మంత్రి కావాలనే ఒక కోరిక ఉంది. అది ఎండ మావే తప్ప మరొకటి కదు. మంత్రి పదవి రాదని గుర్తు పెట్టుకో. అది మీకందరికీ అందని ద్రాక్షే. ఇప్పటికే మూడు సంవత్సరాలైనా మీ ప్రభుత్వం మంత్రి వర్గాన్ని కూడా విస్తరించుకో లేని పరిస్థితిలో మీరు ఉంటే, ఇంకా ఎందుకు ఎగిరెగిరి పడుతున్నారంటే నాకు అర్థం కావడం లేదు. ఉషారు తగ్గించండి. మంత్రి పదవి వచ్చినా ప్రజల్లో మీకు తిప్పలు తప్పవు.

మ.2.20

ఈ రోజు ఇటీవలి కాలంలో వ్యవసాయం అయితే మొత్తం సంక్షోభంలో ఉంది. నేను ఇంతకు ముందే చెప్పాను. వ్యవసాయ రంగాన్ని రివైవ్ చేయవలసిన అవసరం ఉంది దానిని రివైవ్ చేయడంతో డబ్బు అంతా ఇరిగేషన్ ప్రాజెక్టులకు పెడుతున్నాం అంటున్నారు. ఇరిగిషన్‌లో కంట్రాక్ట్ కోసం డబ్బు పెడితే వ్యవసాయ రంగం రివైవ్ కాదు. ఏ సమయంలో అయినా సరే మనం వ్యవసాయ రంగంలో చూస్తే ప్రకృతి వైపరీత్యాలు

వచ్చినప్పుడు కనీసం ఇన్‌పుట్ సబ్సిడీని మీరు ఇవ్వాల్సి ఉంది. మీరు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. రైతులను ఆదుకోలేదు. ఆ విధంగా మీరు ఇన్‌పుట్ సబ్సిడీగానీ, విత్తనాలు గానీ ఇచ్చిన పాపాన పోలేదు. ఇది చాలా భయంకరంగా తయారైంది. ఇంకో విషయం ఈ 3 సంవత్సరాలుగా వర్షాలు పడ్డాయి. నీళ్లు వచ్చాయి. భూగర్భ జలాలు ఉన్నాయి. నీళ్లు వచ్చిన తర్వాత కూడా మీరు సరిగా వీటిని అన్నింటినీ ఇంప్లిమెంట్ చేయలేదంటే చాలా బాధాకరం .

ఈ రోజు రాష్ట్రంలో మీరు చూస్తే ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత 4 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మీ ముఖ్యమంత్రి ఆ రోజు చెప్పారు. ఈ రాష్ట్రంలో ఈ రోజు నుంచి ఒక్క రైతు కూడా ఆత్మహత్య చేసుకోరని, ఆ విధంగా ఆత్మహత్యలు చేసుకోకుండా చూస్తానని. దానిని గురించే నేను మాట్లాడుతున్నాను. కానీ 4 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారంటే. అది మీ సిద్ధాంత లోపం, ఆచరణ లోపం, రైతులను ఆదుకోవడంలో మీరు పూర్తిగా విఫలమయ్యారు అన్నది వాస్తవం అని తెలియజేసుకుంటున్నాను.

ఇంకో విషయం మీరు వ్యవసాయానికి బడ్జెట్ తగ్గించారు. మామూలుగా వ్యవసాయ రంగానికి బడ్జెటును పెంచుకుంటాము. కానీ ఆ ఫిగర్సు అన్నీ నేను చెబుతాను. ఇంకో ప్రక్కన కరెంటును 12 గంటలు ఇవ్వమని అడిగారు. మీరు 9 గంటలు ఇస్తామన్నారు. తర్వాత 7 గంటలు ఇస్తామన్నారు. దానిని ఇప్పుడు 4 గంటలు, 3 గంటలు కూడా ఇవ్వడం లేదు. మీరు ఒక గంట కరెంటు ఆదా చేస్తే రూ. 500 కోట్లు వస్తుంది. రైతులచేత అంతకు ముందు కరెంటు బకాయిలు కట్టిస్తే రూ. 450 కోట్లు . 2 గంటలు కరెంటు ఆదా చేస్తే రూ. 1000 కోట్లు. మీరు రెండు గంటల కరెంటు ఆదా చేసి , రూ 450 కోట్లు ఉచిత కరెంటు పేరుతో మాఫీ చేశారు. ఇక మీరు ఏ విధంగా సేవ్ చేశారు? ఒకసారి దానిని ఆలోచించండి. మీరు రైతులకు 7 గంటల కరెంటు ఇస్తామన్నారు. కానీ 4 గంటలు, లేక 3 గంటలు మాత్రమే ఇస్తున్నారు. అంటే ఒక గంట కరెంటు ఆదా చేసి మీరు రూ. 500 కోట్లు ఆదాయం చూపుతున్నారు. నేను రన్ చేసిన అడ్మినిస్ట్రేషనే అది. మీరు ఏమీ పెద్దగా దానిని ఇన్నోవేట్ చేయలేదు. కంటిన్యూ చేస్తున్నారు తప్ప, అదీ మీ చేతకానితనం.

పవర్ సెక్టారు కుప్పకూలిపోయే పరిస్థితి ఇప్పుడు వచ్చింది. ఈ రోజు చూస్తే, 3 సంవత్సరాలుగా మీరు ఒక్క మెగావాట్ కరెంటు కూడా అదనంగా ఉత్పత్తి చేయలేదు. తిరిగి మా మీద ఎదురుదాడి చేస్తున్నారు. ఆ రోజు గ్యాస్ ప్రాజెక్టులకు పోకుండా కోల్ ప్రాజెక్టు చేస్తే, ఇంకో విధంగా ఉండేది. ఈ రోజు కేంద్రంలో మీ ప్రభుత్వమే ఉంది. ఓఎన్‌జిసి మీ ఆధ్వర్యంలో ఉంది. గెయిల్ మీ ఆధ్వర్యంలో ఉంది. కనీసం గ్యాస్ కూడా తెచ్చుకోలేని అసమర్థతతో మీరుండి, తిరిగి మమ్మల్ని అంటున్నారు. మా మీద బురద జల్లే కార్యక్రమం చేయడం మంచిది కాదని మీకు తెలియజేస్తున్నాను.

వర్షాలు పడ్డాయి. రిజర్వాయర్లు నిండాయి. నీళ్లు ఉన్నాయి. ఈ సంవత్సరం మీరు 5-6 గంటలు కూడా కరెంటు ఇవ్వకుండా, కడకు అసెంబ్లీలో కరెంటు పెట్టారు. సెక్రటేరియట్‌లో లైట్లు, ఏసీలు లేవు. ఎవరూ పని చేసే పరిస్థితి లేదు. ఈ విధంగా అర్బన్ ఏరియాలలో ఉంది. పిల్లలు చదువుకోలేని పరిస్థితి ఉంది. ఇవన్నీ మీరు గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది. కనీసం మంచి నీళ్ల సప్లయి చేయడానికి కూడా కరెంటు లేకుండా వాటర్ స్కీం పరిస్థితి ఉంది.

ఈ విధంగా చూస్తే వ్యవసాయ రంగంలో సబ్సిడీ కుదించారు. ఇటీవల కేంద్ర ప్యాకేజీ అన్నారు. రీసెటిల్మెంటు చేస్తున్నారు. కేంద్ర ప్యాకేజి ఒక ఫార్సు. దీనితో ఒరిగేది ఏమీ లేదు. ప్రతి సంవత్సరం ప్యాకేజి రీషెడ్యూల్ చేస్తున్నారు. వడ్డీ, రుణాలు రెండూ కలిపి మళ్లీ రీషెడ్యూల్ చేసి, అసలు రుణాలు లేకుండా చేసే పరిస్థితి వచ్చింది. మీరు తీసుకున్న చర్య వల్ల రైతులకు రూ.1650 కోట్లు వడ్డీ, రుణాలు మాఫీ రాకుండా వచ్చే పరిస్థితి వచ్చింది. ఇది చాలా బాధాకరం.

ఇదే విధంగా ఏదైతే కమిషన్ వేశారో ఆ కమిషన్ రిపోర్ట్సు అన్నీ మూల పడేశారు. రాష్ట్రంలో గిట్టుబాటు ధరలు లేవు. నిన్న మొన్న మీరు చూశారు. ప్రత్తికి, మిరపకాయలకు, పసుపుకు గిట్టుబాటు ధరలు లేవు. ఎ క్కడికక్కడ ఆందోళన చేసే పరిస్థితి వస్తున్నది. మీరు ఇచ్చే రూ.450 కోట్ల సబ్సిడీ పేరు చెప్పి, రూ.11 వేల కోట్ల గిట్టు బాటు ధర రాకుండా ఉంది. రైతులు నష్టపోయే పరిస్థితి వచ్చింది. రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వవలసిన అవసరం ఉంది. మీరు దానిని మానిటర్ చేయాలి. సి.సి.ఐ. గాని, మిగిలిన ఆర్గనైజేషన్సు గాని యాక్టివేట్ చేయాలి. మీరు అలా బొత్తిగా చేయడం లేదు. అందువల్ల చాలా దారుణంగా పరిస్థితులు ఉన్నాయి.

ఈ రోజు మైక్రో ఇరిగేషన్ ఉంది. నేను ఆ రోజు రూ.1000 కోట్లు నాబార్డు లోన్ తెప్పించి, 4 లక్షల హెక్టార్సు అంటే 10 లక్షల ఎకరాల స్కీమ్ తెచ్చాము. మీరు 90 శాతం అన్నారు. దానిని 50 శాతానికి తీసుకువచ్చారు. మీరు మళ్లీ ఏదో చెబుతున్నారు, ఏదో చేస్తామంటున్నారు. మైక్రో ఇరిగేషన్ పూర్తిగా దెబ్బ తినే పరిస్థితి వచ్చింది.

మేఘమథనం అన్నారు. మీరు ఇవాల్యుయేట్ చేసుకోవాలి. అది, ఏదైతే ఉందో ఎక్కడికిపోయిందో, ఏ విధంగా అవినీతిపాలయిందో చూసుకోవాలి. ఎంత వర్షాలు కురిపించారనేది మీరు ఆలోచించుకోవాలి. కడన ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు మహబూబ్నగర్, కొల్లాపూర్లో అయితే ఇద్దరు రైతులు 15 వేల రూ. అప్పుకట్టాల్సివస్తే, వారు కట్టలేదని వారిని జైలులో పెట్టారు. జైలులో పెడితే ఆ డబ్బు కూడా వాళ్లే కట్టుకోవాలి. సివిల్ లిటిగేషన్ కోర్టుకు పోవాలి. కాని మీరు క్రిమినల్ ప్రొసీడింగ్స్ అని చెప్పారు. స్థానిక పోలీసులు వారిని అరెస్టు చేసే పరిస్థితి వచ్చింది. వారిని అరెస్టు చేసి, జైలులో పెట్టారు. ఇలా ఎందుకు చేశారని అడుగుతున్నాను. దీనిని మీరు ఏ విధంగా సమర్థించుకుంటారు? కనీసం ఒక పక్క ఆదాయం రావడం లేదు. ఇంకో ప్రక్క కరువు వుంది. ఈ రెండు పరిస్థితులలో ఆ రైతులను జైలులో పెట్టి, ఆ విధంగా అవమానం చేసే పరిస్థితి ఇప్పుడు ఉంది.

ఎస్.ఇ.జడ్.లు అని చెప్పారు. ఈ ప్రభుత్వాన్ని నేను అడుగుతున్నాను. నిన్న గవర్నరు గారి ప్రసంగంలో చెప్పారు. 1 లక్షా 50 వేల ఎకరాలు ఇస్తున్నాము అన్నారు. 1 లక్షా 50 వేల ఎకరాల భూమి అంటే, మీకు చాలా తక్కువ భూమిగా కనిపిస్తున్నది. మీకు అనేక వేల లక్షల ఎకరాల భూమి అంటేనే ఎక్కువగా మాట్లాడుతున్నారు. ఇది చాలా తక్కువగా కనిపిస్తున్నది. సన్నకారు, చిన్నకారు రైతులకు ఎకరం, రెండు ఎకరాల భూములు ఉంటాయి. వారికి మీరు చాలా తక్కువ డబ్బులు ఇస్తున్నారు. అ విధంగా చాలా దారుణంగా ఉంది. రెండవ ప్రక్క బంజరు భూమి వ్యవసాయానికి అనుకూలంగా లేని భూమిని ఎస్.ఇ.జడ్.లకు ఇస్తున్నామంటున్నారు. 54 ఎస్.ఇ.జడ్.లు వచ్చాయి. 9 ఆమోదం అయ్యాయి. ఇంకా 45 ఉన్నాయి. ఏం పాలసీ ఇది అని అడుగుతున్నాను. మీరు చెప్పిన దాని మీద నిలబడతారా అని

అడుగుతున్నాను. గవర్నరు గారి ప్రసంగంలో మీరు చెప్పింది, వ్యవసాయానికి అనుకూలంగా లేని భూమిని ఎస్.ఇ.జడ్.లకు ఇచ్చామన్నారు. నేను ప్రూవ్ చేస్తాను. మీరు అంతా కూడా రెండు పంటలకు నీళ్లు వచ్చే భూమిని కూడా ఎస్.ఇ.జడ్. లకు ఇచ్చారు. హైదరాబాదులో ఎస్.ఇ.జడ్. సాఫ్ట్‌వేర్‌కు ఇచ్చారు. సాఫ్ట్‌వేర్ పేరుతో చేసుకున్న ఎస్.ఇ.జడ్‌లను చూస్తే రియల్ ఎస్టేట్ వ్యాపారం, కమర్షియల్ కాంప్లెక్సులు కడుతున్నారు. కోట్లాది రూపాయల విలువ చేసే భూములను కొంతమంది బినామీ పేర్లతో ఇస్తున్నారు. సొంత మనుషులకు ఇస్తున్నారు. అక్కడ చూస్తే ఎస్.ఇ.జడ్.లు అన్నీ ఒక ప్రహసనంగా తయారయ్యాయి. అవినీతిలో కూరుకుపోయాయి. ఇది చాలా దారుణంగా ఉంది. దేశం మొత్తం అందరూ ఆందోళన చేసే పరిస్థితి వచ్చింది. మీరు ఏ మాత్రం భయపడకుండా దీనిని సమర్థించుకునే పరిస్థితి వస్తున్నది.

నేను మిమ్మల్ని ఒకటే అడుగుతున్నాను. ఈ రోజు పేద రైతులు ఉన్నారు. వాళ్లకు ఏదో ఆర్థిక అభివృ ద్ధి వల్ల ఒక లక్షో రెండు లక్షలో ఆదాయం వస్తుంది. మీరు ఎందుకు ఇంటర్వీన్ అవుతున్నారని అడుగుతున్నాను. అవసరమైతే వాళ్లనే ఎక్విజిషన్ చేసుకోమనండి. మీరెందుకు చేస్తారు? మీరు కావాలని గవర్నమెంటు ఉందని, అధికారాలు ఉన్నాయని, రైతుల పైన పెత్తనం చేయడం చాలా దారుణం, బాధాకరం. దీనిని తెలుగుదేశం పార్టీ ఖండిస్తున్నది. మేము తప్పకుండా రైతుల పక్షాన ఉంటాము. వారి పక్షాన పోరాడతాము తప్ప, మీ ఇష్ట ప్రకారం సాగము. ఈ విషయాలను మీరు గుర్తు పెట్టుకోవాలి.

ఈ రోజు ఇరిగేషను ప్రాజెక్టులు వచ్చాయి. మేము కూడా ఇరిగేషను ప్రాజెక్టులు కావాలని కోరుకుంటాము. ల్యాండు ఎక్విజిషన్ చేస్తున్నారు. ల్యాండ్ ఎక్విజిషన్‌కి మీరు త్రోఏవే ప్రైస్ ఇస్తున్నారు. ప్రక్కన కోట్ల రూపాయల వాల్యూ ఉంటే, లక్షలు, వేల రూపాయలు ఇవ్వకుండా రైతులకు అన్యాయం చేస్తున్నారు. అందువల్ల మేము ఒకటే కోరుతున్నాము. ఏదైనా సరే ఇలాంటివి వచ్చినపుడు ఒక పద్ధతి ప్రకారం జరగాలి తప్ప, మీరేదో చేయాలని, ప్రాజెక్టులో ఇన్‌ఫ్రాస్ట్రక్చరో కావాలని మీరు తీసుకునే అవకాశం ఉంది. కాని వాటికి మీరు మార్కెట్ రేట్ పే చేయాల్సిన అవసరం ఉంది. ఉదాహరణకు, నందిగామలో మొత్తం ల్యాండ్ తీసుకోవాలనుకున్నారు. అక్కడ టెక్స్‌టైల్ పార్కు పెట్టాలనుకున్నారు. మా ఎమ్మెల్యే ఉమా మహేశ్వరరావు గారు అక్కడ ఫైట్ చేస్తే, రూ.2 లక్షలు లేక 3 లక్షలు మీరిస్తామన్నారు. ఆ భూమి విలువ ఈ రోజు రూ.20 లక్షలు. రూ.20 లక్షల విలువ ఉంటే, మీరు బలవంతంగా రూ.2 లక్షలు ఇచ్చి, తీసుకోవాలి అంటే ఇది న్యాయమా అని అడుగుతున్నాను. వాళ్లు చేసేది, రియల్ ఎస్టేట్ వ్యాపారం. ఒక 6 శాతం వరకూ ల్యాండ్ ఎక్విజిషన్ పెట్టుకునే అవకాశాలు ఉన్నాయి. ఆ విధంగా చేసుకుండా బలవంతంగా ల్యాండ్ ఆక్రమించుకుని, ఎస్.ఇ.జడ్.ల పేరుతో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇరిగేషన్ ప్రాజెక్టుల పేరుతో పేద రైతులను దగా చేయవద్దండి. ఇది మంచిది కాదని మీకు తెలియజేసుకుంటున్నాను. (కం)
మ.2.30

ఆ విధంగా ఈ రాష్ట్రంలో మనం చూస్తే పెద్ద ఎత్తున ఇవి అన్ని జరుగుతున్నాయి పావాలా వడ్డీ అన్నారు, పావాలా వడ్డీ పోయింది. జయతీఘోష్ కమీషన్‌లో 174 రికమెండేషన్సు చేశారు. 90 శాతం ఇంప్లిమెంట్ చేశామన్నారు. ఆవిడే ఖండన చేసింది. ఈ రోజు ఆమెకు సమాధానం ఏమి చెబుతారని అడుగుతున్నాను. జయతీఘోష్ రికమెండేషన్సుపైన మీరు ఏమి యాక్షన్ తీసుకున్నారో ఈ హౌస్‌లో పెట్టండి, వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రొడక్షన్ తగ్గిపోయింది. 2004-05లో 134 లక్షల మెట్రిక్ టన్నులుఆహారోత్పత్తి వచ్చింది. అంతకుమునుపు సంవత్సరం 2003-04లో

136 లక్షల మెట్రిక్ టన్నులు వచ్చింది. 2000-01లో 160 లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి వచ్చింది. ఆహారధాన్యాల ఉత్పత్తి రానురాను తగ్గిపోయింది. గత సంవత్సరం గవర్నర్ అడ్రస్‌లో 169 లక్షల మెట్రిక్ టన్నులు అని ఇచ్చారు. అదే ఎకనమిక్ సర్వేలో 151 లక్షల మెట్రిక్ టన్నులు అని ఇచ్చారు. ఈ రెండు రిపోర్ట్సులో ఏది కరెక్టో మీరు ఆలోచించుకోవలసిన అవసరం వున్నది. నేను చెప్పే రిపోర్టు ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ సర్వే 2005-06 పేజి నెం . 24, మీరు చాలా స్పష్టంగా 151.51 లక్షల మెట్రిక్ టన్నులు వస్తుందని మీరు చెప్పడం జరిగింది. ఈ రోజు దారుణంగా వ్యవసాయం రంగం దెబ్బతిన్నది రైతులకు ఒరిగిపెట్టింది ఏమిలేదు. దేశం మొత్తం ఆ రోజు మాటలు చెప్పారు. ఈరోజు పరిస్థితి చాలా దారుణం . కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానావల్ల రైతుకు ఒరిగింది ఏమి లేదు. 9.2 శాతం నేషనల్ లెవెల్లో గ్రోత్ వస్తే రైతుకు వచ్చింది చాలా తక్కువ. ఇప్పటికే క్రైసెస్‌లో ఉన్నారని మీకు తెలియచేసుకుంటున్నాను. ఈ రోజు కరెంటు విషయం ముందే చెప్పాను. చాలావరకు చూస్తే తెలుగుదేశం ప్రభుత్వ హయంలో కరెంటు అదనంగా ఉత్పత్తి చేశాము. ఈ రోజు ఒక్కఫిగర్ చాలు అధ్యక్షా, ఇంకోటి అక్కరలేదు. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం మొత్తం చూస్తే 8585 మెగావాట్లు కరెంటు ఉత్పత్తి చేస్తున్నాము. ఇది అదనంగా కేంద్ర ప్రభుత్వం వాటా కాకుండా అది చాలా వేరుగా వుంది. 37 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ పరిపాలించింది. 16 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ పరిపాలించింది. ఈ 16 సంవత్సరాలలో 5176 మెగావాట్లు మేము ఉత్పత్తి చేస్తే కాంగ్రెస్ పార్టీ 37 సంవత్సరాలలో 3409 మెగావాట్లు మాత్రమే ఉత్పత్తి చేశారు. నేను అడుగుతున్నాను ఎదురు దాడి చేయడం కాదు పెరఫార్మెన్సు చూపించండి , పనితనం మెరుగు చేసుకోండి, అనవసరంగా మాట్లాడవద్దు అండీ. ఇప్పటికి 3 సంవత్సరాలు అయినది ఒక్క మెగావాట్ విద్యుత్ ఉత్పత్తి చేయలేదు. ఈ రోజు మీరు ఇచ్చిన ఫిగర్సు అన్ని కూడా చేయబోతున్నాము, వస్తాయి అంటున్నారు తప్ప ఏమి రావడం లేదు, ఫైనాన్షియల్ క్లోజర్ అవి అన్ని తెలుగుదేశం పార్టీ హయాంలో అయినాయి. మీ హయాంలో ఏమి కాలేదు చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. డిష్ట్రిబ్యూషన్ కాని ట్రాన్సిమిషన్ కాని బాగా ఇంప్రూవ్ చేశాము. దానివల్ల రాష్ట్రంలో మీరు ఈ మాత్రం కరెంటు ఇవ్వగల్గారంటే తెలుగుదేశం పార్టీ 9 సంవత్సరాలు చేసిన రిఫార్మ్‌స్ తప్ప మీరు కొత్తగా చేసింది ఏమి లేదు. ట్రాన్సిమిషన్ లాసెస్ చెప్పారు, డిష్ట్రిబ్యూషన్ లాసెస్ చెప్పారు. ఎనర్జీ ఆడిటింగ్ ప్రారంభమైనది తెలుగుదేశం పార్టీతో అయినది తప్ప మీతో కాదని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. ఫస్టు టైమ్ సింహాద్రి పవర్ ప్రాజెక్టు సుమారు 1040 మెగావాట్లు 4 రాష్ట్రాలతో కాకుండా ఆంధ్రప్రదేశ్‌కి డెడికేట్ యూనిట్ తీసుకొచ్చింది తెలుగుదేశం ప్రభుత్వంలో తీసుకొచ్చాము. ఆ విధంగా మేము ముందుకు పోయాము. మీరు ఆ విషయాలు గుర్తు పెట్టుకోవలసిన అవసరం వున్నది. ఇప్పటికైన విమర్శలు మానమంటున్నాను. ఎందుకంటే ఈ హౌస్‌లో పవర్ సెక్టార్ గురించి ఏమి చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వంలో బాగా చేశారు దీనిని మేము కొనసాగిస్తామని మొదటి సమావేశంలో మీరు చెప్పి ఈరోజు మీరు మాటలు మార్చుకొని దీనికి కారణం మేము అంటున్నారు. అంటే దీనిని బట్టి అర్థం అవుతుంది మీ చేతకాని తనం మా మీద రుద్దాలని అనుకుంటున్నారు. దయచేసి ఆలోచించుకోండి ఇది చాలా క్రూషియల్ సెక్టార్ ఈ సెక్టార్‌ను రివైవ్ చేయడానికి కోసం అన్ని విధాల ప్రయత్నం చేయమని గవర్నమెంటును కోరుతున్నాను. నేను ఒకటి ఇప్పుడు కోరుతున్నాను. రైతులకు 9 గంటలు కరెంటు ఇవ్వాలి అది కూడా రాత్రి పూట కాదు. ఈరోజు మార్నింగ్ చిన్నగొట్టిపల్లి మండలంలో తండ్రి, కొడుకు ఇద్దరు కరెంటు మిషన్ వేయడానికిపోతే రాత్రి కరెంటు షాక్ కొట్టిచనిపోయారు. షాక్ కొట్టి చనిపోతే మీరు ఇచ్చేది 20 వేల రూపాయలు. రోజు రాత్రి రైతులు పంపు సెట్ల దగ్గర ఉండాలి. ఎప్పుడు కరెంటు వస్తుందో తెలియదు. పాము కర్చే భయం వుంది, షాక్ కొట్టే ప్రమాదం వున్నది. ఇప్పటికే 280 మంది రైతులు కరెంటు షాక్ కొట్టి పాము కాటుకు చనిపోయే పరిస్థితి వచ్చింది, చాలా దారుణం అని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. ఎప్పుడైనా మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే

తప్పకుండా 9 గంటలు అధికంగా కరెంటు ఇస్తాము, రైతులను ఆదుకుంటాము. అది మీరు, మేము చెప్పేది కాదు ప్రజలే డిసైడ్ చేసుకుంటారు. మీ వల్ల ఎంత అవుతుందో మీరు ఏమి కార్యక్రమాలు చేస్తున్నారో, మేము ఏ విధంగా చిత్తశుద్ధితో చేస్తాము వాళ్లే డిసైడ్ చేసుకుంటారు. ఎందుకంటే ఈ ప్లాట్ ఫార్మ్‌లో నేను చెప్పవలసిన అవసరం వున్నది. మిమ్ములను అడుగుతున్నాను 9 గంటలు కరెంటు ఇవ్వమంటున్నాను, రైతులను ఆదుకోమంటున్నాను. భూగర్భ జలాలు ఉన్నాయి, భూగర్భ జలాలు ఉన్నా రైతులకు కరెంటు ఇవ్వలేని పరిస్థితి వస్తే ఇది బాధాకరం అని తెలియచేసుకుంటున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రతిపక్షంలోఉన్నప్పుడు, నేను ముఖ్యమంత్రి అయితే తొలి సంతకం స్థానిక సంస్థలకు అధికారం ఇస్తామని మాట్లాడారు. రాజ్యాంగ సవరణ 73,74 చూస్తే కాంగ్రేస్ పార్టీ చేసింది, రాజవ్‌గాంధీ చేశారు అని మీరు గొప్పలు చెప్పుకున్నారు. నేను అడుగుతున్నాను తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన అధికారాలు కూడా మీరు వెనక్కి తీసుకున్నారు. చెక్ డ్రాయింగ్ పవర్ తీసుకున్నారు, గ్రామీణాభివృద్ధికి 2003 సంవత్సరంలో 965 కోట్ల రూపాయలు కేటాయిస్తే 2005-06లో అన్ని తగ్గిపోయి 700 కోట్ల రూపాయలు వచ్చే పరిస్థితి వచ్చింది. ఇటీవల రెవెన్యూ సెక్రటరీలను గ్రామాలో పెట్టారు. అధికార వికేంద్రీకరణ జరగాలి, గ్రామ సర్పంచులకు అధికారం రావాలి. రెవెన్యూ, పంచాయితీ గ్రాంట్సు అన్ని కూడా గ్రామ స్థాయిలో నాన్‌అఫిషియల్ దగ్గర ఉండాలి. అప్పుడే ఇది సాధ్యం అవుతుందని మేము అనుకున్నాము. ఈ రోజు మీరు పెత్తందారి వ్యవస్థకు మీరు నాందీ పలుకుతున్నారు. ఆ రోజు మీరు ఉన్నప్పుడు వి.ఎం .లు, కె.ఎం .లు వుంటే పెత్తందారి వ్యవస్థ వుండి ప్రజలు చాలా బాధపడతావుంటే అవి అన్ని పోవాలని తీసివేస్తే మళ్లీ మీరు పాతవి అన్ని ఆలోచించుకొని మళ్లీ రెవెన్యూ వ్యవస్థని తీసుకొచ్చారు అంటే మీకు అధికారంపైన ఎంత ఇది వుందో పటేలు, పట్వారి వ్యవస్థని మళ్లీ ఏ విధంగా పునరిద్దాంచాలని అనుకుంటున్నారు. దీనిని బట్టి స్పష్టంగా అర్థం అవుతుంది. స్థానిక సంస్థలకు ఇసుకరేవుల వేలం పాట కాని మైనింగ్‌శాఖకు ఇవి అన్ని వాళ్లకే ఇచ్చాము. పెన్షన్‌లు పంపిణీ, విద్యా కమిటిలో వాళ్లనే పెట్టాము. ఈరోజు నేను అడుగుతున్నాను సర్వశిక్షా అభియాన్ పేరుతో మీరు నామినేషన్‌లో ఇచ్చుకుంటే మీకు ఏ అధికారం వుందని నేను అడుగుతున్నాను. కొంతమంది కాంగ్రేస్ పార్టీ ఎంఎల్‌ఏలు పెత్తందార్లు మాదిరిగా వాళ్లు పోయి ఇవాళ అనుకుంటున్నారు. జమిందార్ల మాదిరిగా తయారు అవుతున్నారు. వీళ్ల పర్మిషన్ లేకపోతే క్రిందన ఉన్న ఇందిరమ్మ చెరువు కాని సర్వశిక్షా అభియాన్ కాని, అంగన్‌వాడీ టీచర్ పోస్టు కాని వీళ్ల అనుమతి లేకుండా జరగకూడదని అక్కడ కూడా జరిగే పరిస్థితి వస్తావుంది. నేను అడుగుతున్నాను ఏ వ్యవస్థలు ఆ వ్యస్థలో పనిచేయాలి, స్థానికసంస్థలను బలోపితం చేయాలి ఇది నేను చెప్పడం కాదు మీరు చెప్పారు. కాని ఈరోజు మీరు మాట తప్పుతున్నారు మీకు స్వార్థం పెరిగింది. అధికారంపైన వ్యామోహం పెరిగింది. అధికారం కేంద్రీకరణ చేస్తున్నారు దానికి ఎంఎల్ఏ నాంది పలుకుతున్నారు ఇది మంచిది కాదు చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. అధికారం పార్టీ ఎంఎల్ఏలకు 5 లక్షల రూపాయల వరకు నామినేషన్ పవర్ ఇచ్చారు. అన్ని వర్క్‌లు నామినేషన్ మీద ఇస్తున్నారు. కేంద్రంలో మొయిలీగారు రిపోర్టు ఇచ్చారు. ఎంఎల్ఏ కాని ఎంపి కాని గ్రాంట్ తీసివేయాలన్నది. వాళ్లు ఆ విధంగా అక్కడ మాట్లాడతావుంటే మీరు మాత్రం ఇక్కడ అన్ని వర్క్స్ నామినేషన్‌పైనే ఇవ్వాలని , మీ ఎంఎల్ఏ చెప్పిన వాళ్లకే ఇవ్వాలి అనీ, అక్కడ పనులు జరగకుండా ఆ డబ్బులు దోచుకుతినాలని ఆలోచన చాలా బాదాకరం అని మీకు తెలియచేసుకుంటున్నాను.

మ.2.40

ఈనాడు ఇంకొక విషయం ఆలోచిస్తే ఇందిరమ్మ పథకానికి పంచాయితీల డబ్బులన్నీ డైవర్ట్ చేస్తున్నారు. వీరికి సరైన ప్రొటోకాల్, గౌరవం దక్కటంలేదు. ఇది చాలా బాధాకరమైన విషయం.

ప్రజాస్వామ్యంలో ఎవరి పని వారు చేయాలి. స్థానికసంస్థలను నిర్వీర్యం చేయవద్దు. వారికి ఇవ్వవలసిన పవర్స్ వారికి ఇవ్వాలి.

ఈనాడు రాష్ట్రంలో అన్ని రంగాలలో కార్యక్రమాలు ఏవిధంగా జరుగుతున్నాయో మనం చూస్తున్నాము. బడ్జెట్‌లో చూస్తే ఫిగర్స్ అన్నీ బాగా తగ్గిపోతున్నాయి. మీరు గ్రోత్ రేట్ ఇండికేషన్ ఇచ్చారు. 2004-05లో మీ గవర్నమెంట్ అధికారంలోకి వచ్చిన తరువాత ఆల్ ఇండియా లెవెల్లో 6.91 ఉండగా రాష్ట్రంలో 6.39 మాత్రమే ఉన్నది. 2005-06లో ఆల్ ఇండియా లెవెల్లో 8.10 ఉండగా రాష్ట్రంలో 7.55 మాత్రమే ఉన్నది. 2006-07లో ఆల్ ఇండియా లెవెల్లో 9.20 ఉండగా మన రాష్ట్రంలో 7.20 మాత్రమే ఉన్నది. దీనినిబట్టే మీకు అర్థమౌతుంది. ఆల్ ఇండియా లెవెల్‌తో కంపేర్‌చేస్తే అన్ని రంగాలలో వెనుకబడే పరిస్థితి వచ్చింది. గ్రోత్‌లో కూడా ఈనాడు వెనుకబడ్డారని తెలియచేస్తున్నాను.

ఈనాడు అప్పుల భారం పెరిగింది. ఈనాడు మీరు ఎన్ని అప్పులు చేశారంటే ఆర్థిక వ్యవస్థని దెబ్బతీసే విధంగా అప్పులు చేశారు. 33 నెలలో రూ.33,000 కోట్ల అప్పులు చేసిన ఘనత మీకు దక్కుతుంది. రూ.82,000 కోట్లకు అప్పు చేరింది. సి.ఐ.జి. చెప్పారు, రాబోయే రోజుల్లో ఆంధ్రరాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోతుందని చెప్పారు, డెట్ క్రైసిస్ వస్తుందని చెప్పారు. ఇంతటి భయంకరమైన పరిస్థితి రాబోతోందని సి.ఐ.జి. హెచ్చరించారు. జలయజ్ఞంగురించి మాట్లాడుతున్నారు. ఈనాడు మీరు తెచ్చిన డబ్బులన్నీ ఎక్కడ ఖర్చుపెడుతున్నారో ఆలోచించాలి.

టాక్సెస్ మాత్రం విపరీతంగా పెంచారు. రాష్ట్రంలో టాక్సెస్ చూస్తే 2004-05లో రూ.16,255 కోట్లు, 2005-06లో 20,233 కోట్లు, 2006-07లో రూ.23,867 కోట్లు టాక్సెస్ రూపంలో కలెక్ట్ చేశారంటే టాక్సెస్ ఏవిధంగా పెంచుతున్నారో దీనినిబట్టే అర్థమౌతుంది. సర్వీస్ టాక్సెస్, వ్యాట్ పేరుతో పేదవారి రక్తాన్ని పీలుస్తూ తమరేదో ఘనకార్యం చేసినట్లు చెప్పుకోవటం సరికాదు. టాక్సెస్ వేయటం గొప్ప కాదు, టాక్సెస్ రేషనలైజ్ చేయటం గొప్ప. టాక్సెస్ విపరీతంగా కలెక్ట్‌చేసే పరిస్థితి వచ్చింది. కడకు రైతుకు అమ్మే ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్‌పైన కూడా 4% వ్యాట్ వేశారు. వెస్ట్ బెంగాల్, తమిళనాడులలో దీనికి ఎగ్జంప్షన్ ఇచ్చారు. అన్నింటిపైన టాక్స్‌వేసి విపరీతంగా డబ్బులు కలెక్ట్‌చేస్తున్నారు. పేదప్రజలను బాగా త్రాగుడుకు బానిసలనుచేస్తే ఎన్ని వందల కోట్ల రూపాయలైనా వస్తాయిగాని అదే మీ విధానమైతే ప్రజలే మీకు సమాధానం చెబుతారు.

బడ్జెట్‌లో మీరు చూస్తే విద్యకు కేటాయించవలసిన డబ్బు తగ్గింది. వీరు అధికారంలోకి వచ్చిన తరువాత వైద్యానికి ఇచ్చే కేటాయింపులు కూడా తగ్గించారు. 3.46 నుండి 3.30, 3.31కి తగ్గిపోయే పరిస్థితికి వచ్చాము. వెల్ఫేర్‌కు కరస్పాండింగ్‌గా పెరగవలసినంత పెరగకుండా తగ్గుతోంది. హౌసింగ్‌కు కూడా బడ్జెట్‌లో కేటాయింపులు పెట్టినట్లు చూపిస్తున్నారు తప్ప ఖర్చుపెట్టటం తగ్గుతోంది. ఈ సమస్యలు ఉన్నాయి.

అదేవిధంగా వైద్యం, ఆరోగ్య రంగాలను వీరు వచ్చిన తరువాత పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ఈనాడు ఎక్కడో అవసరం లేదు నేరుగా గాంధీ మెడికల్ హాస్పటల్‌కు వెళితే మనం అక్కడే చూడవచ్చు. తెలంగాణా ప్రాంతం అంతటిలో గాంధీ మెడికల్ హాస్పటల్‌కు మంచి పేరున్నది. అక్కడ ఉన్న జైళ్లను ట్రాన్స్‌ఫర్‌చేసి ఆ స్థలంలో గాంధీ మెడికల్ హాస్పటల్, one of the best hospitalsను మనం ఆనాడు కట్టాము. ఈరోజు అక్కడ మందులు లేవు, డాక్టర్స్ లేరు. చాలా భయంకరమైన పరిస్థితి అక్కడ నెలకొని ఉన్నది. ఆనాడు

రాష్ట్రవ్యాప్తంగా హాస్పటల్స్‌కు బిల్డింగ్స్ కట్టి మెషినరీ అంతా ఇస్తే ఈనాడు ఏ హాస్పటల్‌లోనూ డాక్టర్స్ లేరు, మెడిసిన్స్ లేవు. పరిస్థితి చాలా ఘోరంగా ఉన్నది. చికున్‌గున్యాకు 500 మంది, డెంగ్యూతో 138 మంది చనిపోయారు. పరిస్థితి చాలా హారిబుల్‌గా ఉన్నది. మలేరియా వింగ్‌లో 80% పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వైద్యారోగ్య శాఖలో 3,500 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. నిన్నో, మొన్నో ఒక ఆర్టికల్ చూశాను. తన జీవిత కాలంలో ఖాళీగా ఉన్న పోస్టులను ఫుల్‌గా రిక్రూట్‌చేస్తాననే నమ్మకం లేదని, సాధ్యం కాదని ఆరోగ్యశాఖామంత్రిగారే చెప్పే పరిస్థితికి వచ్చారంటే ఎంత నిస్సహాయ స్థితిలో వారు ఉన్నారో దీనినిబట్టే అర్థమౌతుంది.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, గౌరవసభ్యులు చాలా సేపు మాట్లాడారు. నేను రెండు నిమిషాలు ఇంటర్వీన్ అవుతాను. వారు కూడా అలుపు తీర్చుకోవచ్చు. నేను ఒక్కటే చెబుతాను. ఫ్రాంక్‌గా ఉన్న పరిస్థితిని వివరించి చెబితే దానికి చంద్రబాబునాయుడుగారు నేను తప్పు చెప్పానని, అది నా నిస్సహాయత అని అనటం న్యాయం కాదు. ఎంతో కాలంగా డాక్టర్స్ పోస్టులు వేకెంట్‌గా ఉన్నాయి. వారి 9 సంవత్సరాల పదవీ కాలంలో, నేను కంపేర్‌చేసి అనటానికి కాదు, దయచేసి గుర్తుపెట్టుకోవాలి, మీరు అధికారంలో ఉన్నప్పుడు చేయలేదు, తప్పులు దొరికాయనేది కాదు. ఇదివరలో పరిస్థితుల ప్రభావంవల్ల చేయలేదు. ఇప్పుడు దాదాపు 2,700 మంది మెడికల్ ఆఫీసర్స్‌ను పే స్కేల్స్‌మీద రిక్రూట్ చేశాము.

ఒక గౌరవసభ్యుడు (తెలుగుదేశం పార్టీ): మన రాష్ట్రంలోనేనా?

శ్రీ కె. రోశయ్య: మన రాష్ట్రంలోనే. మీరే రాష్ట్రంలో ఉన్నారు? బీహార్‌లో ఉన్నారా? 2,500 మంది స్టాఫ్ నర్సులు, నర్సులను ఈ ఒక్క సంవత్సరంలో రిక్రూట్ చేశాము. కొన్ని వందలమంది టెక్నీషియన్స్‌ను వేశాము. ఎంతమందిని అపాయింట్ చేసినా కాగితాలమీద అపాయింట్ చేసుకుంటున్నాము, వేకెన్సీస్ ఫిలప్ అయ్యాయని అనుకుంటున్నాముగాని తీరా అక్కడకు వెళితే అక్కడ డాక్టర్ ఉండటంలేదు. ఇదేమిటయ్యా అంటే ఆయన హైదరాబాద్ వచ్చాడని అంటున్నారు. జనార్దనరెడ్డిగారినో, నర్సింహయ్యగారినో పట్టుకుని తనకు ఉస్మానియాలో వేయమని అంటున్నాడు.

డా. ఎన్. జనార్దనరెడ్డి: మేమా?

శ్రీ కె. రోశయ్య: మీరు చెప్పగలిగే పరిస్థితిలో లేరు, చేసేప్పుడు అట్లా చేశారు. అంతే తేడా. నేను ఆవేదనతో డాక్టర్స్ కమ్యూనిటీని ఉద్దేశించి మాట్లాడాను. దయచేసి వారిని ఆలోచించమన్నాను. గవర్నమెంట్ ప్రతి ఒక్క డాక్టర్‌పైన రూ.25 లక్షలనుండి రూ.30 లక్షలవరకు ఖర్చుపెడుతుంది. అదంతా ప్రజల సొమ్ము. ఏ ప్రజలైతే మీ చదువుకు తోడ్పడుతున్నారో వారికి సరైన ఆరోగ్యాన్ని అందించటం కోసం కనీసం రెండేళ్లపాటు ఊరిలో ఉండమని చెబుతున్నాను. చట్టపరంగా వారిని కదిలించలేకున్నాను కాబట్టి వారికి అప్పీలు చేశాను. అప్పీలు చేయటం చంద్రబాబునాయుడుగారి దృష్టిలో తప్పా? అట్లా చేయకూడదంటే, ఇదివరలో ఈ వేకెన్సీస్ ఉన్నప్పుడు మీరు అనుసరించిన పద్ధతి ఏదైనా ఉండి ఉంటే ఈ రెండున్నరేళ్లలో నేను ఆ పద్ధతిని చెడగొట్టి ఉండి ఉంటే తప్పకుండా మీరు ఏ మాట అంటే ఆ మాట పడతాను. జనార్దనరెడ్డిగారిని, నర్సింహయ్యగారిని, మిగతా అన్ని పార్టీలవారిని కూడా గత సంవత్సర కాలంలో అయిదారుసార్లు బాధపెట్టాను. పిలిపించి కూర్చోబెట్టాను, ఏమి చేయాలో చెప్పండి చేద్దామంటున్నాను. ఉన్న పరిస్థితులను మెరుగుపర్చటానికి ప్రయత్నిస్తున్నాను తప్ప విమర్శకు ప్రతి విమర్శ చేయాలని కాదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, రోశయ్యగారు భోంచేసి వచ్చారు, హుషారుగా ఉన్నారు. రోశయ్యగారు పెద్దలు, ఆలోచించమని చెబుతున్నాను. నేను ఇది ముందుగానే ఆలోచించాను. మీరు ఇప్పుడు వైద్య, ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్నారు. మీరు ఒక్కసారి రికార్డ్స్ చూసుకోండి. భారతదేశంలో 50 మెడికల్ కాలేజెస్ ఆనాడు ఇస్తే ఒక్క ఆంధ్రరాష్ట్రంలో 25 మెడికల్ కాలేజెస్‌ను తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఏర్పాటుచేయటం జరిగింది. పారామెడికల్ స్టాఫ్, నర్సింగ్ కోర్సెస్ ఇవన్నీ కూడా పెద్దయెత్తున లాంఛ్‌చేసి అవసరమైతే మన వద్దనుండే ప్రపంచం మొత్తానికి డాక్టర్స్, మెడికల్ స్టాఫ్ సప్లై చేయబడతారనే ఉద్దేశ్యంతోనే అవన్నీ కూడా పెట్టాము.

శ్రీ కె. రోశయ్య: వైద్య విద్య ప్రైవేటీకరణ దుర్మార్గం అని చెప్పిన మీరు అధికారంలోకి వచ్చిన తరువాత ప్రైవేట్ మెడికల్ కళాశాలలు ఇచ్చారు, చాలా సంతోషం. మీరు ఇచ్చిన కళాశాలలో ఒక్కటి కూడా మూసేయలేదు. అక్కడ ఎంతమంది ప్రొఫెసర్స్ ఉన్నారో ఒక్కసారి ఆలోచన చేయండి. గవర్నమెంట్ టీచింగ్ కళాశాలలో ఎంతమంది టీచర్స్ ఉన్నారో ఆలోచన చేయమనండి. ప్రతిపక్ష నాయకులైన చంద్రబాబునాయుడుగారిని నేను ఒక్కటి రిక్వెస్ట్ చేస్తున్నాను.

మ.2.50

మిమ్మల్ని కూడా అడుగుతాను. టైం ఇవ్వండి. నేను మీ దగ్గరకొచ్చి కూర్చుని విత్ డేటా ఇవ్వటానికి నాకేమీ అభ్యంతరం లేదు. ప్రజల ఆరోగ్యాన్ని బాగుపరచటానికి తీసుకునే చర్యలు సమిష్టి బాధ్యతగా నేను భావిస్తున్నాను కాని ఇంకొక రకంగా నేను భావించటం లేదు.

మిస్టర్ స్పీకర్ః వారికి టైం ఇవ్వండి. మన టైం సేవ్ చేయండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః నాకేమీ బాధ లేదు అధ్యక్షా వారికి టైం ఇవ్వటానికి..... కాని వాస్తవాలు వేరుగా ఉన్నాయి. వారు చెప్పినట్లు టైం ఇద్దాం.... కూర్చుందాం.... నాకేమీ అభ్యంతరం లేదు. కాని అధ్యక్షా, వారు ఫైనాన్స్ మినిస్టర్‌గా ఉన్నారు. నా దగ్గరున్న ఫిగర్స్ మీరు చూస్తే 2002-03 లో 3.92 శాతం ఆరోగ్య శాఖపైన ఖర్చు చేస్తే 2003-04 లో 3.8 శాతం, 2004-05 లో 3.24 శాతం, 2005-06లో 3.29 శాతం,2006-07 లో 3.32 శాతం ఖర్చు పెట్టారు. అంటే మీరు బడ్జెట్‌లో పెట్టిన నిధులు పూర్తిగా తగ్గిపోతున్నాయని ఈ రోజు నేను చెప్పటం కాదు రోశయ్య గారూ, ఇక్కడున్న ఎమ్ ఎల్ ఎ లను ఎవరైనా సరే హస్పిటల్స్ బాగా ఉన్నాయంటే వారి ఇష్టం అధ్యక్షా, నేనేమి మాట్లాడను. అన్ని హాస్పిటల్స్ చాలా భయంకరమైన పరిస్థితుల్లో ఉన్నాయి. మేం అపోజిషన్‌లో మెడికల్ కాలేజీలకు అపోజ్ చేయలేదు. ఆ మెడికల్ కాలేజీల ఏర్పాటులో దుర్వినియోగం జరిగింది. రోశయ్య గారూ, మీకు కూడా తెలుసు. హైకోర్టు స్ట్రిక్చర్స్ పాస్ చేశారు. అప్పుడు కూడా మీరు ఫైనాన్స్ మినిస్టర్‌గా ఉన్నారు. మిమ్మల్ని ఒకటే మాట అన్నారు. నేను చెప్పను ఇప్పుడు. ఒక సైనింగ్ మెషిన్‌గా సంతకం పెట్టారనే కామెంట్స్ కూడా వచ్చాయి. ఆ విషయంలో అపోజ్ చేశాం తప్ప కాలేజీలను అపోజ్ చేయలేదు. ఏదైనా అపోజ్ చేస్తే మీరే చేశారు. అపోజ్ చేసినా ఒకటి రెండు సంవత్సరాల పోయిన తరువాత మేం ధైర్యం చేసి ముందుకు పోయాం. దాని ఫలితాలు ఇప్పుడొస్తున్నాయి. మీ అడ్మినిస్ట్రేషన్‌లో ప్రాబ్లమ్స్ వచ్చాయి కాబట్టి మీకు సమస్యలు వస్తున్నాయి. కొంచెం కాన్సన్‌ట్రేట్ చేయండి.

కొంచెం మెరుగైన ఆరోగ్యాన్ని పేదవారికి ఇమ్మని మరొకసారి కోరుతున్నాను. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి.

MR. SPEAKER : It's 3 o'clock now.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః మీరు ఇంటర్వీన్ అయితే పది నిమిషాల్లో పూర్తి చేస్తాను అధ్యక్షా..... ఈ రోజు నీటిపారుదల శాఖ విషయానికి వస్తే చాలా సమస్యలున్నాయి. ఈ శాఖలో అయితే ఫస్ట్ నుంచి కూడా నీలినీడలు చాలా దారుణంగా ఉన్నాయి. మేం ఆరోజు చెప్పాం. ఈ రోజూ చెబుతున్నాం. మీరు ప్రొక్యూర్మెంట్ ప్రొసీజర్స్ అన్నీ మార్చేశారు. చాలా దారుణంగా వ్యవహరించారు. టెండర్స్ అన్నీ మీకు కావలసిన వారికే ఇచ్చారు. ప్రతి రోజూ కూడా ఈ టెండర్స్ పైన ఆర్టికల్స్ వచ్చాయి. ఎంత మంది అంటే అంత మంది చెప్పారు. ఈ రోజు పేపర్లో కూడా చూశారు. మీ ఎమ్ఎల్ఏలే కాంట్రాక్టర్ల అవతారం ఎత్తారని, మీ ఎమ్పీలే కాంట్రాక్టర్స్

అయ్యారు. అధికారులు ఫంక్షనింగ్ చేయటం లేదు. ఈ రోజు వంద రూపాయలకు అయ్యే పని వెయ్యి రూపాయలకు చేస్తున్నారు. దీనివల్ల ప్రజాధనం పూర్తిగా దుర్వినియోగమవుతున్నది. దగా జరుగుతున్నది. లూటీచేస్తున్నారు. ఈ విషయాలన్నీ మేం మొదటి నుంచీ అపోజ్ చేస్తున్నాం. ప్రాజెక్టులకు మేం వ్యతిరేకం కాదు. కాని అందులో జరిగే అవినీతికి మాత్రమే మొత్తం లూటీకి మాత్రమే తెలుగుదేశం పార్టీ చాలా స్పష్టంగా వ్యతిరేకంగా ఉన్నాం. ఈ రోజు ఇక్కడ మంత్రి గారు కూడా ఉన్నారు. రోశయ్యగారూ మీరు ఆలోచించండి. మాకు సమాధానం చెప్పనక్కర లేదు. మీ మనస్సాక్షితో ఆలోచించండి. ఇదే హౌస్లో నేను పోలవరం ప్రాజెక్టులో చాలా సమస్యలున్నాయని చెప్పాను. ఈ సమస్యలను అధిగమించటం కోసం ఆ రోజు మేం రెండు లిఫ్ట్ ఇరిగేషన్స్ పెడతామన్నాం. ఆ లిఫ్ట్ ఇరిగేషన్స్తో సమరారు కాస్ట్ ఎఫెక్టివ్గా నీళ్లు వస్తాయని చెప్పి మేం ఆరోజు స్టార్ట్ చేశాం. కాని మీరు చెప్పింది మొత్తం పోలవరం పూర్తి చేస్తామని చెప్పి ప్రాజెక్టులకు టెండర్స్ పిలవకుండా కాలువలకు టెండర్స్ పిలిచారు. రైట్ కెనాల్, లెఫ్ట్ కెనాల్, తాటిపూడి, ఆ పక్కన పుష్కరం, రెండూ కూడా మేం చాలా వరకు టెండర్స్ పిలిచి అన్నీచేస్తే...... మూడేళ్లయింది. ఇంతవరకు పూర్తి చేయలేదు. మేం 18 నెలల్లో పూర్తి చేస్తామని పబ్లిక్ మీటింగ్లో చెప్పాం. నేను ఉంటే తప్పకుండా 18 నెలల్లో పూర్తయ్యేది. అలాంటిదిమీరు వచ్చి మూడేళ్లయింది. అంతకు ముందు ఒక సంవత్సరం కలిపి నాలుగు సంవత్సరాలైనా మీరు పూర్తి చేయలేదు. నేను అడుగుతున్నాను. మీరు రెండు కాలువలు ఎందుకు తవ్వుతున్నారని? ఎందుకంటే ఒక కాలువ మీ అవినీతికి, ఇంకొక కాలువ నీళ్లు రావటానికి. అక్కడ ల్యాండ్ అంతా పోయింది. ఎందుకు రెండు కాలువలు కావాలి? రేపు పోలవరం వచ్చినా ఆ కాలువ ఒక్కటే అయితే వెడల్పు చేసుకోవచ్చు, ల్యాండ్ అక్విజిషన్ తగ్గుతుంది, ఈ సమస్యలు ఉండవని ఆ రోజు నేను చెప్పాను. కాని మీరు ఆ మాట పెడచెవిన పెట్టారు. కావాలని చేశారు. ఈ రోజు ఇవన్నీ జరిగే పరిస్థితి వస్తోంది. ఈ రోజు విజిలెన్స్ రిపోర్టు ఇచ్చారు.

(ఈ దశలో శ్రీ పొన్నాల లక్ష్మయ్య మాట్లాడే ప్రయత్నం చేయసాగారు....)

ఐయాం నాట్ ఈల్డింగ్...... ఏదైనా చెబితే ఎదురుదాడి చేయటానికి సిద్ధపడతారు. రేపు ఈ సెషన్ అంతా ఎదురు దాడి చేయటానికి కాంగ్రెస్ పార్టీ వారు సిద్ధంగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ వారు మొత్తం ఎదురు దాడి చేసినా ఫరవా లేదు. నేను ప్రజల కోసం వాళ్ల చేత తిట్టించుకోవటానికి కూడా సిద్ధంగా ఉన్నాను. కాబట్టి నాకు బాధ లేదు. ఈ రోజు మీరు చూస్తే 2007 సంవత్సరానికి 16 లక్షల ఎకరాలకు నీరిస్తామని చెప్పారు.

దేవాదుల అయితే మొత్తం పనులు జరిగినా ఇంకా నీరు రాలేదు. డబ్బులు ఇచ్చారు. ఇందులో ఎంత హారిబుల్ ........ అంటే ఒకటి కాదు అన్ని ప్రాజెక్టులు అంతే. దేవాదుల తీసుకున్నా, ఎల్లంపల్లి తీసుకున్నా కల్వకుర్తి తీసుకున్నా, హంద్రీనీవా తీసుకున్నా, తాటిపూడి, పుష్కరం తీసుకున్నా, ఫ్లడ్ ఫ్లో కెనాల్ తీసుకున్నా మధ్య తరహా ప్రాజెక్టులకు మొత్తం రు. 1980 కోట్లు ఖర్చు కావాలనుకుంటే కేవలం 50 శాతం మాత్రమే ఖర్చు పెట్టారు. అదేవిధంగా 2006-07 లో పదివేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టాలనుకుంటే ఏడు వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. మేము ఫస్ట్ నుండి చెప్పింది ప్రయారిటైజ్ చెయ్యండి అని అన్నాము. అయితే పోతూ పోతూ జి.ఒ ఇస్తున్నారు. నిన్న ముఖ్యమంత్రి గారు పులివెందులకు పోతూ 2500 కోట్లకు మళ్లీ ఒక ప్రాజెక్టు ఇచ్చారు. Is it possible? రాష్ట్రంలో ఎన్నో సమస్యలుండగా ఒక నియోజకవర్గంలో 2500 కోట్ల ప్రాజెక్టు ఇచ్చి మీరేమి అనుమానించనక్కరలేదంటే ఏ విధంగా ఉంటుందో మీరే ఆలోచించండి. ఈరోజు మీకు కోట్ల రూపాయలు వంద రూపాయలుగా తయారయ్యాయి. ఈరోజు లక్ష కోట్ల రూపాయలు పెడతామంటున్నారు. లక్ష కోట్ల రూపాయల పనులు చేస్తే రు. 30, 40 వేల కోట్లకు అయ్యే పనులు లక్ష కోట్లకు చేస్తున్నారు. మీరనుకున్నట్లు మీకు ఆదాయం వస్తుంది. కొంత మంది ఎం.ఎల్.ఏలకు కాంట్రాక్టులు వస్తాయి. మిడిల్‌మెన్‌కు వర్క్స్ వస్తాయి. కడకు అప్పులు మాత్రమే పేదవారికి మిగిలిపోతాయి. టాక్సెస్ అని మళ్లీ పేద వారి నుండి వసూలు చేస్తే ఆ అప్పులు తీర్చేది పేదవారే తప్ప మీరు కాదు. ఆవేదనతో నేను చెబుతున్నాను. ఇది మీరు గుర్తుపెట్టుకోవలసిన అవసరం ఉంది. అదే విధంగా జిల్లాకు, జిల్లాకు వివాదాలు తెస్తున్నారు. ఈరోజు ఇక్కడ సభ్యులు మాట్లాడుతున్నారు. ఈరోజు చిత్తూరు జిల్లాకు నీరు తీసుకొస్తామంటే నేనేదో అడ్డుపడుతున్నానని అంటున్నారు. చిత్తూరు జిల్లాకు నీరు రాదు. కడకు చిత్తూరు జిల్లాకు మిగిలేది కన్నీళ్లు. మీరు చేసే అసమర్థ కార్యక్రమాల వల్ల జిల్లా పూర్తిగా నష్టపోతుంది తప్ప ఇంకొకటి కాదు. ఈరోజు ప్రాంతాల మధ్య విబేధాలు సృష్టిస్తున్నారు. జిల్లాకు, జిల్లాకు విభేదాలు సృష్టిస్తున్నారు. ఇది మంచిదా అని నేను అడుగుతున్నాను. ఆరోజు పోతిరెడ్డి పాడు విషయంలో నేను చాలా స్పష్టత ఇచ్చాను. తెలుగు గంగ ప్రాజెక్టు విషయంలో నీరు తీసుకుపోయే విధానం కరెక్ట్ కాదని ఆరోజు కూడా నేను చెప్పాను. ఈ రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు ఒక అవగాహనకు రావాలి. అందుకే జల విధానం చెప్పమన్నాను. ఇంతవరకూ మీరు జల విధానం చెప్పడం లేదు. మీరంటున్నారు గ్రావిటీతో నీరు పోతూ ఉంటే వాళ్లకు లిఫ్ట్‌తో నీరు ఇస్తామంటున్నారు. ఎవరికైతే అష్యూర్డ్ వాటర్ ఉందో వారికి సర్ప్లస్ వాటర్ ఇస్తామంటున్నారు. మీరైతే ఒప్పుకుంటారా అని అడుగుతున్నాను. ఇలాంటి కన్‌ఫ్యూజన్స్ మీరు క్రియేటే చేసి మమ్మల్ని నిందిస్తున్నారు. ఆరోజు తెలుగుదేశం పార్టీ చాలా స్పష్టతతో ఉంది. ఆ స్పష్టత కాంగ్రెస్ పార్టీకి లేదు. అవకాశవాద రాజకీయాలతో ఈ రాష్ట్రాన్ని దెబ్బతీసే పరిస్థితికి మీరు వస్తున్నారు. ఇది వాస్తవం. ఆరోజు చూస్తే తెలుగుగంగ నుండి నీరు ఇస్తామంటే మీరు ఏమన్నారు. తెలుగుగంగ ఎక్కడ నుండి వచ్చిందయ్యా? ఎన్.టి. ఆర్ గారు తీసుకొచ్చారు. హంద్రీనీవా వచ్చింది ఎన్.టి. రామారావు గారి వల్లే.

MR. SPEAKER: It is 3.00 PM now. Please conclude.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: పది నిమిషాలలో క్లోస్ చేస్తాను. ఒక పద్ధతి ప్రకారం ఆ ప్రాజెక్ట్‌లకు పోతూ ఉంటే ఈ మధ్యన నీరు చూస్తే చిత్తూరు జిల్లాకు గాలేరు నగరి నీళ్లు వస్తాయని అనుకున్నప్పుడు కడపకు ఈ నీళ్లు తీసుకుపోతున్నారని ఆ జిల్లా ప్రజలు బాధపడే పరిస్థితి వస్తే మీరు జల వివాదాలను ఏ విధంగా సృష్టిస్తున్నారో దీనిని బట్టి అర్థం అవుతుంది.

మ.3.00

ఆ ఉద్దేశ్యంతోటే మేము ఆరోజు సోమశిలకు స్వర్ణముఖి రివర్‌ను కలుపుతూ ఎస్టిమేట్స్ తయారుచేశాం . ఒక్క ప్రాజెక్టు కాదు, అన్ని ప్రాజెక్టుల్లో నీళ్ల వివాదాలు తీసుకొస్తున్నారు. ప్రాణహిత ప్రాజెక్టు కావాలని దేవేందర్‌గౌడుగారు పాదయాత్ర చేశారు . ముఖ్యమంత్రిగారు మాత్రం ఒక ప్రాజెక్టు కావాలంటే ఎస్టిమేట్స్ లేకుండా చేసేస్తున్నారు, పేపర్లో చూశాను, రోజుకు వందకోట్లు మారిపోతున్నాయి, స్కెలిటన్ ఎస్టిమేట్స్ వేస్తున్నారు, రాత్రి పగలు పని చేస్తున్నారు. అదే ఒక అపోజిషన్ పార్టీవాళ్లు తమ జిల్లాలో, తమ ప్రాంత ప్రజల కోసం ప్రాజెక్టులు కావాలని పాద యాత్రలు చేస్తే మీకు లెక్కలేని తనమా? అని అడుగుతున్నాను. ఎందుకు ఈవిధంగా ప్రవరిస్తున్నారు? అధికారం వుంది కాబట్టి ఏమైనా చేయవచ్చని అనుకుంటున్నారు. అధికారం ఉన్నప్పటికీ ఒక పద్ధతి ఉంటుంది, అందరికీ న్యాయం చేసే మనస్తత్వం ముఖ్యమంత్రికి ఉండాలే తప్ప నా ఇష్ట ప్రకారం చేస్తాను, నా బంధువులకు చేసుకుంటాను, నా మనుష్యులకు చేసుకుంటున్నాను, నీవల్లయితే చేసుకోమంటే ప్రజలు క్షమించరని తెలియజేసుకుంటున్నాను. ఇది మీరు గుర్తు పెట్టుకోవలసిన అవసరం వుంది.

SRI PONALLA LAKSHMAIAH : Sir, I am really pained. I have lot of respect for him. గ్రావిటీకి అవకాశం వున్న చోట్ల లిఫ్ట్ టేకప్ చేస్తున్నారని, లిఫ్ట్ టేకప్ చేయవలసిన చోట గ్రావిటీ పనులు చేస్తున్నారని వాస్తవాలకు విరుద్ధంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రిగారి మీద బురద జల్లడమే తప్ప మరొకటి కాదు. ఇంతకు ముందు ఇవన్నీ మాట్లాడుకున్నాం, ఈరోజు కొత్త కాదు కదా. ఏదో మాట్లాడుతూ, ప్రజలు వింటున్నారు కదా అని అబద్ధాలు చెబుతూపోతే ఇక మేము ఏమి చేయాలి? గతంలో చర్చించాం, మళ్లీ ఇప్పుడెందుకు? అన్నీ అవాస్తవాలు, తప్పులు మాట్లాడుతున్నారు. I am ready to discuss at any time for any amount of time. This is very bad.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, గవర్నర్‌గారి అడ్రస్‌లో చూస్తే, ముఖ్యమంత్రిగారు ఏదో భూమిస్తే దాన్ని దానంగా వర్ణించారు. వాస్తవాలు రాష్ట్ర ప్రజలకు తెలియవలసిన అవసరం వుంది. ఈరోజు చట్టాలను ఉల్లంఘించి, పేద ప్రజలకు చెందవలసిన భూమి, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు పొందవలసిన భూమి, అసైన్డ్ భూమిని ఆయన తన ఆధీనంలో 30 ఏళ్లు పెట్టుకున్నారు. అలాగే కొండూరు దగ్గర వెయ్యి ఎకరాలుంది, మేము చెప్పలేదు, ముఖ్యమంత్రిగారే చెప్పారు, వ్యవసాయానికి అనుకూలంగాని భూమని, నాన్ అగ్రికల్చరల్ ల్యాండని చెప్పారు. ఒక కంపెనీ పేరుతో నాన్ అగ్రికల్చరల్ ల్యాండ్ అని చెప్పిన దాని క్రింద వ్యవసాయ ఆదాయం చూపించారు, ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ ఫైల్ చేశారు. గట్టిగా ఈ విషయాలన్నీ బయటకు వస్తున్నాయనే ఉద్దేశ్యంతో మొన్న ఈ భూమిని ధారాదత్తం చేశారే తప్ప పేద ప్రజల మీద ప్రేమ ఉండి కాదు. రాజ్యాంగబద్ధంగా ప్రవర్తించవలసిన ఒక ముఖ్యమంత్రే ఏడు చట్టాలను ఉల్లంఘించారు. అటువంటి ఆయనను ఈరోజు వినోభావే, సర్ ఆర్థర్ కాటన్‌తో పోలుస్తున్నారు, అదే విధంగా ఏసుప్రభువుతో కూడా పోలుస్తున్నారు కాంగ్రెస్ నాయకులు . అటువంటివి వచ్చినపుడు కరెక్ట్ కాదని ముఖ్యమంత్రిగారు చెప్పవలసిన అవసరం వుంది, కానీ ఆయన చెప్పే పరిస్థితుల్లో లేరు, ఆయన విజ్ఞతకే వదలేస్తున్నాం . నేను ఎందుకు బాధ పడుతున్నానంటే, శాసనాలను చేసే మనమే చట్టాలను ఉల్లంఘించి, మనల్ని మనం కాపాడుకోవడానికి ఇంకొక చట్టం తీసుకొచ్చి, దాన్ని త్యాగంగా వర్ణిస్తూ కాంగ్రెస్ నాయకులు పొగుడే పరిస్థితి వచ్చిందంటే వీరి విజ్ఞత ఏమవుతోంది? అది బాధ కలిగిస్తోంది.

రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ చాలా దారుణంగా తయారైంది. ఈరోజు రాష్ట్రంలో జైళ్లల్లోనే భద్రత లేదు. రాజకీయ హత్యలు, కక్ష సాధింపులు, తప్పుడు కేసులు పెడుతున్నారు. జైళ్లలో ఉండే వాళ్లు డిన్నర్లు చేసుకుంటున్నారు. అవి జైళ్లలాగా కనపడడం లేదు, గెస్ట్ హౌస్‌ల్లాగా, ఫైవ్‌స్టార్ హోటల్స్‌లా తయారైపోతున్నాయి.

తప్పు చేసిన వారికి పనిష్మెంటు లేకుండా చేసి వారిని బయటకు తీసుకరావడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇద్దరు, ముగ్గురి పేర్లు చెప్పనక్కర్లేదు, ఈ హౌస్‌లో డిస్కస్ చేశాం . సుప్రీంకోర్టు మీమీద స్ట్రిక్చర్స్ పాస్ చేసిన తర్వాత కూడా వాళ్లను బయటకు తీసుకరావడానికి ప్రయత్నం చేశారంటే దాన్ని బట్టే అర్థమవుతోంది మీ వ్యవహారశైలి . ఈరోజు జైళ్లు భ్రష్టు పట్టాయి, మీ శాసనాలు పూర్తిగా పోయాయి . నీతి, నిజాయితీగా పనిష్మెంటు తీసుకుని ఉంటున్న పేద వారిని బయటకు తీసుకొస్తే మాకు అభ్యంతరం లేదు గాని ఆ నెపంతో మీరు కాంగ్రెస్ కార్యకర్తలకు ఎగ్జంప్షన్స్ ఇచ్చి, ఎవరైతే రాజకీయ హత్యలు చేశారో అలాంటి వారిని బయటకు తీసుకరావడం మంచిది కాదు. ఆ విషయాలను గుర్తు పెట్టుకోవలసిన అవసరం వుందని తెలియజేసుకుంటున్నాను.

ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచీ పూటకో వివాదం, రోజుకొక కుంభకోణం చోటు చేసుకుంటున్నాయి. ఔటర్ రింగ్‌రోడ్డు విషయం చూశాం, సిబిఐ కూడా సరిగా పని చేయని పరిస్థితి వుంది. ఐఐటి విషయంలో మెదక్ వెర్సెస్ ఆదిలాబాదు గొడవ వచ్చే పరిస్థితి వుంది. 610 జీఓ పై చాలా స్పష్టతతో వుంది తెలుగుదేశం పార్టీ . ఏ ప్రాంతంలో ఎక్కడ అన్యాయం జరిగినా దాన్ని సరిచేయవలసిన అవసరం వుంది. అది కూడా చేసే పరిస్థితి లేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయింది. ఈరోజు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో అవినీతి మొదలై, హైదరాబాదులో ఔటర్ రింగురోడ్డు గాని, భూముల కుంభకోణం, ఎస్ఇజడ్ లలో అది కొనసాగుతోంది. ఒకరిద్దరు కాదు, ముఖ్యమంత్రిగారు పూర్తిగా లైసెన్సులు ఇచ్చినట్లుగా ఎవరికి వారే అవినీతికి పాల్పడే పరిస్థితి వుంది. ఎండోమెంట్స్ భూములకు, వక్ఫ్ ప్రాపర్టీస్‌కు, అలాగే ప్రభుత్వ ఆస్తులకు రక్షణ లేదు. పేద వారి భూములను కబ్జా చేసే పరిస్థితి వుంది. ఈరోజు గవర్నర్స్ అడ్రస్ చూస్తే అందులో ఎక్కడా కూడా పేద వారి గురించి ఒక్క మాట మాట్లాడలేదు. మేము అవినీతిని కంట్రోల్ చేస్తాం, అవినీతిని కంట్రోల్ చేయడంలో ఈ ప్రభుత్వం నిబద్ధతో ఉందని ఒక్క మాట కూడా మాట్లాడలేదంటే అది అవినీతికి లైసెన్స్ ఇచ్చిందని చెప్పడం తప్ప మరొకటి కాదు. విమానాశ్రయాల గురించి మాట్లాడారు, పెద్దపెద్ద ఐటి కంపెనీల గురించి మట్లాడుతున్నారే తప్ప ఎక్కడా కూడా పేద ప్రజల గురించి, మామూలు ప్రజలకు సంబంధించిన రోడ్ల గురించిగానీ, రైతులు, చేతి వృత్తులు చేసుకునే పేదవారి గురించి గానీ ఎక్కడా మాట్లాడలేదు. దాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం, గర్హిస్తున్నాం . ఈ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించింది, అన్ని వ్యవస్థలు దెబ్బతినే పరిస్థితి వచ్చింది. గవర్నర్స్ అడ్రస్ చూసినపుడు ఈ రాష్ట్రానికి దశ,దిశా నిర్ధేశాలు లేకుండా పోయిందనే విషయం స్పష్టంగా అర్థమవుతోంది, దీన్ని మేము తీవ్రంగా నిరశిస్తున్నాం. గవర్నర్ ప్రసంగాన్ని మేము ఆమోదించలేకపోతున్నాం, దీన్ని వ్యతిరేకిస్తున్నామని ఈసందర్భంగా హౌస్ తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : మీరు నాకు ధన్యవాదాలు తెలియజేయలేదు. అయినా It's O.K.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఇనీషియల్ స్టేజీలో కొంత ఇబ్బంది కలిగించినా మీరు నాకు పూర్తి సమయం ఇచ్చారు, అందుకు మీకు ధన్యవాదాలు .

MR. SPEAKER : The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow, the 14th February, 2007.

(The House then adjourned at 3.08 p.m. to meet again at 8.30 a.m.tomorrow i.e. Wednesday, the 14th February, 2007.)

*************